ఈనాడు
తూర్పుగోదావరి

బుధవారం 3 జనవరి 2018 .. 16 పేజీలు



ముప్పు..

తూర్పుపాలెంలో పైపులైను నుంచి గ్యాస్ లీకేజీ

- మళ్లీ గ్యాస్ లీకేజీలతో స్థానికుల కలవరం
- కాలం చెల్లిన పైపులతో పొంచి ఉన్న ముప్పు
- సమూల మార్పిడితోనే భద్రతకు భరోసా

న్యూస్‌టుడే, మామిడికుదురు

కోనసీమలోని తీర గ్రామాలను సహజవాయు గండాలు వెంటాడుతూనే ఉన్నాయి. వాతావరణ మార్పులతో తుపాను ప్రభావాలు తప్పిపోతున్నా గ్యాస్ లీకేజీల పరంపర మాత్రం కొనసాగుతూనే ఉంది. ముందు జాగ్రత్త చర్యల విషయంలో ఆశించిన సంస్కరణలు లేకపోవడం, పర్యవేక్షణ లోపం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మలికిపురం మండలం తూర్పుపాలెం తీరంలో పైపులైను నుంచి గ్యాస్ లీకై 24 గంటలు గడవక ముందే మంగళవారం సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామ పరిధిలోని ఆదర్శనగర్‌లో బావి వద్ద గొట్టం నుంచి గ్యాస్ లీకవడం స్థానికులను తీవ్ర కలవరపాటుకు (మిగతా 7లో)



అంతర్వేది గ్రామం ఆదర్శ నగర్ సమీపంలో మంగళవారం గ్యాస్ లీకేజీని అదుపు చేస్తున్న సిబ్బంది



తొండంగి మండలం వేమవరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న రాష్ట్ర మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, కలెక్టర్ కార్తికేయ మిశ్రా తదితరులు

-వివరాలు 3లో

పంచ సూత్రం.. పాటిస్తే ప్రగతి పట్నం

అయిదు అంశాల్లో రాణిస్తే నగర, పురపాలక సంఘాలకు నిధుల ప్రోత్సాహకం



మండపేట పురపాలక కార్యాలయంలో పౌరసేవా కేంద్రం వద్ద నిరీక్షణ (దాచిన చిత్రం)

-వివరాలు 13లో

CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES WANTED

TEN TYRES Rockbody 2014-17 Tippers-6 Leaseకి కావలెను. 6 Units 2016-17 Model 5 Tippers Earth worksకి కావలెను. 200 మెషిన్ కావలెను. ✆ 96427 71999.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd., Contact: 7337441146

BUSINESS OFFER

Mobikwik "e" Kyc Process, Collecting Thumb Impression of Customers, Areawise Venders Wanted '11' Months Contract-Hyd. ✆ 8099089989/ 8008686993

శ్రీ గాయిత్రి కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి, ✆ 98498 22423. (నో ఛార్జెస్).

అద్భుత అవకాశం, ప్రముఖ న్యూట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, అందరూ అర్హులే, చలపతిరావు ✆ 93470 63794.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

EDUCATION

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Mangalavarapupeta, Rajahmundry. Contact: 0883-2436376, 80083 03655

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉపాధి కల్పన కోర్సులు Tally, DTP, M.S. Office, Spoken English. అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరించబడును. కె.అగ్రహారం, అమలాపురం, ✆ 79817 95478.

HEALTH CARE

దీర్ఘకాలిక రోగాలతో రోజూ పదుల సంఖ్యలో మాత్రలు మింగుతూ జీవిస్తున్నారా? ఊబకాయం, మధుమేహం ఇలా ఏ సమస్య అయినా మంచి పరిష్కారం చూపించబడును. ✆ 95151 81281.

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి:- మెట్రోలాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో & కాకినాడ:- శ్రీరామప్పలాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 4, 18 తేదీల్లో.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

FLAT FOR SALE

Double Bedroom with Attached Bathroom North Facing 122 Gajalua at Vakalapudi KKD, Cell: 9989722535

రాజమండ్రి రాజా థియేటర్ వద్ద P&T కాలనీనందు అపార్ట్‌మెంట్‌లో 2B/R ఫ్లాట్ అమ్మకం. (నో బ్రోకర్స్) సంప్ర: ✆ 94939 67927 & 92466 57576.

28 లక్షలకే 2 BHK & 3 BHK S/F & N/F Flats కాకినాడ, గోకులం గుడి వెనుక, వివేకానంద స్కూల్ రోడ్ కల్వర్ట్ దగ్గరలో అన్నివసతులతో గృహప్రవేశానికి రెడీగా ఉన్నవి అమ్మకమునకు కలవు. ✆ 92474 61155, 94942 56858.

PLOT FOR SALE

ఫ్లాష్.. ఫ్లాష్.. సంక్రాంతి సందర్భంగా తెలుగువారికి ALTURIMA Ramrise వారి మరో నూతన వెంచర్ Opening సందర్భంగా 20,000లకే Open Plots Bookingతో 90% Bank Loan సదుపాయం, అన్ని ఫేసింగ్స్ కలవు (Near నన్నయ యూనివర్సిటీ). Rjy, ✆ 73829 28298, 76748 69519, 76809 67850.

రాజమండ్రి-కవలగొయ్యినందు 435 చ॥గ॥ (E&W) రెండు రోడ్లు కలిగి ఉన్న స్థలం. విడిగా గాని, మొత్తంగా గాని అమ్మకం. (నో బ్రోకర్స్). సంప్ర: 94408 51377 & 81436 24444.

సంక్రాంతి ధమాకా
చ॥గ॥ 3999/-లకే DTCP ప్లాట్లు
రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ వద్ద మరియు రాజానగరంలలో వెంటనే ఇంటి నిర్మాణమునకు అన్ని హంగులతో స్పాట్ రిజిస్ట్రేషన్‌కు సంక్రాంతి ఆఫర్ ప్లాట్లు. ఆఫర్ పరిమితం.
లోన్ సదుపాయం కలదు
95422 65844

రాజమహేంద్రవరంలో అల్టూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇల్లు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

స్థలం అమ్మకం
రాజమండ్రి మోరంపూడి సెంటర్ నుండి 6 కి॥మీ॥ దూరంలో ఉన్న పుణ్యక్షేత్రం గ్రామంలో 800 చ॥గ॥లలో షెడ్ మరియు 900 చ॥గ॥ల ఖాళీ స్థలంతో మొత్తం 1700 చ॥గ॥లు 75 HP కరెంట్‌తో గొడౌన్/ఫ్యాక్టరీకి పనికివచ్చే స్థలం అమ్మకంనకు కలదు.
సెల్: 99633 37777, 76809 07629

8లక్షల 50వేలకే 110 గజాలు వెంటనే ఇల్లు కట్టుకునే ఇంటిస్థలం. కాకినాడ మెయిన్‌రోడ్, మసీదు జంక్షన్ నుండి 6 Km, రామేశ్వరం/ A.P.త్రయం ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా, 14 ఎకరాల మెగా వెంచర్‌లో DTCP అప్రూవ్డ్, బ్యాంక్ లోన్. సైట్ విజిట్‌కై: స్వర్ణభూమి రియల్ ఎస్టేట్స్, ✆ 70136 94484, 77290 74999.

LEASE/SALE

కత్తిపూడి-వైజాగ్ హైవేకు చేర్చి NH-16 బెండపూడి వద్ద 3.5 ఎ॥ కమర్షియల్ ల్యాండ్ పెట్రోల్ బంకులకు/ రెస్టారెంట్లకు/ గొడౌన్స్‌కు/ లే-అవుట్స్‌కు అనుకూలమైన స్థలం లీజు/ అమ్మకం. కాకినాడ-అచ్చంపేట జంక్షన్ నుండి బీచ్‌కు వెళ్ళే ADB రోడ్‌కు అతి దగ్గరలో కోల్డ్ స్టోరేజ్ లీజు/ అమ్మకం. స్టోరేజ్ కేపాసిటీ - 22 డిగ్రీల c (200 Tons) + 2 డిగ్రీల c (50 Tons) Shipping సప్లయర్స్‌కు/ Meat సప్లయర్స్‌కు అనుకూలం. ఫ్యూచర్‌లో మంచి Income వచ్చే అవకాశం గల స్టోరేజి. ✆ 77309 12222.

JOBS

MARKETING EXECUTIVES(M), Tele Callers(F) Wanted Urgently. Young & Dynamic with Excellent Communication Skills for Dairy Industrial Equipments. Attractive Salary + Incentives. IDEF, Rjy. ✆ 79979 96389.

వర్క్ ఫ్రమ్ హోమ్ పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఆపర్చ్యునిటీ అర్హులు: 18+. Rjy Local వారు సంప్ర॥ Contact Cell: 83412 12826.

కాకినాడ, కల్పనా సెంటర్‌లో కల్పనా జ్యూస్ సెంటర్‌నందు పనిచేయుటకు క్యాషియర్/జ్యూస్ చేయుటకు పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ యువతీయువకులు కావలెను. Cont. Cell: 93912 36199.

Rajahmundryలో Master Minds విద్యా సంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/Degree, Two Wheeler must. Salary: 10000/- to 12,000/- + Petrol Allowance Contact. Cell: 92487 33370.

కాకినాడ, జగన్నాథపురం కేబుల్ TVల బిల్లు కలెక్షన్‌కు పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. Cont. Cell: 92481 44449.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌ఛార్జి, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th - డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, . Send Your Resume Mail Id:hrgroups997@gmail.com. Cont. Cell: 94415 46479.

సబ్ కాంట్రాక్టర్స్ కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపనీకి రోడ్ అప్రోచెస్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కల్గిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

ప్రముఖ MNC కన్‌స్ట్రక్షన్ కం॥కై VJA, GNT, Hyd కొరకు సివిల్/ టెక్నికల్ స్టాఫ్ కా॥. Q: ITI, Dip., B.Tech. Exp/ ఫ్రెషర్స్. జీ: 14-18 వేలు. ✆ 9700487797.

స్క్రీన్ ప్రింటింగ్ చేయుటకు అభ్యర్థులు M/F కావలెను. రాజమండ్రి/ పరిసర ప్రాంతములవారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 93979 26969.

కాకినాడ, బజాజ్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (2 వీలర్‌లో అనుభవం కలవారు) కావలెను. అర్హత: ఇంటర్ పాస్. Cont. Cell: 93928 44888.

వెంటనే కావలెను. Sr. Fitters, ITI హెల్పర్స్, టర్నర్స్, Tig & Arc వెల్డర్స్, ఆఫీస్ బాయ్, SS ఫ్యాబ్రికేటింగ్ ఇండస్ట్రి, IDEF, ఆటోనగర్, Rjy. ఆకర్షణీయమైన జీతం. Cont: 79979 96389.

చెన్నైలోని- ఆంధ్రాఫుడ్ డెలివరి స్టార్టప్‌లో పనిచేయుటకు మేనేజర్స్, హెల్పర్స్, డెలివరి బాయ్స్, బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు: 18-35, జీతం: 9000 - 12000/-. ఫ్రీ భోజనం + వసతి. ✆ 098401 66389, 099400 49814.

స్వర్ణభూమి రియల్ ఎస్టేట్, కాకినాడ బ్రాంచిలో పనిచేయుటకు టీమ్ లీడర్స్/ మార్కెటింగ్ మేనేజర్స్/ డోర్ to డోర్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 8,000/- to 15,000/- + ఇన్సెంటివ్స్. ✆ 70136 94484.

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌లో ఫీల్డ్ వర్క్ చేయుటకు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుండి అన్ని మండలాల్లో పనిచేయుటకు 10th to డిగ్రీ చదివిన స్త్రీ/పు కావలెను. జీ: 8 వేలు. ✆ 94921 81142.

రాజమండ్రి ప్రముఖ సంస్థలో పనిచేయుటకు టెక్నీషియన్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. Contact Cell: 73373 85503.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన ఆఫీస్ స్టాఫ్, రికవరీ స్టాఫ్, కంప్యూటర్ తెలిసినవారు (M) మరియు టూ వీలర్ షోరూమ్‌లో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 99591 35312, 79816 97650.

FACULTY / TEACHERS

WANTED ENGLISH, Mathematics Teachers for Higher Classes, Mathematics, Science, Computer Teachers for Primary Classes. Rjy Rural, Cont: 94922 56006.

WANTED TEACHERS Higher P.S. & Social Studies. Work at School in Kakinada. Contact. Cell: 98857 76555.

SECURITY GUARDS

సెక్యూరిటీ సిబ్బంది కావలెను. భోజనం+ వసతి కలదు. సంప్ర॥ 83329 70550, 96429 30025, 90303 20007, 92480 64121.

నరేంద్ర సెక్యూరిటీ సర్వీసెస్. అద్దరిపేట, దానవాయిపేటలో పనిచేయటానికి వెంటనే సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి + భోజనం కల్పించబడును. Contact: 93987 13139.

TOURS & TRAVELS

10 రో॥ బద్రీయాత్ర:- హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్ రైల్లో యాత్ర. తేది: 10-06-18, మనిషి ఒక్కరికి 11,999/-. Shree Rajesh Travels, Vizag. 9347559136, 9963186928.

గోవా కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

నెక్ కోడిగ్రుడ్ల ధర
★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-75 పై॥
★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-75 పై॥

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఇందిరాసత్యనగర్ పుంతవాసులు ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఇందిరాసత్యనగర్ పుంతవాసులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరాసత్యనగర్ పుంతవాసులు మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. రహదారి విస్తరణ కోసం అన్యాయంగా పేదల ఇళ్లను తొలగించడానికి రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ 50 ఏళ్లుగా ఆవాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని, ఇప్పుడు అన్యాయంగా ఖాళీ చేయించడానికి పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇళ్లను కాపాడాలని గత 22 రోజులుగా ఇందిరాసత్యనగర్ పుంత రోడ్డులో రిలే నిరాహారదీక్ష చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిసి సమస్యను విన్నవించారు. కార్యక్రమానికి ఎంవీ రాజగోపాల్, ఎన్‌వీ శ్రీనివాస్, పంపన రామకృష్ణ హారిక తదితరులు నాయకత్వం వహించారు.

పింఛన్ల పంపిణీలో జిల్లాకు ప్రథమ స్థానం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అయిదు రోజుల్లో పూర్తిచేయాలని ఉన్నతాధికారులు లక్ష్యం పెట్టడంతో రెండో రోజుకు 51.85 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసిన పంచాయతీ అధికారులు రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచారు. జిల్లావ్యాప్తంగా జనవరి నెలలో 2,92,112 మందికి పింఛన్ల సొమ్మును మంజూరు చేయడంతో ఇప్పటికి 22,55,152 మందికి పింఛన్లు పంపిణీ పూర్తిచేయడంతో జిల్లా మొదటి స్థానంలో ఉంది. 46.77శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసిన చిత్తూరు జిల్లా రెండో స్థానంలో, 46.35 మందికి పింఛన్లు పంపిణీ చేసిన నెల్లూరు జిల్లా మూడో స్థానంలో ఉంది. జన్మభూమి కార్యక్రమం కొనసాగుతున్నప్పటికీ పింఛన్ల పంపిణీపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించడంతో గడువులోగా పంపిణీపై అధికారులు దృష్టిసారించడం గమనార్హం.



కొలిమేరులో పింఛన్లు తీసుకునేందుకు వచ్చిన వృద్ధులు తదితరులు

ఆగుతూ... సాగుతూ...



జాతీయ రహదారిపై నిలిపిన భారీ వాహనం

తుని, న్యూస్‌టుడే : జాతీయ రహదారిపై భారీ వాహనం ఆగుతూ... సాగుతూ ఉంది. పొడవైన ట్రాలీపై కోల్‌కత నుంచి విజయవాడకు ఓడ కింది భాగాన్ని తరలిస్తున్నారు. ఇది సుమారు 50 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పు ఉండటంతో రహదారిపై వచ్చిపోయే ఇతర వాహనాల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాంతో వాహనాల రద్దీ తక్కువగా ఉండే సమయం రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు 6 గంటల వరకూ రోజుకు 100-150 కిలోమీటర్లు ప్రయాణిస్తూ, పగలు రోడ్డుకు ఓ పక్కన నిలిపివేస్తున్నారు. ఆ సమయంలో పట్టణంలోని డ్రైవర్స్‌కాలనీ వద్ద మంగళవారం ఉదయం తీసిన చిత్రమిది. 8 రోజుల క్రితం బయలుదేరిన తాము మరో రెండు రోజుల్లో విజయవాడ చేరుతామని వాహన చోదకుడు తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

రాజమహేంద్రవరం నేరవార్తలు: అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సంజీవనగర్‌కు చెందిన కొప్పుల రామలింగేశ్వరరావు (39) కారు డ్రైవరుగా పనిచేస్తుంటాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అతడు డ్రైవింగ్‌కి వెళ్లడం మానేశాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఆ బెంగతో మంగళవారం ఉదయం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొద్ది సమయానికి కుటుంబ సభ్యుల సమాచారం మేరకు 3వ పట్టణ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	13,200
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	13,000
గటగట	9,000
కొత్తకాయ:	
గండేరా	12,000
గటగట	9,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	12000-13,500
కొత్త(పచ్చి)కాయ	12,000-13,500
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	3600
1 కిలోకు	260

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	250	100
చక్రకేళి (తెలుపు)	300	120
చక్రకేళి (ఎరుపు)	350	150
అమృతపాణి	300	150
భుషావళి	280	150
దేశవాళి (కూరఅరటి)	300	150

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	89-00
రిటైల్ లైవ్	111-00
డ్రెస్డ్	161-00
స్కిన్‌లెస్	183-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్	660	46-47 కౌంట్	350	73-80 కౌంట్	270
22 కౌంట్	600/560	48-50 కౌంట్	340	82 కౌంట్	260
25 కౌంట్	500	52 కౌంట్	320	83-90 కౌంట్	250
26-30 కౌంట్	440	53-60 కౌంట్	310	92 కౌంట్	240
32 కౌంట్	420	62 కౌంట్	300	93-100 కౌంట్	230
33-40 కౌంట్	370	63-70 కౌంట్	290		
42-45 కౌంట్	360	72 కౌంట్	280		

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

సుస్థిర ప్రణాళిక ద్వారానే మేలైన పాలన

● సమస్యల్లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం : యనమల

● ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి సదస్సులు : చినరాజప్ప

తొండంగి, న్యూస్‌టుడే : సుస్థిర ప్రణాళిక ద్వారానే ప్రజలకు మేలైన పాలన అందిస్తున్నట్లు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. తొండంగి మండలం వేమవరం గ్రామంలో మంగళవారం సాయంత్రం అయిదో విడత జన్మభూమి-మాఊరు సదస్సు జరిగింది. హాజరైన మంత్రి యనమల మాట్లాడుతూ రానున్న అయిదేళ్లలో సమస్యల్లేని రాష్ట్రాన్ని తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో రూ.20 వేల కోట్లతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 15 వేల ఇళ్లు మంజూరు చేశామన్నారు. బహిరంగ మలవిసర్జన రాష్ట్రంగా మార్చాలనే సంకల్పంతో అధిక సంఖ్యలో మరుగుదొడ్లు నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. తొండంగి మండలంలోని అద్దరిపేట నుంచి పెరుమాళ్లపురం వరకు అన్ని గ్రామాల్లో సీసీ రహదారులు వేసేందుకు పంచాయతీరాజ్‌శాఖకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బీచ్ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించేందుకు పనులు జరుగుతున్నాయన్నారు. కోన ప్రాంతంలో కాలుష్యం లేని పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని, పరిశ్రమల వల్లనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. న్యూయార్క్, సింగపూర్, ముంబయి వంటి అభివృద్ధి చెందిన నగరాలన్నీ సముద్రం ఒడ్డునే ఉన్నాయని, అభివృద్ధి జరిగేటపుడు ఒకరిద్దరికి నష్టం జరుగుతుందన్నారు. యనమల ఫౌండేషన్ ద్వారా 300 మంది పేద విద్యార్థులను చదివిస్తున్నట్లు తెలిపారు. 1100కు వచ్చే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని, పేదలంతా సంతృప్తి చెందే బడ్జెట్‌ను ప్రవేశపెడతామన్నారు.

✤ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి-మా ఊరు సదస్సులు నిర్వహిస్తున్నట్లు హోంమంత్రి చినరాజప్ప తెలిపారు. తొండంగి మండలంలో జన్మభూమి సదస్సులకు హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలన్నీ ప్రజాసాధికార సర్వే ద్వారా ప్రభుత్వం దగ్గర ఉన్నాయని, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. చంద్రన్న బీమా ద్వారా కేవలం రూ.15తో పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. మార్చి నుంచి చంద్రన్న పెళ్లికానుక అమలవుతుందన్నారు. వైద్య సమస్యలు పరిష్కరించేందుకు వాహనాలున్నాయన్నారు. డ్వాక్రా సంఘాలకు రుణాలిచ్చి, వారికి ఆర్థిక తోడ్పాటు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు విదేశాల్లో విద్యకు రుణాలు, ఉపకార వేతనాలిస్తున్నామన్నారు. జన్మభూమిలో వచ్చే సమస్యలను మూడు నెలల్లో పరిష్కరిస్తామన్నారు.

✤ సంక్షేమం- సంతృప్తి అయిదో విడత జన్మభూమి లక్ష్యమని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. తీరప్రాంతంలో రహదారులను సీసీ రహదారులుగా మార్చాలని కలెక్టర్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందించారు.

✤ ముందుగా కార్యక్రమం జన్మభూమి-మాఊరు ప్రతిజ్ఞ, ముఖ్యమంత్రి సందేశంతో ప్రారంభమైంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, జానపద కళాకారుల గేయాలు అలరించాయి. కార్యక్రమానికి తుని మార్కెట్‌యార్డు ఛైర్మన్ యనమల కృష్ణుడు అధ్యక్షత వహించారు. అధికారులు అబ్రహం, శోభారాణి, విశ్వేశ్వరరావు, శేషగిరిరావు, రమేష్, భీమేశ్వర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేస్తున్న మంత్రులు, కలెక్టర్

ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఏడుగురి ఎంపిక

కాకినాడ నగరం: సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా జిల్లానుంచి ఏడుగురుని ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ విషయాన్ని సర్వశిక్షాభియాన్ పీవో ఎం.శేషగిరి మంగళవారం తెలిపారు. విశాఖపట్నం ఆంధ్రావిశ్వవిద్యాయంలోని కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా వీరికి పురస్కారాలు అందచేస్తారన్నారు. స్త్రీ విద్యావ్యాప్తికి సావిత్రి బాయి పూలే విశేష కృషిచేశారని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేసిందన్నారు. పురస్కార గ్రహీతకు ట్యాబ్, రూ.10 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందచేస్తారన్నారు. అనుసూరి వరలక్ష్మిదేవి, హెచ్‌ఎం(ఎంపీపీ పాఠశాల, ఎస్‌వీపీ నగర్, వేములపల్లి, మండపేట), వడ్డి శ్రీదేవి, ఆంగ్ల ఉపాధ్యాయిని(జడ్పీ ఉన్నత పాఠశాల, తుని), గుబ్బల అరుణకుమారి, ఎస్జీటీ(ఎంపీయూపీ పాఠశాల, మేడిచెర్లపాలెం, మల్కిపురం), చిట్టూరి అనురాధా సరస్వతి, పీడీ(సాలిపేట నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల, కాకినాడ), మద్దుల రాజేశ్వరి, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి(తుని), రవణం శ్రీలక్ష్మికనకదుర్గ, ఒప్పంద ఉపాధ్యాయిని(కేజీబీవీ, తొండంగి), లక్కంసాని వరలక్ష్మి(ఐఈ రిసోర్సు ఉపాధ్యాయిని, భవితేతర కేంద్రం, రాజమహేంద్రవరం)లు పురస్కారానికి ఎంపికయ్యారన్నారు.

టూరిస్ట్ పోలీస్ విభాగం ప్రారంభం

యానాం: పుదుచ్చేరిలో పర్యటించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులకు సహకరించడం, వారికి తగిన సమాచారం అందించడానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సునీల్‌కుమార్ గౌతం టూరిస్ట్ పోలీస్ విభాగాన్ని ప్రారంభించారు. టూరిస్ట్ పోలీస్ పోలీసులు సందర్శకులకు సహకరించడంతో పాటు నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటారని డీజీపీ తెలిపారు. వీరిని ప్రత్యేకంగా గుర్తించడానికి ఎరుపు రంగు పోలీస్ టోపీలకు బదులుగా నీలిరంగు టోపీలను కేటాయించామన్నారు. వీరికి మాతృభాషతో పాటు ఆంగ్లం, హిందీ, ఫ్రెంచ్ భాషల్లో శిక్షణ కల్పించారు. 20 మంది పోలీసులతో ఈ విభాగం ఏర్పాటైంది.

ఎస్సీ మహిళలకు భూములు

గొల్లప్రోలు: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద దళిత మహిళలకు ఎకరం చొప్పున పంటపొలాల కొనుగోలుకు రూ. 12 లక్షలు మంజూరు చేస్తున్నటుల కార్పొరేషన్ ఈవో కిషోర్ తెలిపారు. మంగళవారం గొల్లప్రోలు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎకరం భూమి ధర రూ. 15 లక్షలు ఉంటే రూ. 12 లక్షలు రాయితీగా ఇచ్చి కొనుగోలుచేసి కేటాయిస్తామన్నారు. 60 శాతానికిపైగా వైకల్యమున్న దివ్యాంగులు, హెచ్ఐవీ బాధితులకు పూర్తిమొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, చిన్నవయసులో భర్త చనిపోయిన వితంతువులకు సాయం చేస్తామని తెలిపారు. ఇదేవిధంగా 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత ఉన్న ఎస్సీ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు, ఇందుకు యూత్‌వే పోర్టల్‌లో నమోదుచేసుకోవాలని సూచించారు.

ఎన్‌ఎంసీని ఉపసంహరించుకోవాలి

● వైద్యుల డిమాండ్ ● రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం

ఆనంద్‌నగర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: సేవాదృక్పథంతో నిండిఉండే వైద్యవృత్తి మనుగడకే ప్రమాదకరంగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వస్తున్న నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్.ఎం.సి)ని తక్షణం ఉపసంహరించుకోవాలని పలువురు వైద్యులు డిమాండ్ చేశారు. భారతీయ వైద్య మండలి (ఐఎంఏ) రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓపీ సేవలు నిలిపివేశారు. ప్రకాశంనగర్ రౌండ్ పార్కు వద్ద నుంచి నల్ల బ్యాడ్జీలు, చొక్కాలు ధరించి ర్యాలీగా సబ్‌కలెక్టరు కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన ప్రదర్శన చేశారు. దీనిపై సబ్‌కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ వేలూరి రామచంద్ర, కార్యదర్శి వై.ఎస్.గురుప్రసాద్, డాక్టర్ కర్రి రామారెడ్డి తదితరులు మాట్లాడుతూ వైద్యరంగంలో అవినీతిని అరికట్టాలన్న సాకుతో ప్రభుత్వం ఎన్‌ఎంపీ పేరిట కమిషన్‌ను తీసుకురావడం సరికాదన్నారు. చెదపట్టిన ఇంట్లో చెదను కాకుండా ఇంటినే తొలగించిన చందాన ఈ బిల్లు ఉందని విమర్శించారు. వైద్య రంగాన్ని పర్యవేక్షించేందుకు స్వతంత్ర సంస్థలు ఉన్నాయని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉందని దీనిలో సభ్యులంతా వైద్యరంగంపై అవగాహన ఉన్నవారేనని తెలిపారు. కొత్తగా తీసుకువస్తున్న కమిషన్‌లో వైద్యుల సభ్యత్వం కేవలం 20 శాతం మాత్రమే ఉంటుందన్నారు. ఇతర రంగాలకు చెందిన వారు దీనిలో సభ్యులై వైద్యరంగాన్ని శాసించడం ఎంతవరకూ సబబని ప్రశ్నించారు. దీనివల్ల ప్రైవేటు కళాశాలలు విస్తృతంగా పెరిగి అందులో 60 శాతం సీట్లు వారు ఇష్టం వచ్చినట్లు భర్తీ చేసుకునే వెసలుబాటు కల్పించుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ సబ్‌కలెక్టరు కార్యాలయం వద్దకు చేరుకుని వైద్యుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఎన్‌ఎంసీలో లోపాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు, నగరానికి చెందిన వైద్యులు గంపా వీరభద్రస్వామి, మొవ్వా రాధాకృష్ణ, కవికొండల శ్రీనివాస్, పి.కేశవస్వామి, పెరుమాళ్ల రాజు, ఎ.శ్రీనివాసరాజు, చక్కా మార్కండేయులు, కస్తూరి శర్మ, వాసిరెడ్డి శాంతారాం, సజ్జా పద్మ, దాట్ల భాస్కరాజు, అనసూరి పద్మలత తదితరులు పాల్గొన్నారు.



సబ్‌కలెక్టరు కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నగర వైద్యులు

రాజానగరం

ఆరుగురిపై బైండోవర్ కేసులు

రాజానగరం గ్రామీణం, న్యూస్‌టుడే: గత సంవత్సరం సంక్రాంతి సమయంలో రాజానగరంలో కోడి పందేలు ఆడుతూ పట్టుబడి కేసులు నమోదైన ఆరుగురిని రాజానగరం పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకుని వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. నిందితులను తహసీల్దారు కోర్టులో హాజరుపరచినట్లు ఎస్సై జగన్ తెలిపారు.

760 మందికి పక్కా గృహాలు మంజూరు

సీతానగరం: నియోజకవర్గంలో 760 మంది అర్హులను గుర్తించి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్లను కేటాయించామని గృహనిర్మాణశాఖ కార్యనిర్వహణాధికారి నాగ్రేంద్రవరప్రసాద్ తెలిపారు. సీతానగరం మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2014లో ఇళ్లు పూర్తి చేసిన వారిలో 545 మందిని గుర్తించి రూ.3.81 కోట్ల సొమ్ము ఇచ్చామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ రాజేష్

సాంకేతిక రంగంలో పోటీతత్వాన్ని పెంచుకోవాలి

పాలచర్ల(రాజానగరం), న్యూస్‌టుడే: ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక రంగంలో పోటీతత్వాన్ని పెంచుకోవాలని పాలచర్లలోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ బి.వి.రాజేష్ అన్నారు. కళాశాలలోని ఎలక్ట్రానిక్ అసోసియేషన్ ఫర్ స్టూడెంట్ ఎన్‌పవర్‌మెంట్(ఈఏఎస్ఈ) మూడో వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త పరికల్పన చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ డా.ఎం.అంజన్‌కుమార్, ఈసీఈ విభాగాధిపతి జి.రవికాంత్, టీపీవో పి.శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటిలో విషాదం

కోటి(కోరుకొండ), న్యూస్‌టుడే: మండలంలోని కోటి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన టి.మహిపాల్ అంబేడ్కర్ పశ్చిమ గోదావరి జిల్లాలో సముద్రం వద్ద గల్లంతయ్యాడన్న సమాచారంతో గ్రామంలో ఈ పరిస్థితి నెలకొంది. పాలకొల్లులోని ఓ కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్న మహిపాల్, డిసెంబరు 31వ తేదీన గ్రామానికి వచ్చాడు. తిరిగి ఆ రోజు సాయంత్రం పాలకొల్లు వెళ్లిపోయాడు. మంగళవారం మీ అబ్బాయి కనబడడం లేదంటూ కళాశాల నుంచి తల్లిదండ్రులకు సమాచారం వచ్చింది. సముద్రం వద్ద బీచ్‌కు స్నేహితులతో కలిసి వెళ్లినట్లు సమాచారం. అక్కడ బట్టలు మాత్రం ఉన్నాయని, యువకుడు కనబడటం లేదని తెలిసింది. సమాచారం అందుకున్న కుటుంబీకులు, స్నేహితులు పాలకొల్లు బయలుదేరి వెళ్లారు.



వెలంపేటలో మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరిస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన

సీతానగరం, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేసి, వివిధ అంశాలపై ప్రజలను చైతన్యపరచాలని ఇంటర్ బోర్డు కమిషనర్ నుంచి ఆదేశాలు రావడంతో మంగళవారం విద్యార్థులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాలుపంచుకున్నామని సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు పి.గోపాలకృష్ణ తెలిపారు. వెలంపేటలో ప్రజల ఆరోగ్యంపై ఆయన విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా ఎన్టీఆర్ వైద్య సేవలపై, స్వచ్ఛభారత్‌పై వివరిస్తామన్నారు. అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరనివారుంటే వారి వద్ద వివరాలు సేకరించి మండల పరిషత్తు కార్యాలయానికి అందిస్తామన్నారు. ఇంటింటా మరుగుదొడ్డి నిర్మాణం ఆవశ్యకతను వివరిస్తున్నామని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.జయప్రకాశ్, వెంకటరమణ, మాణిక్యాలరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధి... సాధికారమిత్ర

✦ జన్మభూమి గ్రామసభలో జేసీ-2 రాధాకృష్ణమూర్తి

రాజానగరం గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఏయే సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటిపై ప్రభుత్వానికి ఈ నెల 11వ తేదీన నివేదికలు అందిస్తామని అనంతరం వాటికి పరిష్కారాలు గుర్తించి ఆయా గ్రామాల్లోని కుటుంబాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామని జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. జిల్లాలో జన్మభూమి కార్యక్రమాల ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆయన మంగళవారం రాజానగరం మండలం కలవచర్లలో సర్పంచి ఎర్ని మంగాదేవి అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని, మాట్లాడారు. జన్మభూమి ద్వారా అర్జీదారులు ఇచ్చే సమస్యలను పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. సాధికారమిత్రలు తప్పనిసరిగా తమకు కేటాయించిన పరిధిలో అమలయ్యే ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించి, వారు లబ్ధిపొందేలా చూడాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేయాలన్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఫలాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం నూతన రేషన్ కార్డులు, ఉపకార వేతనాలు, పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు అనంతలక్ష్మీ సత్యవతీదేవి, డిప్యూటీ తహసీల్దారు రామకృష్ణ, విద్యుత్తు శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈ నగేష్, సీడీపీవో సుశీలాకుమారి, పశుసంవర్థక శాఖ ఏడీఈ వెంకటేశ్వరరావు, ఉపాధిహామీ ఏపీవో వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి కె.సూర్యరమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్ తెదేపా నేతలు నూనె వెంకన్న, బత్తుల త్రిమూర్తులు, పిల్లా సత్తిబాబు, అడ్డాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సాధికార సర్వేలో నమోదుకావాలి

రాజానగరం గ్రామీణం: సభలు పెట్టుకునేది కాలక్షేపం కోసం కాదని ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ అధికారులకు సూచించారు. మండలంలోని తూర్పుగోనగూడెం, సీతారామపురం, నందరాడ గ్రామాల్లో మంగళవారం ఆయా గ్రామాల సర్పంచులు గంగరాజు, సత్యనారాయణ, మున్నీషాబేగం అధ్యక్షతన జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి విడుదల చేసిన కరపత్రాన్ని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. అనంతరం శాసనసభ్యుడి ఆధ్వర్యంలో జన్మభూమి ప్రతినబూనారు. ముందుగా గత సంవత్సరంలో పలు విభాగాల్లో అమలు చేసిన వివిధ పథకాల వివరాలు కలిగిన పత్రాలు లేకుండా అధికారులు రావడంతో వారిపై శాసనసభ్యుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధికార సర్వేలో నమోదుకాని వారు మర్చి లోపు నమోదు కాకపోతే వారికి ప్రభుత్వ ఫలాలు అందవన్నారు. ఈ లోపు అధికారులు నమోదు కాని వారిని గుర్తించి నమోదు చేయించే చర్యలు చేపట్టాలన్నారు. పూర్తి రాయితీపై 1.5 లక్షల గృహరుణాలు మంజూరు చేయడం, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1,150 రకాల వైద్య సేవలందించడం, డ్వాక్రా, రైతు రుణమాఫీ, కాపుకార్పొరేషన్ ద్వారా రాయితీ పథకాలు, రుణాలు అందించిన ఘనత తెదేపాకు మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు, నూతనంగా మంజూరై, పింఛన్లు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, జన్మభూమికమిటీ సభ్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బొల్లెద్దుపాలెం(కోరుకొండ): ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవలసిందిగా శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ కోరారు. మండలంలోని బొల్లెద్దుపాలెంలో మంగళవారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారందరికీ



సీతారామపురంలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు పెందుర్తి

సంక్షేమ పథకాలు కార్యక్రమాలు అందించడమే చంద్రబాబు ధ్యేయమన్నారు. సర్పంచి రెయిలేసు లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషనుకార్డులు లబ్ధిదారులకు అందించారు. కోటికేశవరంలో ఉప సర్పంచి అడపా సుధీర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో విద్యార్థుల టీఎల్ఎం ప్రదర్శన ఆకట్టుకుంది. పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామాభివృద్ధికి పంచాయతీ నిధులు సరిపోవడం లేదని, ప్రభుత్వం చిన్నపంచాయతీలకు నిధులు కేటాయించాలని గ్రామసభలో సుధీర్ కోరారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి వరప్రసాదరావు, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఇ.మహేశ్వరరావు, బుద్ధా బాపూజీ, మింగి లక్ష్మీనారాయణ, కోర్పు నరేంద్రకుమార్, తమ్ముడు తాత, పుప్పాల వెంకటరత్నం, మంగాయమ్మ, సత్యనారాయణ, నూలు దుర్గాదేవి, తెలగంశెట్టి శ్రీను, అడపా వీరబాబు తదితరులు పాల్గొన్నారు. గాదరాడలో సర్పంచి పెంకి లక్ష్మీసుజాత అధ్యక్షతన, కణుపూరులో సర్పంచి యడ్ల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తహసీల్దారు రియాజ్ హుస్సేన్, మల్ల అప్పలనరసారావు, ఎంపీటీసీ సభ్యులు ప్రదీప్‌కుమార్, కాంతారావు, బొబ్బర పెదకాపు, ఐసీడీఎస్ పీవో కేఎస్ఆర్ లక్ష్మి, నాగా రమేష్, వల్లేపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.



కలవచర్ల సభలో మాట్లాడుతున్న జేసీ-2 రాధాకృష్ణమూర్తి

సీతానగరం: ప్రతి నిరుపేద కుటుంబాన్ని సంక్షేమ పథకాలతో ఆదుకుంటూ నెలకు రూ.10 వేల వంతున ఆదాయం వచ్చేలా వివిధ కార్యక్రమాలను తెదేపా ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎంపీపీ చిట్టూరి శారద అన్నారు. సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం, వంగలపూడి, సింగవరం, చినకొండేపూడి గ్రామపంచాయతీల్లో మంగళవారం 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభల్లో ఎంపీపీ మాట్లాడుతూ జన్మభూమి కమిటీలు క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించడంతో పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా చేరుతున్నాయన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు కాండ్రు త్రివేణి, ఎంపీడీవో దబ్బాడ శ్రీనివాసరావు, తహసీల్దారు కనకం చంద్రశేఖరరావు పాల్గొన్నారు. సింగవరం పంచాయతీలో సర్పంచి ముత్యం పార్వతి చేతుల మీదుగా చంద్రన్నబీమా పరిహారం రూ.10 లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు. తెదేపా నేత పెందుర్తి దేవదాసు, సర్పంచులు మద్రే ఎర్రయ్య, గద్దే శ్రీలక్ష్మి, చిడిపి దానమ్మ, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు కోసూరి త్రిమూర్తులరాజు, షేక్ శిలారున్నీషాబేగం, పోలిన కృష్ణ, చిట్టూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి చినకొండేపూడి పంచాయతీలో జరిగిన గ్రామసభకు హాజరయ్యారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

పాలచర్ల(రాజానగరం), న్యూస్‌టుడే: చినజీయర్ స్వామి ఆశీస్సులతో అమ్మఒడి సేవా తరంగిణి ఆధ్వర్యంలో శ్రీవారితో ఒక రోజు కార్యక్రమంలో భాగంగా పాలచర్లలో శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం, వెయ్యి కలశాల పూజ మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీరామానుజాచార్యుల వెయ్యినొక్క జయంతి ఉత్సవాల సందర్భంగా గుండె గుండెలో గోవిందుడు, గుడిసె గుడిసెలో గోవిందుడు అనే సమతా సందేశాన్ని ప్రచారం చేయడంలో భాగంగా భూసమేత సౌలభ్య శ్రీనివాసమూర్తికి కల్యాణం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, అర్చన, తోమాల సేవ, తిరుప్పావై, శ్రీవ్రతం, ప్రబంధపారాయణం నిర్వహించారు. పదకొండు గంటలకు స్వామి కల్యాణాన్ని గంగిశెట్టి సోమేశ్వరరావు, గంగా భవాని దంపతుల చేతుల మీదుగా అర్చకులు నిర్వహించారు.



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

వెయ్యిన్నొక్క కలశాలతో ఊరేగింపు

గ్రామ సంకీర్తనలో భాగంగా గ్రామంలోని మహిళలు వేయిన్నొక్క కలశాలను తలపై ఉంచుకుని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కలశ ప్రతిష్ఠ చేసి స్వామి వారికి కలశాభిషేకం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా గ్రామంలో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రావిపాటి వెంకటనర్సయ్య దంపతులు, గంగిశెట్టి గణపతి దంపతులు పాల్గొన్నారు. రామాలయం కమిటీ, గణపతి సేవా కమిటీ, వేంకటేశ్వర స్వచ్ఛంద సేవా కమిటీ సభ్యులు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు.



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

రాజానగరం

చలనచిత్రాలు కోరుకొండ: **శ్రీరామకృష్ణ:** ఒక్క క్షణం, **రాజమహేంద్రవరం: కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీ రావా, **మేనక:** జుమాంజీ, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2 కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజీ, **రాజా:** ఎంసీఏ, **విఎస్‌మహల్:** ఎంసీఏ.

'నన్నయ'లో 5న ఉద్యోగ మేళా

కోరుకొండ, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఈ నెల 5న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ మేళా జరగనుందని శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ తెలిపారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. పదో తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదివిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ప్రత్యేకించి ఈ ఉద్యోగ మేళా జరగనుందని తెలిపారు. మేళాలో 40 కంపెనీలు పాల్గొననున్నాయని, 3 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి జరిగే ఉద్యోగ మేళాను ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. కార్యక్రమంలో కారెం శివాజీ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని తెలిపారు.

విద్యార్థులకు ఉపకారవేతనాలు విడుదల

వంగలపూడి(సీతానగరం), న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళల పిల్లలకు ఉపకార వేతనాలు విడుదల చేస్తూ ఆదేశాలు వచ్చాయని, సంబంధిత పత్రాలను జన్మభూమి గ్రామ సభల్లో అందిస్తున్నామని వెలుగు ఏపీఎం పి.బాబూరావు తెలిపారు. సీతానగరం మండలంలోని వంగలపూడిలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గతేడాది ఆగస్టు 15న ఉపకార వేతనాలు అందించాల్సి ఉందన్నారు. ఇన్నాళ్లూ సాంకేతిక సమస్యలతో ఉపకార వేతనాలు రాలేదన్నారు. మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో 2,321 మందికి రూ.27,85,200 సొమ్ముకు సంబంధించిన మంజూరు పత్రాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందన్నారు.



మ్యాగ్నస్-2018 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చిత్రం

నేడు గైట్‌లో 'మ్యాగ్నస్-2018'

రాజానగరం, న్యూస్‌టుడే: గోదావరి ఇంజినీరింగ్ స్వయం ప్రతిపత్తి కళాశాలలోని ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయస్థాయి మేనేజ్‌మెంట్ ఉత్సవం మ్యాగ్నస్-2018ను నిర్వహించనున్నట్లు డీఎంఎస్ డైరెక్టర్, ప్రోగ్రాం డైరెక్టర్ డా.పి.ఆర్.కె.రాజు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజినెస్ ఇంటెలిజెన్స్ థీమ్‌గా మ్యాగ్నస్ 2018 నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ ఈవెంట్స్‌తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గలవారు తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని, ఇతర సమాచారం కోసం కళాశాల వెబ్‌సైట్ www.giet.oc.in/magnusను సందర్శించాలని సూచించారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబరు:
రాజానగరం - 91775 06086
కోరుకొండ - 80085 74213
సీతానగరం - 80085 74215

వినియోగించుకుంటే అభివృద్ధి పరుగే

❑ గడువు ముగిస్తే నిధులు గల్లంతే..

❑ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి మరో 90 రోజులే..



చినకొండేపూడి గ్రామపంచాయతీ కార్యాలయం

న్యూస్‌టుడే, సీతానగరం

గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు ఆసరాగా నిలుస్తున్నాయి. జనాభా ప్రాతిపదికన పెద్దఎత్తున నిధులు రావడంతో అభివృద్ధి బాటలు పడుతున్నాయి. వీటి వినియోగానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయగా వాటిని కచ్చితంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికతో పనులు చేపడుతున్నారు. పంచాయతీల్లో సరైన రాబడి లేక అభివృద్ధి కుంటుపడుతోంది. చిన్న పంచాయతీల్లో కనీసం వీధి దీపాలు కూడా వెలగని పరిస్థితి. ఇక పారిశుద్ధ్య పనుల విషయం ఎప్పుడో మరిచిపోయారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 62 గ్రామపంచాయతీలకు నిధులు అందించారు.

2011 జనాభా లెక్కల ప్రకారం ఒక్కో మనిషికి రూ.179 చొప్పున ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయగా అదనంగా రూ.26.48 వంతున పెంచి రూ.205.26 వంతున పంచాయతీలకు అందజేశారు. గతంలో మాదిరిగానే ఈ నిధులను గ్రామాల్లో తాగునీటి పథకాలు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, అంగన్‌వాడీ, పంచాయతీ భవనాల మరమ్మతులు, పారిశుద్ధ్యం, విద్యుత్తు బిల్లులు, వీధి దీపాలు, మనవ్యర్థాల నిర్వహణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ల జీతాలు, పంచాయతీల నిర్వహణ ఇతర అవసరాలకు వినియోగించాల్సి ఉంటుంది. గతంలో ఆర్థిక సంఘం కేటాయించిన నిధులు కొంతమంది అధికారులు, పాలకవర్గాలు కలిసి పప్పు బెల్లాలు పంచుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయంపై పలు పంచాయతీల్లో విచారణ కూడా నిర్వహిస్తున్నారు. ఈ నిధులను వినియోగించేందుకు కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేయడంతో ఖర్చు చేయడంలో వెనుకబాటు తప్పడం లేదు.

ఎలా అంటే..!

మండలం	గ్రామ పంచాయతీలు	వచ్చిన నిధులు
రాజానగరం	25	రూ.1, 92, 25, 255
కోరుకొండ	20	రూ.1, 60, 48,410
సీతానగరం	17	రూ.1,45,77,401



సీతానగరం పీహెచ్‌సీకి వెళ్లే సీసీ రహదారి దుస్థితి

దాహార్తి తీర్చేందుకు ప్రాధాన్యం

పంచాయతీల్లో వేసవిలో వచ్చే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ఆర్థిక సంఘం నిధుల్లో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. సీపీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణకు పెద్దపీట వేశారు. కేటాయించిన నిధులను జడ్పీ సీఈవోకు అందజేసి మిగతా సొమ్మును పంచాయతీ ఖాతాల్లో జమ చేయడంతో పనులు చేపట్టేందుకు వీలైంది. ఈ నిధులను డ్రా చేసే సమయంలో పంచాయతీ సర్పంచితోపాటు ఈవోపీఆర్డీ సంతకాన్ని తప్పనిసరి చేస్తూ ఆదేశాలు రావడంతో అభివృద్ధి పనుల్లో పారదర్శకత కనిపిస్తోంది. గతంలో ఆర్థిక సంఘం నిధులను రక్షిత మంచినీటి పథకాలకు వినియోగించాలని స్పష్టంగా పేర్కొన్నా కొన్ని పంచాయతీల పాలకవర్గాలు నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేవి. ప్రస్తుతం అటువంటి ఇబ్బందులు తప్పి పథకాల నిర్వహణకు ముందుగానే నిధులు మినహాయించి జడ్పీ ఖాతాలోకి జమ చేయడంతో ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం పనులు చేపడుతోంది.

వీధి దీపాలకు మహర్దశ

పంచాయతీల్లో నిధుల లేమితో వీధి దీపాలు వెలగని పరిస్థితులున్నాయి. రూ.కోట్లలో బకాయిలు ఉండడంతో ఏపీఈపీడీసీఎల్ అధికారులు పలు పంచాయతీలకు విద్యుత్తు కనెక్షన్లు తొలగించారు. మైనర్ పంచాయతీలకు గతంలో ప్రభుత్వమే విద్యుత్తు బిల్లులు చెల్లించినా ప్రస్తుతం పంచాయతీలే కట్టుకునేలా విధానాలు మారాయి. ఆర్థిక సంఘం నిధుల నుంచి వీధి దీపాల వినియమ ఛార్జీల కింద 10 శాతం చెల్లించుకోవచ్చు. దాంతో చిన్న పంచాయతీలకు ఊరట కలిగి వీధి దీపాలు వెలిగేందుకు అవకాశాలు పెరిగాయి.

పల్లెశుద్ధికి చర్యలు

70 శాతానికి పైగా పంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. మురుగు కాలువలు నిర్మిస్తున్నా వాటిల్లో పూడిక తీయడం చాలా ఇబ్బందికరంగా మారింది. ఆర్థిక సంఘం నిధులతోపాటు స్వచ్ఛభారత్‌లో భాగంగా ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న డంపింగ్ యార్డులకు పంచాయతీ నిధులు ఖర్చు చేసుకునే వెసులుబాటు కల్పించారు. దీంతోపాటు ఉపాధి పథకం నుంచి రూ.5 లక్షల వరకు మనవ్యర్థాల నిర్వహణకు నిధులు కేటాయించారు. నియోజకవర్గంలో 897 చేతిపంపులకు సుమారు రూ.8.12 లక్షల నిధులను జడ్పీ ఖాతాకు జమ చేశారు. చేతి పంపునకు రూ.1000 వంతున మరమ్మతులకు ఉపయోగించుకోవచ్చు.

ఇలా ఖర్చు చేయాలి

- సామాజిక భద్రత నీటి పథకాలకు 25 శాతం
- చేతి పంపుల మరమ్మతులకు 5 శాతం
- సీసీ రహదారులకు 30 శాతం
- పారిశుద్ధ్యానికి 10 శాతం
- మనవ్యర్థాల నిర్వహణకు 10 శాతం
- విద్యుత్తు బిల్లులు, వీధి దీపాల నిర్వహణకు 10 శాతం
- పంచాయతీల ఇతరత్రా నిర్వహణ, డేటాఎంట్రీల జీతాలకు 10 శాతం

కార్యదర్శుల కొరత వల్లే..



కోరుకొండ మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉంటే ఆరుగురు కార్యదర్శులు పనిచేస్తున్నారు. ఎంపీడీవో రాజానగరం మండలానికి ఇన్‌ఛార్జిగా వెళ్లారు. వచ్చిన ఆర్థిక సంఘం నిధులను నిర్దేశించిన లక్ష్యంలోపు ఖర్చు చేసేందుకు ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉంది. ఒక్కో కార్యదర్శి నాలుగేసి పంచాయతీలకు పనుల ప్రణాళికను రూపొందించడంతోపాటు మార్గదర్శకాలను పాటించాల్సి ఉంది. దీంతో నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయడానికి సమయం ఎక్కువగా పడుతోంది. గడువులోపు నిధులు ఖర్చు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

-పీఆర్‌కే భగవాన్, ఈవోపీఆర్డీ, కోరుకొండ

మార్చి నెలాఖరుకు ఖర్చు పెట్టాలి



గ్రామపంచాయతీలకు అందించిన నిధులతో మార్చినెలాఖరు వరకు పనులు పూర్తి చేసి నిధులు ఖర్చు పెట్టాలి. నిధుల వినియోగంపై మార్గదర్శకాలను అన్ని పంచాయతీలకు అందించాం. ఉపాధి హామీ పథకం నుంచి వచ్చే నిధుల్లో కొంత జాప్యం జరగడంతో సీసీ రహదారుల పనులు వేగవంతం చేయలేకపోతున్నాం. మార్చినెలాఖరులోపు అప్పగించిన పనులు పూర్తిచేసుకుని నిధులు సద్వంగా ఖర్చు చేయాలి.

-దబ్బాడ శ్రీనివాసరావు, ఎంపీడీవో, సీతానగరం

ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష

దివాన్‌చెరువు(రాజానగరం), న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ తలపెట్టిన ఉపవాస దీక్షకు మద్దతుగా మంగళవారం దివాన్‌చెరువు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవాధ్యక్షుడు ములపర్తి ఏసుమాదిగ, దివాన్‌చెరువు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పైడిమళ్ల పనసయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు. మంగళవారం నాటి దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచిలి వెంకటరావు మాదిగ, మండల యువసేన అధ్యక్షుడు ముప్పనపల్లి రాజుమాదిగ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డపాటి నాగేశ్వరరావు మాదిగ, ములపర్తి రాజు, నియోజకవర్గ కన్వీనర్ కొత్తపల్లి గాంధీ, ముల్లాడి శివ తదితరులు పాల్గొన్నారు.



దివాన్‌చెరువులో దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

✦ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కొండగుంటూరులో ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షలు చేపట్టారు. సంఘ జిల్లా నాయకుడు పి.వెంకటేశ్వరరావు మాదిగ, డివిజన్ నాయకులు యార్లగడ్డ నరేష్ మాదిగ, కొత్తపల్లి అశోక్ మాదిగ, కొమ్ము వివేక్ మాదిగ, యార్లగడ్డ కిషోర్ మాదిగ, మహిళా కమిటీ సభ్యులు పి.లక్ష్మి, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాడైన ఎల్ఈడీ బల్బుల మార్పు

ఈనాడు కథనానికి స్పందన

సీతానగరం, న్యూస్‌టుడే: గృహావసరాల్లో విద్యుత్తును పొదుపు చేసేందుకు అందించిన ఎల్ఈడీ బల్బులు పాడైపోవడంతో వాటిని తీసుకుని స్థానికంగానే కొత్తవాటిని ఉచితంగా అందించేలా ఏర్పాట్లు చేశామని ఏపీఈపీడీసీఎల్ కార్యనిర్వహణాధికారి పి.త్రిమూర్తులు తెలిపారు. పేదల గృహాలకు విద్యుత్తు బిల్లులు తగ్గించేందుకు ఇచ్చిన బల్బులు పాడైపోవడంపై ఇటీవల 'ఈనాడు'లో కథనం తీసుకొచ్చిన నేపథ్యంలో ఏపీఈపీడీసీఎల్ అధికారులు స్పందించారు. గతంలో పాడైన రెండు బల్బులను మార్చుకోవాలంటే రాజమహేంద్రవరం, కోరుకొండ సబ్‌డివిజన్‌కు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం సీతానగరంలోనే బల్బులు ఇచ్చే ఏర్పాట్లు చేశామని ఏఈ త్రిమూర్తులు మంగళవారం విద్యుత్తు కార్యాలయంలో చెప్పారు. పోయిన బల్బులు, విద్యుత్తు బిల్లుతోపాటు ఆధార్‌కార్డు తీసుకొచ్చినవారికే కొత్తవి ఇస్తామన్నారు.

కాకినాడ నగరం

చలనచిత్రాలు **తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్**- 2 కంట్రీస్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీస్క్రీన్ 1**- ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి 1**- ఎంసీఏ, **సిఅండ్‌సి 2**- హలో, **లక్ష్మి** - ఒక్కక్షణం, **సత్యగౌరి** - గృహం.

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1కి ధర రూ.లలో)

టమోటా-8, వంకాయలు-26, బెండకాయలు-32, బీరకాయలు-38, దొండకాయలు-26, కాకరకాయలు-26, పచ్చిమిరప-26, 24, క్యాబేజీ- 20, క్యారెట్-56, కాలీఫ్లవర్-10, 15, బీట్‌రూట్-42, చిక్కుడు-24, గోరుచిక్కుడు-24, దోసకాయ-24, ఆనపకాయ-16, 20, ఉల్లి-42, బంగాళా దుంపలు-15, అల్లం-48.



పెద్దశివాలయంలో భీమేశ్వరస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

ప్రణతులివే పరమేశ్వరా...



రామారావుపేటలోని విశ్వేశ్వర స్వామివారికి అన్నాభిషేకం

గాంధీనగర్, న్యూస్‌టుడే: పరమేశ్వరుడికి ప్రీతికరమైన, జన్మనక్షత్రంగా పిలిచే ఆరుద్ర నక్షత్రం మంగళవారం, పూర్ణిమరోజున రావడంతో నగరంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు ఆచరించారు. రామారావుపేటలో గల అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి త్రికోటి బిల్వార్చన జరిగింది. సామూహిక కుంకుమార్చనలు చేశారు. స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించి, లోకాల్లోని సమస్త జీవులను ఆహారం అందేలా అనుగ్రహించాలని వేడుకున్నారు. దేవాలయం వీధిలోని పెద్దశివాలయంలోనూ భీమేశ్వర స్వామివారికి, బాలాత్రిపుర సుందరి అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలను నిర్వహించారు.

నారసింహా... నమోస్తుతే...

దుష్టశిక్షణ... శిష్టరక్షణ కోసం అవతరించిన నరసింహస్వామి అవతారంలో శ్రీకృష్ణ పరమాత్మ మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. నగరంలోని దేవాలయం వీధిలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో దశావతార అలంకార మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం స్వామివారిని నరసింహావతారంలో అలంకరించారు. సాయంత్రం ఆలయంలో శ్రీవసుంధర భజన మండలికిచెందిన మహిళలచే జరిగిన భక్తి భజనలు ఆకట్టుకున్నాయి.

సాయం అందజేత

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సామాజిక సేవల పేరుతో ఏర్పాటు చేసిన సంస్థలు పేదలకు ఆసరాగా నిలవాలని 13వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ కోరారు. స్థానిక డివిజన్ పరిధిలో పిడుగులమ్మ ఆలయం వద్ద మంగళవారం పేద వృద్ధులకు దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. ఆసరా ఫౌండేషన్, పిడుగులమ్మ ఆలయ కమిటీ సంయుక్తంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించాయి.

365 రోజులు దాటింది... ఇంకెన్నాళ్లు కావాలి?

నగరపాలక, విద్యుత్తు శాఖల మధ్య సమన్వయలోపం ✪ జేఎన్‌టీయూకే వెనక రోడ్డులో ప్రయాణం నరకం

ఏదో పది... పదిహేను కిలోమీటర్ల దూరం కాదు... అంతా కలిపి అర కిలోమీటరు రహదారి అది. పునర్ నిర్మాణం, విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి 365 రోజులు దాటింది. అయినా పూర్తిచేయలేదు. అట్టహాసంగా శంకుస్థాపన మాత్రం చేశారు. అరకిలోమీటర్ మార్గంలో ప్రయాణానికి ఏముందిలే అనుకుంటే పొరపాటే. ఎందుకంటే నిత్యం ఈ మార్గంలో కొన్ని వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఉన్న పాత మార్గాన్ని తీసేసి... విస్తరణ పేరిట ఎక్కడికక్కడ వదిలేసి చోదకుల ప్రయాణానికి పరీక్ష పెడుతున్నారు.

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జేఎన్‌టీయూకే వెనుక ప్రాంతంలో రంగరాయ వైద్య కళాశాల మైదానం నుంచి సిద్ధార్థనగర్ అడ్డ రోడ్డు వరకూ అర కిలోమీటరు రహదారి విస్తరణకు నోచుకోవడం లేదు. రూ.42.50 లక్షలతో ఈ మార్గం అభివృద్ధి చేయాలని 2016, డిసెంబరు 30న కాకినాడ గ్రామీణం ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శంకుస్థాపన చేశారు. అనంతరం గుత్తేదారులు రహదారి విస్తరణ పనులు ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా విస్తరణకు గానుతవ్వేసి వైట్‌మిక్స్ వేసి(బూడిద) వదిలేశారు. అప్పటి నుంచి మిగతా పనులు చేపట్టలేదు. దీంతో రహదారి విస్తరణ మధ్యలో నిలిచిపోయింది. దీంతో ఏడాది కాలంగా ఈ దారిలో వాహనచోదకులు, పాదచారులు నరయాతన పడుతున్నారు. పెద్ద వాహనాలు ఇటుగా వెళితే చాలు బూడిద వెదజిమ్ముతోంది. దీంతో వెనక వచ్చే వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారి వెంబడి ఉన్న గృహాల్లోని ప్రజలు బూడిదతో నరకయాతన అనుభవిస్తున్నారు. దీంతో కళ్లకు సంబంధించిన రోగాల బారిన పడుతున్నారు. ఈ ఇబ్బందులేవీ నగరపాలక సంస్థ అధికారులకు పట్టడం లేదు. ఒక రహదారి పునర్ నిర్మాణం, విస్తరణకు నెల రోజులు సమయం సరిపోతుంది. కానీ ఏడాది దాటినా ఈ రహదారిని విస్తరించకుండా వదిలేశారు. ఇదీ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం నిర్వాకం.



ఏడాది కిందట ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకం



అసంపూర్తి రహదారి మధ్యలో వదిలేసిన విద్యుత్తు స్తంభం

రెండు శాఖల మధ్య నలిగి...

నగరపాలక సంస్థ, విద్యుత్తు శాఖ మధ్య పూర్తిగా సమన్వయం లోపిస్తోంది. నగరంలో రహదారుల విస్తరణ విషయంలో ఈ రెండు శాఖల మధ్య సమన్వయలోపం అనేక సందర్భాల్లో ప్రస్తుటమయ్యింది. రహదారులను విస్తరించే ముందు అక్కడి ఉన్న విద్యుత్తు స్తంభాలను మార్పు చేయాలి. దీనికిగాను నగరపాలక సంస్థ రుసుం చెల్లిస్తుంది. దానికి అనుగుణంగా సకాలంలో విద్యుత్తు స్తంభాలు మార్పు చేయాలి. ఇవేవీ సక్రమంగా జరగడం లేదు. జేఎన్‌టీయూకే వెనక ప్రాంతంలో ఆర్ఎంసీ మైదానం నుంచి సిద్ధార్థనగర్ వరకూ విస్తరించటానికి తలపెట్టిన పనులకు కూడా విద్యుత్తు స్తంభాల మార్పు ప్రతిబంధకంగా మారింది. ఈ రహదారి వెంబడి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాలు మార్పు చేయాలి. ప్రస్తుతం ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు మార్పు చేసి, విద్యుత్తు స్తంభాలు వదిలేశారు. ఇలా నెలల తరబడి వీటిని మార్పు చేయకుండా తాత్సారం చేస్తున్నారు. విస్తరణ పనులు అటకెక్కాయి. ఇప్పటికైనా ఈ రెండు శాఖలు సమన్వయం చేసుకుని రహదారి విస్తరణ పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పది రోజుల్లో పూర్తి చేస్తాం

పది రోజుల్లో రహదారి పునర్‌నిర్మాణం, విస్తరణ పనులు పూర్తి చేస్తాం. ఇక్కడ విద్యుత్తు స్తంభాలు త్వరగా మార్పు చేయాలని విద్యుత్తుశాఖ అధికారులను కోరాం. మళ్లీ వీరిలో సంప్రదిస్తాం. పనులు త్వరగా చేపట్టి రహదారిని ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తాం. చాలా కాలంగా రహదారి విస్తరణ నిలిచిపోయిన మాట వాస్తవమే. విద్యుత్తు స్తంభాలు మార్పు చేసిన వెంటనే రహదారి నిర్మాణ పనులు పూర్తిచేస్తాం.

– మాధవి, డీఈ, నగరపాలక సంస్థ

వైద్య విద్యార్థులు, ఐఎంఏ సభ్యుల నిరసన

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం కాకినాడలో ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లు వైద్యవిద్యకు, ప్రజారోగ్యానికి నష్టం చేకూర్చేలా ఉందంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శన కాకినాడ జీజీహెచ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా జుడాల సంఘ నాయకులు డాక్టర్ వంశీ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సురేష్‌లు మాట్లాడుతూ ఈ కమిషన్‌లో సభ్యులుగా వైద్యవిద్యపై కనీస అవగాహనలేని రాజకీయ నాయకులు, ఇతరేతరులు ఉన్నారన్నారు. వైద్య విద్య సామాన్యులకు ఒక కలగానే మిగిలిపోవడమే కాకుండా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అల్లోపతి వైద్యంపై పూర్తిస్థాయి అవగాహనలేని ఆయుష్ వైద్యులను ఒక సంవత్సర బ్రిడ్జికోర్సు ద్వారా ప్రాక్టీసుకు అనుమతించడం, ఎంబీబీఎస్ వైద్యులకు ఎటువంటి ప్రయోజనం లేని పరీక్షలు పెట్టడం అర్థరహితమన్నారు. కేంద్రం ఈ బిల్లును పునః పరిశీలించి వైద్య విద్య, ప్రజారోగ్య పరిరక్షణకు అనుగుణంగా నిర్ణయం తీసుకోని పక్షంలో సమ్మెను తీవ్రస్థాయికి తీసుకెళ్తామన్నారు.



జీవోకు వ్యతిరేకంగా నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, విద్యార్థులు

నూతన కార్యవర్గం ఎన్నిక

గాంధీనగర్: వాసవి వనితా అంతర్జాతీయ మహిళా మండలి నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం మెయిన్ రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో జరిగింది. వాసవి అంతర్జాతీయ ఉపాధ్యక్షురాలు నాళం ఆండాళ్ మాట్లాడుతూ వనితలంతా సమాజ సేవలో ముందుండాలన్నారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంలో మండలి సేవలను కొనియాడారు. వాసవి క్లబ్ గవర్నర్ సవీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షురాలిగా కొత్త అమృతవల్లి, కార్యదర్శిగా వి.సుజాత, కోశాధికారిగా టి.సత్యలక్ష్మిలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు

సాంబమూర్తినగర్: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ కాకినాడ డిపో మేనేజర్ పి.భాస్కర్‌రావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ బుకింగ్ టికెట్లను సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో తీసుకోవచ్చని సూచించారు.

రూటు	3వ తేదీ	4వ తేదీ	5వ తేదీ	6వ తేదీ
బెంగళూరు ఏసీ	40	60	75	70
హైదరాబాద్ ఏసీ	60	70	72	70
హైదరాబాద్‌నాన్‌ఏసీ	120	150	150	150

కాకినాడ నగరం

భవిత కేంద్రానికి చేయూత

న్యూస్‌టుడే, కాకినాడ నగరం: నగరంలో పగోడ పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడీఏ) వైద్యుల బృందం మంగళవారం సందర్శించింది. భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న ప్రత్యేకవసరాల గల పిల్లలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బృందంలోని సభ్యులు రావు, జమ్మి శిరీష, అడ్డాల సత్యనారాయణలు కేంద్రంలోని ఫర్నిచర్ కోసం రూ.12 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ చెక్కును ఐఈ కోర్డినేటర్ విజయలక్ష్మికి అందచేశారు. పిల్లలకు వినోదం కోసం రూ.3,500 విలువచేసే కాంగోను దంత వైద్యులు బహూకరించారు. ఈ సందర్భంగా ఐడీఏ అధ్యక్షుడు రఘురామ్, ఉపాధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేకవసరాల గల పిల్లలను తీర్చిదిద్దటంలో భవిత కేంద్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయన్నారు. భవిత కేంద్రాలలో శిక్షణ పొందే పిల్లలందరికీ ఐడీఏ తరపున ఉచితంగా దంతపరీక్షలు నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, అర్బన్ డీఐ వాణీకుమారి, రిసోర్సు ఉపాధ్యాయులు పి.వెంకటరమణ, జి.నారాయణరావు, సీఆర్పీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సేవలో రోటరీక్లబ్

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: రోటరీక్లబ్ కాకినాడ ఏర్పాటుచేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీనియర్ ఆడిటర్ కేవీఎస్ ఆంజనేయమూర్తి 75వ జన్మదినోత్సవాన్ని క్లబ్ హాలులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయమూర్తి మాట్లాడుతూ పిఠాపురం మహారాజా నేతృత్వంలో ఏర్పడిన కాకినాడ రోటరీ క్లబ్ అనేక నూతన క్లబ్‌ల ఆవిర్భావానికి వేదికగా నిలవటం ఆనందంగా ఉందన్నారు. రోటరీసభ్యులు నిరంతరం ముందుండి ప్రజలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆంజనేయమూర్తిని క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ వాకచర్ల సూర్యం, రోటరీ గవర్నర్ ఎలెక్ట్ వీరభద్రారెడ్డి, జేకే శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు చోడవరపు మూర్తి, సెక్రటరీ నామన రమేష్, రోటరీ గోల్డెన్‌జూబ్లీ అధ్యక్షుడు ఉదయభాను, కూరెళ్ల సూర్యనారాయణ, గ్రంధిరాజా, వై.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అయిదు డివిజన్లలో 'జన్మభూమి' ప్రారంభం

సామూహిక సీమంతాలు, చంద్రన్న బాండ్ల పంపిణీ

న్యూస్‌టుడే, కాకినాడ నగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమం మంగళవారం కాకినాడ నగరంలో పలు వార్డులలో ప్రారంభమైంది. పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బాండ్ల పంపిణీ, సామూహిక సీమంతాలు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ వంటి సంక్షేమ పథకాల పంపిణీ జరిగింది. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇలా తొలి రోజు జన్మభూమి కార్యక్రమం పండగ వాతావరణంలో సాగింది. నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, మేయర్ సుంకర పావని, కమిషనర్ కె.శివపార్వతి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లతోపాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. తొలుత నాలుగో డివిజన్ 50 భవనాల సెంటర్ వద్ద నగరపాలక సంస్థ పాఠశాలలో జన్మభూమి కార్యక్రమం ప్రారంభమైంది. ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకే ప్రభుత్వ జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్ కార్డులను జన్మభూమిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత జన్మభూమిలో వచ్చిన అర్జీలను ప్రస్తుతం పరిష్కరిస్తున్నామన్నారు. ప్రస్తుత జన్మభూమిలో వచ్చిన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పింఛన్లు, రేషను కార్డులకు సంబంధించి ధ్రువపత్రాలను అందచేశారు. చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. 8వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి, మేయర్ పావని చేతుల మీదుగా గర్భిణులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. 5, 6, 7, 8 డివిజన్లలో తొలిరోజు జన్మభూమి కార్యక్రమం జరిగింది. సాయంత్రం వరకూ నగరంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో అర్బన్ తహసీల్దారు బాలసుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ సీడీపీవో పంతం సావిత్రి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, బండి సత్యనారాయణ, అంబటి క్రాంతి, అడ్డూరి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా కాలనీ: ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళను అభినందిస్తున్న ఎమ్మెల్యే

అప్పుతీర్చని వ్యక్తికి జైలు, జరిమానా

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: అవసరానికి నగదు అప్పుగా తీసుకుని తీర్చని వ్యక్తికి జైలు, జరిమానా విధిస్తూ కాకినాడలోని అయిదో అదనపు జ్యుడీషియరీ మొదటి తరగతి మేజిస్ట్రేటు కోర్టు తీర్పు చెప్పింది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కాకినాడకు చెందిన బి.శ్రీను అనే వ్యక్తివద్ద ఇదే ప్రాంతం కొమ్మిరెడ్డివారి వీధికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి 2013లో రూ.1.50 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. సదరు అప్పును ప్రసాద్ తీర్చకపోవటంతో శ్రీను కోర్టును ఆశ్రయించాడు. నేరం రుజువు కావడంతో ప్రసాద్‌కు ఆరు నెలల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వరరావు తీర్పు చెప్పారు.

విద్యాపరంగా జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘాలు విద్యలో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు సహకరించాలని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప సూచించారు. ఏపీ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం(టీఎన్‌యూఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అచ్చంపేటలోని తన నివాస గృహంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిఫలితంగానే గతేడాది పదో తరగతి పరీక్షలలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అదే స్ఫూర్తితో మిగతా అన్ని విషయాలలోనూ జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్లాలని చినరాజప్ప సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు టీఎన్‌యూఎస్ సభ్యత్వాలను ఆయన అందచేశారు. కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు కె.జయరాజు, సంఘ జిల్లా నాయకులు ఎన్.కృష్ణమోహన్, కె.ఏడుకొండలు, బి.ఉదయ్‌భాస్కర్, కేవీ రమణమూర్తి, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

హస్తకళా ప్రదర్శనను ఆదరించాలి

గాంధీనగర్: రాష్ట్రంలో చేనేత, హస్తకళాకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లేపాక్షి చేనేత హస్తకళా ప్రదర్శనను జిల్లావాసులు ఆదరించాలని కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ నగర మేయర్ సుంకర పావనిలు కోరారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ చేనేత, జౌళి శాఖ సహకారంతో కాకినాడలో ఏర్పాటు చేసిన లేపాక్షి క్రాఫ్టబజార్ హస్తకళా, చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను మంగళవారం సాయంత్రం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, మేయర్ సుంకర పావనిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత, హస్తకళాకారులను ఆదుకునేందుకు, వారికి సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు లేపాక్షి విక్రయశాలల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈప్రదర్శన, అమ్మకాలు అందరి మనన్నలు అందుకుంటాయన్నారు. ఏపీ హ్యాండిక్రాఫ్ట్ సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ప్రదేశాల్లోని వస్త్రాలు, వస్తువులు అందరికీ అందుబాటు ధరల్లో ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు. నాబార్డు డీడీఎం కేవీఎస్ ప్రసాద్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి తదితరులు ప్రసంగించారు. అనంతరం చేనేత వస్త్రాలను పరిశీలించారు. లేపాక్షి అసిస్టెంట్ మేనేజర్ రాజు, ఎగ్జిబిషన్ ఇన్‌ఛార్జి వీరబాబులు మాట్లాడుతూ ఈప్రదర్శన ఈనెల 13వ తేదీ వరకూ ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకూ కొనసాగుతుందన్నారు.



హస్తకళా ప్రదర్శనలో చేనేత చీరల గురించి ఆసక్తిగా తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి, మేయర్ సుంకర పావనిలు

4న కాకినాడలో జిల్లా ఐకాస సమావేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి(ఐకాస) సమావేశాన్ని కాకినాడలోని ఏపీఎన్జీవో భవన్‌లో ఈనెల 4న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా ఐ.కా.స ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం, కన్వీనర్ టి.కామేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానం (సీపీఎస్) రద్దు కోరుతూ చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈనెల 9న తాలూకా యూనిట్ల వద్ద ధర్నా, 10న కలెక్టరేట్ వద్ద ధర్నా, ర్యాలీ, చలో అసెంబ్లీ నిర్వహించనున్న నేపథ్యంలో దీనిపై చర్చిస్తారని తెలిపారు. జిల్లా ఐ.కా.స సభ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

జూడో పోటీలకు ఎంపిక

జగ్గంపేట, న్యూస్‌టుడే: ఈనెల 9 నుంచి 11 వరకు చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అఖిల భారత అంతర విశ్వ విద్యాలయం జూడో పోటీలకు జిల్లా నుంచి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు జూడో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తాండ్రోతు వీరవెంకటరమణ తెలిపారు. ఈ పోటీల్లో జేఎన్‌టీయూకే నుంచి ఎస్.మహేష్, ఉమామహేష్, త్రిమూర్తులు, వీరవంశీ, శివదీప్, నన్నయవర్సిటీ నుంచి సాయి మణితేజ, యోగేష్, శివ, అర్జున్ ఎంపికైనట్లు రమణ తెలిపారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కోచ్ రమణ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ.10:00)
- ★ సుఖజీవనం (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్యా (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

రైతేరాజు

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. మామిడి తోటల్లో యాజమాన్య, సస్యరక్షణ చర్యలు
2. గ్లాడియోలస్ సాగులో మెలకువలు
3. రబీ, వేసవి వేరుశనగ సాగులో మెలకువలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. అంతటా సేంద్రియ నామజపం ఉత్పత్తులకు విపరీతమైన డిమాండ్
2. చివరి ఆయకట్టుకు చేరని నీళ్లు కాల్వల పూడికలతో నెల్లూరు రైతన్న కన్నీరు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

రాగి పంటలో సస్యరక్షణ

ఈ సీజన్‌లో రైతులు సాగు చేసిన రాగి పంటను పురుగులు, తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయి. నివారణకు ఊటుకూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.వీరయ్య, వి.శిల్పకళ సూచనలు.



అగ్గి తెగులు

గులాబి రంగు పురుగు: ఇది సజ్జ, కొర్ర పంటలను కూడా ఆశిస్తుంది. బాగా ఎదిగిన లార్వాలు లేత గులాబిరంగులో ఉంటాయి. లార్వాలు కాండాన్ని తొలిచి సొరంగాలు చేసి లోపలి భాగాలను తినడంతో మొవ్వు ఎండిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే అవి తెల్ల కంకులుగా మారుతాయి. లార్వా పురుగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు పాకి నష్టపరుస్తాయి. దీని నివారణకు, పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి ఏరివేయాలి. అవసరాన్ని బట్టి ఒకటి, రెండు శాతం మొక్కల్లో పురుగు ఆశించినప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లీటరు నీటికి చొప్పునకలిపి పిచికారి చేయాలి.

అగ్గి తెగులు: ఈ తెగులు నారు మడిలోను, తరువాత నాటిన పంటను ఆశిస్తుంది. ఎదిగిన మొక్కల ఆకులు కణుపులు, వెన్నులపైన దారపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు ఉంటాయి. కణుపులపై తెగులు ఆశిస్తే కణుపులు విరగుతాయి. వెన్నుపై ఆశిస్తే గింజలు తాలుగా మారుతాయి. దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. ముందు జాగ్రత్త చర్యగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఈ తెగులును తట్టుకునే రత్నగిరి, శ్రీచైతన్య, భారతి రకాలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలపై అక్కడక్కడా మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 1 గ్రాము కార్బెండిజిమ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసుకు మించి వాడరాదు. నారు నాటే ముందు బ్లైటాక్స్ లేదా మాంకోజెబ్ 3 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటడం ద్వారా పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లి విత్తే పద్ధతిలో .3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స

జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.



- ★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.
- ★ వ్యాధి సోకినప్పుడు యాంటి బయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.
- ★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.
- ★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.
- ★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.
- ★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రం చేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.
- ★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్దిగా బెల్లం కలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.
- ★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. ఈ మందుల వాడకం ప్రారంభిస్తే 3-5 రోజులపాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో మందులు మార్చకూడదు.
- ★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.



సాయినగర్ శివారులో ఇళ్ల చుట్టూ మురుగు



దోమల ఉత్పత్తి కేంద్రంగా...

మురుగు నడుమ.. నివాసం కనుమా..!



చెరువును తలపించేలా నిల్వచేరిన నీరు

చుట్టూ మురికి కూపాలు... అధ్వాన పరిస్థితులు... దోమలు ఉత్పత్తి కేంద్రాలుగా తయారైన ఈ ప్రాంతం తుని పట్టణంలోని సాయినగర్ శివారు(ఎస్.అన్నవరం పరిధి)లోనిది. ఇక్కడ నివాసముంటున్న వందల కుటుంబాలవారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. అధ్వాన పరిస్థితులకు అద్దం పట్టే ఈ చిత్రాలే అందుకు నిదర్శనం. ఈ ప్రాంతంలో సరైన రహదారులు, కాలువలు లేక స్థానికంగా ఇళ్లలో ఉంటున్నవారు రోజూ యాతనపడుతున్నారు. వర్షాకాలం వస్తే బిక్కుబిక్కుమంటూ కాలం వెలిబుచ్చే వీరు మిగిలిన రోజుల్లో కూడా భయాందోళన చెందాల్సిన పరిస్థితులున్నాయి. మురుగు, వర్షపు నీరు బయటకుపోయే కాలువ వ్యవస్థలేక నిలిచి దుర్వాసన వ్యాపిస్తోందని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ ప్రాంతంపై దృష్టిసారించి శుభ్రత చేకూర్చాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తుని పట్టణం

హైదరాబాద్- కాకినాడ మధ్య ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్(విజయవాడ), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్- కాకినాడ టౌన్‌ల మధ్య ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 07001 నంబరు గల ప్రత్యేక రైలు ఈనెల 9, 11 తేదీల్లో హైదరాబాద్‌లో రాత్రి 8.50కి బయలుదేరి ఉదయం 8 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07002 నంబరు రైలు 10, 12 తేదీల్లో కాకినాడ టౌన్‌లో రాత్రి 7.30కి బయలుదేరి ఉదయం 9 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగుడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది.

పలు రైళ్లకు అదనపు బోగీలు

రైల్వేస్టేషన్(విజయవాడ), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం పలు రైళ్లకు ఈనెల 31వ వరకు అదనపు బోగీలు ఏర్పాటు చేసినట్లు రైల్వే సీపీఆర్ఓ ఉమాశంకర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● రైలు నెంబరు 17255/17256 హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ త్రీటైర్ బోగీ. ● రైలు నంబరు 12796/12795 సికింద్రాబాద్- విజయవాడ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ చైర్‌కార్. ● రైలు నంబరు 07757/07758 విజయవాడ-సికింద్రాబాద్ ప్రత్యేక రైలుకు ఒక ఏసీ చైర్‌కార్. ● రైలు నంబరు 17417/17418 సాయినగర్ షిర్డి-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు ఒక స్లీపర్ బోగీ. ● రైలు నంబరు 07417/07418 తిరుపతి-నాగర్‌సోల్ వారాంతపు రైలుకు ఒక స్లీపర్ తరగతి బోగీ.

ఇరువర్గాల రాజీతో వివాహిత నిరసన విరమణ

కొంతమూరు(క్వారీసెంటర్), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరులో ఓ వివాహిత తన భర్త కావాలని అతడి ఇంటి వద్దే ఆందోళన చేసిన విషయం విదితమే. మూడో రోజు మంగళవారం ఉదయం అత్తింటివారు తనను బయటకు నెట్టేసి ఇంటికి తాళాలు వేసి వెళ్లిపోయారని బాధితురాలు శ్రీలలిత తెలిపింది. ఆమెకు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. సాయంత్రం ఐసీడీఎస్ సీడీపీవో సుశీలకుమారి, అర్బన్ ఎస్పీ రాజకుమారి ఆదేశాల మేరకు షీ టీం వారు బాధితురాలి వద్దకు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. వీరందరి సమక్షంలో ఇరువర్గాల కుటుంబ సభ్యులతో మాట్లాడి రాజీ కుదిర్చారు. దీంతో ఆమె నిరసన విరమించింది.

విమానాశ్రయ సమాచారం

● **జెట్ ఎయిర్‌వేస్:** మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 12.00, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: మధ్యాహ్నం 3.25

● **స్పైస్ జెట్:** సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 11.00

● **ట్రూజెట్:** సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 9.20 (శుక్ర, శని, సోమ, మంగళవారాలు మాత్రమే).

–న్యూస్‌టుడే, కోరుకొండ

ఇద్దరు మహిళలను కాపాడిన బ్లూకోట్

రాజమహేంద్రవరం నేరవార్తలు: గోదావరిలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న ఇద్దరు మహిళలను మహిళా బ్లూకోట్ రక్షించిన సంఘటన 3వ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోరుకొండ మండలం కణుపూరుకు చెందిన ఓ మహిళ గోదావరి రైల్వేస్టేషన్ వద్ద రైలు వంతెనపై నుంచి దూకేందుకు ప్రయత్నిస్తుండగా బ్లూకోట్ గుర్తించి ఆమెను స్టేషన్‌కు తరలించగా ఇన్‌స్పెక్టరు మారుతీరావు ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మరో వృద్ధురాలు పుష్కరఘాట్‌లో ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండగా స్థానికులు నుంచి సమాచారం అందుకుని ఆమెను స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ అందజేశారు.

కారు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

రాజమహేంద్రవరం నేరవార్తలు: కారు ఢీకొని మహిళకు తీవ్రగాయాలైన సంఘటనపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు వివరాలు తెలిపారు. రాజమహేంద్రవరం గ్రామీణం ఆదర్శనగర్‌కు చెందిన కోసూరి ఉమా గంగాభవాని, ఆమె భర్త చంద్రరావు కలిసి ఆసుపత్రి పనిమీద మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంపై ప్రకాష్‌నగర్ వెళ్లారు. తిరిగి ఇంటికి వెళుతుండగా హుకుంపేట కూడలి వద్ద జాతీయ రహదారి దాటుతుండగా బొమ్మూరు వైపు నుంచి వేగంగా వచ్చిన కారు వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో కోసూరి గంగాభవానికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమె రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతోంది.

ఖుస్..

(మొదటి పేజీ తరువాయి) గురిచేసింది. గ్యాస్ పైపులైన్ల నుంచి పూర్తి భద్రత పరంగా సరైన భరోసా ఇచ్చే దిశగా చమురు, సహజవాయు సంస్థలు చొరవ చూపక పోవడంతో గ్యాస్ ఎగసిపడితే చాలు స్థానికులు హడలిపోతున్నారు. కోనసీమలో సముద్ర తీరం వెంబడి అంతర్వేది నుంచి కరవాక వరకు గ్యాస్, ముడి చమురును ఉత్పత్తి చేసే బావులు 80 ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం 12 నుంచి 15 లక్షల క్యూబిక్ మీటర్ల మేర గ్యాస్ ఉత్పత్తి అవుతోంది. మోరి జీసీఎస్ ద్వారా ప్రత్యేకంగా ముడి చమురు సరఫరా అవుతోంది. వివిధ బావుల నుంచి వచ్చే నిక్షేపాలను సమీపంలోని జీసీఎస్, జీజీఎస్‌లకు పైపులైన్ల ద్వారా అనుసంధానం చేస్తారు. వీటిలో పలు చోట్ల గొట్టాలకు కాలం చెల్లడంతో వాటికి తరచూ రంధ్రాలు పడుతున్నా పట్టించుకోక పోవడంతో లీకేజీలకు దారితీస్తున్నాయి. బావుల నుంచి గొట్టాలను అనుసంధానం చేయడంలోనూ సరైన విధానాలను పాటించక పోవడంతో లీకేజీలు జరుగుతున్న సమయంలో అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎక్కడైనా గొట్టానికి రంధ్రం పడి దాని నుంచి గ్యాస్ లీకైతే అందులోకి సరఫరా అవుతున్న నిక్షేపాలు ఏ బావి నుంచి వస్తున్నాయో తెలియడానికి గంటల కొద్దీ సమయం పడుతుండడం గమనార్హం. కేశనపల్లి గ్రూప్ గేదరింగ్ స్టేషన్ పరిధిలోని తూర్పుపాలెంలో సోమవారం గ్యాస్ అధిక పీడనంతో బయటకు ఎగజిమ్మింది. దీంతో ఆ ప్రాంతమంతా పొగమంచును తలపించిన రీతిలో గ్యాస్ వ్యాపించింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గ్యాస్ ఒక్కసారిగా అగ్నికీలగా మారుతుందేమోన్న ఆందోళన వారిని వెంటాడుతోంది. సమాచారం అందుకున్న జీజీఎస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి స్ట్రక్చర్ పరిధిలోని 17 బావులకు సంబంధించి గ్యాస్ సరఫరాను నిలిపివేశారు. గ్యాస్ లీకైన గొట్టం ఏ బావికి చెందినదన్న విషయాన్ని వెంటనే గుర్తించలేని పరిస్థితి నెలకొంది. సాంకేతికంగా ఎంతో పురోగమిస్తున్నా ప్రమాదాల నివారణ పరంగా చేపట్టే కార్యాచరణలో అలక్ష్యం కొనసాగుతోంది.



తూర్పు పాలెంలో పైపులైను లీకేజీ కారణంగా గ్యాస్ 20 మీటర్ల ఎత్తున ఎగసిపడడంతో పక్కనున్న సరుగుడు తోటలు దెబ్బతిన్న చిత్రం

గత ఏడాది ఇలా..

గత ఏడాది అంతర్వేది దేవస్థానం గ్రామ పరిధిలో మూడు పర్యాయాలు గ్యాస్ లీకైంది. మోరి జీసీఎస్ పరిధిలో మొత్తం 9 చోట్ల గ్యాస్ లీకేజీ సంఘటనలు చోటుచేసుకోవడం స్థానికులను హడలెత్తించింది. అయినా ఇప్పటికీ ఇక్కడ సరైనా చర్యలు కానరావడం లేదు. ఆదర్శనగర్‌లో లీకేజీ బావి పైభాగంలోని గొట్టానికి లీకేజీ ఏర్పడడం వల్ల గ్యాస్ ఎగజిమ్మింది. బావిపై భాగంలో లీకేజీ జరిగినప్పుడు దానికి దురదృష్టవశాత్తూ మంటలు తోడైతే ఊహించని ప్రమాదం చోటుచేసుకునే అవకాశముంది. బావి వద్ద జరిగే లీకేజీలను సైతం సరిగా పట్టించుకోవడం లేదన్న ఆవేదన స్థానికుల నుంచి వ్యక్తమవుతోంది. తరచూ రంధ్రాలు పడి గ్యాస్ లీకవుతున్న గొట్టాలను సమూలంగా మార్పు చేయడంపై ఓఎన్జీసీ అధికారులు దృష్టి నిలపాల్సిన అవసరముంది. కేజీ బేసిన్ పరిధిలోని వివిధ క్షేత్రాల్లో సుమారు 740 కిలోమీటర్ల మేర గ్యాస్‌ను సరఫరా చేసే గొట్టాలున్నాయి. ఇందులో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధుల్లో పలు చోట్ల కొత్తగా గొట్టాలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిధిలో సుమారు 120 కిలోమీటర్లకు పైగా గొట్టాలను మార్పు చేయాల్సిన అవసరం ఉందని ఓఎన్జీసీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. వీటిని పూర్తి స్థాయిలో కార్యాచరణ చేయడంలో జాప్యం కారణంగా లీకేజీలు తరచూ ప్రజలను కలవరపెడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై పూర్తిగా దృష్టి సారించి కాలం చెల్లిన గొట్టాలను సమూలంగా మార్పు చేసేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

భూ విజ్ఞానం.. భవితకు సోపానం



→ జియాలజీ కోర్సుతో ఉద్యోగ అవకాశాలు
→ జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థలు

ప్రతి విద్యార్థి లక్ష్యం కోరుకున్న ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడడం. ఇందుకు కోర్సుల ఎంపిక కీలకమైతే. ఆ కోవలోకి చెందినదే జియాలజీ కోర్సు. జిల్లాలో ప్రముఖ చమురు సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కోర్సుకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇటీవల రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఓఎన్జీసీ జాతీయ కార్యశాలలో సైతం నిపుణులు దీనిపై చర్చించారు.

న్యూస్‌టుడే, దేవీచౌక్(రాజమహేంద్రవరం)

పోటీ తక్కువ, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండే కోర్సు భూ విజ్ఞాన శాస్త్రం(జియాలజీ). ఈ కోర్సు చేసిన విద్యార్థులకు జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్, ఖనిజాలు, చమురు అన్వేషణ చేసే ఓఎన్జీసీ, ఎన్టీపీసీ, నాల్కో, హైడ్రోపవర్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వరంగ సంస్థలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ మైనింగ్, ఇతర ప్రైవేటు రంగ సంస్థల్లో సమృద్ధిగా అవకాశాలు ఉంటాయి. . ఇప్పటికే జిల్లాలో చమురు కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహిస్తున్నందున ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు స్థానికంగానే లభించే వీలుంది.



రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలోని జియాలజీ ప్రయోగశాల

ఆర్ట్స్ కళాశాలలో 90 సీట్లు

రాష్ట్రంలో రాజమహేంద్రవరం, అనంతపురం ప్రభుత్వ కళాశాలల్లో జియాలజీలో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో జీఎంపీ(జియాలజీ, మ్యాథ్స్, ఫిజిక్స్), జీఎంసీ(జియాలజీ, మ్యాథ్స్, కెమిస్ట్రీ) కోర్సుల్లో 90 సీట్లు అందుబాటులో ఉన్నాయి. జీజీసీ (జియాలజీ, జాగ్రఫీ, కంప్యూటర్ సైన్స్) కోర్సు గతంలో అందుబాటులో ఉండేది. ఇందులో చేరే విద్యార్థులు లేకపోవడంతో 2012లో తీసివేశారు. మళ్లీ 2016 నుంచి పునఃప్రారంభించారు. ఇంజినీరింగ్ జియాలజీ కోర్సులో 30 సీట్లు ఉన్నా విద్యార్థులు చేరడం లేదు. ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉంటాయనే అపోహతో విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు.

ఏటా 100 ఖాళీల వరకు భర్తీ

ప్రస్తుతం చాలా దేశాలు ఖనిజాలు, చమురు అన్వేషణకు పెద్ద పీట వేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ, భూకంపాలు, సునామి వంటి ప్రకృతి వైపరీత్యాలను విశ్లేషించడంలో జియాలజిస్టుల పాత్ర ఎంతో అవసరం. మౌలిక రంగంలో విస్తృతమవుతున్న నిర్మాణాలు కూడా మరింత డిమాండ్ పెంచాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఏటా పీజీ, యూజీకి సంబంధించి సుమారు 650 మంది విద్యార్థులు కోర్సు పూర్తి చేస్తున్నారు. ఏటా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో సుమారు 100 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. యూపీఎస్సీ ద్వారా జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు వంటి విభాగాల్లో జూనియర్ హైడ్రో జియాలజిస్ట్, అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ వంటి పోస్టులను ఖాళీలకు అనుగుణంగా ఏటా భర్తీ చేస్తారు.



ఆంగ్లంపై పట్టు సాధిస్తే..

జియాలజీలో పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశాలు ఎక్కువగానే ఉంటాయి. అర్హత ఉన్నవారు ఎక్కువగా లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా జియాలజీ అధ్యాపక పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. అధ్యాపకులు చెప్పిన దాంట్లో సగం నేర్చుకున్నా జియాలజిస్టులు కాగలుగుతారు. ఓఎన్జీసీ, గెయిల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఉండడం వల్ల కోస్తాంధ్రలో కోర్సుకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువ. గత ఏడాది 43 పోస్టులకు నోటిఫికేషన్ రాగా ఈ ఏడాది 40కు అవకాశాలున్నాయి. ఆంగ్ల భాషపై పట్టు సంపాదిస్తే ఉద్యోగం సులభంగా సాధించవచ్చు. కోర్సు పూర్తి చేసిన తర్వాత బీఈడీ కూడా చేయవచ్చు.

-డాక్టర్ ఎం.ఆర్.గౌతమ్, జియాలజీ అధ్యాపకుడు, ఆర్ట్స్ కళాశాల



పరిశోధనలపై ఇష్టంతో..

పరిశోధనలపై ఆసక్తితో కోర్సులో చేరాను. జియాలజీలో పరిశోధనలకు సంబంధించిన అంశాలు ఎక్కువగా ఉంటాయి. కోర్సు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. డిగ్రీ చేసిన వారికి తక్కువగా ఉన్నా పీజీ చేసిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు సంపాదించే అవకాశం ఉంటుంది.


-పి.స్వర్ణమౌనిక, బీఎస్సీ జీఎంపీ, తృతీయ సంవత్సరం



మన దగ్గరే అవకాశాలు

మా కుటుంబ సభ్యుల్లో కొంత మంది ఓఎన్జీసీలో పనిచేస్తున్నారు. అవకాశాలు ఎక్కువ ఉంటాయని చెప్పడంతో కోర్సులో చేరాను. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు పొందే వీలుంది. మన జిల్లాలోనూ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కోర్సు పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థల్లో కూడా ఉద్యోగం సంపాదించవచ్చు. అవకాశాలు ఎక్కువ పోటీ తక్కువ.

-కె.అజయ్‌కుమార్, బీఎస్సీ, జీఎంపీ తృతీయ సంవత్సరం





'విజ్ఞానశాస్త్రాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలన్నా, విద్యార్థుల్లో, యువతలో సైన్సుపై ప్రేమానురాగాన్ని పెంచాలన్నా, సైన్సు అంశాన్ని మాతృభాషలోనే నేర్పాలి. విజ్ఞానశాస్త్ర అధ్యయనానికి భాష అడ్డుగోలుగా నిలువకూడదు... విద్యార్థులు శాస్త్రాన్ని సరళతరంగా నేర్చుకోవాలి.
–ప్రధాని నరేంద్రమోదీ(సోమవారం జరిగిన ప్రముఖ శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్ 125వ జయంతి సభలో మాట్లాడుతూ చెప్పిన మాటలు)

అవును నిజమే.. విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారిస్తే అద్భుత ఫలితాలు ఆవిష్కృతమవుతాయి. ఈ దిశగా ప్రయత్నిస్తున్న వారు కొన్ని విజయాలు సాధిస్తున్నారు. దార్శనికత... పర్యావరణంపై ప్రేమ... వ్యవసాయ రంగంపై అనురాగం... వ్యర్థాల నుంచి అర్థాలు వెతుక్కోవాలనే తపన... ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి... ప్రస్తుత, భావితరాలకు విజ్ఞానశాస్త్ర ఫలాలను అందించాలన్న తాపత్రయం ఇవన్నీ బాలమేధావుల సృష్టి గురించే... చేయాలన్న తృష్ణ, సాధించాలనే పట్టుదల, కొత్తదనాన్ని ఆవిష్కరించాలనే ఆలోచనలు చేస్తే ఆశించిన ఫలితం తప్పకుండా వస్తుంది. విజ్ఞానశాస్త్రం వైపునకు భావితరాన్ని మళ్లించడానికి జిల్లా సైన్సు యంత్రాంగం ప్రయత్నిస్తూనే ఉంది. అందులో భాగంగానే విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు, ఇన్‌స్పైయిర్ ప్రదర్శనలు, బాలల సైన్సు కాంగ్రెస్, జవహర్‌లాల్ నెహ్రూ వైజ్ఞానిక ప్రదర్శనలు ఇలా రకరకాల పోటీలకు విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలో విజ్ఞానశాస్త్రంలో మన ప్రస్థానాన్ని ఓసారి పరికిస్తే...

భావితరం.. విజ్ఞాన స్వరం..

▸ నేటి నుంచి రాష్ట్రస్థాయి విజ్ఞానశాస్త్ర ప్రాజెక్టుల పోటీలు ▸ బయలుదేరిన జిల్లా విద్యార్థులు, మార్గదర్శకులు

న్యూస్‌టుడే, పామర్రు

నేటి నుంచి మూడు రోజుల పాటు నెల్లూరులో విజ్ఞానశాస్త్ర పరిశోధనల ప్రాజెక్టుల ప్రదర్శనలు ప్రారంభమవుతున్నాయి. జిల్లా నుంచి ఈ పోటీల ప్రస్థానాన్ని పరిశీలిస్తే... రాష్ట్ర స్థాయి వరకు చెప్పుకోదగ్గ స్థాయిలో ఎంపికవుతున్నా.. అక్కడ నుంచి జాతీయస్థాయికి వెళ్లినవి తక్కువ ఉంటున్నాయి. ప్రస్తుతం 45వ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ గణిత, విజ్ఞాన శాస్త్ర, పర్యావరణ ప్రదర్శనల్లో జిల్లా నుంచి 18 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. ఇందులో బాగున్న నాలుగు ప్రాంతీయ దక్షిణ రాష్ట్రాల ప్రదర్శనకు అక్కడ బాగుంటే జాతీయ స్థాయికి ఎంపికవుతాయి. ఈ పోటీల్లో 2015-16 సంవత్సరంలో పామర్రుకు చెందిన విద్యార్థిని అనుసూరి మధుప్రియ, మార్గదర్శక ఉపాధ్యాయుడు ప్రక్కి వీరబ్రహ్మానందం ప్రాజెక్టు జాతీయ స్థాయి ప్రదర్శనల్లో పాల్గొని ప్రత్యేక బహుమతి పొందింది. 2017లో ఒక్క ప్రాజెక్టు కూడా జాతీయ స్థాయికి వెళ్లలేదు. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి వెళ్లాయి. ప్రస్తుతం నెల్లూరులో నిర్వహించే పోటీల్లో ఈ సారి కనీసం ఒకటి అయినా జాతీయ స్థాయికి వెడుతుందనే ఆశాభావంతో విద్యార్థులను జిల్లా సైన్సు అధికారులు తర్ఫీదునిస్తున్నారు.



జాతీయ స్థాయిలో పాల్గొన్న పామర్రు విద్యార్థి ప్రాజెక్టు

నెల్లూరులో రాష్ట్రస్థాయి పోటీలు...

జనవరి 3,4,5, తేదీల్లో జేఎన్ఎన్ఎంఎస్ఈఈ పోటీలు రాష్ట్రస్థాయిలో నెల్లూరులో నిర్వహిస్తారు. జిల్లాలో జరిగిన పోటీల్లో 172 ప్రదర్శనాంశాలు పాల్గొన్నాయి. అందులో నుంచి 18 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. ఇందులో ఆరు ప్రాజెక్టులు విద్యార్థులు వ్యక్తిగతంగా చేసినవి ఉండగా, ఆరు ప్రాజెక్టులు బృందంగా చేసినవి, ఆరు ప్రాజెక్టులు ఉపాధ్యాయులు చేసినవి ఉన్నాయి. విద్యార్థుల ప్రాజెక్టులు మాత్రమే జాతీయస్థాయి పోటీలకు ఎంపికవుతాయి.

గతం నుంచి స్ఫూర్తి పొందాలి...

జాతీయ స్థాయిలో మెరిసిన మధుప్రియ ప్రాజెక్టు: ఈ ప్రదర్శనల్లో జిల్లా నుంచి 2015-2016లో జాతీయస్థాయి పోటీలకు పామర్రు ప్రాజెక్టు వెళ్లింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు తడిచిన ధాన్యాన్ని అరబోసే యంత్రాన్ని అనుసూరి మధుప్రియ విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుడు ప్రక్కి వీరబ్రహ్మానందం సహాయ సహకారాలు తీసుకుని చేసింది. ఆ ప్రాజెక్టు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందింది. బెంగళూరు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ఆకర్షణీయ ప్రాజెక్టులను కొన్ని అంశాలు జోడించి రూపకల్పన చేస్తే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్న రామచంద్రపురం జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని డి.సుస్మిత చెప్పింది. ఈ ప్రాజెక్టు దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ స్థాయి పోటీల్లో ప్రశంసలు అందుకుంది. భూతాపానికి విరుగుడుగా కాలుష్యవాయువు కార్బన్‌డైఆక్సైడును ఇంధనంగా మారిస్తే ఫలితం ఉంటుందని కాకినాడ ఎంఎస్ఎన్ ఛారిటీస్ పాఠశాల విద్యార్థిని వి.సరిత ప్రాజెక్టు కూడా దక్షిణ రాష్ట్రాల స్థాయి ప్రదర్శనల్లో ప్రశంసలు పొందింది. .

మంచి ప్రాజెక్టులున్నాయి...


ఈ సారి కూడా చాలా మంచి ప్రాజెక్టులున్నాయి. కరప వారు చేసిన కోడి ఈకల నుంచి బయో డీజిల్ తయారీ, ద్రాక్షారామ విద్యార్థులు చేసిన విజ్ఞానశాస్త్ర గ్రామం, హసన్‌బాద విద్యార్థులు చేసిన ఎకో ఏసీ, తుని విద్యార్థులు చేసిన ప్రత్యామ్నాయ ప్లాస్టిక్ పదార్థాలు తదితర ప్రాజెక్టుల్లో కనీసం మూడు అయినా సదరన్ స్థాయి పోటీలకు ఎంపికవుతాయని సైన్సు అధికారులు భావిస్తున్నారు.



విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం..

జిల్లా నుంచి విజ్ఞానశాస్త్ర పరిశోధన ప్రయోగాల్లో ఎక్కువ మంది పాల్గొనేలా తగిన విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. గతంతో పోలిస్తే విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తి పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రదర్శనల్లో జిల్లా నుంచి ఎక్కువ ప్రాజెక్టులు పాల్గొనేలా చేస్తున్నాం. ఈ సారి 45 జెఎన్ఎన్ఎంఎస్ఇఇ పోటీల్లో కచ్చితంగా రెండు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి వెళ్తాయనుకుంటున్నాం.

-జి.వసంతకుమార్, జిల్లా సైన్సు అధికారి





వి.సరిత

సదరన్ రాష్ట్రాల స్థాయి పోటీల్లో పాల్గొన్న కాకినాడ విద్యార్థి ప్రాజెక్టు

స్మార్ట్ సేవలకు సిద్ధం!

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: స్త్రీ శిశు సంక్షేమానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలే ఆయువుపట్టు. కీలకమైన ఈ సేవలు రాష్ట్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకు ఇన్నాళ్లూ క్షేత్ర స్థాయి పరిశీలనలే ఆధారమయ్యేవి. ఇప్పుడు సాంకేతికత సాయంతో రోజువారీ సేవలను ఎప్పటికప్పుడు తెలుసుకొనే వీలుంది. కొత్త సాఫ్ట్‌వేర్‌తో కూడిన స్మార్ట్ చరవాణిలను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించడం... వాటి వినియోగంపై వారికి శిక్షణ అందిస్తుండడంతో ఇది సాధ్యమైంది. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్‌ల ద్వారా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవల నమోదు ప్రక్రియ జిల్లాలో మూడు నెలల పాటు ట్రయల్ రన్‌గా చేపడుతున్నారు. ఫిబ్రవరి నుంచి పూర్తిస్థాయిలో సాఫ్ట్‌వేర్ ద్వారానే వివరాలు నమోదుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 27 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో పనిచేస్తున్న 5,446 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లను అందజేశారు. జిల్లాలో 38,523 మంది గర్భిణులు, 39,491 మంది బాలింతలు, 0-6 సంవత్సరాల వయసు కలిగిన చిన్నారులు 3,51,594 మంది అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చిన తరువాత సాఫ్ట్‌వేర్ ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తల బయోమెట్రిక్ హాజరు నుంచి కేంద్రాల్లో గుడ్లు, ఇతర సరకులు తీసుకునే లబ్ధిదారుల వివరాలతో కూడిన నివేదికలను చరవాణిలో నమోదు చేసి పంపుతున్నారు. చరవాణిలో సీఐఎస్‌ను అనుసంధానం చేయడంతో ఆ వివరాలన్నీ కమిషనరేట్ స్థాయిలో తెలుసుకొని లోపాలను సరిదిద్దే అవకాశం కలుగుతోంది.



సాఫ్ట్‌వేర్ ఇక్కట్లు.. అవగాహన లోపం..

ప్రస్తుతం జిల్లాలో స్మార్ట్‌ఫోన్లను అంగన్‌వాడీ కార్యకర్తలు వినియోగిస్తున్నా కొన్నిచోట్ల సాఫ్ట్‌వేర్ సరిగా పనిచేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చరవాణి వినియోగం.. సాఫ్ట్‌వేర్‌లో నమోదు వంటి విషయాలపై శిక్షణ ఇచ్చినా కొంతమంది కార్యకర్తలు సరైన అవగాహన లేకపోవడంతో వివరాల నమోదులో కొంత ఇబ్బందిపడుతున్న పరిస్థితులున్నాయి. ఈ క్రమంలోనే కార్యకర్తలకు చరవాణిలు అలవాటయ్యే వరకూ మూడు నెలల పాటు ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నారు. అంటే ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ఎప్పటిలాగే రికార్డులు నిర్వహించడంతో పాటు ప్రతి రోజూ ఆ వివరాలను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసి స్మార్ట్‌ఫోన్ ద్వారా పంపిస్తున్నారు. ఫిబ్రవరి నుంచి పూర్తిగా సాంకేతికతతోనే నిర్వహించనున్నారు.

పారదర్శకత కోసం...

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలు పూర్తి పారదర్శకతతో ఉండేందుకు ఈ కొత్త విధానం దోహదపడుతుంది. ప్రస్తుతం ట్రయల్‌రన్ కొనసాగుతోంది. ఎక్కడైనా సమస్యలు ఉంటే తక్షణమే ఆయా ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని సెక్టార్ పర్యవేక్షకుల దృష్టిని తీసుకువచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించాం.

- సీతామహాలక్ష్మి, పీడీ, ఐసీడీఎస్

బాల క్యాలెండర్ భళా..

సరైన శిక్షణ ఇస్తే చిన్నారులు అద్భుతాలు సాధిస్తారు. ఆ చిట్టి బుర్రలలో సృజనాత్మకత వెల్లివిరుస్తుంది. ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లలు క్యాలెండర్ చూసి తేదీ చెప్పడమే కష్టం. అటాంటిది ఆ పాఠశాల చిన్నారులు ఉపాధ్యాయుల సూచనలు, సలహాలతో ఏకంగా 2018 క్యాలెండర్‌లను స్వయంగా తయారు చేసి వాటిని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, గవర్నర్లకు పంపారు. క్యాలెండర్‌లో తిథులు, వారం, రోజులు వంటివి పొందుపర్చారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు.

▮ రూపొందించి రాష్ట్రపతి, ప్రధానికి పంపిన చిన్నారులు ▮ ర్యాలి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభ

న్యూస్‌టుడే, ఆత్రేయపురం


నాలుగో తరగతి గణిత శాస్త్రంలో క్యాలెండర్, కొలమానం అనే అధ్యాయం ఉంది. దీని ఆధారంగా విద్యార్థులతో క్యాలెండర్ తయారు చేయించాలనే ఆలోచన ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్‌కుమార్‌కు తట్టింది. దాంతో పాఠశాలలోని గణిత ఉపాధ్యాయుల సహాయంతో చిన్నారులతో క్యాలెండర్ తయారు చేయించడానికి సిద్ధపడ్డారు. పాఠశాలకు ఓ గుర్తింపు తేవాలన్న ఉద్దేశంతో చిన్నారులు తయారు చేసిన క్యాలెండర్లను ప్రధాని మోదీ తదితర నేతలకు పంపాలని సంకల్పించారు. అనుకున్నదే తడవుగా క్యాలెండర్ రూపకల్పనకు శ్రమించారు. పాఠశాలలో చదువుకు విఘాతం కలగకుండా ఖాళీ సమయాన్ని వినియోగించుకున్నారు. పని అనుభవం విషయంపై ఉపాధ్యాయులు బోధించేటప్పుడు వ్యర్థాలు తదితర వాటితో ఉపయోగపడే వస్తువులు ఎలా తయారు చేయాలో నేర్చుకున్నారు. ఆ క్రమంలోనే క్యాలెండరును కూడా రూపొందించాలని భావించారు.



క్యాలెండర్ రూపొందిస్తున్న విద్యార్థులు

పనికిరాని పేపర్లతో..

ఈ క్యాలెండర్లు తయారు చేయడానికి చిన్నారులు పూర్తిగా ఒక వైపు వాడేసిన ఏ-4 షీట్లను వాడారు. సాధారణంగా పాఠశాలల్లో పరీక్షల సమయంలో ప్రశ్నపత్రాలు తదితర వాటిని ఏ-4 షీట్లపై ముద్రిస్తారు. వీటిలో ఓ వైపు మాత్రమే ప్రింటింగ్ వస్తుంది. మరోవైపు ఖాళీగా ఉంటుంది. ఆ ఖాళీగా ఉన్న 12 షీట్లలో క్యాలెండర్‌ను రూపొందించారు. దీనికి కావలసిన పెన్సిల్, కలర్లు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు సమకూర్చారు. డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా భారతీయ ప్రముఖ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి రోజు ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ తయారు చేశారు. ఈ క్యాలెండర్లను డిసెంబరు 28వ తేదీన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెకంయ్యనాయుడు, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్‌కు పోస్టు ద్వారా పంపించి, శుభాకాంక్షలు తెలిపారు.



తయారైన క్యాలెండర్లు



వినూత్న రీతిలో శుభాకాంక్షలు

చదువు అంటే మార్కులు సంపాదించడమే కాదు విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించడం అని మా ఉపాధ్యాయులు మాకు బోధించారు. ఈ నేపథ్యంలోనే వినూత్నంగా ఏదైనా చేయాలనే ఉద్దేశంతో క్యాలెండర్‌ను రూపొందించడం నేర్చారు. అందరిలా కాకుండా మేము ఈ కొత్త సంవత్సరానికి మా క్యాలెండర్‌తో శుభాకాంక్షలు తెలియజేయాలని ఇవి తయారు చేశాం.

-పేరూరి అంజలి, 4వ తరగతి, అంకంపాలెం



రామానుజన్‌కు నివాళి

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పిస్తూ మేము ఈ క్యాలెండర్ రూపొందించాం. గణితం అంటే మాకు చాలా కష్టం అనిపించేది. మా ఉపాధ్యాయులు మాత్రం ఎంతో సులువుగా అర్థమయ్యేలా బోధిస్తున్నారు.

-చింతకాయల శ్రీను, 4వ తరగతి



అందరిలో మేము ప్రత్యేకం

2018 సంవత్సరంలో అందరి కంటే మేము ప్రత్యేకంగా నిలవాలని ఈ క్యాలెండర్‌ను రూపొందించా. విభిన్న రీతిలో మన నాయకులకు శుభాకాంక్షలు తెలపడానికి ఈ పని చేశారు. అందరి జీవితాలు రంగులమయం కావాలని వివిధ రంగులు ఉపయోగించి వీటిని తయారు చేశాం.

-ర్యాలి వీరేంద్ర, 4వ తరగతి

సాహితీ హేమంతం.. తెలుగు వైభవం

◆ ప్రముఖ కవులు, కళాకారుల స్ఫూర్తితో సేవలు
◆ రాజోలులో ఏళ్లకాలంగా భాషాభిమాన కృషి

న్యూస్‌టుడే, మామిడికుదురు, రాజోలు

సాహితీ లోకంలో ధ్రువతారగా వెలుగొందిన మహాకవి పద్మభూషణ్ బోయి భీమన్న, కర్ణాటక సంగీత వాగ్గేయకారుడుగా విశ్వవ్యాప్తంగా 25 వేలకు పైగా సంగీత ప్రదర్శనలు చేసిన పద్మభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ వంటి ఎందరో కవులు, కళాకారులకు నిలయమైన రాజోలు ప్రాంతం దశాబ్దాల కాలంగా సాహితీ సేవల్లో మమేకమైంది. ఎందరో ఉద్దండ కవులు, ప్రముఖ రచయితలు ఈ ప్రాంతానికి సుపరిచితులయ్యారు. తెలుగు భాషా సాహిత్య అభిమానంతో నిరంతరాయంగా చేస్తున్న కృషి ఎందరిలోనో స్ఫూర్తి మంతంగా నిలుస్తోంది. సాహితీ సభలు, భాషాభిమానాన్ని చాటిచెప్పే రచనలతో విలక్షణంగా అలరిస్తున్నారు. తెలుగు సాహిత్య చరిత్రను అందరికీ వివరిస్తూ, కవిత్వాన్ని వినిపిస్తూ భాషాభిమానులకు అండగా నిలుస్తున్నారు.

స్రవంతిలా.. దీప్తిమంతంగా

తెలుగు సాహిత్య వికాసానికి ఎందరో తమ వంతు కృషి అందించారు. కలాల్లోంచి, గళాల్లోంచి చక్కని భాషా సౌందర్యాన్ని ప్రభవింపజేశారు. సాహితీవేత్తలకు నిలయమైన రాజోలులో భాషాభిమానులు, కవులు, వర్ధమాన రచయితలు పలువురు సాహిత్యాన్ని, పాండిత్యాన్ని మరింతగా అందరికీ చేరువ చేస్తూ అమ్మభాషకు మరిన్ని సొబగులు అద్దుతున్నారు. 1982లో ఇక్కడ సాహితీ స్రవంతి ఏర్పాటైంది. 1996లో సాహితీ హేమంతంగా, 2010లో సాహితీ హేమంత సంస్థగా కవులు, రచయితలను ప్రోత్సహిస్తూ ఎన్నెన్నో సాహితీ సేవా కార్యక్రమాలను నిర్వహించింది. మొగలికుదురుకు చెందిన శ్రీశ్రీపాద శ్రీరామ మూర్తి(శ్రీశ్రీశ్రీ) సాహితీ స్రవంతితో, రాజోలుకు చెందిన డాక్టర్ అల్లూరు రాజకుమారి 1996 నుంచి ఏటా డిసెంబర్లో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ కవులు సినారె, అద్దేపల్లి రామోహనరావు, మహీధర రామమోహనరావు, మధునాపంతుల సత్యనారాయణ, బెజవాడ గోపాలరెడ్డి, కేతు విశ్వనాథరెడ్డి వంటి ఎందరో ఉద్దండులు ఇక్కడికి వచ్చి భాషాభిమానికి మరింత ప్రేరణగా నిలిచారు. గరికపాటి నరసింహారావు, తనికెళ్ల భరణి, సుద్దాల అశోక్‌తేజ, నండూరి రాజగోపాల్, కడిమెళ్ల వరప్రసాద్, ఆకెళ్ల రాఘవేంద్రరావు, పాపినేని శివశంకర్ వంటి ఎందరో కవులు, కళాకారులు ఇక్కడి సాహితీ సభల్లో పాల్గొన్నారు. దార్ల పెదబాబు అధ్యక్షుడిగా, పొన్నాడ హనుమంతరావు గౌరవ అధ్యక్షుడిగా 12 మంది సభ్యులతో ఏర్పాటైన రాజోలు సాహితీ హేమంతం సంస్థ ఆ దిశగా భాషాభిమానులు, కళాభిమానులకు తెలుగు తియ్యదనాన్ని అందిస్తోంది. తెలుగు వైభవాన్ని కీర్తిస్తూ, తెలుగు సాహిత్యాన్ని శ్లాఘనీయం చేస్తూ నిర్వాహకులు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. స్థానికంగా పొన్నాడ హనుమంతరావు, వాడ్రేవు రమాదేవి, ఎమ్మెస్ సూర్యనారాయణ, పొన్నపల్లి శ్రీరామారావు తదితరులు ఎందరో పలు రచనలతో తెలుగు వెలుగుకు తమ వంతు కృషి అందిస్తున్నారు. తెలుగు భాషాభివృద్ధికి, సాహిత్య వికాసానికిగాను సాహితీ సంస్థ ద్వారా అందరి సహకారంతో కృషి చేస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు దార్ల పెదబాబు తెలిపారు. ఎందరో సాహితీ వేత్తలు అందించిన తెలుగు భాషా వైభవాన్ని అందరికీ నిత్యనూతనంగా అందించేందుకు, సాహితీ సారస్వత సంపదను భాషాభిమానులు, సృజనశీలురుకు అందించేందుకు అక్షర ఉద్యమాన్ని చేపట్టామన్నారు. అందరి సహకారంతో దీనిని మరింత తేజోవంతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలూ కృషి చేస్తామన్నారు.



సాహిత్యం, చరిత్రపై కొన్ని పుస్తకాలు



రాజోలులో జరిగిన సాహితీ సభలో మాట్లాడుతున్న సినీగీత రచయిత సుద్దాల అశోక్‌తేజ (దాచిన చిత్రం)



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.


■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.

'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి

ఫైనల్స్‌కు పందెం కోళ్లు

తుది దశకు చేరుకున్న 'ఈనాడు' జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు



క్త్రెట్ పీజీ జట్టు విజయానందం

న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్(కాకినాడ)

'ఈనాడు- ఈతరం' క్లబ్ ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల సహకారంతో కొనసాగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్ 2017 జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు చివరిదశకు చేరుకున్నాయి. చరిత్ర మళ్లీ పునరావృతం అయింది. పరుగుల వరద పారింది. సిక్సర్ల మోత మోగింది. కాకినాడ రంగరాయ వైద్యకళాశాల క్రీడా మైదానంలో మంగళవారం జూనియర్, సీనియర్స్ విభాగంలో సెమీఫైనల్స్‌లో జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. గతేడాది మాదిరి జూనియర్స్, సీనియర్స్ విభాగంలో క్త్రెట్ విద్యాసంస్థలకు చెందిన క్రీడాకారులు ఫైనల్స్‌కు ప్రవేశించారు. సీనియర్స్ ఫైనల్స్‌లో క్త్రెట్ ఇంజనీరింగ్, క్త్రెట్ పీజీ జట్లు, జూనియర్స్ విభాగంలో క్త్రెట్, శ్రీచైతన్య జూనియర్ కళాశాలల జట్లు తలపడనున్నాయి.



శ్రీచైతన్య క్రీడాకారుడి బ్యాటింగ్



క్త్రెట్ జూనియర్స్ విజయోత్సాహం

ఒక్క పరుగు అందించిన విజయం

● జూనియర్స్ విభాగం తొలి సెమీ ఫైనల్స్‌లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, గ్త్రెట్ పాలిటెక్నిక్ కళాశాల జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో శ్రీచైతన్య జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గ్త్రెట్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. ఈ జట్టులో ఐ.వినోద్ 21, సత్యప్రవీణ్ 14 పరుగులు చేశారు. అనంతం బ్యాటింగ్ చేసిన శ్రీచైతన్య జట్టు అనూహ్య పరిణామాల మధ్య విజయం సాధించింది. 10 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 60 పరుగులు చేసింది. ఆఖరి బంతికి ఒకపరుగు చేయాల్సి ఉండగా బ్యాట్స్‌మేన్ తెలివిగా బ్యాట్‌ను తాకించి బాల్ క్రీజులో ఉండగానే పరుగు తీసి జట్టుకు విజయాన్నందించాడు. ఈ జట్టులో ఎం.సతీష్‌కుమార్ 21 బంతుల్లో 25 అద్భుతమైన బ్యాటింగ్ చేసి జట్టును ఫైనల్స్‌కు చేర్చాడు.

క్త్రెట్‌కు వి'జయరాం'

● చైతన్య కళాశాలతో జరిగిన మరో మ్యాచ్‌లో క్త్రెట్ జట్టు విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చైతన్య జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 104 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో ఎ. సురేంద్ర మెరుపు ఇన్నింగ్స్ ఆడి 19 బంతుల్లో(4 సిక్స్‌లు, 3 ఫోర్లు) 44 పరుగులు సాధించాడు. కె.శివతేజ 25 బంతుల్లో 29 పరుగులు చేయడంతో చైతన్య జట్టు 104 పరుగులు సాధించింది. భారీ లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన క్త్రెట్ జూనియర్లు మొదట్నుంచి నెమ్మదిగా ఆడుతూ వచ్చారు. డబుల్స్, ఫోర్లు కొడుతూ స్కోరు బోర్డును పరుగెత్తించినప్పటికీ రన్‌రేట్ నెమ్మదిగా వెళ్లింది. ఈదశలో క్త్రెట్ చేయాల్సిన స్కోరు 15 బంతుల్లో 40 పరుగులకు చేరింది. దీంతో క్త్రెట్‌కు ఓటమి తప్పదనుకున్నారు. ఆ సమయంలో బరిలోకి దిగిన ఎం.జయరాం క్రీజులోకి రాగానే 3 సిక్స్‌లు, 3 ఫోర్లతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఓడిపోతుందనుకున్న జట్టుకు విజయావకాశాలు కల్పించాడు. దీంతో ఆఖరి ఓవరుకు 11 పరుగులు చేయాల్సి వచ్చింది. ఆఖరి ఓవర్లో మొదటి బంతికి సింగిల్, రెండో బంతికి పరుగులివ్వకుండా చైతన్య బౌలరు కష్టపడినప్పటికీ క్రీజులో ఉన్న జయరాంకు సింగిల్ తీసి ఇవ్వగా ఒక్క బంతి ఉండగా ఒక ఫోర్, సిక్స్ కొట్టి జట్టుకు విజయాన్నందించాడు. దీంతో జట్టులో హర్షాతిరేకాలు మిన్నంటాయి.

3-1-2018 బుధవారం తలపడనున్న జట్ల వివరాలు....

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-ఎ గ్రౌండ్‌లో...
(సీనియర్ విభాగం)

- ఉదయం 8 గంటలకు: క్త్రెట్, కోరంగి × క్త్రెట్ పి.జి., కోరంగి

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల-బి గ్రౌండ్‌లో...
(జూనియర్ విభాగం)

- ఉదయం 8 గంటలకు: శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, రాజమహేంద్రవరం × క్త్రెట్ డిప్లమో, కోరంగి

సీనియర్స్ .. వన్ సైడ్ వార్

● జేఎన్టీయూ కళాశాలతో జరిగిన మ్యాచ్‌లో క్త్రెట్ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన క్త్రెట్ జట్టు 10 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది. ఈ జట్టులో సాయికుమార్ 17 బంతుల్లో 24, ప్రభాకర్ 15 బంతుల్లో 18, బాబి 8 బంతుల్లో 15 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జేఎన్‌టీయూ జట్టు వికెట్లు జారవిడుచుకుంటూ మ్యాచ్‌పై పూర్తిగా పట్టు కోల్పోయింది. ఈ జట్టులో క్రీడాకారులెవ్వరూ రెండంకెల స్కోరు సాధించలేకపోయారు. క్త్రెట్ జట్టులోని బౌలర్లు రాజ్‌కుమార్ 2 ఓవర్లకు కేవలం 5 పరుగులిచ్చి 3 వికెట్లు, అవినాష్ 6 పరుగులిచ్చి 2, వెంకటరాజా 7 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి జేఎన్టీయూకేను దెబ్బతీశారు. దీంతో జేఎన్టీయూ జట్టు 8.4ఓవర్లకు 33 పరుగులు చేసి ఆలౌటయ్యారు.

వీరబాబు మళ్లీ ఇరగదీశాడు

● పీఆర్ డిగ్రీ కళాశాల జట్టుతో జరిగిన మ్యాచ్‌లో క్త్రెట్ జట్టు విజయం సాధించింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న క్త్రెట్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 119 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో వీరబాబు అద్భుతమైన ఇన్నింగ్స్ నమోదు చేశాడు. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో రెండు అర్ధ సెంచరీలు చేసి మంచి ఊపుమీదున్న వీరబాబు సెమీఫైనల్స్‌లోనూ సత్తాచాటాడు. 22 బంతుల్లో(3 సిక్స్‌లు, 6 ఫోర్లు) 50 పరుగులు చేశాడు. దుర్గాపవన్ 29 బంతుల్లో(ఒక సిక్స్, 6 ఫోర్లు) 38 పరుగులతో వీరబాబుకు చక్కటి సహకారాన్నందించాడు. దీంతో ఆ జట్టు 119 భారీ స్కోరు సాధించింది. అనంతరం బరిలోకి దిగిన పీఆర్ డిగ్రీ కళాశాల జట్టు మొదటి ఓవర్ నుంచే వికెట్లను కోల్పోయి 60 పరుగుల వద్ద ఆటను ముగించింది. ఈ జట్టులో కిరణ్ 21 మినహా ఎవ్వరూ చెప్పుకోదగ్గ స్కోరు సాధించలేకపోయారు. క్త్రెట్ జట్టులోని నానాజీ 12 పరుగులిచ్చి 3 వికెట్లు సాధించాడు. దీంతో క్త్రెట్ పీజీ జట్టు ఫైనల్స్‌కు ప్రవేశించింది.

ఘనంగా భీమేశ్వరస్వామి జన్మనక్షత్ర పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరునికి జన్మనక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం తెల్లవారు జామున ఆలయ ట్రస్టు బోర్డు, ఈవో ఆధ్వర్యంలో స్వామివారి జన్మనక్షత్ర పూజలు నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వర పూజ, మహన్యాస పూజలు నిర్వహించారు. అనంతరం స్వామికి స్వచ్ఛమైన ఆవుపాలతో అభిషేకం నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల సందర్శన నిమిత్తం ఏర్పాటు చేశారు. ఉపముఖ్యమంత్రి దంపతులకు ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, ఈవో నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆలయ ఆవరణలోని కాలభైరవుని ఆలయాన్ని, ఉపాలయాలను దర్శించుకున్నారు. స్వామిని దర్శించుకునేందుకు పట్టణం, ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

చింతూరులో ఎంవీఐ కార్యాలయం ఏర్పాటు

నేడు ప్రారంభించనున్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

చింతూరు, న్యూస్‌టుడే: విలీన మండలాలకు ప్రధాన కార్యాలయాలు ఒక్కొక్కటిగా సమకూరుతున్నాయి. ఇప్పటికే పలు డివిజన్ స్థాయి కార్యాలయాలు ఏర్పాటు కాగా ప్రస్తుతం కొత్తగా మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ప్రాంభం కానుంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప బుధవారం దీనిని ప్రారంభించనున్నారు.

విభజన తరువాత..

రాష్ట్ర విభజన తరువాత విలీన మండలాల్లో వాహన రిజిస్ట్రేషన్, పన్నులు, ఇతర చెలింపులపై గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ మండలాల్లోని వాహనాల దస్త్రాలు తూర్పుగోదావరి జిల్లాలో చూపించకపోవడంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. కొన్నాళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం వాహన చట్టంలో తీసుకు వచ్చిన మార్పులతో చాలా మంది వాహనదారులు వాటిని సరిచేయించుకునేందుకు రాజమహేంద్రవరం వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కొత్తగా డ్రైవింగ్ లైసెన్సులు మంజూరుకు, పాతవి నవీకరణకు రాజమహేంద్రవరం వెళుతున్నారు. రాష్ట్ర విభజన తరువాత మండలంలోని చట్టీలో ఎంవీఐ చెక్‌పోస్టు, కార్యాలయాన్ని ఏర్పాటు చేసినా ప్రభుత్వం అందించే సేవలు అందుబాటులోకి రాలేదు. ప్రస్తుతం ఈ కార్యాలయం ఏర్పాటుతో విలీన మండలాల్లో వాహనదారులకు కష్టాలు తీరనున్నాయి. ఉపముఖ్యమంత్రి చినరాజప్ప బుధవారం ఉదయం 9.55 గంటలకు చింతూరులో ఏర్పాటచేసిన ఎంవీఐ కార్యాలయాన్ని ప్రారంభించి, ఐటీడీఏ అదనపు గదులు, పోలవరం ఆర్అండ్ఆర్ సెల్ ఏర్పాటుకు నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణాలకు శంఖుస్థాపన చేస్తారు. అనంతరం ఎటపాక మండలం నెల్లిపాకలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం కూనవరం మండలంలోని కోతులగుట్టలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయానికి చేరుకుని తిరిగి కాకినాడకు బయిలుదేరుతారు.



చింతూరులో ప్రారంభానికి ముస్తాబయిన ఎంవీఐ కార్యాలయం



తాళ్లరేవు సీహెచ్‌సీలో వైద్యుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో చెంచయ్య

మాతా శిశు సంరక్షణే లక్ష్యంగా పని చేయాలి

డీఎంహెచ్‌వో చెంచయ్య

తాళ్లరేవు, న్యూస్‌టుడే: అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేసేవిధంగా వైద్యులు కృషి చేయాలని డీఎంహెచ్‌వో చెంచయ్య అన్నారు. మండల కేంద్రంలోని తాళ్లరేవు సీహెచ్‌సీని ఆయన మంగళవారం పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులు, ఓపీ, వైద్యులు హాజరు పట్టికను తనిఖీ చేశారు. నెలవారీ చేస్తున్న శస్త్ర చికిత్సలు, ఎన్జీఆర్ ఆరోగ్య సేవలు అందిస్తున్న తీరుపై ఆరా తీశారు. గర్భిణులకు నెలవారీ అందిస్తున్న సేవలకు సంబంధించి దస్త్రాలను చూశారు. తరువాత ఆసుపత్రి భవనంలో చేపడుతున్న అభివృద్ధి పనులను తిలకించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యురాలు జె.శ్రీనివాసా, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పెమ్మెత్స చంటిరాజు, వైద్యులు గోపాలరావు, శశిధర్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకున్న కేసులో ప్రభుత్వ ఉద్యోగికి జైలు

విజయవాడ న్యాయ విభాగం, న్యూస్‌టుడే : లంచం తీసుకున్న కేసులో ప్రభుత్వ ఉద్యోగికి రెండేళ్ల జైలు, రూ.20 వేల జరిమానాను విధిస్తూ విజయవాడ ఏసీబీ న్యాయ స్థానం న్యాయమూర్తి వెంగయ్య మంగళవారం తీర్పు చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరపురానికి చెందిన బాధితుడు రామలింగేశ్వరరాజు స్థానికం సెవెన్ హిల్స్ మోడల్ స్కూల్‌ను నడుపుతూ పాఠశాల గుర్తింపునకు రూ.20 వేలకు చలానా తీసి దరఖాస్తును తూర్పుగోదావరి డీఈవో కార్యాలయానికి పంపించారు. ఈ క్రమంలో అమలాపురం డీవైఈవో ఆ పాఠశాలను తనిఖీ చేసి నివేదికను డీఈవో కార్యాలయానికి(కాకినాడ) పంపించారు. అనంతరం డీఈవో ఆ దస్త్రాన్ని కాకినాడలోని ఆర్‌జేడీ కార్యాలయానికి పంపించారు. బాధితుడు ఆర్‌జేడీ కార్యాలయానికి వెళ్లగా ఆ ఫైలు హైదరాబాద్ విద్యా శాఖకు పంపించడానికి అక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే ఆదిరెడ్డి వెంకట రమణ రూ.5 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వని పక్షంలో దస్త్రం ఇక్కడే ఉంటుందని తేల్చి చెప్పడంతో, అందుకు ఇష్టపడని బాధితుడు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. లంచం సొమ్మును బాధితుడు 2007 సెప్టెంబరు 17న జూనియర్ అసిస్టెంట్ రమణకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి అతనిని పట్టుకుని న్యాయస్థానంలో హాజరుపర్చారు. ఈ కేసులో 10 మంది సాక్షుల సాక్ష్యాన్ని ఆ న్యాయస్థాన ఏపీపీ సత్యనారాయణ న్యాయస్థానంలో నమోదు చేయించారు. అనంతరం కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో రెండేళ్ల జైలు, జరిమానా విధించారు. ప్రస్తుతం నిందితుడు వెంకట రమణ కాకినాడ పి.ఆర్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కరప, న్యూస్‌టుడే: కరప మండలంలోని వేములవాడలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేష్ అనే యువకుడు దుర్మరణం చెందగా మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. కరప ఏఎస్సై అడబాల గంగరాజు తెలిపిన వివరాలు... మండపేటకు చెందిన ద్వారపురెడ్డి వెంకటేష్(25) తన బావమరిది మేకా వినోద్, మిత్రుడు టేకి బాలాజీలతో కలిసి బైక్‌పై కాకినాడకు వచ్చి పనులు ముగించుకుని రాత్రి 11గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు. మార్గం మధ్యలో వేములవాడ గ్రామం వద్ద ఎదురుగా వచ్చిన వాహనం దీపం వెలుగు కళ్లకు కొట్టడంతో దానిని తప్పించే క్రమంలో బైక్ అదుపుతప్పి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్‌నడుపుతున్న వెంకటేష్ తలకు తీవ్ర గాయమై అపస్మారకస్థితికి చేరుకోగా బాలాజీ, వినోద్‌కు మార్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలం నుంచే వినోద్ ఫోన్‌చేసి వెంకటేష్ కుటుంబానికి సమాచారం ఇచ్చాడు. వారు వెంటనే సంఘటనా స్థలానికి రాగా అప్పటికే వెంకటేష్ మృతిచెందాడు. మిగతా ఇద్దరిని కాకినాడ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై గంగరాజు తెలిపారు.


యువకుడి ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన శరవణకుమార్

యానాం, న్యూస్‌టుడే: చెన్నైలోని వెంకటేశ్వరనగర్‌కు చెందిన ఎస్.శరవణకుమార్(24) స్థానిక బెజవాడవారి వీధిలో తాను అద్దెకుంటున్న డాబా గదిలోని సీలింగ్ హుక్‌కు దుప్పటితో ఉరేసుకొని మంగళవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడినట్లు యానాం ఎస్సై వి.శివకుమార్ తెలిపారు. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉద్యోగ శిక్షణ కేంద్రం యానాం బ్రాంచ్‌లో శరవణకుమార్ నాలుగు నెలలుగా శిక్షకుడుగా పనిచేస్తున్నాడు. ఇతడితో పాటు ఉంటున్న మరో ఇద్దరు సహచరులు శిక్షణ కేంద్రానికి వెళ్లగా గదిలో ఒంటరిగా ఉండిపోయాడు. శిక్షణకు రాకపోవడంతో పలుమార్లు శరవణకుమార్‌కు ఫోన్‌చేసిన నిర్వాహకులు ఎంతకీ స్పందించలేదు. వారు గదికి వెళ్లి చూడగా సీలింగ్‌కు ఉరేసుకొని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై శివకుమార్, కట్టా సుబ్బరాజు, ఏఎస్సై దాసరి పట్టాభి బృందం వెళ్లి మృతదేహాన్ని మార్చురీకి తరలింపచేశారు. శరవణకుమార్ జేబులో తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను వివరిస్తూ లేఖ రాసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. తాను మద్యానికి బానిసయ్యానని, నోటి క్యాన్సర్ తొలి దశలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారని ఈ కారణాలతోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పోలీసులకు, తల్లిదండ్రులకు అతను రాసిన లేఖలో వివరించాడు. శరవణకుమార్ మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం పంపినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం బంధువులు వచ్చాక విచారణ జరుపుతామని వెల్లడించారు.

రైలుకింద పడి నరేంద్రపురం వాసి మృతి



మృతుడు సాయి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తూ ఓ యువకుడి పట్టుతప్పి రైలుకింద పడి మృతిచెందిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. రైల్వే సీఐ ఆశీర్వాదం తెలిపిన వివరాలమేరకు.. తూర్పుగోదావరి జిల్లా గన్నవరం నరేంద్రపురానికి చెందిన సాయి(30) సోమవారం రాత్రి రైలు ఎక్కేందుకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. రైలెక్కుతూ ప్రమాదవశాత్తు జారి రైలు పట్టాలపై పడడంతో అతనిపై నుంచి రైలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని ఆచూకీని గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించి.. ప్రమాదంపై కేసు నమోదు చేశారు.



పంపా రిజర్వాయర్ (పాత చిత్రం)

అరచేతిలో.. జల సమాచారం

- ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించిన ప్రభుత్వం
- జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులకు సంబంధించిన పూర్తి వివరాలు
- వర్షపాతం, భూగర్భజలాలపై ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు

న్యూస్‌టుడే, తుని పట్టణం

రిజర్వాయర్లలో నీటినిల్వలు ఎలా ఉన్నాయి? చెరువుల పరిస్థితి ఏమిటి? భూగర్భ జలాలు.. వాతావరణ పరిస్థితులు... నేలలో తేమ.. ఇలా పూర్తి స్థాయిలో జల సమాచారాన్ని ప్రజలు, రైతులకు ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించింది. క్లిక్ చేస్తే సమస్త సమాచారం అందుబాటులో లభిస్తోంది. ఇందులో జిల్లాకు సంబంధించిన నీటి నిల్వల సమాచారాన్ని పొందుపర్చారు. www.apwrims.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆ వివరాలు తెలుసుకోవచ్చు. ఏలేరు రిజర్వాయర్‌లో ప్రస్తుతం (మంగళవారం ఉదయానికి) ఏలేరు రిజర్వాయర్‌లో 24.11 టీఎంసీల నీటి సామర్థ్యానికిగాను 13.15 టీఎంసీలు (54.54 శాతం) నీటి నిల్వలున్నాయి. తాండవా రిజర్వాయర్‌లో 4.96 టీఎంసీల సామర్థ్యానికిగాను 1.92 టీఎంసీలు (38.71 శాతం) నీరుంది. మధ్యతరహా నీటిప్రాజెక్టుల్లో పంపాలో 0.50 టీఎంసీలకుగానూ కేవలం 0.03 టీఎంసీల (5.36 శాతం) నీరు ఉన్నట్లు వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. సుబ్బారెడ్డిసాగర్, సూరంపాలెం, భూపతిపాలెం, ముసురుమల్లి తదితర అన్ని నీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారం ఉంది. నీటి సామర్థ్యం ఎంత, ఎంత నిల్వలు ఉన్నాయి, ఇన్‌ఫ్లో ఏమైనా ఉందా, అవుట్‌ఫ్లో ఎంత తదితర వివరాలు కూడా ఇందులో సమగ్రంగా పొందుపరుస్తున్నారు. గోదావరి బేసిన్ పరిధి, కాటన్‌బ్యారేజీలో నీటి నిల్వల వివరాలు కూడా ఉన్నాయి.

క్లిక్ చేస్తే చాలు..

జిల్లాలో సాగునీటికి సంబంధించి పూర్తి సమాచారం ఈ వెబ్‌సైట్‌లో ఉంది. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు 1,741 ఉండగా, వీటిలో నీటి నిల్వ సామర్థ్యం 11.90 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 7.18 టీఎంసీలు (60.36 శాతం)నీరుంది. అదేవిధంగా జిల్లాలో 16,447 చెరువులు, 663 చెక్‌డ్యాములు తదితరాలు 17,260 ఉండగా వీటిలో ప్రస్తుతమున్న నీటి నిల్వల సమాచారం తెలుసుకునే వీలుంది. ముఖ్యంగా పంటల సాగు సమయంలో నీరు అందని గ్రామాలు ఏమిటి? పంటలు దెబ్బతినే పరిస్థితులు ఏప ప్రాంతాల్లో ఉన్నాయి? ఎంత పరిమాణంలో నీరు అవసరం తదితర వివరాలు కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

ఇంకా ఎంతో...

జిల్లాలో భూగర్భజల మట్టం సరాసరి 8.50 మీటర్ల లోతులో ఉంది. వర్షపాతం డిసెంబరు నెలలో 7.54 మిల్లీమీటర్లు సాధారణం కాగా 0.06 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. దీంతో పాటు నేలలో తేమ శాతం ఎలా ఉంది తదితర వివరాలను కూడా తేదీ, సమయంతో సహా పొందుపరుస్తున్నారు. ఈ వెబ్‌సైట్ ద్వారా సాగునీటి సమాచారం తెలుసుకుంటే దీనికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడానికి అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



వీఆర్‌పురం జాతీయపార్కు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్

అభయారణ్యంలో తనిఖీ కేంద్రం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పాపికొండలు పర్యటనకు వెళ్లే ప్రధాన రహదారిపై జీడిగుప్ప పంచాయతీ పరిధిలో వన్యప్రాణి సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం చెక్ పోస్ట్ ప్రారంభించారు. పర్యాటకుల వాహనాలకు నిర్దేశించిన రుసుం వసూలు చేశారు. భారీ, మధ్యతరహా, చిన్న, ద్విచక్ర వాహనాలకు వేర్వేరుగా ధరలను నిర్దేశించినట్లు ఆ శాఖ ఎఫ్‌ఎస్‌వో భిక్షం తెలిపారు. దీనిపై పాపికొండల పర్యాటక లాంచీల నిర్వాహక సంఘాల యాజమాన్యం సభ్యులు మాదిరెడ్డి సత్తిబాబు, పలివెల రామకృష్ణ, ప్రకాశ్, మోహన్‌రావు తదితరులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకులు అభయారణ్యంలోకి ప్రవేశించినందుకు ఇప్పటికే రుసుం చెల్లిస్తున్నామని, మళ్లీ ఇక్కడ వేరే చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం వల్ల పర్యాటకులపై అదనపు భారం పడుతుందన్నారు. ఒక ప్రాంతానికి రెండుచోట్ల ఎలా రుసుం వసూలు చేస్తారని ప్రశ్నించారు. జంతు సంరక్షణ ఉన్నతాధికారులతో ఈ విషయంపై మాట్లాడిన తరువాత న్యాయస్థానానికి వెళ్తామన్నారు.

దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు: డీసీ


కరప, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖకు చెందిన ఆస్తులను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డీఎల్‌వీ.రమేష్‌బాబు తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కరప మండలంలో పర్యటించిన ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో దేవాదాయ శాఖ భూములు 32,800 ఎకరాలు ఉన్నాయని, ఈ భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నా, ప్రైవేటు వ్యక్తుల భూములు దేవస్థానం భూములలో కలిసిపోయినట్లు గుర్తించినవారు గ్రామసభలో అర్జీ ఇస్తే సర్వే చేయించి ఆ భూములు విడిపిస్తామన్నారు. ఇప్పటికే భూములు సర్వే నంబర్లు ఇచ్చి క్రయవిక్రయాలు జరగకుండా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్లాక్ చేయించామని తెలిపారు. నిరుపేద హిందువులకు ఉచితంగా పది పుణ్యక్షేత్రాలను తీసుకెళ్లి దర్శనభాగ్యం కల్పించేలా దివ్యదర్శనం పథకాన్ని ప్రారంభిచామని, జిల్లాలో ముందుగా ఏజెన్సీ మండలాలకు ప్రాధాన్యం ఇచ్చామని ఇప్పటివరకు 22మండలాల్లో భక్తులను పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లామన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ డేగల సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కరపలో మాట్లాడుతున్న డీసీ రమేష్‌బాబు

పంచ సూత్రం... పాటిస్తే ప్రగతి పట్నం

అయిదు అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిస్తే చాలు... పురపాలక, నగరపాలక సంస్థల గల్లాపెట్టెలు గలగలలాడుతాయి. ఆ అయిదు అంశాలేంటి? వాటిల్లో మన పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల పరిస్థితేంటి? వంటి విషయాలు తెలుసుకుంటే ప్రతి బంధకాలు దాటి అభివృద్ధికి అడుగులు వేయచ్చు. నిధులు పొంది నిర్మాణాత్మకంగా పరుగులు పెట్టవచ్చు.



1 మౌలిక విధుల్లో కార్యదక్షత(జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీ తీరు, ఆస్తి పన్ను వసూలు) 2 రుణ సామర్థ్య చరిత్రలో సుప్రసిద్ధ సంస్థల గుర్తింపు 3 గత అయిదేళ్లలో ఆర్థిక క్రమశిక్షణ(నిధుల ఖర్చు తీరు) 4 భూ వ్యవహారాలలో చక్కని పనితీరు 5 పురపాలక సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యం... ఇవీ అయిదు అంశాలు. వీటిల్లో మన జిల్లా పరిధి నగరపాలక, పురపాలక సంఘాల పరిస్థితిని పరిలిస్తే...

కాకినాడ

1. జనన, మరణ ధ్రువీకరణలు, ఇంటి అనుమతులకు విపరీత జాప్యం జరుగుతోందనే విమర్శలున్నాయి. ఈ జాప్యంపై నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసనలు చేసిన దాఖలాలున్నాయి. కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసిన సందర్భాలున్నాయి.

2. కాకినాడ నగరపాలక సంస్థకు రూ.కోట్లు విలువ చేసే ఆస్తులున్నాయి. గతంలో బ్యాంకుల నుంచి అప్పులు తీసుకోవటం, అప్పులు ఎగవేయటం వంటి ఆర్థిక పరమైన లోటుపాట్లు లేవు. రుణ సామర్థ్య చరిత్ర విషయంలో ఎటువంటి ఢోకా లేదు.

3. సంబంధంలేని విషయాలకు నగరపాలక సంస్థ నిధులను దుబారా చేస్తున్నట్లు గతంలో ఫిర్యాదులొచ్చాయి. సాధారణ నిధులను మెయిన్‌రోడ్డు విస్తరణ పనులకు వినియోగించారు. వాస్తవానికి ఈ రోడ్డు నగరం మీదుగా వెళ్లినప్పటికీ, అది 214 జాతీయ రహదారి. దానికి రూ.4 కోట్ల వరకూ అభివృద్ధి పేరిట గతంలో వెచ్చించారు. గతేడాది సాగరసంబరాలకు కూడా నగరపాలక సంస్థ నిధులను వినియోగించారనే ఆరోపణలున్నాయి.

4. భూ వ్యవహారాలలో చక్కని పనితీరును కనబరచుకోవాల్సిఉంది. నగరపాలక సంస్థకు చెందిన భూములు, ఇతర ఆస్తులను పరిరక్షించుకోవాలి. ఇప్పటికే పలు చోట్ల నగరపాలక సంస్థకు చెందిన స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. వాటిలో భవనాలు వెలిసినా ఏమీ చేయలేని నిస్సయహాస్థితిలో పట్టణ ప్రణాళికాధికారులున్నారు.

5. కొందరికి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచాల్సి ఉంది. నగరపాలక సంస్థలో 150 మంది వరకూ మినిస్టీరియల్ సిబ్బంది ఉన్నారు. వీరిలో సగం మందికి కూడా పూర్తిగా కంప్యూటర్ పరిజ్ఞానం లేదు.

- న్యూస్‌టుడే, కాకినాడ నగరం

రాజమహేంద్రవరం

1. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల్లో పేర్లు తప్పుపడితే సరి చేయాల్సిన యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోంది. కొన్నిసార్లు దరఖాస్తుల కంప్యూటీకరణలో సిబ్బందికి అవగాహన లోపం కారణంగా అక్షరాలు తప్పుపడితే కార్యాలయం చుట్టూ తిరగాల్సిన దుస్థితి.

2. పురపాలకశాఖ, బ్యాంకులు సంయుక్తంగా కలిసి నిరుద్యోగ యువతకు, స్వయం ఉపాధి నేపథ్యంలో రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. ఈ ఏడాది 50 శాతం కూడా రుణాలు మంజూరు చేయలేదు.

3. ప్రణాళికా బద్ధంగా నిధులు వెచ్చిస్తున్నారు. నగరంలో ముంపు సమస్యను ఎదుర్కొనేందుకు డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యత కల్పించడం జరిగింది. అయితే పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి.

4. మున్సిపల్ స్థలాల పరిరక్షణలో నిర్లక్ష్యం కొనసాగుతోంది. సంజీవయ్యనగర్ రోడ్ విస్తరణలో భూములు కోల్పోయిన వారికి ప్రత్యమ్నాయం చూపలేదు. భూములు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లు ఇవ్వాల్సి ఉండగా, ఆశించిన స్థాయిలో చర్యలు లేకపోవడం గమనర్హం.

5. ప్రజలతో అనుబంధంగా ఉండే విభాగాలు రెవెన్యూ, పట్టణ ప్రణాళికా విభాగాలు అవినీతిలో కూరుకుపోయాయి. భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు పొందాలంటే అధికారుల చేతులు తడపాల్సిన దుస్థితి ఉంది.

- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ

పెద్దాపురం

1. జనన-మరణాల కోసం దరఖాస్తుచేసిన ప్రజలకు రెండు రోజుల్లో జారీచేస్తున్నారు. భవనాల నిర్మాణ అనుమతుల్లో మాత్రం తీవ్రజాప్యం జరుగుతోంది.

2. పెద్దాపురం పురపాలక సంఘంలో 2016-17కి సంబంధించిన రికార్డులు ఆడిట్ చేస్తున్నారు. పాత ఆడిట్ అభ్యంతరాలు సుమారు 400 వరకు ఉన్నాయి. వివిధ వర్గాలకు రుణాల మంజూరు బాగానే ఉంది.



జనన మరణాల నమోదుకు వచ్చిన ప్రజలు

3. 2016-17లో 14వ ఆర్థిక సంఘం కింద రూ.2.16 కోట్లు, 2017-18కి రూ.1.41 కోట్లు వచ్చాయి. ఈ నిధులతో సీసీ రహదారులు, మురుగు కాలువలను నిర్మించారు. మిగిలిన పనులు నిర్మాణదశలో ఉన్నాయి.

4. పట్టణంలో సుమారు 1,400 స్థలాలకు ఖాళీ స్థలాలు పన్నులు విధించారు. ఇందులో 350 వరకు మాత్రమే ఆన్‌లైన్ అయ్యాయి. పట్టణంలోని 10 ఆమోదం పొందిన ఖాళీస్థలాలు ఉన్నాయి. వీటిలో 60 శాతం వరకు పన్నులు విధించారు. పురపాలక సంఘ పరిధిలో వ్యవసాయ ఖాళీస్థలాలున్నాయి. వాటిని వ్యవసాయేతర నుంచి నివాస ప్రాంతంగా మార్పుచేసి పన్నులు విధిస్తే రూ.కోట్లతో ఆదాయం సమకూరుతోంది.

5. పురపాలక సంఘానికి ఇంకా పది వరకు కంప్యూటర్లు అవసరం ఉంది. పాతతరం ఉద్యోగుల్లో కొంతమందికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోలేకపోతున్నారు. సిబ్బందికి కాకినాడ నుంచి కలెక్టరేట్ నుంచి సాంకేతిక నిపుణులు వచ్చి ఈ ఆఫీసుపై శిక్షణ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కొందరు అందిపుచ్చుకోవలసి ఉంది.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

అమలాపురం

1. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు సకాలంలోనే అందిస్తున్నా కొన్ని సేవల విషయంలో కొంత జాప్యం జరుగుతోంది. పురసేవ, మీకోసం సేవలు ప్రస్తుతం వేగంగానే జరుగుతున్నాయి.

2. ఆర్థిక సంఘ నిధులు, సీఎస్సార్, ఇతర గ్రాంట్లతో మంచి తోడ్పాటు లభిస్తున్న పరిస్థితి ఉంది. చేపట్టే పనులకు సంబంధించి పారదర్శకత లోపిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. పురపాలక సంఘంలో ఇంటి పన్ను, ఇతరాత్ర పన్నుల రూపంలో వార్షికాదాయం రూ.4.50 కోట్లు సమకూరుతోంది.

3. ఈ విషయంలో పూర్తిగా వైఫల్యాలే కనిపిస్తున్న పరిస్థితి. ప్రణాళికలేని అభివృద్ధి పనులతో ప్రజాధనం వృథా అవుతున్న సందర్భాలు అనేకం. ఉదాహరణకు సీసీ రోడ్లు నిర్మించి ఆపై వాటిని తొలగించి తాగునీటి గొట్టాలు వేయడం, ఆపై ఆ రోడ్డు పునర్నిర్మించేందుకు మరలా నిధులు వెచ్చించి పనులు చేయించడం కనిపిస్తోంది.

4. పలు ఖాళీ స్థలాలు అత్యంత తక్కువ లీజులకే ప్రయివేటు వ్యక్తులకు అప్పగించారన్న ఆరోపణలున్నాయి.

5. సిబ్బందిలో మారుతున్న సాంకేతిక అంశాలను అందిపుచ్చుకునేందుకు అమరావతిలో శాఖలవారీగా శిక్షణ అందిస్తున్నారు. ఎప్పటికప్పుడే అధునాతన సాంకేతిక పద్ధతుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, అమలాపురం

తుని

1. ధ్రువీకరణ పత్రాలు అన్నింటినీ గడువులోగా విభాగాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి జారీ చేశారు.

2. 2015-16 నుంచి ఆడిట్ అభ్యంతరాలు 1,009 పెండింగులో ఉండగా 60 అభ్యంతరాలకు సమాధానాలు ఇచ్చారు. ఇక్కడే అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కనిపిస్తోంది.

3. ఏటా పురపాలక సంఘానికి ఆస్తి, ఖాళీ స్థల, నీటి పన్నులు, అద్దెలు, స్టాంపు డ్యూటీల రూపంలో సుమారు రూ.7 కోట్లు ఆదాయం సమకూరుతుండగా, మరో రూ. 13 కోట్ల వరకూ వివిధ గ్రాంట్లు ప్రభుత్వం నుంచి వస్తాయని అంచనా వేస్తున్నారు. వీటితో అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నారు.



పొన్నాడవారి లేఅవుట్‌లో పురపాలక ఖాళీ స్థలం

4. పురపాలక సంఘానికి చెందిన ఖాళీ స్థలాలు వివిధ వార్డుల్లో 29 ఉండగా వీటిలో 8 స్థలాలకు చుట్టూ ప్రహరీలు నిర్మించగా మరో 5 స్థలాలకు ఇనుప కంచె వేశారు. పురవీధుల్లో ఎక్కడా ఖాళీ స్థలాలు కబ్జాకు గురికాకుండా పర్యవేక్షిస్తున్నారు. రోడ్డు మార్జిన్లు, కాలువలు, తదితర ప్రాంతాల్లో కొందరు తాత్కాలిక షెడ్లు, బడ్డీలు పెట్టి చిరువ్యాపారాలు చేస్తుండగా వారి నుంచి ఆశీలు, ఆక్రమణల పన్నులు వసూలు చేస్తున్నారు.

5. ఉద్యోగులు మొత్తం 96 మంది ఉన్నారు. కాగిత రహిత పాలన అమలు చేస్తుండటంతో కార్యాలయ సిబ్బందికి వివిధ అంశాల్లో కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు.

- న్యూస్‌టుడే, తుని

మండపేట

1. ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీచేస్తున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేవు.

2. పురపాలక సంఘానికి ఎటువంటి అప్పులు లేవు. 2014-15, 2015-16, 2016-17 సంవత్సరానికి రూ.1054.52 లక్షలు విడుదల కాగా వీటితో 57 పనులు చేపట్టగా 33 పనులు పూర్తికాగా 24 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి.

3. అవసరం మేరకు పురపాలక సంఘం తీర్మానం మేరకు అభివృద్ధి పనులు చేపట్టారు.

4. ప్రభుత్వ స్థలం కేటాయింపులో ప్రజాప్రతినిధుల జోక్యం తక్కువ.

5. పనితీరు మెరుగుదల కోసం వివిధ విభాగాల సిబ్బంది శిక్షణ తీసుకున్నారు. ఈ కార్యాలయం, ఈఆర్‌పీ మాడ్యూల్స్, ఆన్‌లైన్ ఇళ్ల ప్లాను అనుమతి, టాక్స్ విధానం తదితర కొత్త అంశాలపై సంబంధిత విభాగాల అధిపతులు, సిబ్బంది 5 నుంచి 6 సార్లు శిక్షణ తీసుకున్నారు.

- న్యూస్‌టుడే, మండపేట

రామచంద్రపురం

1. జనన, మరణ, తప్పొప్పుల సవరణ ధ్రువపత్రాలు సకాలంలో ఇవ్వలేకపోతున్నారు. అక్టోబరు నెలలో 1000 దరఖాస్తులు ఆగిపోగా వాటిని మరలా సరిజేశారు. ప్రస్తుతం డిసెంబరు నెలలో 520 పెండింగ్‌లో ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.

2. 13, 14 ఆర్థిక సంఘం నిధులు రూ.11 కోట్లుకు గాను 66 పనులు చేపట్టారు. ఇంకా 16 పూర్తి చేయాల్సి ఉంది.

3. నిధులు కేటాయింపులో ఆర్థిక క్రమ శిక్షణ ఇక్కడ లోపించింది. వచ్చే ఏడాది వచ్చే నిధులకు ముందుగానే పనులు, ప్రతిపాదనలు, టెండర్లు పూర్తి చేసేస్తున్నారు. సకాలంలో నిధులు రాకపోవడం వల్ల గుత్తేదారులు మధ్యలో పనులు ఆపేస్తున్నారు.

4. పట్టణంలో శివాలయం చెరువు గట్టుగా పిలిచే ప్రాంతాన్ని ఏళ్ల తరబడి ఎందుకూ పనికి రానిదిగా వదిలేశారు. ఈ ప్రాంతంలో దుకాణాలు నిర్మిస్తామని చెబుతున్నా కార్యరూపం దాల్చడం లేదు.

5. 15 మంది సిబ్బందిలో మూడొంతులు అంటే ఐదుగురు మాత్రమే స్మార్ట్‌ఫోన్‌లు ఉపయోగిస్తున్నారు. సిబ్బందికి ఏవిధంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలో ఇప్పటికీ శిక్షణ ఇవ్వలేకపోయారు.

- న్యూస్‌టుడే, రామచంద్రపురం

సామర్లకోట

1. జాప్యం లేకుండా రెండురోజుల్లో జనన, మరణ ధ్రువపత్రాలు జారీచేస్తున్నారు. భవనాల నిర్మాణ అనుమతులు వేగవంతంగా జరుగుతున్నాయి. డేటా డంప్‌చేయడం, సాంకేతిక పరమైన లోపలు వల్ల కొన్నిసార్లు సర్వర్ యాప్‌లు పనిచేయకపోవడం వంటి కారణాలతో ప్లాన్లు చేతికి అందడంలో కొద్దిపాటి జాప్యం జరుగుతుంది.

2. సామర్లకోట పురపాలక సంఘంలో 2016-17కి సంబంధించిన రికార్డులు ఆడిట్ చేస్తున్నారు. పాత ఆడిట్ అభ్యంతరాలు సుమారు 114 వరకు ఉన్నాయి..

3. సామర్లకోట పురపాలక సంఘానికి చెందిన వార్డుల్లో అవసరమైనచోటే అభివృద్ధి పనులను నిర్వహించారు.

4. వ్యవసాయ ఖాళీస్థలాలు ఉన్నాయి. వాటిని వ్యవసాయేతర నుంచి నివాస ప్రాంతంగా మార్పుచేసి పన్నులు విధిస్తే రూ. కోట్లతో ఆదాయం సమకూరుతోంది.

5. కొందరు ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోలేకపోతున్నారు.

- న్యూస్‌టుడే, సామర్లకోట రూరల్

పిఠాపురం

1. ధ్రువపత్రాలు సమయానికి అందించడం లేదు. ఇప్పటి వరకూ మున్సిపాల్టీలో 150 దరఖాస్తులు పెండింగ్ ఉంది.

2. రుణ సామర్థ్యంలో వెనుకంజలోనే ఉంది. పన్నుల వసూళ్లలోనూ గత నాలుగేళ్లుగా వెనుకబడి ఉంటోంది.

3. మున్సిపాల్టీ నిధులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారు. అవసరం లేని చోట్ల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరుగుతోంది.

4. మున్సిపాల్టీకి రూ.కోట్ల విలువైన స్థలాలు 80కిపైగా ఉన్నాయి. వీటికి పరిరక్షణ లేదు. ఎక్కువ శాతం అక్రమణలకు గురై ఉన్నాయి.

5. మున్సిపాల్టీ సిబ్బందికి వృతిపరమైన శిక్షణ ఇచ్చారు. ఇంకా ఇవ్వవలసి ఉంది. సాంకేతిక విధానాన్ని పూర్తిస్థాయిలో అందుకోలేకపోతున్నారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం రూరల్

BANK EXAMS

GENERAL AWARENESS

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

★ Bank of Madhura Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్
ENGLISH METHODOLOOGY



Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

ఇంటరు.. ఇంకెప్పుడో చెప్పరూ..

➢ ఉన్నత విద్యకు దూరం.. పనులకు వెళ్తున్న విద్యార్థినులు

➢ వచ్చే ఏడాది తప్పక ప్రారంభించాలని తల్లిదండ్రుల వినతి

పదివరకు పాఠశాలకు..

బాలికల్లో ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో జిల్లాలో 2011లో కస్తూర్బా విద్యాలయాలు ప్రారంభించారు. నిరుపేద, నిరాదరణకు గురైన ఆడపిల్లలు కూడా చదువుకునేలా జిల్లాలోని మైదాన ప్రాంతంలోని కోటనందూరు, తుని, తొండంగి, శంఖవరం మండలాలు, ఏజెన్సీ ప్రాంతంలోని రంపచోడవరం, రాజవొమ్మంగి, వై.రామవరం, గంగవరం మండలాలతోపాటు విలీన మండలాల్లోని చింతూరు, ఎటపాక, వరరామచంద్రాపురం, కూనవరం మండలాల్లో ఆరు నుంచి పదోతరగతి వరకు చదువుతున్నారు.

ఇంటర్ లేక.. ఇంటికే..

పదో తరగతి పూర్తి చేసిన బాలికలు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో పదో తరగతితోనే చదువుకు స్వస్తి చెబుతున్నారు. అలా చదువు మానేసిన వారికి.. కొందరు తల్లిదండ్రులు చిన్నవయసుకే వివాహాలు చేస్తున్నారు. లేదంటే.. వ్యవసాయ తదితర కూలి పనులకు పంపుతున్నారు. దాంతో బాల్య వివాహాలు తదితర సామాజిక రుగ్మతలను రూపుమాపి.. బాలికలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు ఈ ఏడాది నుంచే పది తరువాత చదువు కొనసాగించేలా చేసేదుకు ఇంటర్ విద్యను ప్రవేశ పెట్టాలనుకున్నా.. అమలుకు నోచుకోక నిర్దేశించిన లక్ష్యం నీరుగారుతోంది. మైదాన ప్రాంతమైన శంఖవరంలోని కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ విద్య అమలుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అనుమతులు ఆలస్యంగా రావడంతోపాటు ఈ ఏడాది సుమారు సగం విద్యాసంవత్సరం పూర్తికావడంతో తరగతుల నిర్వహణ వీలుకాక, అధికారులు శ్రద్ధ చూపలేదు. దాంతో పది పూర్తి చేసిన విద్యార్థినులకు ప్రయోజనం అందకుండాపోయింది.

న్యూస్‌టుడే, కోటనందూరు

జిల్లాలోని 12 మండలాల్లో ఉన్న కస్తూర్బా విద్యాలయాల్లో ఏటా సుమారు 500 మంది బాలికలు పదో తరగతి చదువుతున్నారు. వీరిలో ట్రిపుల్ ఐటీ, ప్రోత్సాహం పథకం ద్వారా ఇంటర్ సీట్లు పొందినవారు మినహా మిగిలినవారిలో చాలామంది పదో తరగతితోనే చదువు ఆపేస్తున్నారు. గతంలో సర్వశిక్షా అభియాన్ అధికారులు 'పది తరువాత పెళ్లికాదు- పదకొండో తరగతి' అనే నినాదంతో విద్యార్థినులు, తల్లితండ్రులు, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా.. ఇంటర్ విద్య అందుబాటులో లేక ఫలితం లేకుండాపోయింది.



అల్లిపూడిలో కస్తూర్బా విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు

చదవాలని ఉంది..



నాకు చదవాలని ఉన్నప్పటికీ ఉచిత వసతితో కూడిన విద్య అందుబాటు లేకపోవడంతో మధ్యలోనే ఆపేయాల్సివచ్చింది. స్థానికంగా ప్రైవేటు కళాశాలలున్నప్పటికీ ఆర్థిక స్తోమత లేని కారణంగా అమ్మనాన్న చదివించడం లేదు. కస్తూర్బా విద్యాలయాల్లో ప్రభుత్వం ఇంటర్మీడియట్‌ను ప్రారంభిస్తే భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటా.

– సుర్ల నాగదేవి, పది ఉత్తీర్ణురాలు, కస్తూర్బా పాఠశాల, అల్లిపూడి

ఆర్థికభారమే ఇంటర్‌కు ఆటంకం

ప్రభుత్వ ప్రోత్సాహంతో కోటనందూరు మండలం అల్లిపూడిలోని కస్తూర్బా విద్యాలయంలో పది వరకు చదివా. రెక్కాడితే కానీ డొక్కాడని నా తల్లిదండ్రులు ఆర్థికభారంతో ఇంటర్మీడియట్ చదివించలేకపోయారు. ప్రభుత్వం అవకాశం కల్పిస్తే ఇంటర్‌లో చేరతా. – వెలగా మోహిని, బొద్దవరం

అనుమతులు వస్తే ప్రారంభిస్తాం



ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరానికి ఇంటర్ విద్య ప్రారంభం కాలేదు. ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతులొస్తే వచ్చే విద్యాసంవత్సరం నుంచే తప్పక అమలు చేస్తాం.

– ఎం.శేషగిరి, పథకనిర్వహణాధికారి, సర్వశిక్షా అభియాన్




హోమం నిర్వహిస్తున్న పండితులు

వనదుర్గ ఆలయంలో ప్రత్యంగిర హోమం

అన్నవరం, న్యూస్‌టుడే : సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రత్యంగిర హోమం ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అర్చకులు, పండితులు, పురోహితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా హోమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కొత్తాడ కేజీబీవీలో 4 నుంచి జిల్లా స్థాయి క్రీడాపోటీలు

రంపచోడవరం రూరల్(గంగవరం): గంగవరం మండలం కొత్తాడ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో గురువారం నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారిణి(ఎస్‌వో) పద్మావతి తెలిపారు. జిల్లాలోని 12 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నుంచి విద్యార్థినులు ఈ క్రీడల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ పోటీలు ఆరో తేదీ వరకు కొనసాగుతాయన్నారు. క్రీడాకారిణులకు ఉచిత భోజన, వసతి కల్పిస్తామన్నారు.



భవనాల క్రమబద్ధీరణకు గడువు పెంపు

పెద్దాపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు కార్పొరేషన్లు, ఏడు పురపాలక సంఘాలు, మూడు నగర పంచాయతీల్లో అక్రమ కట్టడాలు, భవనాలు, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం మార్చి 30 వరకు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. మొదట డిసెంబర్ 31వతేదీతో గడువు ముగియగా దీనిని మరో మూడు నెలల వరకు పెంచినట్లు పెద్దాపురం పురపాలక సంఘ కమిషనర్ శేషాద్రి పేర్కొన్నారు. ప్రభుత్వం గడువు పెంచడంతో ఈ అవకాశాన్ని భవన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏజెన్సీవాసుల సహకారం మరువలేనిది

వీడ్కోలు సభలో ఏఎస్పీ నయీమ్‌అస్మీ

రంపచోడవరం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణలో ఏజెన్సీవాసులు అందించిన సహకారం మరువలేనిదని రంపచోడవరం ఏఎస్పీగా విధులు నిర్వహిస్తూ కడప ఓఎస్డీగా పదోన్నతిపై వెళ్తున్న నయీమ్‌అస్మీ అన్నారు. రంపచోడవరం పోలీసు సబ్‌డివిజన్ ఆధ్వర్యంలో ఆయనకు మంగళవారం రాత్రి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రంపచోడవరం ఏఎస్పీగా నియమితులైన వేజేండ్ల అజిత, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్, సబ్‌కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, డీఎఫ్‌వో నందని సలారియా, మెజిస్ట్రేట్ బాబూనాయక్, చింతూరు డీఎస్పీ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నయీమ్ అస్మీ మాట్లాడుతూ ఏజెన్సీలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతగానో సహకరించారన్నారు. కొత్తగా విధుల్లో చేరనున్న ఏఎస్పీ అజితకు అదే సహకారం కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే రాజేశ్వరి మాట్లాడుతూ పోలీసు శాఖలో ఉంటూ పలు సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. యువతను సన్మార్గంలో నడిపించిన ఘనత నయీమ్‌అస్మీకు దక్కుతుందన్నారు. ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో శాంతిభద్రతల విషయంలో ఆయన కీలకపాత్రను నిర్వహించారన్నారు. కొత్తగా నియమితులైన ఏఎస్పీ అజిత మాట్లాడుతూ నయీమ్‌అస్మీ బాటలోనే నడచి గిరిజనులకు దగ్గరవుతానన్నారు. ఈ సందర్భంగా నయీమ్‌అస్మీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్, సర్పంచి వై.నిరంజనీదేవి, సీఐలు వెంకటేశ్వరరావు, గీతారామకృష్ణ, మురళి, ఎస్ఐలు విజయబాబు, రాజు, ఎంపీపీ తీగల ప్రభ, జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యకాంతం, ఆదివాసీ హక్కుల వేదిక అధ్యక్షుడు బోండ్ల వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



నయీమ్‌అస్మీని గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే, పీవో తదితరులు

చలనచిత్రాలు అమలాపురం: **శ్రీ వెంకటరమణ (ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జుమాంజి, **వెంకట పద్మావతి సినీప్లెక్స్ (వి.పి.సి): స్క్రీన్: I** ఎంసీఏ, **స్క్రీన్:2** జవాన్ **శేఖర్ (ఏసీ) స్క్రీన్: I** హలో, **స్క్రీన్:2** ప్రాజెక్ట్-2, **రమా(ఏసీ):** ఒక్కక్షణం, **శ్రీ గణపతి:** ఆక్సిజన్.

అమలాపురం

నిన్నటి రైతుబజారు ధరలు (కిలో ఒక్కంటికి)

కె.అగ్రహారం: రైతుబజారు ఎస్టేటు అధికారి సి. హెచ్.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రైతుబజారు ధరలిలా ఉన్నాయి. టమోటా 14, వంకాయలు 32, బెండకాయలు 38, పచ్చిమిర్చి 28, బీరకాయలు 50, దొండకాయలు 27, బంగాళాదుంపలు 14, క్యారెట్ 60, ఉల్లిపాయలు 35, 40 కంద 30, క్యాబేజీ 25, అల్లం 50, ఆనబకాయ 15, దోసకాయ 28, చిలకడదుంపలు 35, బీట్‌రూట్ 35, క్యాలీఫ్లవర్ 15, చిక్కుడుకాయలు 30

జన్మభూమితో ప్రజాసమస్యల పరిష్కారం: ఎమ్మెల్యే



అమలాపురం పట్టణంలో 'జన్మభూమి-మాఊరు' సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాల ద్వారా తెదేపా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అమలాపురం పట్టణంలో 3, 5, 6 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నియోజవకర్గంలో సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులు, వ్యక్తిగత లబ్ధి తెదేపా ప్రభుత్వం అమలు చేసిందదన్నారు. పట్టణంలో రూ. 47 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించే చర్యల్లో భాగంగా రూ. 60 కోట్లు నిధులతో ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల వినాయకరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీ బాపిరాజు, మున్సిపల్ విప్ నల్లా స్వామి, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, ఆయావార్డుల కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

✦. అల్లవరం మండలంలోని తాడికోన, గూడాల గ్రామాల్లో 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.మల్లికార్జున, ఆర్డీవో బి. వెంకటరమణ హాజరై మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పలువురు విద్యార్థులకు ఉపకార వేతనాల ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఝాన్సీలక్ష్మిగౌరి, సర్పంచులు దాసరి అప్పలస్వామి, మడికి మరియమ్మ, ఎంపీటీసీ సభ్యుడు గోసంగి సత్యనారాయణమ్మ, గోసంగి స్టాలిన్‌బాబు, వేగిరాజు వెంకటరాజు, పంపిరెడ్డి కాశీ, నూకల శ్రీను, సుంకర వెంకటేశ్వరరావు, ప్రత్యేకాధికారి ఎం.కోటేశ్వరరావు, తహసీల్దార్ వి.సత్యవతి, ఎంపీడీవో వి.శాంతామణి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం గ్రామీణం: అమలాపురం మండలంలోని రెడ్డిపల్లి, సవరప్పాలెం, కామనగరువు గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత రెడ్డిపల్లిలో సర్పంచి చుట్టుగుళ్ల పుణ్యవతి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరంతో పాటు పశువైద్య శిబిరం, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గ్రామాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయంటే తెదేపా ప్రభుత్వం చలవేనన్నారు. జన్మభూమి కార్యక్రమ డివిజన్ పరిశీలకుడు, సీనియర్ ఐఏఎస్ అధికారి పాండా మాట్లాడుతూ గ్రామాల్లో వసతుల కల్పనపై ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. సవరప్పాలెం గ్రామంలో సత్తి నాగబాబు అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కామనగరువు గ్రామంలో సర్పంచి రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు) అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. కామనగరువు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, కొన్ని సమస్యలున్నాయని సర్పంచి వెంకటేశ్వరరావు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులను అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో బి.వి.రమణ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, వైస్ ఎంపీపీ దొమ్మేటి తాతాజీ, మండల ప్రత్యేక అధికారి అడబాల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో అంబటి శారారాణి, తహసీల్దార్ బేబీజ్ఞానాంబ, ఎంపీటీసీ సభ్యులు రేలంగి బేబీలీలారాణి, ఉర్రింకి లక్ష్మీ, తెదేపా మండలాధ్యక్షుడు మల్లుల పోలయ్య, నాయకులు కరాటం సూర్యభాస్కరరావు, కొలిశెట్టి జయప్రకాష్, రాజులపూడి సత్యనారాయణ, కామన రాజు, అధికారి బాబ్జీ, బండారు సాయిబాబు, నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, నందుల సత్తిబాబు, దంతులూరి వాసురాజు, వివిధ గ్రామాల సర్పంచులు బడుగు సత్యనారాయణ, పరమట శరత్ బాబు, మంద గెద్దయ్య, నడింపల్లి ఉదయబాబు, ఎంపీటీసీ సభ్యులు యెరుబండి వెంకటేశ్వరరావు, గోసంగి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



సవరప్పాలెంలో ఆకట్టుకున్న చిన్నారి సాంస్కృతిక ప్రదర్శన

అల్లవరం: ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అన్ని శాఖల అధికారులు జన్మభూమి గ్రామసభలకు హాజరవుతారని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. జిల్లాలో రేషన్‌కార్డులు పొందేందుకు 23,000 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 13,500 మందికి మంజూరయ్యాయని చెప్పారు. చాలామంది పేర్లు తల్లి దండ్రుల కార్డుల్లోనే ఉండిపోవడం వల్ల కార్డులు మంజూరుకాకపోవడానికి ఒక కారణంగా నిలిచిందని, వీరంతా మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుని తొలగించుకోవాలని సూచించారు. చంద్రన్న క్రిస్మస్ కానుకలు ఇప్పటికే 30 శాతం పంపిణీ చేయగా సంక్రాంతి కానుకలు 70 శాతం విడుదలయ్యాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలిసి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన వెంట అమలాపురం ఆర్డీవో బి.వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

✦ రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణ పథకం ద్వారా మంజూరైన నిర్మాణాలను సత్వరం పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు. మంగళవారం అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బి.వెంకటరమణ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో ఉన్న గృహనిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో మంజూరు అయిన నిర్మాణాలన్నిటినీ ఈ సంవత్సరం మార్చి 31 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. వివిధ దశల్లో ఉన్న అన్ని గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో గృహనిర్మాణ శాఖ పీడీ జీవీ ప్రసాద్, డీఈఈ ఐ.రామచంద్రరావు, ఏఈ సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చక్కని వేదికని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మంగళవారం భీమనపల్లిలో సర్పంచి ఆకేటి అనంతలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధిని పంపిణీ చేశారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహనిర్మాణ రుణాలు తదితర అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరంగు సత్తిరాజు, డీసీ ఛైర్మన్ నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, మండల ప్రత్యేకాధికారి ఏడీ సీహెచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



గూడాల గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేస్తున్న జేసీ మల్లికార్జున, ఎమ్మెల్యే ఆనందరావు

విలసవిల్లి గ్రామసభలో వాగ్వాదం

విలసవిల్లిలో సర్పంచి గుంటు అనంతలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి ఉద్యానశాఖ ఏడీ సీహెచ్ శ్రీనివాసులు పర్యవేక్షణలో జరిపిన సభలో జడ్పీటీసీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెయ్యేరు పంటకాలువపై ఆధారపడిన రైతులకు సాగునీరందిస్తామని హామీనిచ్చిన నీటిపారుదల శాఖ అధికారులు గ్రామసభకు గైర్హాజరు కావడంతో పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు. జన్మభూమి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు జలవనరుల శాఖ డీఈతో ఫోన్‌లో మాట్లాడారు. అధికారుల గైర్హాజరు అంశాన్ని కలెక్టరుకు నివేదిస్తానన్నారు. కామనగరువు నుంచి రెడ్డిపల్లి మీదుగా శింగరాయపాలెం వరకు రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని, ఈ పనులు పూర్తయి మూడు మండలాల ప్రజానీకానికి అవస్థలు తీరుతాయని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సలాది సుబ్బారావు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో జేఎల్‌ఎన్ దీక్షితులు, గుంటు ఫణిప్రసాద్, ఆయా శాఖల అధికారులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సాగునీటి సమస్యపై విలసవిల్లి జన్మభూమిలో అధికారులతో రైతుల వాగ్వాదం

జతకలిసే సినిమా చిత్రీకరణ

అమలాపురం, న్యూస్‌టుడే: మంగళవారం 'జత కలిసే' సినిమా చిత్రీకరణ ప్రారంభమైంది. యువ దర్శకుడు సుదర్శన్‌రెడ్డి స్వీయ దర్శకత్వంలో నిర్మాత రమేష్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ చిత్రంలో నూతన కథానాయకుడు సూర్య, కథానాయికగా స్వాతి రెడ్డి నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్‌ను పట్టణంలోని షిర్డీసాయి మందిరంలో ప్రారంభించారు. అమలాపురం పట్టణంలో ప్రారంభ సన్నివేశాన్ని చిక్కాల గణేష్ స్క్రిప్ట్ అందివ్వగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు క్లాప్ కొట్టారు. కోనసీమ సినీనటుల సంఘం అధ్యక్షుడు గనిశెట్టి రమణలాల్, బీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు పెచ్చెట్టి చంద్రమౌళి, ఆర్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని ఓ దుకాణంలో ఓ సన్నివేశాన్ని చిత్రీకరణ

లోపభూయిష్టమైన బిల్లులో సవరణలు చేయాలి

గడియారస్తంభం: జాతీయ వైద్య కమిషన్ బిల్లు లోపభూయిష్టంగా ఉందని, తక్షణమే సవరణలు చేపట్టాలంటూ ఐఎంఏ కోనసీమ శాఖ అధ్యక్షుడు అయ్యగారి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ భారతీయ వైద్య సంఘం పిలుపు మేరకు పట్టణంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమలాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయుష్(హోమియోపతి), ఆయుర్వేదం(యునాని) ఆలోపతి వైద్యానికి అనుమతులివ్వడంతో అవగాహన లేమి వైద్యంతో సామాన్య మానవునికి ఆరోగ్య విషయంలో చేటు జరుగుతుందన్నారు. ఎన్‌ఎంసీలో ప్రతిపాదించిన సభ్యులు ఎక్కువగా ఉండటంతో ప్రజాస్వామ్యానికి హాని కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఐఎంఏ కార్యదర్శి జె.శివకుమార్, పీఎస్ శర్మ, గంధం రామం, జి.ప్రభాకర్, కేవీ రమణకుమార్, పి.సురేష్‌బాబు, రాధిక, ఝాన్సీ, దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం వద్ద వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న వైద్యులు

పురస్కార గ్రహీతకు సత్కారం

కామనగరువు (అమలాపురం గ్రామీణం): ఇటీవల మహాత్మా జ్యోతీబా పూలే పురస్కారాన్ని అందుకున్న కడలి సత్యనారాయణను మంగళవారం సత్కరించారు. స్థానిక కిమ్స్ కళాశాల ప్రాంగణంలో కోనసీమ ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కిమ్స్ అధినేత కలిదిండి సత్యనారాయణరాజు, సంఘ గౌరవాధ్యక్షుడు ఎన్.లక్ష్మణరావు, ఎమ్.డి.రఫీ పాల్గొన్నారు.

18 నుంచి తృతీయ మాసదీక్షా సూర్యారాధన

ఇందుపల్లి (అమలాపురం గ్రామీణం): ఈ నెల 18 నుంచి తృతీయ మాసదీక్షా సూర్యారాధన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గొర్తి సత్యభాస్కరకొండయ్య శాస్త్రి, గొర్తి వెంకటగోపాలకృష్ణ తెలిపారు. ఇందుపల్లి గ్రామంలో నెల పాటు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం పదకొండు గంటల నుంచి సూర్య తీర్థం ఇస్తామని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

బడి రుణం తీర్చుకుంటున్నారు

బండారులంక జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆదర్శం

బండారులంక (అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే : వారంతా ఆ పాఠశాలలో కలిసిమెలిసి చదువుకున్నారు.. విద్యాబుద్ధులు నేర్పి తమను ఉన్నత స్థానాల్లో నిలిపిన పాఠశాలను తమ వంతు సాయంగా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. అనుకున్నదే తడవుగా స్నేహితులంతా కలిసి రావడంతో పాఠశాలను విద్యార్థులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. అమలాపురం మండలం బండారులంక గ్రామంలోని పేరి రామేశ్వరశర్మ, బాసిన గంగరాజు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన 1975-76 ఏడాది పదో తరగతి విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నలభై ఏళ్ల క్రితం నాడు తాము చదువుకున్న పాఠశాలకు వీరంతా తోడ్పాటు నందిస్తున్నారు. ముఖ్యంగా బడిరుణం తీర్చుకునేందుకు రూ. లక్షలాదిగా ఖర్చు చేస్తున్నారు.

ఒకప్పుడు ఎన్నో సమస్యలు...

550 మంది విద్యార్థులు.. 20 మంది ఉపాధ్యాయులు కలిగిన పాఠశాలకు సరైన స్థాయిలో సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు పడేవారు. కొన్ని తరగదులైతే చెదలు పట్టేసి విద్యార్థులకు ఇక్కట్లకు లోనయ్యేవారు. ఇలాంటి పరిస్థితులను చక్కదిద్దాలని 1975-76 ఏడాది పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అప్పుడే అన్ని వసతులు కల్పించాలని నాంది పలికారు. పాఠశాలకు వచ్చే ఏ విద్యార్థికి అసౌకర్యం లేకుండా ఉండే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పనులు మొదలు పెట్టారు. ఇప్పటికి దాదాపు చాలా వరకూ పనులు పూర్తయినా.. భవిష్యత్తులో చేయాల్సిన వాటిని కూడా ప్రత్యేకంగా నిధులను వెచ్చించి పాఠశాలను తీర్చిదిద్దుతున్నారు.



పూర్వ విద్యార్థులు సమకూర్చిన ఆర్వో ప్లాంటు

వసతులిలా సమకూర్చారు..

1975-76లో పదో తరగతి చదివిన అప్పటి విద్యార్థి బాసిన భువనేశ్వరరాజు నైజీరియాలో డాక్టర్‌గా స్థిరపడ్డారు. ఆయన తల్లిదండ్రుల పేరుమీద రూ. నాలుగు లక్షలకు పైగా వ్యయంతో పాఠశాలకు కావాల్సిన వసతులను కల్పించారు. అంతేకాదు మిగిలిన స్నేహితుల సహకారంతో పాఠశాలకు సంబంధించి భవనం వరండా సక్రమంగా లేకపోవడంతో బాగు చేయించడంతోపాటు ప్రధానోపాధ్యాయుడి గదిని ఆధునికీకరించేందుకు రూ.లక్ష వెచ్చించారు. బాలుర మరుగుదొడ్లకు సంబంధించి రూ.60వేలు, తాగునీటి సదుపాయం కోసం రూ.1.2లక్షలతో ఆర్వో ప్లాంట్, ఏడు తరగతి గదులను ఆధునికీకరణ పనులను రూ.40 వేలతో చేశారు. ఇక పాఠశాలలో డిజిటల్ తరగతి గదిలో విద్యార్థులు కూర్చునేందుకు రూ. 55 వేలతో 100 కుర్చీలను సమకూర్చారు. పాఠశాలలో మరొక అదనపు డిజిటల్ తరగతి గది కోసం రూ.లక్షతో చేపట్టిన పనులను ఇప్పటికే తుది దశకు తీసుకువచ్చారు. పాఠశాలకు సంబంధించి 32 ఫ్యాన్లను రూ. 40వేలు ఖర్చు చేసి అందించారు.



బండారులంక జడ్పీ ఉన్నత పాఠశాల

రానున్న రోజుల్లో మరింత సుందరంగా..

రానున్న రోజుల్లో బండారులంక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రవేశిస్తే.. ఔరా అనేలా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టనున్నారు. ఆట స్థలం ఆధునికీకరణ పనులతోపాటు విద్యార్థులు బోజనం చేసేందుకు అనువుగా డైనింగ్ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పాఠశాల విద్యార్థుల కోసం 15 కంప్యూటర్లు, యూపీఎస్‌ను రూ.2లక్షలతో సమకూర్చేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇక పాఠశాల ముఖద్వారాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు పాఠశాలలో ఉండే మిగిలిన గదులను సైతం డిజిటల్ తరగతి గదులుగా మార్చేందుకు సన్నద్ధం చేస్తున్నారు.

రుణం తీర్చుకోవాలని...



ఎందరో దాతల పుణ్యఫలంతో పాఠశాలను నిర్మించారు. రూ. కోట్లాది విలువైన స్థలాన్ని కూడా దాతలే అందించారు. అటువంటి పాఠశాలకు మా వంతు సాయంగా సుందరంగా తీర్చిదిద్దాలని అనుకున్నాం. స్నేహితులంతా కలిసి రావడంతో ఖర్చుకు వెనకాడకుండా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నాం. ముఖ్యంగా స్నేహితులంతా పాఠశాల ఆధునీకరణ ముందుకు రావడంతో అందంగా తీర్చిదిద్దగలిగాం. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయాలని ఆశిస్తున్నాం.

-బి.ఎస్.వివేకానంద, పూర్వ విద్యార్థి, బండారులంక

రైల్వేలైను పనుల పరిశీలన

అమలాపురం, న్యూస్‌టుడే: కోనసీమ రైల్వేలైను పనులు ప్రారంభం కావడంపై కోనసీమ రైల్వే లైను సాధన సమితి హర్షం వ్యక్తం చేసింది. గౌతమీ నదిపై చేపట్టనున్న వంతెన పనులకు సంబంధించి ముక్తేశ్వరం పెదలంక ప్రాంతంలో చేపడుతున్న పనులను ఈ బృందం మంగళవారం పరిశీలించింది. అక్కడ చేపడుతున్న పనులపై గుత్తేదారు కంపెనీ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోనసీమ రైల్వే ప్రాజెక్టు పూర్తయితే కోనసీమ వ్యాప్తంగా కొబ్బరి, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సుగమం అవుతుందన్నారు. కోనసీమ పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని అభిప్రాయపడ్డారు. రైల్వే లైనుకు తోడ్పాటునందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు, భాజపా కార్యదర్శి వారణాసి రామ్‌మాధవ్‌లకు కోనసీమ రైల్వే సాధన సమితి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కోనసీమ రైల్వే సాధన సమితి కన్వీనర్ డాక్టర్ ఈఆర్ సుబ్రహ్మణ్యం, నాయకులు కల్వకొలను తాతాజీ, సప్పా నాగేశ్వరరావు, ఆర్వీ నాయుడు, ఉప్పుగంటి భాస్కరరావు, ఎర్రమిల్లి పాండురంగారావు, వంకాయల రాజాపురుషోత్తం, గుత్తుల సత్యనారాయణమూర్తి, యలగుర్త వెంకటేశ్వరరావు, పి.శివాజీ, జీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మద్దూరి మృతి



మద్దూరి నాగేశ్వరరావు (పాతచిత్రం)

అమలాపురం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గణపతి గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత మద్దూరి నాగేశ్వరరావు(70) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. ఈయన అమలాపురం పట్టణ స్వీట్స్, బేకరీల వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. అమలాపురంలో గణపతి రెస్టారెంట్‌తోపాటు పలు హోటళ్లు ఉన్నాయి. నాగేశ్వరరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాగేశ్వరరావు మృతదేహాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల వినాయకరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ, హరిబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, నల్లా పవన్, నల్లా స్వామి, నల్లా మల్లిబాబు, చిట్టిబాబు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. నాగేశ్వరరావు మృతికి సంతాప సూచికంగా బుధవారం పట్టణంలోని హోటళ్లు మూసివేస్తున్నట్లు ప్రకటించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): ఉప్పలగుప్తం మండలం సీతారామపురం వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సరిపల్లికి చెందిన సూరిబాబు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళుతూ సీతారామపురం వద్ద సైక్లిస్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన సూరిబాబును అమలాపురం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా బైబిల్ మిషన్ క్రిస్మస్ వేడుకలు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో వాడపర్రు ఇందిరానగర్‌లో మంగళవారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో గొల్లవిల్లి సర్పంచి అరిగెల నానాజీ, పి.దేవకుమార్, ఏసురత్నం, మారిశెట్టి నరేష్, అడబాల సత్యనారాయణ, పండు బాలకృష్ణ, పరమట దొరబాబు తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ సేవలతోనే గుర్తింపు

గడియారస్తంభం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి అందరి మన్ననలు పొందడం అభినందనీయమని తపాలా శాఖ సూపరింటెండెంట్ జి.షణ్ముకేశ్వరరావు అన్నారు. తపాలా శాఖలో వివిధ క్యాడర్లలో పని చేసి కాత్రేనికోన సబ్‌పోస్టు మాస్టర్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన బళ్ల మల్లేశ్వరరావును మంగళవారం సన్మానించారు . ఈ కార్యక్రమంలో కె.మధుసూదనరావు, వి.హరిబాబు, రామకృష్ణ, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పౌర్ణమి ప్రత్యేక పూజలు

కె.అగ్రహారం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా స్వామికి లక్ష చామంతి, కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారు జాము నుంచే అభిషేకాలు, ప్రత్యేక పళ్లరసాలతో పంచామృతాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

● శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి మంగళవారం లక్ష చామంతి, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం మూలమంత్ర జప హోమం, శ్రీ అష్టలక్ష్మి యాగాలు చేశారు. అనంతరం అన్నసమారాధన జరిపారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్ యెండూరి వెంకట్రామయ్య, అధ్యక్షుడు యెండూరి నాగేశ్వరరావు, నంబూరి సూర్యనారాయణమూర్తి, సూరిబాబు పాల్గొన్నారు.



వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు. (అంతరచిత్రం) శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంకు వీధి, కుచిమంచి అగ్రహారం, అమలాపురం-533201, తూర్పుగోదావరి జిల్లా. ఫోన్: 08856 - 235665

బకాయిదారుల బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

దిగువ తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించలేదు. ఏకారణము చేతనైనను నోటీసు అందనివారు ఇదే ఆఖరు నోటీసుగా భావించి తమ నగలను విడిపించుకొనవలెను. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు **ది.18-01-2018 గురువారం మధ్యాహ్నం గం.2.00 లకు** ఆబ్రాంచ్ ఆవరణలో బహిరంగవేలము వేసి వారి పేరున వున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.18-01-2018 మధ్యాహ్నం గం.12.00లలోపు రూ.20,000/-** E M D చెల్లించవలెను. వేలం జరుగురోజు మార్కెట్ రేటును బట్టి రిజర్వు ధర నిర్ణయించబడుతుంది. ఎట్టికారణము చూపకనే వేలము రద్దు చేయుటకు గాని, వాయిదా వేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలమువేసిన బకాయిలు రద్దుకాని ఎడల వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును మరియు వేలము తదితరఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును.

క్ర.సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు చిరునామా	తూకం మొత్తం గ్రాములలో
1	3164058601	శ్రీ సలాది వెంకటేశ్వరరావు, తండ్రి: నరసింహమూర్తి, హౌస్ నెం.19-59, ఏనుగుల మహల్, కొత్తపేట	63
2	3165184590	శ్రీ సలాది వెంకటేశ్వరరావు, తండ్రి: నరసింహమూర్తి, హౌస్ నెం.19-59, ఏనుగుల మహల్, కొత్తపేట	80.7
3	3179843605	శ్రీ నేతి నాగవెంకట రామలింగేశ్వరరావు, తండ్రి:గురుమూర్తి, డోర్ నెం.4-2-14, యస్‌కెబిఆర్ కాలేజి ఎదురు, అమలాపురం	152
4	3206424925	శ్రీ తోపెల్ల బాల సుబ్రమణ్యం, తండ్రి:సీతా రామమ్, దక్షిణామూర్తి వీధి, కె.అగ్రహారం, అమలాపురం	66
5	3217456886	శ్రీ నేతి నాగవెంకట రామలింగేశ్వరరావు, తండ్రి:గురుమూర్తి, డోర్ నెం.4-2-14, యస్‌కెబిఆర్ కాలేజి ఎదురు, అమలాపురం	28.8
6	3218672090	శ్రీ వల్లభ నాగబాబు, తండ్రి:వెంకటేశ్వరరావు, హౌస్ నెం.1-13, చోరంపూడి గ్రామం, బంటుమిల్లి, కృష్ణా జిల్లా.	34.3
7	3233401836	శ్రీ నాతి చినపట్టాభి, తండ్రి:నరసింహమూర్తి, అద్దంకివారిలంక, వానపల్లి పోస్ట్, అమలాపురం మండలం	24
8	3234210772	శ్రీ నాతి చినపట్టాభి, తండ్రి:నరసింహమూర్తి, అద్దంకివారిలంక, వానపల్లి పోస్ట్, అమలాపురం మండలం	15
9	3236786301	శ్రీ బిక్కిన వీరవెంకట సుబ్బారావు, తండ్రి: రామారావు, 6-3-16/9, మహిపాలవీధి, గాంధీనగర్, అమలాపురం	32.55
10	3250454774	శ్రీ పిల్లడి సుధాకర్, తండ్రి:ప్రసాద్, ఆదిత్య పబ్లిక్ స్కూల్ ఎదురు, గొల్లగూడెం, అమలాపురం	36
11	3267980346	శ్రీ చిలిముంతల లక్ష్మీనారాయణ, తండ్రి:కోటేశ్వరరావు, డోర్ నెం.4-282, కామనగరువు, అమలాపురం మండలం	18.7
12	3308636162	శ్రీ దులిపూడి మణికంఠ, తండ్రి:నాగేశ్వరరావు, కళ్యాణ మండపంవీధి, పశువులంక, ఐ.పోలవరం మండలం	66.8
13	3310339347	శ్రీ తొరం గౌతంరాజు, తండ్రి:సాయిబాబు, డోర్ నెం.4-4-85, కురసాలవారివీధి, కొంకపల్లి, అమలాపురం	24.55

తేది: 02-01-2018
ప్రదేశం: అమలాపురం

సం/- బ్రాంచి మేనేజర్
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అనపర్తి

చలనచిత్రాలు అనపర్తి: **సత్యగౌరి:** 2 కంట్రీస్, **సూర్యశ్రీ** - ఎం.సి.ఎ, రంగంపేట: **జానకీరామ:** ఒక్కక్షణం, మండపేట: **సప్తగిరి:** ఒక్కక్షణం, **సప్తగిరి మినీ:** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అంబిక:** ఎం.సి.ఎ, **సత్యశ్రీ:** 2 కంట్రీస్, **విజయ:** 2 కంట్రీస్, **రాజరత్న:** హలో, **రాజరత్న మినీ:** జూమాంజీ.

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

తొస్సిపూడి (బిక్కవోలు), న్యూస్‌టుడే : తొస్సిపూడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమం అనంతరం సర్పంచి డి.సూరారెడ్డి పంచాయతీ పాలకవర్గ నేతలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నాగేశ్వరరావును, ఎంపీపీ వేణమ్మను ఆయన సత్కరించారు. గ్రామంలో సామాజిక భవనం అవసరమని సర్పంచి కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

సంక్షోభంలోనూ సంక్షేమం

రంగంపేట, న్యూస్‌టుడే : రాష్ట్ర విభజనతో మన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినా సీఎం చంద్రబాబు నాయుడు గత మూడున్నరేళ్లలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా పల్లెల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రంగంపేట మండలం సింగంపల్లిలో సర్పంచి పులగుల రాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆయన ప్రసంగించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, ఖర్చు చేసిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. మెట్ట మండలంలోని ప్రతి ఎకరాకు రానున్న ఖరీఫ్ నుంచి గోదావరి జలాలు పుష్కలంగా అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రన్న బీమాతో పేదలకు కలుగుతున్న ప్రయోజనాలను జడ్పీ ఉపాధ్యక్షుడు పెండ్యాల నళినీకాంత్ వివరించారు. చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. స్థానికులు వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. వాటిపై సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. ఎంపీపీ నీలపాల వీరవేణి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు త్రిమూర్తులు, డీఎల్‌పీవో నాగలత, మండల తెదేపా నాయకులు ఎలుగుబంటి సత్తిబాబు, వెంకటేశ్వర్లు, అప్పలస్వామి, దేవదానరెడ్డి, శివశంకర్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్, తహసీల్దారు కృష్ణమూర్తి పాల్గొన్నారు. నల్లమిల్లిలో జరిగిన గ్రామసభకు సర్పంచి కొండేపూడి సీత, ఎంపీటీసీ సభ్యురాలు చింతలపూడి ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు చింతలపూడి పోతురాజు హాజరయ్యారు.

అధికారుల్లో జవాబుదారీతనం పెంపే లక్ష్యం

దుప్పలపూడి (అనపర్తి), న్యూస్‌టుడే : అధికారుల్లో జవాబుదారీతనం పెంచడమే జన్మభూమి లక్ష్యమని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం దుప్పలపూడి గ్రామంలో జరిగిన 'జన్మభూమి - మా ఊరు' గ్రామసభలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమ, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కొత్త రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలను అర్హులకు పంపిణీ చేస్తామన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక సీమంతాలు జరిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్, పవర్ టిల్లర్‌ను ఎమ్మెల్యే, నియోజకవర్గ నోడల్ అధికారి సతీష్‌కుమార్, నియోజకవర్గ అభివృద్ధి అధికారిణి సీతామహాలక్ష్మీ, ఎంపీపీ ఉమా మహేశ్వరి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ నాగేశ్వరరావులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పీరా రామచంద్రపురం, దుప్పలపూడి గ్రామాల్లో అయిదు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వెలుగు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తేతలి సుధాకర్‌రెడ్డి, నల్లమిల్లి సావిత్రి, ఎంపీడీవో మాలతి, తహసీల్దార్ ఆదినారాయణ, ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

'జన్మభూమి- మాఊరు' సభలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



రాజుపాలెంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



సింగంపల్లి జన్మభూమి-మా ఊరు సభకు హాజరైన మహిళలు

అవరోధాలు అధిగమించి అభివృద్ధి

తొస్సిపూడి (బిక్కవోలు), న్యూస్‌టుడే : నియోజకవర్గంలో అయిదో విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, నూతన సంవత్సరంలో అవరోధాలను అధిగమించి అభివృద్ధిని సాధిద్దామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సహకరిద్దామని అన్నారు. బిక్కవోలు మండలం తొస్సిపూడిలో జన్మభూమి గ్రామసభలను మంగళవారం ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారడానికి రాష్ట్ర విభజనలో తప్పిదాలే కారణమని, అప్పులు మనకిచ్చి, ఆస్తులు తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చారని, అందువల్లే నేటికీ మనం కోలుకోలేకపోతున్నామని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇంటింటా సంక్షేమ పథకాల మార్గదర్శిని కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు
చంద్రన్న బీమా సాయం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చెత్త నుంచి సంపద కేంద్రాల పురోభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న జిల్లా రిసోర్సుపర్సన్ సత్యనారాయణరెడ్డిని సన్మానించారు. ఈ సభలో సర్పంచి సూరారెడ్డి, ఎంపీపీ వేణమ్మ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సిరిసిపల్లి నాగేశ్వరరావు, నియోజకవర్గం ప్రత్యేక అధికారి సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెం (పెదపూడి), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి, వాటిని ప్రవేశపెట్టింది తెదేపా ప్రభుత్వమేనని అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండలం రాజుపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి- మన ఊరు' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎన్నికలలో తెదేపా ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేర్చిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కనకాచారి మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి తెదేపా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డ్వాక్రా మహిళలకు చేయూతనందించి వారి ద్వారా కుటీర పరిశ్రమలు స్థాపించి మహిళాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, సాధికారమిత్రలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మార్ని వెంకట రామారావు, సర్పంచి గెద్దాడ సూర్యకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టా గంగాధర చౌదరి, తహసీల్దారు ఎం.వెంకటేశ్వరరావు, తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు జుత్తుక కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొటికలపూడి సత్తిబాబు, తెదేపా నేతలు శేషగిరి, గెద్దాడ శ్రీను, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ జుత్తుక సూర్యకుమారి అన్నారు. మంగళవారం పెదపూడి మండలం పైన గ్రామంలో నిర్వహించిన 'జన్మభూమి - మాఊరు' సభలో ఆమె మాట్లాడారు. చంద్రన సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సర్పంచి మట్టపర్తి వీరభద్రరావు, ఎంపీడీవో పి. చక్రధరరావు పాల్గొన్నారు.

విద్యార్థులతోనే సమాజాభివృద్ధి

దుప్పలపూడి (అనపర్తి), న్యూస్‌టుడే : విద్యార్థుల వల్లే సమాజం అభివృద్ధి చెందుతుందని గ్రామ సర్పంచి నల్లమిల్లి సావిత్రి అన్నారు. మంగళవారం దుప్పలపూడి పంచాయతీ వద్ద జీబీఆర్ బీఈడీ, డీఎడ్ కళాశాలల జాతీయ సేవా పథకం వలంటీర్ల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సర్పంచి ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే సమాజ సేవ పట్ల బాధ్యతలను అలవర్చుకోవాలని, విద్యతో పాటు సేవా కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకుంటారని అన్నారు. దేశాభివృద్ధి యువత చేతిలోనే ఉందని డిగ్రీ కళాశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి అన్నారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తు ంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబరు: 91000 20947

కొరవడిన సమాచారం.. ప్రణాళిక లోపం

బిక్కవోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించినపుడు పక్కా ప్రణాళికతో వెళ్లాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వివిధ సందర్భాల్లో చెబుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు నిర్వహించిన నాలుగు జన్మభూమి కార్యక్రమాల ప్రగతికి సంబంధించి అధికారుల వద్ద సమాచారం కొరవడింది. ఎన్ని వినతులు వచ్చాయి.. అందులో రేషన్‌కార్డుల కోసం ఎన్ని.. పింఛన్ల కోసం ఎన్ని.. నివేశన స్థలాల కోసం ఎన్ని.. పక్కా గృహాల కోసం ఎన్ని వచ్చాయి.. వాటిలో ఎన్ని పరిష్కరించారు.. ఇంకా ఎన్ని పరిష్కరించాల్సి ఉంది.. అన్న సమాచారం ఖచ్చితంగా ఆయా శాఖల వద్ద ఉండాలి. జన్మభూమి కార్యక్రమం వస్తోంది.. అంటే ఆ వివరాలతో అధికారులు హాజరైతే సర్కారుపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఎవరేమి అడిగినా పక్కాగా బదులిచ్చే పరిస్థితి ఉంటుంది. ప్రాథమిక సమాచారం లేని అధికారులు సైతం ఉన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన జన్మభూమి ప్రగతి వివరాలను నియోజకవర్గం నోడల్ అధికారిణి సీతామహాలక్ష్మిని 'న్యూస్‌టుడే' సంప్రదిస్తే తన వద్ద సమారం లేదన్నారు. మండల పరిషత్తు కార్యాలయాల వద్ద చాలా వరకు సమాచారం లేదు. మరి వారానికి రెండు సార్లు సమీక్ష సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులు ఏమి సమాచారం సేకరిస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించాలి.

నేడు గ్రామాల్లో సభలు..

పెదపూడి, రంగంపేట, న్యూస్‌టుడే: పెదపూడి మండలంలో బుధవారం రామేశ్వరం, అచ్యుతాపురత్రయం గ్రామాల్లో 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.చక్రధరరావు తెలిపారు. రంగంపేట మండలం వెంకటాపురం, కోటపాడులలో బుధవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయ్‌భాస్కర్, తహసీల్దారు కృష్ణమూర్తి తెలిపారు.

అమ్మో గొయ్యి.. ప్రమాదం ఉందోయ్..

రంగంపేట మండలం సింగంపల్లిలోని ప్రధాన రహదారిలో ప్రమాదం పొంచి ఉంది. తాగునీటిని సరఫరా చేసే పైపులైనుకు రంధ్రం పడి నీరు లీకవుతుండడంతో ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. దీంతో కొన్ని రోజులుగా మరమ్మతులు చేస్తున్నా పూర్తి కాకపోవడంతో రోడ్డు మధ్యలో గొయ్యి అలాగే ఉంది. బిక్కవోలు నుంచి జగ్గంపేటకు ఈ రోడ్డు మీదుగానే వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ గొయ్యితో ఏం ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. తక్షణం పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి నీరు లీకవ్వకుండా చేయడంతో పాటు గొయ్యిని పూడ్చాలని వారు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రంగంపేట



విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కరకుదురు (పెదపూడి), న్యూస్‌టుడే: పెదపూడి మండలం కరకుదురు గ్రామ ఎస్సీ పేట కాలనీలో సోమవారం రాత్రి విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైందని తహసీల్దారు ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. కాలనీలో కుక్కల పాపారావు తాటాకిల్లు దగ్ధమైందన్నారు. ఇంటి నుంచి మంటలు రావడంతో స్థానికులు చొరవ తీసుకుని మంటలను అదుపు చేసేలోపే పూర్తిగా దగ్ధమైందని స్థానికులు తెలిపారన్నారు. మంగళవారం ఉదయం బాధితులను పరామర్శించి తక్షణ సాయంగా 20 కేజీల బియ్యం పంపిణీ చేశామన్నారు. ఆయన వెంట ఆర్ఐ కృష్ణ, వీఆర్వో అంజిబాబు ఉన్నారు.

హస్తకళా ప్రదర్శనను ఆదరించాలి

కాకినాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చేనేత, హస్త కళాకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లేపాక్షి చేనేత హస్తకళా ప్రదర్శనను జిల్లావాసులు ఆదరించాలని కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ నగర మేయర్ సుంకర పావనిలు కోరారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ చేనేత, జౌళి శాఖ సహకారంతో కాకినాడలో ఏర్పాటు చేసిన లేపాక్షి క్రాఫ్ట్ బజార్ హస్తకళా, చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను మంగళవారం సాయంత్రం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, మేయర్ సుంకర పావనిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత, హస్తకళాకారులను ఆదుకునేందుకు, వారికి సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు లేపాక్షి విక్రయశాలల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈప్రదర్శన, అమ్మకాలు అందరి మన్ననలు అందుకుంటాయన్నారు. ఏపీ హ్యాండిక్రాఫ్ట్ సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ప్రదేశాల్లోని వస్త్రాలు, వస్తువులు అందరికీ అందుబాటు ధరల్లో ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు.

అనపర్తి

2 ముక్కల్లో...

★ పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులలో భాగంగా ఎస్సీపేట కాలనీలోని మురుగునీటి డ్రెయినేజీ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి ★ పెదపూడి మండలంలోని కైకవోలు గ్రామంలో సిమెంటు రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి ★ జి.మామిడాడ గ్రామంలోని శ్రీఅభయ ఆంజనేయ స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారని అర్చకులు తెలిపారు. – న్యూస్‌టుడే, పెదపూడి

కోడిపందేలపై దాడి: ఏడుగురి అరెస్టు

కాజులూరు (ద్రాక్షారామ), న్యూస్‌టుడే : కాజులూరు మండలం ఒంటితాడి శివారు శీలలంకలో జరుగుతున్న కోడిపందేలపై మంగళవారం గొల్లపాలెం పోలీసులు దాడి చేశారు. స్థానికుల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గొల్లపాలెం ఎస్సై షేక్ జబీర్ సిబ్బందితో జరిపిన దాడిలో ఏడుగురిని అరెస్ట్ చేసి రెండు పందెంకోళ్లు, రూ.5,230 నగదు, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

సీజనల్ వసతి గృహం ప్రారంభం

పామర్రు, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు చేపల వేటకు వెళ్లడంతో భోజనానికి నోచుకోలేక ఆకలితో ఉంటున్న మత్స్యకారుల పిల్లలకు సీజనల్ వసతి గృహాలు ఎంతో మేలు చేస్తాయని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అన్నారు. జిల్లా సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో కాకినాడకు చెందిన సత్యదుర్గా ఎడ్యుకేషనల్ సంస్థ కోటిపల్లిలో ఈ వసతి గృహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. దీన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని, బాలల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఈ వసతి గృహంలో చేరిన విద్యార్థులందరికీ వసతి, భోజన సదుపాయాలు నిర్దేశిత నిబంధనల ప్రకారం అమలు చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో నాయకులు పప్పుల శ్రీనుబాబు, కర్రి చిట్టిబాబు, ఎంఈవో అలజంగి నాగరాజు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



అనపర్తి, ద్వారపూడి రైల్వేస్టేషన్లలో బయలుదేరు రైళ్ల వివరాలు

నెంబరు	నుంచి-వరకు	సమయం (అనపర్తి)	సమయం (ద్వారపూడి)
	విజయవాడ వైపు		
	ఎక్స్‌ప్రెస్‌ల సమాచారం		
నెంబరు	రైలు పేరు	రాక	రాక
17479	పూరీ-తిరుపతి(బుధ, ఆది కాకుండా)	02.26	02.32
17481	బిలాస్‌పూర్-తిరుపతి(బుధ, ఆది)	02.26	02.32
18645	హౌరా-హైదరాబాద్ (ఈస్ట్‌కోస్ట్)	--	07.04
17240	విశాఖపట్నం-గుంటూరు(సింహాద్రి)	09.55	10.02
13351	ధనబాద్-అలెప్పీ(బొకారో)	13.15	13.22
12717	విశాఖపట్నం-విజయవాడ(రత్నాచల్)	15.09	--
17644	కాకినాడ-చెన్నైఎగ్మోర్(సర్కార్)	15.30	15.36
17488	విశాఖపట్నం-తిరుపతి(తిరుమల)	16.42	16.47
12727	విశాఖపట్నం-హైదరాబాద్ (గోదావరి)	20.06	--
12737	కాకినాడ-సికింద్రాబాద్(గౌతమి)	--	21.11
	ప్యాసింజర్ రైళ్లు		
57232	కాకినాడ-విజయవాడ	05.36	5.42
57458	కాకినాడ-తిరుపతి	08.12	8.19
57226	విశాఖపట్నం-విజయవాడ	12.54	13.00
57296	విశాఖపట్నం-రాజమండ్రి	22.00	22.04
57230	విశాఖపట్నం-మచిలీపట్నం	22.55	23.17
57272	రాయగడ-విజయవాడ	00.20	00.28
	సామర్లకోట వైపు		
	ఎక్స్‌ప్రెస్ రైళ్లు		
17480	తిరుపతి-పూరి(సోమ, శుక్రకాకుండా)	00.49	00.42
17482	తిరుపతి-బిలాస్‌పూర్(సోమ, శుక్ర)	00.49	00.43
12728	హైదరాబాద్-విశాఖపట్నం(గోదావరి)	02.02	-
12738	సికింద్రాబాద్-కాకినాడ(గౌతమి)	--	06.02
17487	తిరుపతి- విశాఖపట్నం(తిరుమల)	06.34	6.27
17643	చెన్నైఎగ్మోర్-కాకినాడ(సర్కార్)	08.34	8.28
12718	విజయవాడ-విశాఖపట్నం(రత్నాచల్)	08.39	--
13352	అలెప్పీ-టాటా(బొకారో)	10.39	10.33
17239	గుంటూరు-విశాఖపట్నం(సింహాద్రి)	13.44	13.38
18646	హౌరా-హైదరాబాద్ (ఈస్ట్‌కోస్ట్)	--	19.38
	ప్యాసింజర్ రైళ్లు		
57271	విజయవాడ-రాయగడ	01.38	1.32
57229	మచిలీపట్నం-నర్సాపూర్	03.14	03.08
57235	రాజమహేంద్రవరం-విశాఖపట్నం	11.45	11.39
57225	విజయవాడ-విశాఖపట్నం	13.10	13.04
57457	తిరుపతి-కాకినాడ పోర్టు	18.50	18.44
57231	విజయవాడ-కాకినాడపోర్టు	21.11	21.05

కొంకుదురు వేంకటేశ్వరునికి సహస్ర దీపాలంకరణ

కొంకుదురు (బిక్కవోలు), న్యూస్‌టుడే : కొంకుదురు బుడతల మామిడి వద్ద గల కల్యాణ వెంకటేశ్వరునికి ధనుర్మాసాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి స్వామి వారికి సహస్రదీపాలకంరణ చేశారు. దీపాల వెలుగులో దేదీప్యంగా కనిపించిన కల్యాణ వేంకటేశ్వరుని దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రుత్వికులు రమణశర్మ, భాస్కరశర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి ఊంజల్‌సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గోవింద నామాలు, సహస్రనామ పారాయణం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కల్యాణ వెంకటేశ్వరునికి పూజలు చేస్తున్న అర్చకులు

ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

అనపర్తి, న్యూస్‌టుడే : శ్రీ శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో తితిదే కల్యాణ మండపంలో 19వ శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఆరాధనోత్సవాల్లో భాగంగా తొలి రోజు కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన కాకినాడకు చెందిన ఆకొండి శ్రీనివాసరాజారావు గాత్ర కచేరి ఆహూతులను అలరించింది. ఈ సందర్భంగా ఆయన గానం చేసిన ఆధ్యాత్మిక గీతాలు శ్రోతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముందుగా గణపతి సూక్తి వాతాపి గణపతి.. భజేహంస ధ్వని రాగంతో కచేరి ప్రారంభించారు. ఎందరో మహానుభావులు.. శ్రీరాగంతో, నాగుల నోము.. హబేరి రాగంతో గాత్ర కచేరి వీనుల విందుగా సాగింది. అనంతరం ఆలపించిన అన్నమయ్య కీర్తనలు అలరించాయి. మోగిష్, రామ్ చరణ్‌లు వాయిద్య సహకారం అందించారు. తొలుత డాక్టర్ స్వర్ణలత, మారెళ్ల గంగరాజు, తేతలి నారాయణరెడ్డి, కర్రి సాంబశివారెడ్డి, రాధాకృష్ణ, నల్లమిల్లి మునీశ్వరెడ్డి తదితరులు జ్యోతిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీశారదా సంగీత కళా సమితి ప్రతినిధులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి, కొవ్వూరి రఘునాథ్‌రెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, రెడ్డి సతీష్, మేడపాటి చెల్లారెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గాత్ర కచేరి చేస్తున్న శ్రీనివాస రాజారావు

ఆలయంలో పున్నమి పూజలు

కొంకుదురు (బిక్కవోలు): ధనమ్మతల్లి ఆలయంలో ధనుర్మాస పున్నమి పూజలు మంగళవారం నిర్వహించారు. కొవ్వూరి, వెలగల వంశీకుల కులదేవతగా భావించే అమ్మవారి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. సారు. అనంతరం జరిగిన సత్సంగ సమావేశంలో ఆధ్మాత్మికవేత్త వెలగల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మనం ఆనందంగా జీవించాలంటే మన ఆలోచనలు సంస్కారంవంతంగా ఉండాలన్నారు. మనలో పుట్టిన ఆలోచనలే మనల్ని తీర్చిదిద్దుతాయని ప్రభోదించారు. మన ఆలోచనల్లో మార్పు రావాలంటే ధర్మబద్ధంగా జీవించే వారి సాంగత్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలగల నాగిరెడ్డి, సరోజని దంపతులు ప్రసాద వితరణ చేశారు.

శివ ముక్కోటి పూజలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం శ్రీబాలా త్రిపుర సుందరీ సమేత శ్రీఅగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఆరుద్ర నక్షత్రం (శివ ముక్కోటి) సందర్భంగా పరమశివునికి రోజంతా పూజలు జరిపారు. వెంటూరు మాస శివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి లక్షపత్రిపూజ, సూర్యనమస్కారాలు, లింగార్చన, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.



పెదపూడిలో ఫిజియోథెరపి చేస్తున్న అరుణసౌజన్య

దివ్యాంగులకు ఫిజియోథెరపి తప్పనిసరి

పెదపూడి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఫిజియోథెరపి తప్పనిసరిగా అవసరమని ఐఈఆర్‌టీ స్వాతి అన్నారు. మంగళవారం పెదపూడి మండల వనరుల కేంద్రంలో సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపి శిబిరం నిర్వహించారు. దివ్యాంగుల ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రభుత్వం ఫిజియోథెరపి ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. మండలంలోని దివ్యాంగులను శిబిరానికి ప్రతి మంగళవారం తీసుకొచ్చి ఉచిత సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో 18 మంది దివ్యాంగులకు ఫిజియెథెరపి నిర్వహించామని ఫిజియోథెరపిస్టు అరుణసౌజన్య తెలిపారు.

పాఠశాలల్లో క్రీడా పోటీలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: జన్మభూమిని పురస్కరించుకుని మంగళవారం వివిధ పాఠశాలల్లో క్రీడల పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. బాలురు, బాలికలకు వేర్వేరుగా వాలీబాల్ పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. గ్రామ స్థాయిలో విజేతలైన విద్యార్థులకు బుధవారం మండల కేంద్రం బిక్కవోలు తీసుకొచ్చి మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని ఎంఈవో శివరామకృష్ణయ్య తెలిపారు.

పొదుపుగా వృథా

విద్యుత్తు ఆదా అయ్యేలా ప్రభుత్వం పల్లెల్లో ఎల్ఈడీ దీపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రంగంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు ప్రక్రియ సాగుతోంది.

పట్టపగలు కూడా ఈ దీపాలు వెలగకుండా చేయడంలో మాత్రం కొన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గాలు విఫలమయ్యాయి. ఒక వైపు ఎల్ఈడీ దీపాలతో విద్యుత్తు పొదుపు చేస్తుండగా, మరో వైపు పట్టపగలు అవి వెలుగులు విరజిమ్ముతూ వృథాకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. పగటి వెలుగులను అరికడితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

– న్యూస్‌టుడే, రంగంపేట



సింగంపల్లిలో పట్టపగలు వెలుగుతున్న ఎల్ఈడీ వీధి దీపం

చంద్రన్న కానుకల పంపిణీ

బలభద్రపురం (బిక్కవోలు), న్యూస్‌టుడే : బలభద్రపురంలో చంద్రన్న సంక్రాంతి కానుకను ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ బేరా వేణమ్మ మంగళవారం పంపిణీ చేశారు. పేదల గృహాల్లో పండగ సరదాగా జరగాలని, వారి కళ్లల్లో ఆనందం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏటా చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఏటా రూ. వెయ్యి కోట్లు ఖర్చవుతున్నా పేదల సంక్షేమమే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చాపల వీరభద్రరావు, ఆత్మ ఛైర్మన్ మల్లిడి సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, ప్రసాదుల లక్ష్మి పాల్గొన్నారు

జగ్గంపేట

చలనచిత్రాలు జగ్గంపేట: కృష్ణవేణి - ఒక్క క్షణం, జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ I - ఎం.సి.ఎ., జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 2- హలో, నాగేశ్వర: 2 కంట్రీస్, గోకవరం: పద్మప్రియ - ఎం.సి.ఎ., శ్రీనివాస: ఒక్క క్షణం.

గోటితో తలంబ్రాలు

కిర్లంపూడి: భద్రాచలం సీతారాముల దివ్య కల్యాణంలో వాడే తలంబ్రాలను ధాన్యం పండించి వాటిని చేతితో వేరుచేసి గోటితో ఒలిచే కార్యక్రమాన్ని మంగళవారం మహిళలు చేపట్టారు. మద్దాల ఆనందరావు ఆధ్వర్యంలో గ్రామంలో పండించిన వరి పంటను ఏకాదశి రోజున కోశారు. ఆ ధాన్యాన్ని వేరు చేశారు. ముక్కోటి ఏకాదశి రోజు నుంచి రామాలయంలో మహిళలు గోటితో ఒలుస్తున్నారు.

మీరూ... పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు:
జగ్గంపేట: 80085 74201
గోకవరం: 80086 22066
కిర్లంపూడి: 80085 74203
గండేపల్లి: 79950 67052



చెత్త తొలగించాలి

సమస్య: స్థానిక గోకవరం రహదారి మార్గంలో పుష్కర ప్రధాన కాలువ చెంతన చెత్తచెదారం వేస్తుండటంతో అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో వెళ్లడం ఇబ్బందికరంగా ఉంది. చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.

-శ్రీనివాస్, జగ్గంపేట

సమాధానం: పుష్కర కాలువ సమీపంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. జనం నడిచే రహదారిలో చెత్తను తొలగించేందుకు కృషి చేస్తాను.

- వై.గణేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, జగ్గంపేట



రహదారి గోతుల మయం

సమస్య: గాదెలపాలెం వెళ్లే దారిలో పుష్కర కాలువ దాటిన తరువాత రోడ్డు గోతులు పడి అధ్వానంగా మారింది. దీంతో తరచూ ద్విచక్ర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి గోతులను పూడ్చి సమస్యను పరిష్కరించాలి.

- శ్రీను, గాదెలపాలెం.

సమాధానం: గోతులు పడిన రహదారిని పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.

- సత్యనారాయణ, ర.భ.శాఖ జేఈ.

- న్యూస్‌టుడే, జగ్గంపేట, గోకవరం

ఆదమరిస్తే ప్రాణాలు గాల్లోకే

రక్షణ లేని ట్రాన్స్ ఫార్మర్లు



రక్షణ చర్యలు లేకుండా ప్రమాదకరంగా ఉన్న త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్

న్యూస్‌టుడే, గండేపల్లి

గృహాలకు, పొలాలకు విద్యుత్తు సరఫరా చేసేందుకు ప్రతి గ్రామంలో విద్యుత్తు శాఖ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసింది. వాటికి సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రమాదకరంగా తయారయ్యాయి. పరివర్తకాల మరమ్మతులకు ఆసక్తి చూపిస్తున్న అధికారులు వాటి నుంచి మనుషులను, నోరులేని మూగ జీవాలను రక్షించేందుకు కృషి చేయడం లేదు.

పొదలు, తీగల మాటున ప్రమాదం

రైతుల పంట పొలాలకు త్రీఫేజ్ విద్యుత్తు అవసరం. దీనికి అనువుగా అవసరమైన త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్తుశాఖ ఏర్పాటు చేసింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్లు మండలంలో దాదాపు 1700 వరకు ఉన్నాయి. ఇవి చాలా వరకు పంట పొలాల్లో, పొలం గట్ల వెంట ఉన్నాయి. వీటికి తీగలు, తుప్పలు, పొదలు అలుముకోవడంతో నోరులేని పశువులు, మేకలు, తదితరవి మరణిస్తున్నాయి. ప్రమాదకరంగా అలుముకున్న తీగల వల్ల విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్లై ప్రమాదాలు జరుగుతున్నాయి.



సూరంపాలెంలో ప్రమాదకరంగా చేతికందే ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

రక్షణ చర్యలు ఏవీ..

ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసే విద్యుత్తు శాఖ అధికారులు ముందుగా ఆ స్థలంలో సిమెంటు దిమ్మెను ఏర్పాటు చేసి దానిపై ట్రాన్స్‌ఫార్మర్లను ఉంచి దానికి చుట్టూ రక్షణగా ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఉన్న స్తంభాలు కొన్ని సంవత్సరాల కిందట ఏర్పాటు చేసినవి కావడంతో కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. గ్రామాల్లో గృహ అవసరాలకు ఏర్పాటు చేసిన దాదాపు 300 వరకు సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇవి చాలా వరకు గృహాల చెంతన ఉండడంతో ప్రజలు భయపడుతున్నారు. వీటితోపాటు ఒరిగిన స్తంభాలతో, వేలాడుతున్న తీగలు ప్రమాద సూచికలుగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు విద్యుత్తు పరివర్తకాల చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

వారం రోజుల కిందటే ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను, తీగలను సరి చేశాం. తీగలు, పొదలతో అలుముకున్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం.

- కుమార్ రాజా, విద్యుత్తు ఏఈ

క్రీడల్లో సత్తా చాటిన రెవెన్యూ అధికారులు

గోకవరం, న్యూస్‌టుడే: ఇటీవల కాకినాడలో రెవెన్యూ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో గోకవరం మండలానికి చెందిన రెవెన్యూ సిబ్బంది ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన తహసీల్దార్, ఉపతహసీల్దార్‌తో పాటు ఇతర ఉద్యోగులను సిబ్బంది అభినందించి సన్మానించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ గెజిటెడ్ కేటగిరిలో నిర్వహించిన వందమీటర్ల నడక పందెంలో ఉపతహసీల్దార్ బాజీ ప్రథమస్థానం సాధించారు. తహసీల్దార్ గోపాలకృష్ణ గెజిటెడ్ కేటగిరిలో నిర్వహించిన 100 మీటర్ల పరుగులో ప్రథమస్థానం, ఓపెన్ కేటగిరిలో నిర్వహించిన 100మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, వాలీబాల్‌లో, బాస్కెట్‌బాల్‌లో ప్రథమస్థానం, 100మీ, 200మీ పరుగులో ద్వితీయస్థానం సాధించారు. కొత్తపల్లి వీఆర్వో కమలకుమారి డిస్కస్‌త్రో, త్రోబాల్, టగ్‌ఆఫ్‌వార్‌లలో ప్రథమస్థానం, చదరంగంలో ద్వితీయ, జావలిన్‌త్రోలో తృతీయస్థానం సాధించారు. గోకవరం రెండో వీఆర్వో చిన వెంకటేశ్వరరావు కబ్బడ్డీలో జట్టు విజయానికి సహాయపడి ప్రథమస్థానం, పెంటపల్లి వీఆర్వో ఎన్.చల్లాయమ్మ టగ్‌ఆఫ్‌వార్‌లో ప్రథమస్థానం, గాదెలపాలెం వీఆర్ఏ కోనా శ్రీను వాలీబాల్, టగ్‌ఆఫ్‌వార్‌లో ప్రథమస్థానం, మల్లవరం వీఆర్ఏ జి.రాణాప్రతాప్ వాలీబాల్, టగ్‌ఆఫ్‌వార్‌లో ప్రథమస్థానం, తిరుమలాయపాలెం వీఆర్ఏ కె.వెంకన్న టగ్‌ఆఫ్‌వార్‌లో ప్రథమస్థానం సాధించారు. వీరిని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలతో పాటు సిబ్బంది అభినందించారు.



పతకాలు సాధించిన తహసీల్దార్, ఉపతహసీల్దార్, వీఆర్వోలు, వీఆర్ఏలను అభినందిస్తున్న ఇతర సిబ్బంది

అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

గోకవరం: ఇంటి వద్దనే ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసురేష్ తెలిపారు. రంపచోడవరం మండలం ఊట్లకు చెందిన బేలం సూర్యప్రకాశరావు(28), దివ్యకుమారిలకు సుమారు ఏడేళ్ల కిందట వివాహమైంది. భార్యభర్తలిద్దరు గోకవరంలో ఉంటున్నారు. గత నెల 27వ తేదీన దివ్యకుమారి అత్తామామలతో కలిసి హైదరాబాద్ వెళ్లగా ఇంటి వద్ద సూర్యప్రకాశరావు ఒక్కడే ఉన్నాడు. మళ్లీ ఈనెల 1వతేదీన హైదరాబాద్ నుంచి ఇంటికి తిరిగి రాగా సూర్యప్రకాశరావు అనుమానాస్పదస్థితిలో మృతిచెంది ఉన్నాడు. ఈ సంఘటనపై మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



బూరుగుపూడిలో శిక్షణ ఇస్తున్న సర్పంచి సూర్యచంద్ర

చెత్త నుంచి సంపద కేంద్రాలతో బహుళ ప్రయోజనాలు

కిర్లంపూడి: గ్రామాల్లో చెత్తనుంచి సంపద కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని బూరుగుపూడి సంసద్ ఆదర్శగ్రామ సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. చిత్తూరు జిల్లాలోని వి.కోట, తొట్టెంబేడు, పాకాల, అరగొండ, కార్వేటినగరం, కురబలకోట మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, హరిత రాయబారులు, ఫీల్డ్ ఇన్‌స్పెక్టర్లు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. చెత్తనుంచి సంపద కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, పోషకాహార వనాల నిర్వహణ, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలపై సర్పంచి సూర్యచంద్ర వారికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తనుంచి సంపద కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా రిసోర్సు పర్సన్ శివరాజు, సోమ ప్రకాశరావు, పాటంశెట్టి గోవిందయ్య, ఎస్‌టీసీలు గణేశ్, బాలాజీ పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: రైతుల పాలిట స్వప్నమైన పోలవరం ప్రాజెక్టును ప్రభుత్వం 2019వ సంవత్సరం నాటికి పూర్తి చెయ్యాలని జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ మరోతి శివ గణేష్ అన్నారు. మంగళవారం మండలంలోని నీలాద్రిరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మరోతి శివ గణేష్ మాట్లాడుతూ ఈ నెల 7,8,9 తేదీల్లో ధవళేశ్వరం నుంచి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం వరకు మహాపాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పాలనలో పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా నిర్ధారించారని, ప్రస్తుత ప్రభుత్వాలు దానిని రైతులకు చేరువ చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వత్సవాయి బాబు, అడబాల కుందరాజు, ఏవి సుధాకర్, నక్కా సత్తిబాబు ప్రసాద్ పాల్గొన్నారు.



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జగ్గంపేట

విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై ఉద్యమం

జగ్గంపేట: విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు యూనియన్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న సమ్మె నోటీసు సందర్భంగా బుధవారం జగ్గంపేట ఎలక్ట్రికల్ డీఈకి వినతిపత్రం అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగులంతా హాజరుకావాలన్నారు.

ఉపాధి కూలీలకు పరికరాల అందజేత

గుర్రంపాలెం(జగ్గంపేట): మండలంలో ఉపాధి కూలీలకు మంగళవారం గునపాలు, పారలను జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలసలు నివారించి మెరుగైన జీవనోపాధి కల్పనకు సొంతూరులోనే పనిదినాలు కల్పిస్తుందన్నారు. ఎంపీపీ రాణి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు భద్రం, ఏపీవో రాజబాబు, సర్పంచి ధర్మరాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మాఊరు'

ఎమ్మెల్యే నెహ్రూ

మల్లవరం(గోకవరం), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. మల్లవరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క ప్రజలకు సంక్షేమం అందిస్తూ మరోపక్క అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహనిర్మాణాలు ఇలా ఎన్నో పథకాలను అందిస్తూ ప్రభుత్వం అందరి సంక్షేమానికి కృషిచేస్తుందన్నారు. జగ్గంపేట నియోజకవర్గానికి ఈఏడాది అదనంగా మరో వెయ్యి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. అంతకు ముందు అక్కడ ఐసీడీఎస్, విద్యాశాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మోతి వెంకటలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు పాలూరి బోసుబాబు, ఎంపీటీసీ సభ్యులు ఇదుదుల అర్జునరావు, శ్రీరందాసు రాజు, ఈది అశోక్, నాయకులు దొడ్డా విజయ్, జనపరెడ్డి బాబు, సాలపు నలమహారాజు, మోతి పద్మనాభుడు, పల్లెల పెంటయ్య, మండల ప్రత్యేక అధికారి చిట్టిబాబు, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రవికుమార్, ఎంపీడీవో వెంకటరమణారావు, తహసీల్దార్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

కిర్లంపూడి: గ్రామాల అభివృద్ధికి అందరూ సమన్వయంతో నిరంతరం శ్రమించాల్సి ఉందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని జన్మభూమి కార్యక్రమాన్ని కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభించారు. జన్మభూమి ప్రారంభసూచికగా సామాజిక సంక్షేమశాఖ అభివృద్ధి సూచిక పత్రాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సర్పంచి కందా రాజమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాల కోసం ఆలోచించాలని, మిగిలిన సమయం అంతా అన్నివర్గాలవారు కలిసి సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయాలని కోరారు. గ్రామంలో ఐజీఎస్ రూ. 72 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామానికి వచ్చే రహదారిని తాత్కాలిక మరమ్మతులు నిర్వహించేందుకు రూ. 2.70 లక్షలు కేటాయించగా, రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు రూ.40 లక్షలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కందా వెంకటలక్ష్మి, జన్మభూమి ప్రత్యేక అధికారిణి రత్నప్రశాంతి, కిర్లంపూడి, గెద్దనాపల్లి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్లు కర్ల చిన్నబాబు, జంపన సీతారామచంద్రవర్మ, మండల తెదేపా అధ్యక్షుడు చదరం చంటిబాబు, నీటిసంఘం అధ్యక్షుడు కందా తాతీలు, అన్నవరం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు కొత్త వెంకటేశ్వరరావు, తహసీల్దారు మహబూబ్ ఆలీ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామాచారి పాల్గొన్నారు.

రామకృష్ణాపురం అభివృద్ధికి కృషిచేస్తాం

మండలంలోని రామకృష్ణాపురం గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు వీరంరెడ్డి కాశీబాబు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం రామకృష్ణాపురం గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి కంటా సరస్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు కాశీబాబు మాట్లాడుతూ రామకృష్ణాపురం గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు రూ. కోటి మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గోడే దొరబాబు, గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


రామకృష్ణాపురంలో జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు వీరంరెడ్డి కాశీబాబు

గండేపల్లిలో..

గండేపల్లి: రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి నిమిషం కష్టపడుతున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జెడ్. రాగంపేట, నీలాద్రిరావుపేట గ్రామంలో ఆత్మ ఛైర్మన్ కందుల చిట్టిబాబు ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పేదవాడి ఆశా జ్యోతిగా చంద్రన్న పాలన సాగుతుందన్నారు. ప్రస్తుతం చంద్రన్న క్రిస్మస్, సంక్రాంతి కానుకలు ప్రజలకు చేరువ అవుతున్నాయన్నారు. జెడ్. రాగంపేటలో జరిగిన కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం కార్యక్రమం అయితే రాత్రికి రాత్రి చెబితే ప్రజలకు ఎలా తెలుస్తుందని, ప్రజలు రాకుంటే ప్రభుత్వ పథకాలు వారికి ఎలా అర్థమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులకు నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కందుల కొండయ్యదొర, తెదేపా నాయకులు బాబ్జి, బొడ్డు సత్తిరాజు, ఏడీఏ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్, తహసీల్దారు గీతాంజలి పాల్గొన్నారు.


జెడ్.రాగంపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, మండల అధికారులు

అభివృద్ధి, సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట

జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్

జగ్గంపేట: అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలో గుర్రంపాలెం, గొల్లలగుంట గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నవీన్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో సుపరిపాలన అందుతుందన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జనవరి నెలలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తూ వ్యక్తిగత, గ్రామ సమస్యలను పరిష్కరిస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహనిర్మాణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడేల రాణి, ఉపఎంపీపీ మారిశెట్టి భద్రం, ప్రత్యేక అధికారి కుమార్, తహసీల్దారు శివమ్మ, ఎంపీడీవో వాసుదేవరావు, సర్పంచులు పడాల ధర్మరాజు, సూర్యచంద్ర పాల్గొన్నారు.


గుర్రంపాలెంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ నవీన్‌కుమార్

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

గోకవరం, న్యూస్‌టుడే: పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ మండలశాఖ అధ్యక్షుడు గరబారపు శ్రీను అన్నారు. స్థానిక అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మంగళవారం ధర్నా చేశారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వాలు, అఖిల పక్షాలు చొరవచూపాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన రిలే దీక్షకు మద్దతుగా ఈనిరసన చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెరవలి శ్యామలరావు, బీవీ చంద్రం, ములపర్తి నాగేశ్వరరావు, బొద్దాని రాము, వి.రమేష్, చింతాటి చిట్టియ్య, బాతు గంగరాజు, బొడ్డపాటి ధర్మరాజు, గంగరాజు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గం నాయకులను సత్కరిస్తున్న దృశ్యం

ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జగ్గంపేట: స్థానిక కాకినాడ రోడ్డు సాయిగణేష్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పాటైంది. ఆటో యూనియన్ స్థాపించి 20 సంవత్సరాలు పురస్కరించుకుని సీనియర్ ఆటో యూనియన్ నాయకులు కాటే చిన్న, చీకట్ల నాగరాజులను ఈసందర్భంగా సత్కరించారు. అధ్యక్షుడిగా కాటే జయ, ఉపాధ్యక్షుడిగా జుత్తుక చిన్న, కార్యదర్శిగా పాకల వెంకట్రావుతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో కార్మికుల సమస్య పరిష్కారానికి సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు.

మంచి ఆరోగ్య అలవాట్లు కలిగి ఉండాలి

గోకవరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్య అలవాట్లను కలిగి ఉండాలని స్థానిక సీహెచ్‌సీ వైద్యాధికారిణి ఓవీ ఇందిర కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆరోగ్య రక్షణకు పాటించాల్సిన అలవాట్ల గురించి ఆమె వివరించారు. ఈ అలవాట్లను పాటించడంతో పాటు చుట్టు పక్కల వారికి వివరించి అందరూ పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నెలకొంటుందన్నారు. హెల్త్‌అసిస్టెంట్ పవన్ కుమార్ పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నూకరాజు, శ్రీనివాస్, రాణి, సుజాత, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులు, ఐఎంఏ సభ్యుల నిరసన

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం కాకినాడలో ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లు వైద్యవిద్యకు, ప్రజారోగ్యానికి నష్టం చేకూర్చేలా ఉందంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శన కాకినాడ జీజీహెచ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా జుడాల సంఘ నాయకులు డాక్టర్ వంశీ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సురేష్‌లు మాట్లాడుతూ ఈ కమిషన్‌లో సభ్యులుగా వైద్యవిద్యపై కనీస అవగాహన లేని రాజకీయ నాయకులు, ఇతరేతరులు ఉన్నారన్నారు. వైద్య విద్య సామాన్యులకు ఒక కలగానే మిగిలిపోవడమే కాకుండా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అల్లోపతి వైద్యంపై పూర్తిస్థాయి అవగాహనలేని ఆయుష్ వైద్యులను ఒక సంవత్సర బ్రిడ్జికోర్సు ద్వారా ప్రాక్టీసుకు అనుమతించడం, ఎంబీబీఎస్ వైద్యులకు ఎటువంటి ప్రయోజనం లేని పరీక్షలు పెట్టడం అర్థరహితమన్నారు. కేంద్రం ఈ బిల్లును పునః పరిశీలించి వైద్య విద్య, ప్రజారోగ్య పరిరక్షణకు అనుగుణంగా నిర్ణయం తీసుకోని పక్షంలో సమ్మెను తీవ్రస్థాయికి తీసుకెళ్తామన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు ఇందిర

కాకినాడ గ్రామీణం

చలనచిత్రాలు **తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్**- 2 కంట్రీస్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీస్క్రీన్ 1**- ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఐండ్‌సి 1**- ఎంసీఏ, **సిఐండ్‌సి 2**- హలో, **లక్ష్మి** - ఒక్కక్షణం, **సత్యగౌరి** - గృహం.

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1కి ధర రూ.లలో)
టమోటా-8, వంకాయలు-26, బెండకాయలు-32, బీరకాయలు-38, దొండకాయలు-26, కాకరకాయలు-26, పచ్చిమిరప-26, 24, క్యాబేజీ- 20, క్యారెట్-56, కాలీఫ్లవర్-10, 15, బీట్‌రూట్-42, చిక్కుడు-24, గోరుచిక్కుడు-24, దోసకాయ-24, ఆనపకాయ-16, 20, ఉల్లి-42, బంగాళా దుంపలు-15, అల్లం-48.

హలో ఈనాడు

సమస్య: వలసపాకల గ్రామంలోని విఘ్నేశ్వర్‌నగర్ 3వ రోడ్డులో కొంత కాలంగా చెత్త సేకరించడం లేదు.
-పి.మహాలక్ష్మి, వలసపాకల

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి చెత్తకుప్పలు తొలగిస్తాం.
-సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి

సమస్య: రమణయ్యపేట పంచాయతీలోని ఆంజనేయనగర్‌లో వీధిదీపాలు వెలగడం లేదు.
-ఎం.భాస్కరరావు, రమణయ్యపేట

సమాధానం: పరిశీలించి వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
-సత్యనారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, సర్పవరంజంక్షన్

సమస్య: వేములవాడ శివారు పోలినాటివారిపేట అంగన్‌వాడీ కేంద్రం వద్ద రెండురోజుల నుంచి వీధిదీపాలు వెలగడం లేదు.
-సత్తిబాబు, గ్రామస్థుడు

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి వీధి దీపాలు వెలిగించేందుకు చర్యలు తీసుకుంటా.
-ఎం.శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి

సమస్య: నడకుదురు జనావళి వృద్ధాశ్రమం సమీపంలో రహదారి పక్కన వ్యర్థాలను వేయడమే కాకుండా నిత్యం చెత్తకు నిప్పుపెడుతుండడంతో పొగ ఎక్కువై ఇబ్బందిగా ఉంది.
-లోవరాజు, నడకుదురు

సమాధానం: గ్రామానికి దూరంగా చెత్త,వ్యర్థాలను తరలించేలా క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు చేస్తా.
-కె.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, కరప

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
సర్పవరం జంక్షన్ - 80085 74325
కరప - 91775 05761
ఉదయం 10 - మధ్యాహ్నం 12 గం॥ల మధ్య

చిట్టి బుర్రలు..పెద్ద ఆలోచనలు

- కోడి ఈకలతో బయోడీజిల్ తయారుచేసిన కరప విద్యార్థులు
- జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమస్థానం..రాష్ట్రస్థాయికి ఎంపిక

చిట్టి బుర్రల్లో బోలెడు ఆలోచనలు.. వాటికి కార్యరూపం ఇస్తే బహుళ ప్రయోజనం ఉంటుందని భావించారు. అనుకున్నట్లుగానే ఆలోచనలకు మరింత పదును పెట్టారు. బృందంగా ఏర్పడి ఉపాధ్యాయులు ఇచ్చిన అంశంపై క్షుణ్ణంగా పరిశోధనలు చేశారు. అది మానవాళికి ఏవిధంగా ఉపయోగపడుతుందో పలుసార్లు ప్రయోగాలు చేసి సత్ఫలితాలు సాధించారు...కరప విద్యార్థులు

న్యూస్‌టుడే, కరప

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు వైజ్ఞానిక, సాంకేతికపరంగా అవగాహన కలిగిఉంటే దేశానికి ఉపయోగపడే పరిశోధనలు చేస్తారనేందుకు నిదర్శనం కరప జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. నిత్యం కనిపించే సమస్యపై ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అధ్యయనం చేసి వాటికి పరిష్కారం కనుగొనేలా ప్రాజెక్టు రూపొందించారు. విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాన్ని వెలికితీసి సృజనాత్మత, విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేందుకు జాతీయ శాస్త్ర సాంకేతిక సమాచార మండలి ఏటా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తోంది. శాస్త్రీయ విధానంలో సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు, తద్వారా సమాజ ప్రయోజనాలకు పాటు పడేందుకు ఇది చక్కటి వేదికగా నిలుస్తోంది.


కోడి ఈకల నుంచి బయోడీజిల్ తయారీ ప్రయోగాన్ని వివరిస్తున్న విద్యార్థులు

ఈ ఏడాది కాకినాడలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో కరప జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరిని ఆకర్షించేలా అద్భుతంగా తయారుచేసి ప్రదర్శించిన 'కోడి ఈకల నుంచి బయోడీజిల్ తయారీ' ప్రాజెక్టుకు ప్రథమ స్థానం వచ్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.

ప్రయోగ ఉద్దేశం

దేశంలో ఏటా డీజిల్ కొరత పెరిగిపోయి విదేశాల నుంచి అధిక మొత్తాన్ని వెచ్చించి దిగుమతి చేసుకొంటున్నాం. జాతీయ ఆదాయానికి గండి పడుతోంది. అలాగే ఈ డీజిల్ నుంచి విడుదలయ్యే హైడ్రోకార్బన్స్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్‌లతో వాతావరణ కాలుష్యం ఏర్పడుతోంది. అలాగే నిత్యం లక్షల టన్నుల కోళ్ల వ్యర్థాలు, ఈకలు పోగవుతున్నాయి. వాతావరణ కాలుష్యంతోపాటు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో వీటిపై దృష్టిసారించారు విద్యార్థులు, ఉపాధ్యాయులు. కరప ఉపాధ్యాయుడు కశిలంక సుబ్రహ్మణ్యం మార్గదర్శకంలో విద్యార్థులు అభిరాం, దారబాబు 'కోడి ఈకల నుంచి డీజిల్ తయారీ'కి శ్రీకారం చుట్టారు. ఈకల నుంచి సేకరించిన ప్రొటీన్ కంటెంట్ ఫాట్‌లో ట్రై గ్లిసరైడ్స్‌ను మిథైల్ ఎస్టర్స్‌గా మార్చడం అనే సూత్రాన్ని ఉపయోగించి క్షుణ్ణంగా పరిశోధనలు చేశారు. ఇందుకు సింపుల్‌గా దొరికే కోడి ఈకలు, సోడియం మిథాక్సైడ్, కోనికల్ ఫ్లాస్క్‌లు, సారా దీపం, ట్రిపాయిడ్స్‌ను ఉపయోగించారు.

విధానం: 300మి.లీ నీటిలో 100గ్రా. కోడి ఈకలను 30 నిమిషాలు బాగా కలుపుతూ మరిగించిన అనంతరం 24గంటలు కదపకుండా స్థిరంగా ఉంచగా కిందకి దిగిన ప్రొటీన్ కంటెంట్ ఫాట్‌ను సఫరేటింగ్ ఫన్నెల్ ద్వారా నీటిని వేరు చేసి ఫాట్‌ను కోనికల్ ఫ్లాస్క్‌లోకి తీశారు. ఈ ఫాట్‌ను తగినంత సోడియం మిథాక్సైడ్‌తో 30 నిమిషాలు వేడిచేయగా చివరకు బయో డీజిల్ తయారయింది.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు



దేశంలో వాహనాల సంఖ్య పెరిగిపోవడంతో డీజిల్ కొరత ఏర్పడటమే కాకుండా పెట్రోలియం ఉత్పత్తుల ఖర్చు పెరిగిపోతోంది. ఇదేవిధంగా కాలుష్యం ఎక్కువై ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్న నేపథ్యంలో పర్యావరణహిత బయోడీజిల్ తయారు చేశాం.

-సీహెచ్‌ఎస్ అభిరామ్, 9వ తరగతి, కరప జడ్పీ ఉన్నత పాఠశాల

సేంద్రియ ఎరువులు తయారుచేయవచ్చు



పర్యావరణాన్ని పాడు చేసే కోళ్ల వ్యర్థాలను బయోడీజిల్ తయారీకి ఉపయోగించడం ద్వారా మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు. బయోడీజిల్ తయారీలో వచ్చిన వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువులు కూడా తయారు చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికులకు ఉపాధి కల్పించవచ్చు.

-సీహెచ్ దారబాబు, 9వ తరగతి

గతంలోనూ ప్రయోగాలు చేయించా



కోళ్ల వ్యర్థాల నుంచి డీజిల్ తయారు చేయచ్చని ఆలోచనను విద్యార్థులకు చెప్పడంతో క్షుణ్ణంగా ప్రయోగం చేశారు. ఈ విధానంతో తక్కువ ధరకే డీజిల్‌ను తయారు చేసుకోవడమే కాకుండా కోడి వ్యర్థాల వల్ల వచ్చే కాలుష్యాన్ని నివారించవచ్చు. ఇంతకు ముందు నేను వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో తయారు చేసిన మెడిషినల్ ప్లాంట్స్, జిల్లేడు ఆకుల నుంచి విద్యుత్తు తయారీ, నేచరల్ మష్కిటో కాయిల్స్ ప్రయోగాలతో పాటు కోడి ఈకలతో బయోడీజిల్ తయారీ ప్రయోగం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం చాలా సంతోషంగా ఉంది.

-కశిలంక సుబ్రహ్మణ్యం, సైన్సు ఉపాధ్యాయుడు

వైద్య విద్యార్థులు, ఐఎంఎ సభ్యుల నిరసన

గాంధీనగర్(కాకినాడ): మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం కాకినాడలో ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లు వైద్యవిద్యకు, ప్రజారోగ్యానికి నష్టం చేకూర్చేలా ఉందంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శన కాకినాడ జీజీహెచ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా జుడాల సంఘ నాయకులు డాక్టర్ వంశీ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సురేష్‌లు మాట్లాడుతూ ఈ కమిషన్‌లో సభ్యులుగా వైద్యవిద్యపై కనీస అవగాహనలేని రాజకీయ నాయకులు, ఇతరేతరులు ఉన్నారన్నారు. వైద్య విద్య సామాన్యులకు ఒక కలగానే మిగిలిపోవడమే కాకుండా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అల్లోపతి వైద్యంపై పూర్తి స్థాయి అవగాహనలేని ఆయుష్ వైద్యులను ఒక సంవత్సర బ్రిడ్జికోర్సు ద్వారా ప్రాక్టీసుకు అనుమతించడం, ఎంబీబీఎస్ వైద్యులకు ఎటువంటి ప్రయోజనం లేని పరీక్షలు పెట్టడం అర్థరహితమన్నారు. కేంద్రం ఈ బిల్లును పునః పరిశీలించి వైద్య విద్య, ప్రజారోగ్య పరిరక్షణకు అనుగుణంగా నిర్ణయం తీసుకోని పక్షంలో సమ్మెను తీవ్రస్థాయికి తీసుకెళ్తామన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గాంధీనగర్: వాసవి వనితా అంతర్జాతీయ మహిళా మండలి నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం మొయిన్ రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో జరిగింది. వాసవి అంతర్జాతీయ ఉపాధ్యక్షురాలు నాళం ఆండాళ్ మాట్లాడుతూ వనితలంతా సమాజ సేవలో ముందుండాలన్నారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంలో మండలి సేవలను కొనియాడారు. వాసవి క్లబ్ గవర్నర్ సవీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షురాలిగా కొత్త అమృతవల్లి, కార్యదర్శిగా వి.సుజాత, కోశాధికారిగా టి.సత్యలక్ష్మిలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. డిప్యూటీ గవర్నర్ ఎ.పద్మజ, జోన్ ఛైర్‌పర్సన్‌గా పురం రజనీలను ఎన్నుకున్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

వేళంగి(కరప): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేళంగి పీహెచ్‌సీ కమిటీ ఛైర్మన్ చుండ్రు వెంకన్నరాయ్‌చౌదరి సూచించారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మన గ్రామం..మన శుభ్రతపై కరప మండలంలోని వేళంగి గ్రామంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జీఎస్ఆర్ కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ... రోగ కారకమైన వాతావరణానికి బహిరంగ మలవిసర్జన ప్రధాన కారణమని, వెంటనే దీన్ని రూపుమాపాలన్నారు. వేళంగి గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాస్, డివికె వర్మ, జె.రఘురామ్, కె.చిన్నబ్బాయి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



వేళంగిలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు


బాలికలకు కరాటే శిక్షణ ఇస్తున్న లోవరాజు

కరాటేతో ఆత్మ విశ్వాసం రెట్టింపు

పెద్దాపురప్పాడు(కరప): మానసిక ధైర్యం, శారీరక దారుఢ్యం పెంపొందడానికి కరాటే విద్య దోహదపడుతుందని, ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని ప్రధానోపాధ్యాయుడు పీఎన్‌వీ సత్యనారాయణ అన్నారు. కరప మండలంలోని పెద్దాపురప్పాడు గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మూడునెలల కరాటే శిక్షణ కార్యక్రమాన్ని హెచ్‌ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రమాదాలు, ఒత్తిడి, దాడులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో కరాటే విద్య ఆయుధంగా నిలుస్తుందని, కరాటే శిక్షణతో ఏకాగ్రత పెరిగి చదువులో రాణించడానికి వీలుకలుగుతుందన్నారు. కార్యక్రమంలో శిక్షకుడు లోవరాజు, మార్షల్ ఆర్ట్స్ కోఆర్డినేటర్ టి.అబ్బులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపేట

14న గోదాదేవి కల్యాణం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ధనుర్మాస పూజల ముగింపు సందర్భంగా ఈ నెల 14వ తేదీన భోగి రోజు ఉదయం వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదారంగనాథుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 08855-271888లో సంప్రదించవచ్చన్నారు.

చలనచిత్రాలు

కొత్తపేట: శ్రీలక్ష్మీనారాయణ: ఎంసీఏ, శ్రీ సత్య: 2 కంట్రీస్, సత్యచంద్ర: ఒక్క క్షణం, **రావులపాలెం:** పద్మశ్రీ: ఎంసీఏ, అక్షర స్క్రీన్1: హలో, అక్షర స్క్రీన్2: ఒక్క క్షణం, వెంకటేశ్వర: 2 కంట్రీస్



రావు రమేష్‌కు సూచనలు ఇస్తున్న దర్శకుడు అజయ్ భూపతి

ఆత్రేయపురంలో సినీ సందడి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కార్తికేయ, పాయల్‌రాజ్‌పుత్ జంటగా నటిస్తున్న కార్తికేయ క్రియేటివ్ వర్క్సు చిత్ర షూటింగ్ ఆత్రేయపురం పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. దీనికి సంబంధించిన పలు సన్నివేశాలు అల్లూరి సీతారామరాజు కూడలి పరిసర ప్రాంతాల్లో మంగళవారం చిత్రీకరించారు. ఈ సందర్భంగా దర్శకుడు వేగేశ్న అజయ్ భూపతి మాట్లాడుతూ ఇది అందరూ చూడదగ్గ చిత్రమన్నారు. మొదటి షెడ్యూల్ అంతా రాజమహేంద్రవరం, రామచంద్రపురం, ఆత్రేయపురం తదితర ప్రాంతాల్లో ఏకధాటిగా చిత్రీకరిస్తామన్నారు.

రైతుబజార్లలో ధరలు (ఒక కిలో రూ.లలో)



కొత్తపేట: టమోటాలు 33, వంకాయలు 14, పచ్చిమిర్చి 22, కాకరకాయలు 20, బీరకాయలు 20, దొండకాయలు 16, బెండకాయలు 20, చిక్కుళ్లు 27, గోరు చిక్కుళ్లు 26, క్యాబేజీ 37, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, చామదుంపలు 29, కంద 22, బంగాళా దుంపలు 12, ఉల్లిపాయలు 30, అల్లం 40, బొబ్బర్లు 22, పొట్లకాయ 10, ఆనపకాయ 7, అరటికాయ 3, ఆకాకర 60, దోసకాయ 12, కీరదోసకాయలు 24, క్యాప్సికం 64, చిలకడదుంప 20, బీన్స్ 46, బరాణీ గింజలు 50, మునక్కాయ 3 నుంచి 7, మామిడికాయలు 70, చింతకాయలు 18, కొత్తిమీర 50, ఆకుకూర 5.

రావులపాలెం గ్రామీణం: ఉల్లిపాయలు 30 నుంచి 40, బంగాళాదుంపలు 12, వంకాయలు 20, టమోటాలు 11, బెండకాయలు 32, కాకరకాయలు 22, మిర్చి 20, బీరకాయలు 24, క్యాలీఫ్లవర్ 6 నుంచి 10, క్యారెట్ 36, క్యాబేజీ, 18, దొండకాయలు 18, గోరుచిక్కుడు 28, దోసకాయలు 15, పొట్లకాయ 10, అరటికాయ 5, ఆనపకాయ 10, మునక్కాయ 4 నుంచి 8, బీట్‌రూట్ 28, కీర 24, క్యాప్సికం 45, చేమ 29, బీన్స్ కాయలు 45, గింజలు 55, మామిడికాయలు 70, చిలకడ దుంపలు 20 నుంచి 35, బరాణీలు 50, ఆకుకూర కట్ట 5, ముల్లంగి 24, అల్లం 30, ఆకాకర 60, చిక్కుడుకాయలు 20 నుంచి 35, కొత్తిమీర 12. బొబ్బర్లు 22, చింతకాయలు 20.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం ఆయన వాడపల్లిలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి కరుపోతు విమల అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా పేదలకు పథకాలు అందించకుండా జన్మభూమి కమిటీల పేరుతో వారి అనుమాయులకే కట్టబెడుతున్నారన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. పలువురికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. లొల్లలో సర్పంచి కల్లూరి సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి పథకాలు అందజేశారు. కార్యక్రమంలో కొత్తపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేగేశ్న చంద్రరాజు, ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు, జడ్పీటీసీ సభ్యురాలు మద్దూరి సుబ్బలక్ష్మి, కరుటూరి నరసింహారావు, ముళ్లపూడి భాస్కరరావు, మద్దూరి సుబ్బారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్, ఎంపీడీవో జె.ఎ. ఝాన్సీ, తహసీల్దారు వరద సుబ్బారావు, ఆర్‌వ పద్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

మందపల్లి, ఖండ్రిగ(కొత్తపేట): అర్హులైన లబ్ధిదారులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, అయినా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు మంగళవారం ఉదయం ఖండ్రిగలో సర్పంచి సాదే సత్యవాణి, మధ్యాహ్నం మందపల్లిలో సర్పంచి కొల్లి వీరాస్వామి అధ్యక్షతన జరిగాయి. మందపల్లిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ గడచిన మూడున్నరేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన పింఛన్లు, రేషన్‌కార్డులు, రైతు, డ్వాక్రా సభ్యులకు రుణమాఫీ అమలు చేయడంలో సఫలీకృతులయ్యారన్నారు. ఖండ్రిగలో పాల్గొన్న శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అమలు కావడంలేదన్నారు. జన్మభూమి పరిశీలకుడు, శాసన మండలి సభ్యుడు మంతెన వెంకట సత్యనారాయణరాజు, నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బండారు సత్యానందరావు, మండల పరిషత్తు అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధరణాల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు మట్ట పర్తి రాజారావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వాసంశెట్టి దత్తుడు, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి డి.పాండురంగారావు, మండల ప్రత్యేకాధికారి జె.సత్యనారాయణ, మండల పరిషత్తు అభివృద్ధి అధికారిణి పి.వీణాదేవి, తహసీల్దారు ఎన్.శ్రీధర్, మండల విద్యాశాఖాధికారి ఎం.హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రావులపాలెం గ్రామీణం: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు అందించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు గ్రామసభలను నిర్వహిస్తోందని మాజీ శాసనసభ్యుడు బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు, కేతరాజుపల్లిలో సర్పంచులు నిచ్చెనకోళ్ల వెంకటేశ్వరరావు, కాసా చాముండేశ్వరి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు గ్రామసభలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ముమ్మిడివరప్పాడులో మండల ప్రత్యేకాధికారి శేషగిరి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభకు ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పింఛన్లు అందించాలన్నారు. కేతరాజుపల్లిలో జరిగిన గ్రామసభకు బండారు సత్యానందరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని జన్మభూమి కార్యక్రమం ద్వారా పరిష్కరించి వారికి ప్రభుత్వ ఫలాలను అందించేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్, కుడుపూడి శ్రీనివాసు, ఇరగవరపు రాజమోహన్‌రావు, కాసా విజయసాగర్, గుత్తుల ఏడుకొండలు, అడపా సత్యనారాయణ, ఏపీవో రాజామణి, పమ్మి సత్యనారాయణ, కార్యదర్శులు వై.ఐ.రెడ్డి, అన్వర్, క్షేత్రసహాయకులు చిరంజీవి, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో సీమంతం నిర్వహిస్తున్న రెడ్డి సుబ్రహ్మణ్యం, చిర్ల జగ్గిరెడ్డి తదితరులు



కేతరాజుపల్లిలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందిస్తున్న సత్యానందరావు

పథకాల అమలులో అర్హులకు అన్యాయం

మోదుకూరు(ఆలమూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల అమలు సక్రమంగా ఉండడం లేదని లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు అన్యాయం జరుగుతోందని శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. ఆలమూరు మండలం మోదుకూరులో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. బంగారుతల్లి పథకం, రుణమాఫీ సక్రమంగా జరగలేదని విమర్శించారు. తాను తెదేపాలోకి వెళ్లలేదనే కారణంతో ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని, నిధుల మంజూరులో వివక్ష చూపుతోందని విమర్శించారు. సాగమర సంబరాల్లో సంగీతకారులకు రూ.3.5 కోట్లు ఖర్చు చేశారని ఈ నిధులను పేదల కోసం వినియోగిస్తే ప్రయోజనం ఉండేదన్నారు. అంతకు ముందు అధికారులు గుమ్మిలేరులో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఎ.ఎం.సి ఛైర్మన్ ఈదల నల్లబాబు, జడ్పీటీసీ సభ్యురాలు దండంగి మమత, ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, ప్రత్యేకాధికారి ఎం.నాగభూషణం, ఎంపీడీవో నాతి బుజ్జి, తహసీల్దారు పద్మావతి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ వేదికలా మార్చారు

మోదుకూరు జన్మభూమి గ్రామసభను శాసనసభ్యుడు జగ్గిరెడ్డి రాజకీయ వేదికగా మార్చి వ్యవహరించిన తీరుపై పలువురు తెదేపా ప్రజా ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. ఆలమూరులో మంగళవారం ఎ.ఎం.సి.ఛైర్మన్ ఈదల నల్లబాబు, ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మమత తదితరులు విలేకరులతో మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వస్తే అది చేస్తాం ఇది చేస్తామని జన్మభూమి వేదికలో ప్రచారం చేయడాన్ని ఖండించారు.

విక్రమభట్టీశ్వరునికి అన్నాభిషేకం

ఆలమూరు, న్యూస్‌టుడే: చారిత్రక ప్రాధాన్యం సంతరించుకున్న విక్రమభట్టీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అన్నాభిషేకం నిర్వహించారు. ఆర్ద్ర నక్షత్ర సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేవస్థానం, భక్తుల సహకారంతో ఏర్పాటు చేశారు. కాళ్లకూరి సూరిపండు ఆధ్వర్యంలో వేదపండితులు స్వామివారికి అన్నాభిషేకం చేశారు. ఇలా చేసిన అన్నాన్ని ఉదయం 11 గంటలకు సంతర్పణ నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు బియ్యం, కూరగాయలు, పాలు, స్వయంపాకం స్వామివారికి సమర్పించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రార్థనలు చేశారు. మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని పలు రకాల ఫలాలను సమర్పించారు. వందల సంఖ్యలో జైనమతస్థులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు, ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. జైన మత గురువులు భక్తులను ఆశీర్వదించారు.



విక్రమభట్టీశ్వరాలయంలో అన్నాభిషేకం నిర్వహించిన చిత్రం

జైన దేవాలయంలో ప్రత్యేక పూజలు

గుమ్మిలేరు(ఆలమూరు): ఆలమూరు మండలం గుమ్మిలేరులోని పార్శ్వనాథ్ జైన దేవాలయంలో పుష్యశుద్ధ పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి బస్సులు, కార్లలో వచ్చిన



జైన దేవాలయంలో పూజలు చేస్తున్న చిత్రం

మాజీ సర్పంచి విగ్రహం ధ్వంసం

నార్కెడుమిల్లిలో ఉద్రిక్తత

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలం నార్కెడుమిల్లి గ్రామంలో మాజీ సర్పంచి మద్దింశెట్టి వెంకన్న విగ్రహాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మద్దింశెట్టి వెంకన్న గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్ది పేరొందారు. దాంతో ఆయన అభిమానులు రెండు సంవత్సరాల కిందట గ్రామ ఎస్సీపేటలో నిలువెత్తు విగ్రహాన్ని నెలకొల్పారు. ఇటీవల రెండు సామాజిక వర్గీయుల మధ్య విభేదాలు పొడసూపాయి. ఈ విభేదాలే విగ్రహం ధ్వంసానికి కారణం అయి ఉండవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముందు జాగ్రత్త చర్యగా గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. దీనిపై మద్దింశెట్టి వెంకన్న కుమారుడు వీరవెంకట సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంత మంది ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండవచ్చన్నారు. నిందితులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎస్సై జేమ్స్ రత్నప్రసాద్ మాట్లాడుతూ తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు. సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించినట్లు చెప్పారు.



మద్దింశెట్టి వెంకన్న విగ్రహం (వృత్తంలో చెయ్యి విరిగిన దృశ్యం)

కొత్తపేట

చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ

ఆలమూరు, న్యూస్‌టుడే: పసుపులేటిగూడెంలో సంగీతశ్రీ విద్యా వైద్య మహిళా సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్.ఐ.వి సోకిన చిన్నారులకు ప్రత్యేక పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. చల్లా బాబి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆలమూరు, కపిలేశ్వరపురం, కడియం, మండపేట మండలాలకు చెందిన 90 మంది చిన్నారులకు ముందుగా భోజనాలు పెట్టారు. అనంతరం పలు రకాల పోషక పదార్థాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గంధం బంగారుబాబు, చల్లా బాబి, గుర్రపు నరసింహారావు, వరిగిటి ప్రసాదం, నాతి కుమార్‌రాజా, త్రినేత్ర తదితరులు పాల్గొన్నారు.

నేటితో పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ బుధవారం సాయంత్రానికి పూర్తిచేయాలని ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రావులపాలెంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ బుధవారం సాయంత్రం నాటికి పింఛన్ల పంపిణీ నూరుశాతం పూర్తి చేయాలన్నారు. పింఛన్ల కోసం వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

219 కొత్త రేషన్‌కార్డులు మంజూరు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలంలోని 12 గ్రామాలకు చెందిన అర్హులైన వారికి ప్రభుత్వం కొత్తగా 219 రేషన్‌కార్డులను మంజూరు చేసినట్లు తహసీల్దారు ఉదయ్‌భాస్కర్ తెలిపారు. రావులపాలెంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమం జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు మండలంలోని అన్ని గామాల నుంచి మొత్తం 655 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయగా వాటిలో 219 మందికి రేషన్‌కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వీటిని జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

కోరిన వారందరికీ పనులు కల్పించాలి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో కోరిన వారందరికీ పనులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉప ఎంపీపీ సుబ్రహ్మణ్యవర్మ సూచించారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరంలో ఉపాధి కూలీలకు ప్రభుత్వం మంజూరు చేసిన జాబ్‌కార్డులను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పేదలకు ఉపాధి కల్పించేందుకు మరింత కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో క్షేత్రసహాయకురాలు సాయికుమారి, కూలీలు పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం పొడగట్లపలి శివారు లంక పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. లంక పొలాల్లో మంగళవారం పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. అక్కడ నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

స్పందించాలి... సమస్యలు పరిష్కరించాలి



ప్రయాణం ప్రమాదకరం

సమస్య: రావులపాలెం మండలం దేవరపల్లిలో ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని అధికారులు చెబుతున్నా ఆచరణలో మాత్రం కానరావడంలేదు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా వాహనదారులకు అవగాహన కల్పించడంతోపాటు తగిన చర్యలు తీసుకోవాలి.
-రాజేష్, దేవరపల్లి

సమాధానం: ఆటోల్లో నిబంధనలను అతిక్రమించి ప్రయాణికులను చేరవేస్తే ఆటోవాలాలపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పించాం. ఇంకా ఎవరైనా నలుగురికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తాం.
-విద్యాసాగర్, ఎస్.ఐ రావులపాలెం



విద్యుత్తు స్తంభాలు మార్చాలి

సమస్య: ఆత్రేయపురం నుంచి లొల్ల వెళ్లే ర.భ. రోడ్డులో బులిపేట సమీపంలో ఇటీవల కొత్తగా నిర్మించిన సిమెంటు రోడ్డులో ఉన్న విద్యుత్తు స్తంభాలు అంచుకు మార్పు చేయలేదు. భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభాలు పక్కకు మార్చాలి.
-ఎం.సుధాకర్, ఆత్రేయపురం

సమాధానం: గుత్తేదారులతో మాట్లాడి విద్యుత్తు స్తంభాలను మార్చేందుకు చర్యలు తీసుకుంటాం.
-సి.హెచ్.కృష్ణమూర్తి, ట్రాన్స్‌కో ఏఈ, ఆత్రేయపురం



రోడ్డుపై గుంతలు పూడ్చాలి

సమస్య: కొత్తపేట పంచాయతీ రహదారిలో సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం వద్ద గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఇక్కడ రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు గుంతలో పడి పాడవుతున్నాయి. సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి గుంతలు పూడ్చివేయాలని కోరుతున్నారు.
-రాజు, కొత్తపేట

సమాధానం: ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చివేసేందుకు చర్యలు తీసుకుంటాం.
-వి.వెంకటరామన్న, కార్యదర్శి, కొత్తపేట



మురుగుపారక అవస్థలు

సమస్య: ఆలమూరులో చాలా చోట్ల చెత్తపేరిగిపోయి మురుగుకాలువలు పొంగిపొర్లుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువైపోయి నీరు పారక అనారోగ్యకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రజకపేట, శెట్టిబలిజపేట, సిద్ధార్థ కాలనీ ఇలా చాలాచోట్ల ఇదే పరిస్థితి ఉంది. చెత్తను తొలగించి మురుగు కాలువల్లో పూడిక తీయాలి.
-ఎస్.బాబ్జి, ఆలమూరు

సమాధానం: చెత్తను ఎక్కడపడితే అక్కడ, మురుగుకాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వల్ల సమస్య పెరుగుతోంది. పూడిక తొలగించి మురుగుకాలువల్లో నీరు ప్రవహించేలా ప్రత్యేక చర్యలు చేపడతాం.
-పి.బొజ్జిరాజు, ఈవోపీఆర్డీ

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు. –న్యూస్‌టుడే, కొత్తపేట, రావులపాలెం గ్రామీణం, ఆత్రేయపురం, ఆలమూరు.

వాట్సాప్ నంబర్లు:
80086 22300
80085 74181
80085 52698
80085 74182



చొప్పెల్లలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న చిత్రం

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు

చొప్పెల్ల(ఆలమూరు): చొప్పెల్ల గ్రామ పంచాయతీ భవన ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 90 మంది మహిళలు, బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు సర్పంచి మెర్ల సత్యవతి, నీటి సంఘం అధ్యక్షుడు గోపాలస్వామి చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్నవారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంక్రాంతి సందర్భంగా పశువుల ప్రదర్శన, హరిదాసు, గంగిరెద్దులు, కోలాటాలు, పలు రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచి సత్యవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి అనసూరి ఆంజనేయులు, జాంపోలు వెంకట్రావు, సకుమళ్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: మెర్లపాలెం గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన వివాహిత చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ కథనం ప్రకారం మెర్లపాలేనికి చెందిన మెర్ల కుమారి(35) కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. తీవ్ర గాయాల పాలైన ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

గ్యాస్ లీకైన సంఘటనలో...

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం ఈతకోటలో గ్యాస్ లీకవడంతో మంటలు వ్యాపించిన సంఘటనలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందడంపై రావులపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం మండలం ఈతకోటలో డిసెంబరు 28న ఓ ఇంట్లోని గ్యాస్ సిలిండర్ లీకవడంతో మంటలు వ్యాపించి 10 మంది గాయాలపాలైన సంగతి విధితమే. ఈ ప్రమాదంలో అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న మండా వెంకటేశ్వరరావు(38) గాయాలపాలవగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఆయన ఈ నెల 1వ తేదీ రాత్రి మృతి చెందాడు. కాకినాడ నుంచి రావులపాలెం పోలీసులకు మంగళవారం సమాచారం రావడంతో దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

రావులపాలెం పట్టణం: ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించి, అర్హులందరూ లబ్ధిపొందేలా చైతన్యం తీసుకురావాలని రావులపాలెం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా ఆ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు మంగళవారం రావులపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎన్నో పథకాలు వారికి చేరడంలేదన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

రావులపాలెం పట్టణం: ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారం ఉన్నందున ఇది వారికి ఎంతో మేలు చేకూరుతుందని రావులపాలెం ఎంపీపీ కోట చెల్లయ్య అన్నారు. ఎస్టీయూ రూపొందించిన డైరీ, క్యాలెండర్‌లను రావులపాలెంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డైరీలో మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందికి ఉపయోగపడే సమాచారం ఉందన్నారు. విద్యాభివృద్ధికి ఎస్టీయూ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు రమేష్ బాబు, కార్యదర్శి అడపా శ్రీనివాసు, గౌరవాధ్యక్షుడు కృష్ణమోహన్, చైతన్య, గంద్రోతు నాగేశ్వరరావు, వైట్ల రాజశేఖర్, వెంకన్న, మరియన్ రాజు, సుబ్బారావు, ఇమ్మాన్యుయేల్, ప్రకాష్‌రావు దొర, సాల్మన్ తదిరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కోట చెల్లయ్య



స్వచ్ఛ బ్రెయిన్ కరపత్రం విడుదల చేస్తున్న ఉపకులపతి తదితరులు

శిక్షణ ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సరైన శిక్షణ ఇస్తూ వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తే నేటి యువత అద్భుతాలు సృష్టిస్తారని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. ఆయన మంగళవారం ర్యాలి గ్రామంలో భారత్ టాలెంట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన స్వచ్ఛ బ్రెయిన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. తొలుత బ్రోచర్ విడుదల చేసి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో రావులపాలెం సత్యసాయి విద్యాసంస్థల అధినేత ఎన్.రవిచంద్ర, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు సి.హెచ్.కూర్మయ్య, ఎన్.ఎస్.ఎన్.రాజు డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పౌర్ణమి పూజలు

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం రావులపాడులోని ఆదిలక్ష్మి, పాటమ్మవారి ఆలయాల్లో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూజ్యం విశ్వనాథశర్మ పాల్గొని అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మహిళల చేత సామూహిక కుంకుమ పూజలు చేయించారు. అనంతరం ఆలయం వద్ద శాంతిహోమం, పూర్ణాహుతి నిర్వహించారు.

మండపేట

చౌకధరల దుకాణం పరిశీలన

మండపేట, న్యూస్‌టుడే: మండపేట, మండల పరిధిలో చౌకధరల దుకాణాలను స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యుడు శాకాబత్తుల శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిద సీతానగరంలోని చౌకధరల దుకాణం 44ను సందర్శించి చంద్రన్న కానుక వస్తువుల నాణ్యతను పరిశీలించారు. మండపేటలోని ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న కానుకల పంపిణీలో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎష్‌వో టి.గాంధీ, ఎ.భాస్కరరావు, సీఎస్‌ఓటీ, అమలాపురం, తదితరులు పాల్గొన్నారు.

చలనచిత్రాలు మండపేట: **సప్తగిరి:** ఒక్క క్షణం, **సప్తగిరి మినీ:** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అంబిక:** ఎంసీఏ, **సత్యశ్రీ:** టూ కంట్రీస్, **విజయ:** 2 కంట్రీస్, **రాజరత్న:** హలో, **రాజరత్న మినీ:** జుమాంజీ, అంగర: **శ్రీ భీమేశ్వర థియేటర్:** ఎంసీఏ, **వెంకట మాణిక్యాంబ:** 2 కంట్రీస్



దశావతార అలంకరణలో శ్రీమహావిష్ణువు

ఆకట్టుకున్న దశావతారాల అలంకరణ

మండపేట, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా స్థానిక జనార్దనస్వామి ఆలయంలోని రామాలయంలో శ్రీమహావిష్ణువుకు చేసిన దశావతారాల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. మంగళవారం మత్స్యావతారంలో స్వామివారు దర్శనమిచ్చారు. అర్చకుడు ఖండవిల్లి భార్గవ అలంకరణ చేశారు. 16వ తేదీ వరకు రోజుకు ఒక అలంకరణ చేయనున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

పీఠంలో పౌర్ణమి పూజలు

వెదురుపాక(రాయవరం): వెదురుపాక విజయదుర్గాపీఠంలో పుష్యపౌర్ణమి పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నవగ్రహ హోమం నిర్వహించారు. భక్తులు పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం(గాడ్) ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

వెదురుపాక(రాయవరం): వెదురుపాక తుల్యభాగ నదీ తీరాన అభయ ఆంజనేయస్వామి ఆలయంలో లక్ష నాగవళీదళాలతో మంగళవారం ప్రత్యేక పూజ నిర్వహించారు. వేదపండితులు ఇటికిరాల సుబ్రహ్మణ్యశర్మ, అంగర జనార్దన్ ఆధ్వర్యంలో స్వామికి పంచద్రవ్యాలతో అభిషేకాలు చేశారు.

ఘనంగా అన్నాభిషేకం

మండపేట: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శివునికి 66వ వార్షిక అన్నాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహన్యాసపూర్వక రుద్రాభిషేకం అన్నాభిషేకం నిర్వహించారు. అరుణాచలంలో నిర్వహించే అన్నాభిషేకం క్రతువును అప్పటి ఆలయ ధర్మకర్త సుసర్ల పార్వతీశం 66 ఏళ్ల క్రితం స్వయంగా చూసి వచ్చి అదే పద్ధతిలో మండపేటలో నిర్వహించేలా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నిరంతరాయంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. కార్యక్రమాన్ని వేదపండితులు వేదుల శ్రీనివాస అవధాని, మంగిపూడి రామకృష్ణ, రాళ్లపల్లి సూర్యనారాయణశర్మ, సుబ్రహ్మణ్యశర్మ, వంక సత్యనారాయణమూర్తి, ఆలయ ధర్మకర్త పెనుమర్తి సుబ్బారావు, పర్యవేక్షించారు. ఆడిటర్ దంటు సూర్యనారాయణమూర్తి, డాక్టర్ జి. విజయకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామికి లక్ష నాగవళీదళాలతో పూజలు

సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి భరోసా

ఎమ్మెల్సీ చౌదరి ✦ జన్మభూమి మాఊరు కార్యక్రమం ఘనంగా ప్రారంభం

మండపేట, న్యూస్‌టుడే: ఆర్థిక అసమానతలను తొలగించి ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమతుల్యంగా ముందుకు తీసుకు వెడుతున్నారని అయిదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం లక్ష్యం అదేనని శాసనమండలి సభ్యుడు వీవీవీ చౌదరి అన్నారు. మంగళవారం స్థానిక గాంధీనగర్‌లో 26, 27 వార్డుల పరిధిలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 15 సూత్రాల ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ. 900 కోట్లకు పైగా వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టారని, వీటిలో సంక్షేమ కార్యక్రమాలకు అధికంగా కేటాయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ గత 8 ఏళ్లలో ఏ ప్రభుత్వమూ చేయలేని విధంగా ఒక్క ఏడాదిలో 6వేలకు పైగా ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సొంతంగా స్థలాలు ఉండి ఇల్లు నిర్మించుకోని వారికి రూ.2.50 లక్షలు ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా ఇచ్చే ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొల్లపుంత, సంఘం కాలనీల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇప్పటికీ ఇళ్లు నిర్మించుకోని వారున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే గ్రాంటు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటికి 1200 స్థలాలు ఖాళీగా ఉన్నాయని వారంతా ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అవసరం లేదనుకున్నవారు తమ స్థలాన్ని వెనక్కు ఇస్తే మరొక లబ్ధిదారుకి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. పురపాలక ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్త వేరుగా సేకరించాలని రోడ్లపై చెత్త పోయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. జాతీయ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారానికి మండపేట ఎంపికయ్యేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అంతకు ముందు 28, 29 వార్డుల పరిధిలో సర్దార్ వేగుళ్ల వీర్రాజు పురపాలక సంఘం పాఠశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఛైర్మన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగుళ్లవీర్రాజు ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 9 వరకు తరగతులు నిర్వహిస్తారని వచ్చే సంవత్సరం నుంచి పదో తరగతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులు దూరం వెళ్లవలసిన అవసరం ఉండదన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, మండపేట నియోజకవర్గం జన్మభూమి మాఊరు కార్యక్రమం ప్రత్యేక అధికారి డీఎస్ సునీత ప్రభుత్వం అమలు చేసే పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలుబండి సత్యవతి, లంకలపల్లి రాంబాబు, ముమ్మిడివరపు బాపిరాజు, బండి గోవింద్, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ గడి సత్యవతి, మున్సిపల్ కమిషనర్ వివి కన్యాకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వీవీఎస్ చౌదరి

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

నదురుబాద/వి.సావరం(రాయవరం): రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనను చేసి చూపడం తెదేపా ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని నదురుబాద, వి.సావరం గ్రామాల్లో సర్పంచులు జామి సీతారామాంజనేయులు, కేతా నాగేశ్వరరావుల అధ్యక్షతన జరిగిన 5వ విడత 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడారు. మూడున్నరేళ్లలో నదురుబాదలో సుమారు రూ.5 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రూ.2.5 కోట్ల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నీటి సమస్య తీర్చేందుకు ఎన్టీఆర్ సుజల స్రవంతిని మార్చి మాసాంతంలోగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వి.సావరం, నదురుబాద గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే వేగుళ్లను సర్పంచి జామి సీతారామాంజనేయుల నేతృత్వంలో నాయకులు ఘనంగా సత్కరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను, పశుసంవర్ధక శిబిరాలను ఎమ్మెల్యే వేగుళ్ల సందర్శించారు. ఎంపీపీ మాకన మీనాక్షి, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి టి.ఎస్.సునీత, మండల ప్రత్యేకాధికారి డా.ఎం.రామకోటేశ్వరరావు, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంపీటీసీ దేవు, తెదేపా నాయకులు పి.గంగాధరప్రసాద్, సీహెచ్.శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వి.సావరంలో జరిగిన కార్యక్రమాల్లో నోడల్ అధికారి, తహసీల్దారు వడ్లమాని సీత, ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, తెదేపా నేతలు పిల్లి గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా, తెదేపా నాయకుల వాగ్వాదం

నదురుబాద జన్మభూమి- మా ఊరు సమావేశంలో మండల తెదేపా అధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో కనిపించని అభివృద్ధి తెదేపా ప్రభుత్వంలో సాధ్యమైందని, నవరత్నాల పేరుతో ప్రతిపక్ష పార్టీ నేతలు చెబుతున్న హామీల్లో ప్రధానమైనవి చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోందన్నారు. ఇది పార్టీ సమావేశం కాదంటూ ఎంపీటీసీ సభ్యుడు సిరిపురపు శ్రీనివాసరావు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తెదేపా, వైకాపా నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే వేగుళ్ల జోక్యంతో సమస్య సద్దుమణిగింది.

హామీల అమలే చిత్తశుద్ధికి నిదర్శనం

నేలటూరు,వల్లూరు(అంగర): ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం తాజాగా కొత్త రేషన్‌కార్డులు, ఫించన్లు ఇవ్వడానికి శ్రీకారం చుట్టిన తెదేపా చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని మంగళవారం నేలటూరు, వల్లూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వల్లూరులో ఎమ్మెల్యే వేగుళ్ల చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాల పత్రాలు, ఎన్ఎఫ్‌బీఎస్ బాండు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాద వెంకట రాంబాబు, జడ్పీటీసీ సభ్యురాలు జుత్తుగ సూర్యావతి, సర్పంచి గుత్తుల శ్రీనివాసు, ఎంపీటీసీ సభ్యులు గండి చిట్టిబాబు, వల్లూరి జానకి రత్నం వీరబాబు, నీటిసంఘం అధ్యక్షుడు గుణ్ణం సుబ్బరాజు, జన్మభూమి ప్రత్యేకాధికారి సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్.బి.వి.రెడ్డి, ఎంపీడీవో అబ్రహం లింకన్, తహసీల్దారు సాయి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సుధారాణి, వేణి, జన్మభూమి కమిటీ నేతలు, ఆపార్టీ గ్రామకమిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



28వ వార్డులో సంక్షేమ పథకాల మార్గదర్శిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఛైర్మన్ తదితరులు



వల్లూరులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

క్రీస్తు మార్గం అనుసరణీయం

కూర్మాపురం(రాయవరం), న్యూస్‌టుడే: క్రీస్తు శాంతి మార్గం అనుసరణీయమని ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక 'ద చర్చ్ ఆఫ్ లివింగ్ గాడ్' సంఘ కాపరి బి.ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో నూతన ఆరాధన కూడిక ఘనంగా నిర్వహించారు. కూడికల అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో పాటు అన్నార్తులను ఆదుకోవాలనే సేవాభావాన్ని ప్రతివారు అలవర్చుకోవాలన్నారు. నియోజకవర్గ వైకాపా సమన్వయకర్తలు వేగుళ్ల పట్టాభిరామయ్య, వేగుళ్ల లీలాకృష్ణ, సర్పంచి పి.వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడారు. క్రీస్తుపై చిన్నారులు ఆలపించిన భక్తిగీతాలు ఆహుతులను అలరించాయి. అనంతరం ఎమ్మెల్సీ చౌదరి, పట్టాభిరామయ్య, లీలాకృష్ణ చేతుల మీదుగా వృద్ధులు, మహిళలకు వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మేడపాటి లక్ష్మీప్రసాదరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు జంగా రామకృష్ణారెడ్డి, గుణ్ణం శ్రీనివాస్, యడ్ల రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి మరుగుదొడ్లు ఉపయోగించాలి

పాలతోడు(మండపేట రూరల్), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించాలంటూ పాలతోడులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సర్పంచి పిల్లా పద్మ ప్రారంభించారు. మరుగుదొడ్లు వినియోగించుకోవాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యదర్శి మోక్షాంజలి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సర్పంచి,ఉపాధ్యాయులు

మండపేట

కొళాయిలు ఎత్తుగా ఏర్పాటు చేయాలి

సమస్య: ద్వారపూడి ఎస్సీకాలనీ వద్ద రక్షిత నీటి కొళాయిలు కిందకు ఉన్నాయి. నీటిని పట్టుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి ఎత్తుచేయాలి.

-ఆర్.ఎస్.ఎన్ మూర్తి, ద్వారపూడి

వివరణ: దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం.

-సుబ్బారావు, ద్వారపూడి పంచాయతీ కార్యదర్శి.



అధ్వానంగా తూము

సమస్య: టేకి-మాచర రహదారిలోని మాచరమట్లలు బస్టాండ్‌కూడలి వద్ద రహదారి కిందున్న కల్వర్టు తూము కుంగి పూడికతో మూసుకుపోయింది. సాగు మిగులు జలాలను తరలించే ఈ తూమును పునరుద్ధరించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నా అధికారులు స్పందించడం లేదు.

-కె.సత్యనారాయణ, మాచర.

వివరణ: 2012లో రహదారి నిర్మాణం జరిగిన సమయంలో రైతులు సకాలంలో సమాచారం తెలపకపోవడంతో ఇదే రహదారిలో రెండు కల్వర్టులు నిర్మించినా ఇది నిలిచిపోయింది. రైతులు వినతిపత్రం అందజేస్తే ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

టి.వి.ఎస్ సూర్యనారాయణ, ర.భ.శాఖ ఏఈ.

న్యూస్‌టుడే, మాచర(కపిలేశ్వరపురం)



సమస్యను సచిత్రంగా పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు 80085 74183, 80085 74185, 80085 65533

ఇలా ఎన్నేళ్లు..?

గ్రావెల్ రహదారులు బీటీ రోడ్లుగా మార్పు కోసం ఎదురుచూపులు

కపిలేశ్వరపురం, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలంలోని పలు కంకర(గ్రావెల్) రహదారులు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. దీంతో ప్రజలు రాకపోకలకు అవస్థలకు గురవుతున్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు వర్ణనాతీతం. గ్రామాల మధ్య అనుసంధాన మార్గాలుగా, ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి సులభంగా చేరుకోడానికి ఎంతో ఉపయోగపడుతున్న వీటి అభివృద్ధిపై నిర్లక్ష్యపు నీడలు అలముకున్నాయి.



ఇటీవల కంకర పరిచిన తాతపూడి-అంగర పంచాయతీరాజ్ రహదారి

ఈ మార్గాల్లో..

టేకి, మాచరమట్లలు నుంచి - కపిలేశ్వరపురం కొండాలమ్మ ఆలయం చేరుకునే రహదారి, అంగర- సూర్యారావుపేట, చింతలూరు(ఆలమూరు మండలం), కపిలేశ్వరపురం-ఆలమూరు కాలువగట్టు దారి, కోరుమిల్లి నుంచి -శ్రీరాంపురం, మాచరమట్లలు చేరుకునే కాలువగట్టు దారి, మాచర-నాగులచెరువు, తాతపూడి-అంగర, పడమరఖండ్రిక, వెదురుమూడి- సూర్యారావుపేట కాలువగట్టు దారి, నల్లూరు-వడ్లమూరు రహదారి అభివృద్ధికి దూరంగా ఉన్నాయి.

ప్రతిపాదనలు చేశాం

మండలంలోని వివిధ గ్రామాల ప్రజల వినతులను అనుసరించి పలు రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశాం. ప్రాధాన్యక్రమంలో అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరుచేసే అవకాశం ఉంది. నిధులు మంజూరుకాగానే పనులు ప్రారంభిస్తాం.

-డీవీ రాఘవులు, మండల ఇంజినీరు

'జన్మభూమి'లో డిగ్రీకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

మండపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు నేలటూరు, మారేడుబాకలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ జీఎస్ మోజెస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి విద్యార్థులు వివరించారు.

వనరాజా కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం

చెల్లూరు(రాయవరం), న్యూస్‌టుడే: పెరటిలో పెంచుకొనేందుకు వీలైన వనరాజా కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని పశుసంవర్ధకశాఖ ఏడీ డా.ఎం.రామకోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్లూరు పశువైద్యశాల వద్ద రాయితీపై వనరాజా కోళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఖాళీ ప్రదేశాల్లో ప్రత్యేక మేత అవసరం లేకుండానే పెరిగే వనరాజా జాతి కోళ్లు ఆరు వారాల్లోనే సుమారు కేజీ బరువు పెరుగుతాయన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు నాలుగు వారాల వయసు ఉన్న 45 కోడి పిల్లలను అందిస్తున్నామన్నారు. యూనిట్ ధర రూ. 4,560లో లబ్ధిదారుడు రూ. 810 చెల్లిస్తే, మిగిలిన సొమ్మును ప్రభుత్వ రాయితీగా అందిస్తున్నారు. తొలి విడతలో ఒక్కొక్కరికి 20 కోళ్ల చొప్పున 29 యూనిట్లు అందిస్తున్నామన్నారు. రెండో విడతలో 25 కోళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అరుణ, పాలికి శ్రీను, పాలిక గోవిందు పాల్గొన్నారు.



వనరాజా కోళ్లను పంపిణీ చేస్తున్న ఏడీ రామకోటేశ్వరరావు

గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలి

నేలటూరు(అంగర), న్యూస్‌టుడే: గర్భిణులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో విజయశ్రీ సూచించారు. మంగళవారం నేలటూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో గర్భిణులకు నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గర్భిణులు పాటించాల్సిన ఆరోగ సూత్రాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు జుత్తుగ సూర్యావతి, సూపర్‌వైజరు దుర్గామణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ క్యాలెండర్ ఆవిష్కరణ

చెల్లూరు(రాయవరం), న్యూస్‌టుడే: చెల్లూరు పంచాయతీ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. గ్రామంలో శ్రమదానం చేస్తున్న రామచంద్రపురం వీఎస్‌ఎం కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల సమక్షంలో సర్పంచి మోరంపూడి రాజ్‌కుమార్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.సత్యనారాయణ, బీటీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు

వల్లూరు(అంగర), న్యూస్‌టుడే: నియోజవర్గంలోని మూడు మండలాల్లో పశువుల ఆసుపత్రి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. మంగళవారం వల్లూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండపేట మండలం కేశవరంలో ఆసుపత్రికి రూ.34 లక్షలు, వెలగతోడులో ఆసుపత్రికి రూ.27.50 లక్షలు, కపిలేశ్వరపురం మండలంలోని మాచరలో పశువుల ఆసుపత్రి భవనానికి రూ.34 లక్షలు రాయవరం మండలంలో కూర్మాపురంలో భవనానికి రూ.34 లక్షలు మంజూరైనట్లు ఆయన వివరించారు.

రైతుబజారులో నిన్నటి ధరలు

మండపేట, న్యూస్‌టుడే: టమాట రూ.12, వంకాయ తెలుపు రూ.24, నలుపు రూ.24, దొండకాయ రూ.30, బెండకాయ రూ.34,పచ్చిమిర్చి రూ.26 కాకరకాయ రూ.28, బీరకాయ రూ.40, కాలీఫ్లవర్ రూ.14, క్యాబేజీ రూ.18, కేరెట్ 50,దొండకాయ రూ.24, బంగాళదుంప రూ12, ఉల్లిపాయ రూ.40, గోరుచిక్కుడు రూ.24, దోసకాయ రూ.18, ఆనపకాయ రూ.15, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.6, చిక్కుడు రూ.28, చేమదుంప రూ.34, ములక్కాడ రూ.8, ఆకుకూర కట్ట రూ.5, కంద రూ.26, బీట్‌రూట్ రూ.30, కీరదోసకాయ రూ.20, బీన్స్ రూ.32,అల్లం రూ.36, క్యాప్సికం రూ.42, బొబ్బర్లు రూ.24, పెండలం రూ.30, చిలకడదుంప రూ.22, చింతకాయలు రూ.24, నిమ్మకాయ డజను రూ.16, బీన్స్ గింజలు రూ.68, బఠాణి రూ.54.

రామన్న ఆశయ సాధనకు కృషి

అంగర, న్యూస్‌టుడే: పోరాటం ద్వారానే పీడిత వర్గాలకు న్యాయం జరుగుతుందన్న రామన్న ఆశయసాధనకు కృషి చేద్దామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చీకట్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అంగర గాంధీబొమ్మ కూడలిలో మంగళవారం కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామన్న మృతికి నివాళులు అర్పించారు. రామన్న భూమి, భుక్తి, విముక్తి, గిరిజనుల హక్కుల కోసం తుది వరకు పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జనుపల్లి సత్తిబాబు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి వెంటపల్లి భీమశంకర్, ఐఎఫ్‌టీయూ సంఘం నాయకులు పడాల సత్యనారాయణ, అడపా సూరిబాబు, కొమ్మిశెట్టి లోవరాజు, పదం గోవిందు, యర్రంశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం

చలనచిత్రాలు ముమ్మిడివరం: **శ్రీ కృష్ణా:** 2 కంట్రీస్, **శ్రీ వెంకటేశ్వరా:** ఎంసీఏ, కాట్రేనికోన: **పరమేశ్వర:** ఎంసీఏ, తాళ్లరేవు: **దేవిమహల్:** ఆక్సిజన్, యానాం: **శ్రీ పద్మ పిక్చర్ ప్యాలస్** ఎంసీఏ, **వీరేశ్వరా:** ఒక్క క్షణం, అమలాపురం: **శ్రీ వెంకటరమణ(ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జువాంజి, **వెంకట పద్మావతి సినిప్లెక్స్ (ఏ.పి.సి): స్క్రీన్-1 :** ఎంసీఏ, **స్క్రీన్-2:** జవాన్, **శేఖర్ (ఏసీ)స్క్రీన్-1 :** హలో, **స్క్రీన్-2:** ప్రాజెక్ట్-2, **రమా(ఏసీ):** ఒక్క క్షణం, **శ్రీ గణపతి:** ఆక్సిజన్

ఆలయ దర్శిని

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో గురువారం నిత్యాభిషేకాలుంటాయి. 72 మంది భక్తులు నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. ఆలయంలో వసతిగదులు అందుబాటులో లేవు. స్వామివారి నిత్యకల్యాణాలు ఆరు ఖాళీగా ఉన్నాయి. ఆలయానికి రూ. 22,890 ఆదాయం సమకూరింది. నిత్యాన్నదాన పథకానికి రూ. 2,844 ఆదాయం సమకూరింది.

మా... మొర వినరా!

మర్రపాలెం(ముమ్మిడివరం): ముమ్మిడివరం మండలం మర్రపాలెం పంచాయతీ పరిధి శివారు ప్రాంతాలకు తాగునీరు సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

తాళ్లరేవు: మండలంలోని పోలేకుర్రు నుంచి బాబానగర్ వరకు ఆర్అండ్‌బీ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్ల నుంచి రోడ్డును ఆధునికీకరించాలని కోరుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

చెయ్యేరు(కాట్రేనికోన): చెయ్యేరు పంచాయతీ పరిధి జల్లగుంట, కొమ్మాయిచెరువు తదితర చోట్ల వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నామని సమీప గ్రామస్తులు అంటున్నారు. దీనిపై అధికారులు చొరవచూపి వీధి దీపాలు వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఐ.పోలవరం: జి.వేమవరంలోని పెదకొడప కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు అధ్వానంగా ఉండటంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పురవీధుల్లో ఊరేగుతున్న కేశవస్వామి

ఘనంగా కేశవస్వామి గ్రామోత్సవం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: మండలంలోని తాళ్లరేవు కేశవపురంలో వెలసిన కేశవస్వామి గ్రామోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం, అర్చన, శుద్ధి, ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి విశేషంగా అలంకరించి తాళ్లరేవు కేశవపురం, గాంధీనగర్, సంత పేట, చెరువు గట్టు సెంటర్లలో ఊరేగించారు. భక్తులు స్వామివారికి కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ధనుర్మాసం సందర్భంగా సంక్రాంతి వరకు ప్రతి రోజూ స్వామివారి గ్రామోత్సవం ఉంటుందని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కటకంశెట్టి వి.వి.సత్యనారాయణమూర్తి, ఆలయ అర్చకుడు పెద్దింటి శ్రావణకుమార్ తెలిపారు.

పథకాల సద్వినియోగంతో సత్ఫలితాలు

అన్నంపల్లి జన్మభూమి-మాఊరు సభలో జేసీ మల్లికార్జున

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జన్మభూమి వేదికగా అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే సత్ఫలితాలు కనిపిస్తాయని జిల్లా సంయుక్త కలెక్టర్ మల్లికార్జున అన్నారు. ముమ్మిడివరం మండలం అన్నంపల్లిలో గ్రామ సర్పంచి అర్ధాని సరస్వతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో జేసీ పాల్గొన్నారు. గ్రామాల్లో ఎవరైనా అర్హులైన లబ్ధిదారులుంటే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజలంతా గ్రామ సభకు హాజరై తమ సమస్యలను విన్నవిస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం కమిని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి యడ్ల నీలిమ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, మండలాధ్యక్షుడు పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

✷ ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 1, 17, 18 వార్డుల్లో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి అధ్యక్షతన మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కొత్తలంక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ, వైస్ ఛైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి, కౌన్సిలర్లు జగతా గోవిందరావు, విళ్ల వరలక్ష్మి, దొమ్మేటి రమణకుమార్, చెల్లి అశోక్, విళ్ల వీరాస్వామి నాయుడు, బి.రుక్మిణి, పితాని నరసింహమూర్తి, సలాది శ్రీను, మట్ట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిల్లంక,(తాళ్లరేవు): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు అన్నారు. మండలంలోని పిల్లంక, గోవలంక గ్రామాల్లో జన్మభూమి మా-ఊరు గ్రామసభలను సర్పంచులు గంజా పార్వతి గోవిందు, దండుమేను మల్లికార్జునరావుల అధ్యక్షతన నిర్వహించారు. పిల్లంకలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున్ వివిధ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై ఆరా తీశారు. పిల్లంక, కొత్తలంక గ్రామాలకు చెందిన రైతులు, తాళ్లరేవు డీసీ ఛైర్మన్ సాగిబాబ్జీరాజు, వేగేశ్న భాస్కరరాజులు జేసీకి రైతుల సమస్యలను వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చెంచయ్య ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. పిల్లంక జన్మభూమి సభ వేదికపై పిల్లంక పాఠశాల చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పి.శ్రీనివాస్, మండల పరిషత్తు అధ్యక్షురాలు టేకుమూడి అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు పొన్నమండ రామలక్ష్మి, తాళ్లరేవు ఏఎంసీ ఛైర్మన్ మండలం గంగసూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు బొయిడి శ్రీను



అన్నంపల్లి సభలో మాట్లాడుతున్న జేసీ మల్లిఖార్జున



బలుసుతిప్పలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ప్రసూన



పిల్లంకలో చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు

కుమారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసమేధ్యం(కాట్రేనికోన): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి-మా ఊరు మండల ప్రత్యేకాధికారి జి.ప్రసూన అన్నారు. బ్రహ్మసమేధ్యం, పల్లంకుర్రు పంచాయతీల్లో సర్పంచులు ఎస్.సూర్యనారాయణ, ఐ.అమ్మాజీ రాంబాబుల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెదేపా హయాంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలనే పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. తరువాత రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.రమేష్, నడింపల్లి సుబ్బరాజు, వీరబాబు, విజయరామరాజు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: తిళ్లకుప్పలో గ్రామ సర్పంచి శీలం గోవిందరావు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిపారు. ఎంపీపీ ఇందుకూరి పద్మ, జడ్పీటీసీ సభ్యుడు పేరాబత్తుల రాజశేఖర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్ని జన్మభూమి గ్రామసభలు సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక అని అన్నారు. తరువాత రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి షంషీ, ఎంపీడీవో కేసీ హెచ్ అప్పారావు, తహసీల్దారు చింతా శివరామకృష్ణ, ఎంఈవో నక్కా వెంకటేశ్వరావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నామని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. ఐ.పోలవరం మండలం కేశనకుర్రులోని సర్పంచి శీలం పార్వతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే బుచ్చిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో తన హయాంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు, రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు ఇందుకూరి పద్మ, జడ్పీటీసీ సభ్యుడు పేరాబత్తుల రాజశేఖర్, డీసీ సాగిరాజు సూరిబాబు, సహకారసంఘ అధ్యక్షుడు చిలువూరి సుబ్బరాజు, కాశి పరివాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేశనకుర్రు గ్రామసభలో ఎమ్మెల్యే బుచ్చిబాబు

రోడ్డుపై మురుగు.. ఎన్నటికి తొలుగు

మండలంలోని కందికుప్ప గ్రామ నడిబొడ్డునున్న రావిచెట్టు సమీపంలో తాగునీటి పైపులైను దెబ్బతిన డంతో.. నీరు లీకేజీ అయి రోడ్డు పైకి చేరుతోంది. పల్లంకుర్రుకు వెళ్లే ప్రధాన పైపులైను లీకేజీ అవుతోంది. ఫలితంగా నీరంతా రోడ్డుపైకి చేరడంతో.. పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి గుంతలమయంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. దీనికితోడు నీరు నిల్వ ఉండటంతో.. దోమల బెడద అధికంగా ఉంటోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి పైపులైను బాగుచేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కందికుప్ప(కాట్రేనికోన)**



దర్పణం

'ఉద్యోగ భద్రత కల్పించకపోతే ఉద్యమం'

పి.మల్లవరం(తాళ్ల రేవు), న్యూస్‌టుడే: సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉద్ధృతం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సబ్బితి ఫణేశ్వరరావు అన్నారు. మండల పరిధి పి.మల్లవరంలోని ఓఎన్జీసీ కంపెనీ సెక్యూరిటీ గార్డులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం 99వ రోజుకు చేరుకుంది. దీక్షాశిబిరాన్ని సందర్శించిన సబ్బితి ఫణేశ్వరరావు.. వారికి సంఘీభావం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. సెక్యూరిటీ గార్డులను ఓఎన్జీసీ కంపెనీ విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. ఒకవేళ వారికి పని లేకపోతే చేంజ్ ఆఫ్ వర్క్ యాక్ట్ ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 100 మంది సెక్యూరిటీ గార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎంపీలను కలుస్తామని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచి రెడ్డి బాబు, దున్నా సుబ్రహ్మణ్యం, మోకా బుజ్జి తదితరులున్నారు.



ఓఎన్జీసీ వద్ద సెక్యూరిటీ గార్డుల దీక్షకు సంఘీభావంగా కూర్చొన్న సబ్బితి ఫణేశ్వరరావు

యానాం విద్యార్థుల ప్రతిభ

మెట్టకూరు(యానాం), న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రం మధురైలో జరిగిన 63వ ఆలిండియా స్కూల్‌గేమ్స్ క్యారమ్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో యానాం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రీజెన్సీ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న పొన్నాడ సతీష్‌చంద్ర, నల్లా వీరవేణి రజత పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్ తెలిపారు. యానాం క్యారమ్స్ క్లబ్ తరఫున గతనెల 26 నుంచి 30వ తేదీ వరకు జరిగిన పోటీల్లో అండర్-19 విభాగంలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపినట్లు చెప్పారు. పతక విజేతలు, ప్రోత్సహించిన పీఈటీలు శేరు విష్ణు, పి.సోమేష్‌లను రీజెన్సీ విద్యాసంస్థల నిర్వాహకులు జీవీఎన్ నాయుడు, రాంప్రసాద్ అభినందించారు.



సతీష్‌చంద్ర

ముమ్మిడివరం

చెస్‌లో విద్యార్థి ప్రతిభ

చెయ్యేరు(కాట్రేనికోన): ఇటీవల కాకినాడలో నిర్వహించిన ఏపీ స్టేట్ ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన డిప్లమో విద్యార్థి వీవీఎస్ అవినాష్ ప్రతిభ చూపాడు. రాష్ట్రస్థాయిలో అవినాష్ 8 పాయింట్లకు గాను 6 రేటింగ్ పాయింట్లు సాధించి 15 స్థానంలో నిలిచి ప్రశంసాపత్రం, నగదు బహుమతి పొందా డని ప్రిన్సిపల్ డీఎస్‌వీ ప్రసాద్, కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ డీవీఎస్ఎస్ వర్మ తెలిపారు.



రాణేలంకలో ఎన్.ఎస్.ఎస్. శిబిరంలో పాల్గొన్న తారా డిగ్రీ కళాశాల విద్యార్థులు

ఆధార్ అనుసంధానంపై అవగాహన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత కోసం సాంకేతికత వినియోగంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతిఒక్కరూ ఆధార్ అను సంధాన ప్రక్రియ చేపట్టాలని ముమ్మిడివరం తారా డిగ్రీ కళా శాల విద్యార్థులు ప్రజలకు వివరించారు. మండలంలోని రాణే లంకలో తారా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. శిబి రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పలు అంశాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో ఆర్థిక, సామాజిక సర్వే నిర్వహించి ప్రజలు తమ ఆధార్ కార్డును బ్యాంకు ఖాతా, ఫోన్ నంబరు, పాన్ నంబర్లకు అనుసంధానం చేయించుకోవా లని తెలిపారు. బ్యాంకుల్లో ఖాతాదారులు ఆధార్ అనుసం ధానం కోసం ప్రత్యేక కౌంటర్లలో అందిస్తున్న సేవలను విని యోగించుకోవాలని వివరించారు. దీనివల్ల ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సత్తి బాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.లక్ష్మణస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న ఆ పార్టీ నాయకులు

కాంగ్రెస్ మహా పాదయాత్ర విజయవంతానికి పిలుపు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు కోసం ఈ నెల 7 నుంచి 9 వరకూ మూడు రోజుల పాటు నిర్వహించే కాంగ్రెస్ మహా పాదయాత్రను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఏజేవీ బుచ్చి మహేశ్వరరావు పిలుపునిచ్చారు. ముమ్మిడివరంలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద మంగళవారం కాంగ్రెస్ మహా పాదయాత్ర గోడ పత్రికను పార్టీ నాయకులతో కలిసి బుచ్చి మహేశ్వరరావు ఆవిష్కరించారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నేతృత్వంలో రాష్ట్ర పార్టీ నాయకులు హాజరవు తారని మహేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు గంగిరెడ్డి త్రినాధరావు, పెన్మత్స జగ్గప్పరాజు, ముషిని రామకృష్ణారావు, కాశి లక్ష్మణ స్వామి, పి.ఉదయభాస్కరవర్మ, వడ్డి నాగేశ్వరరావు, కుడిపూడి శంకర్రావు, ఎం.టి.ప్రసాద్, గోడి భాస్కరరావు, కె.అచ్యుతరా మయ్య, ఎస్.శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సావిత్రిబాయి పూలే జయంతి

యానాం, న్యూస్‌టుడే: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావి త్రిబాయి పూలే 187వ జయంతిని అంబేడ్కర్‌నగర్ మంచినీటి పథకం వద్దగల కమ్యూనిటీ హాలులో బుధవారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు అంబేడ్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగడం వెంకటేశ్వరరావు తెలిపారు.

సమస్యలు తీర్చరూ!

మీ ప్రాంతంలో మురుగునీరు సక్రమంగా పారడం లేదా.. అపరిశుభ్రత ఎక్కువగా ఉందా.. తాగునీటి ఇబ్బందులు పడుతున్నారా.. ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా.. రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా.. తదితర సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపించడమే.. -న్యూస్‌టుడే, కాట్రేనికోన, తాళ్లరేవు



మురుగు నిలిచిపోవడంతో...

సమస్య: జి.వేమవరం పంచాయతీ పరిధి మట్ల పాలెం కాలనీలో డ్రైనేజీ సదుపాయం లేక రోడ్డు చెంతనే ఇళ్లలో వాడుకునే మురుగునీరు నిలిచిపో తోంది. మురుగుతో దోమలు విపరీతంగా పెరి గిపోవడంతో నానా అవ స్థలు పడుతున్నాం. కాల నీలో డ్రైనేజీలు నిర్మించా లని అధికారులను కోరు తున్నా పట్టించుకోవడం లేదు.

- ఎన్.రాంబాబు, మట్లపాలెం కాలనీ

సమాధానం: జి.వేమవరం పంచాయతీ పరిధి మట్లపాలెం కాలనీలో డ్రైనేజీల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశాం. త్వరలో డ్రైనేజీలను నిర్మిస్తాం.

- సిహెచ్.మోహన్‌కృష్ణ, పంచాయతీ కార్యదర్శి, జి.వేమవరం.

వాట్సాప్ నంబర్లు

ముమ్మిడివరం	80085 74166
కాట్రేనికోన	79950 67044
తాళ్లరేవు	80085 74945
యానాం	80085 74169
ఐ.పోలవరం	80085 74167



తుప్పలు పెరిగిపోవడంతో తిప్పలు...

సమస్య: పల్లం పంచాయతీ పరిధి కొలాయిచెరువు నుంచి పల్లం ఊరిలోకి వెళ్లే రోడ్డు మలుపులో తుప్పలు పెరిగిపో వడంతో ముందు వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బం దులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పంచా యతీ వారు చొరవచూపి రోడ్డుపక్కన తుప్పలను తొలగిం పజేయాలి. - ఎం.చినసత్యం పల్లం

సమాధానం: ఇక్కడ రోడ్డుకు ఆనుకుని పెరిగిన తుప్ప లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

- డి.భాగిర్తమ్మ, పంచాయతీ సర్పంచి పల్లం

చెట్టు కొమ్మలు తొలగించారు

నీలపల్లి జమ్ముచెట్టు కూడలిలో విద్యుత్తు తీగలపై చెట్టు కొమ్మలు పడి ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై డిసెంబరు 31న 'ఈనాడు'లో వాట్సాప్ చిత్రవార్త ప్రచురితమైంది. దీనిపై ఇంజరం విద్యుత్తు శాఖ ఏఈ ఎంఆర్‌వీ రాజు స్పందిం చారు. తీగలపై వేలాడుతున్న చెట్టు కొమ్మలను నరికించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

- న్యూస్‌టుడే, తాళ్లరేవు

స్పందనకు వందనం



నూతన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

యానాం, న్యూస్‌టుడే: కొత్త ఏడాదిలో విద్యార్థులు నూతన లక్ష్యాలు నిర్దేశించుకొని.. వాటి సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని ఉప ప్రధానాచార్యులు క్లైదాసన్ సూచిం చారు. స్థానిక శ్రీటంగుటూరి ప్రకాశం పంతులు జూనియర్ కళాశాలలో మంగళవారం ఆంగ్ల నూతన సంవత్సరాది వేడు కలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యే కంగా సమావేశమయ్యారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడి యట్ ఎంతో కీలకమని, ఉజ్వల భవిష్యత్తుకు ఇక్కణ్నుంచే పునాదులు పడాలని అభిప్రాయపడ్డారు. లక్ష్య సాధనకు నిర్వి రామ కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకుడు చిక్కాల సాయిత్రినాథ్, ఫిజికల్ డైరెక్టర్ పాలికి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పాంచాలవీధిలో చెట్ల తొలగింపు

యానాం, న్యూస్‌టుడే: రహదారి పక్కన విద్యుత్తు లైన్ల కింద పెంచిన పలు రకాల చెట్లు ఎదిగి సరఫరాకు అంతరాయంగా మారడంతో వాటిని మంగళవారం తొలగించారు. పాంచాల వీధితో పాటు ఇతర మార్గాల్లోనూ చెట్ల కొమ్మల్ని, చెట్లను విద్యుత్తు శాఖ సిబ్బంది తొలగించారు. యానాం ప్రజా ఉత్స వాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వి.నారాయణసామి వస్తున్న నేపథ్యంలో లైన్లలో మరమ్మతులు చేపట్టడానికి మంగళవారం నాలుగు గంటలపాటు సరఫరా నిలిపివేసి పనులు చేపట్టారు. అసిస్టెంట్ ఇంజినీర్ తొత్తరమూడి రాఘ వరావు, జూనియర్ ఇంజినీర్ ముగ్గళ్ల వీరవెంకట సత్యనారాయణ పర్యవేక్షించారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నీలపల్లి(తాళ్లరేవు): యానాం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని నీలపల్లి అబ్కారీ సీఐ లక్ష్మీ తులసీ అదుపులోకి తీసుకున్నారు. నీలపల్లి అబ్కారీ చెక్‌పోస్టు వద్ద యానాం నుంచి ఆంధ్రకు వెళ్లే వాహనాలను తనిఖీ చేస్తుండగా ఖమ్మం జిల్లాకు చెందిన ఎర్ర సతీష్ రెండు 750 మిల్లీ లీటర్ల మద్యం సీసా లతో పట్టుబడినట్లు సీఐ తెలిపారు. తాళ్లరేవు అబ్కారీ స్టేషన్‌కు నిందితుడిని అప్పగించినట్లు సీఐ వివరించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పి.మల్లవరం(తాళ్లరేవు): లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ సేవా వారోత్సవాల సందర్భంగా మంగళవారం పి.మల్లవరం ధూళిపూడి గొల్లబాబు కల్యాణ మండపంలో తాళ్లరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక వైద్యులు వేగి రుద్ర నాగ భైరవ ప్రసాద్, కాకినాడ న్యూరో సర్జన్ ఆర్.గౌతమ్ పర్యవేక్షణలో సుమారు 130 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మన్ వేలూరి సూరిబాబు, అధ్యక్ష, కార్యదర్శులు పెన్మెత్స శ్రీని వాసరాజు, గాదిరాజు సతీష్, కోశాధికారి తొగరు కృష్ణమూర్తి, ధూళిపూడి సుబ్బా రావు, వేలూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి తృతీయ మాసదీక్షా సూర్యారాధన

ఇందుపల్లి (అమలాపురం గ్రామీణం): ఈ నెల 18 నుంచి తృతీయ మాసదీక్షా సూర్యారాధన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గొర్తి సత్యభాస్కరశర్మ శాస్త్రి, గొర్తి వెంకటగోపాలకృష్ణ తెలిపారు. ఇందుపల్లి గ్రామంలో నెల పాటు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం పదకొండు గంటల నుంచి సూర్య తీర్థం ఇస్తామని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

జనసేన కార్యకర్తల రూ. లక్ష వితరణ

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద బాలుడికి ముమ్మి డివరం నియోజకవర్గ జనసేన కార్యకర్తలు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందజేశారు. కొమరగిరికి చెందిన 13 ఏళ్ల బాలుడు ఆకుల సందీప్ నాలుగేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యం కోసం రూ. లక్షలు వెచ్చించాల్సి రావడంతో స్తోమత లేక సందీప్ కుటుంబం తీవ్ర కలత చెందింది. జనసేన ఆధ్వర్యంలో రూ.లక్ష విరాళం సేకరించి బాలుడి వైద్యానికి సాయంగా అందించారు. జనసేన నాయ కులు గోదాశి పుండరీష్, ఏలూరి ఆదినారా యణ, సుంకర నాగబాబు, మీసాల నాని, కోనా సోము, ఆకుల సత్తిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా చండీ, రుద్రహోమం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆల యంలో చండీ, రుద్రహోమాలను మంగళవారం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని రుద్ర హోమం, పౌర్ణమి తిథిని పురస్క రించుకుని చండీహోమం జరిపిం చారు. ఆలయ అర్చకులు పేటేటి శ్యామలకుమార్ ఆధ్వ ర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తొలుత విఘ్నే శ్వరపూజ, మండపారాధన, రుద్ర, చండీహోమాలు నిర్వ హించి పూర్ణాహుతి చేశారు. అధి కసంఖ్యలో భక్తులు పూజాకార్యక్ర మాల్లో పాల్గొన్ని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పెద్దాపురం

చలన చిత్రాలు పెద్దాపురం: **లలిత:** 2 కంట్రీస్, **శ్రీలలిత:** ఎంసీఏ, **వీరభద్ర:** ఒక్కక్షణం, **అరుణశ్రీపిక్చర్స్ (శోభ):** హలో, సామర్లకోట: **జయలక్ష్మి కాంప్లెక్స్:** ఒక్క క్షణం, 2 కంట్రీస్, **సత్యకృష్ణ:** ఖాకి, **విఘ్నేశ్వర :** ఎంసీఏ.

102 దరఖాస్తుల స్వీకరణ

పెద్దాపురం: మంగళవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పట్టణంలోని నాలుగువార్డుల్లో కలిపి 102 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శేషాద్రి పేర్కొన్నారు. ఇందులో చంద్రన్న బీమా పథకానికి 1, అందరికీ ఇళ్లకు 54, పింఛన్ల కోసం 23, రేషన్‌కార్డుల కోసం 23, మరుగుదొడ్ల కోసం 1 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు.

దాతలు సహకరించాలి

సామర్లకోట: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న పిల్లల్లో పోషకాహారం లోపం నివారించేందుకు దాతల సహకారం అందించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ పార్కులో జరిగిన సమావేశంలో పోషకాహార లోపంతో ఉన్న పిల్లలకు దాత రాజాల శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో అందించిన పోషకాహారాన్ని ఛైర్‌పర్సన్ అందించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ పద్మావతి, సీడీపీవో పద్మావతి మాట్లాడుతూ పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న పోషకాహారం లోపం కలిగిన పిల్లలు ప్రభుత్వం పాలు, గుడ్డు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారానికి తోడుగా దాతలు ముందుకొచ్చి వేరుసెనగ పప్పు, బెల్లం, పిండిని అందించడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జుత్తుక సుబ్బలక్ష్మి, పితాని సూర్యనారాయణ, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు బాలాత్రిపురసుందరి పాల్గొన్నారు.



అధ్వానంగా ఉలిమేశ్వరం-శిరివాడ రహదారి

పంట ఉత్పత్తులను తరలించే దారేదీ..!

ఉలిమేశ్వరం(పెద్దాపురం రూరల్), న్యూస్‌టుడే: మండలంలోని ఉలిమేశ్వరం-శిరివాడ రహదారి అధ్వానంగా తయారైంది. రహదారంతా రాళ్లుపైకి లేచి భారీ గోతులు ఏర్పడటంతో ప్రమాదకరమైన రహదారిపైనే తప్పని పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని ఉలిమేశ్వరం, చదలాడ, తిరుపతి గ్రామాల్లోని ప్రజలు అంటున్నారు. ఉలిమేశ్వరం-శిరివాడ రహదారిని ఆనుకుని పంట పొలాలున్న రైతులకు దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఈ రహదారి కిలోమీటరన్నర మేర ఉంటుంది. ఇరువైపులా సుమారు 400 ఎకరాలకు పైగా రైతులు చెరకు, 150 ఎకరాలకు పైగా వరి, ఇతర పంటలను పండిస్తుంటారు. ఈ రహదారిపై వాహనాలు రాకపోకలు సాగించేందుకు మార్గం లేకపోవడంతో పండించిన పంటను మార్కెట్‌కు తరలించేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదో విధంగా పొలాల్లోకి వెళ్లి పంటను పండించినప్పటికీ ఉత్పత్తులను తరలించేందుకు మాత్రం నానా అవస్థలు పడాల్సివస్తోందని రైతులు వాపోతున్నారు. రహదారి నిర్మించి సుమారు 20 ఏళ్లు గడిచింది. గ్రామంలోని రైతులు దమ్ము చక్రాల వాహనాలతో ఈ రహదారిపై అధికంగా రాకపోకలు చేయడంతో రహదారంతా ఛిద్రమైంది. రహదారికి మరోపక్క పంటకాలువ కూడా ఉండటంతో పలుచోట్ల రహదారి కోతకు గురై భారీ గోతులు ఏర్పడ్డాయి. రెండేళ్లుగా ఈ గోతులను కూడా అలాగే వదిలేశారు. దీంతో ద్విచక్ర వాహనాలు తప్ప ఇంకే ఇతర వాహనాలు కూడా వెళ్లేందుకు వీలు లేదు. దీంతో రైతులు పండించిన పంటల ఉత్పత్తులను రోడ్లపై వరకూ మోయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఈ సమస్యను నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నెలాఖరున రోడ్డు పనులను ప్రారంభిస్తాం

ఈ రహదారి కారణంగా రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం వాస్తవమే. ఈ సమస్యను మంత్రి చినరాజప్ప దృష్టికి గతంలోనే తీసుకెళ్లాం. దీనిపై మళ్లీ ఇటీవల కాలంలో చర్చించగా రూ.34లక్షలను మంజూరు చేశారు. ప్రస్తుతం రైతులు పండించిన చెరకు పంటలను ఈ సమయంలోనే తరలిస్తుంటారు. ఒకవేళ రోడ్డు నిర్మాణం పనులను చేపడితే రైతులు పొలాల్లోకి వెళ్లి ఉత్పత్తులను బయటికి తరలించడానికి వీలుండదు. చెరకు పంటను పూర్తిగా మార్కెట్‌కు తరలించడానికి నెలరోజులు పడుతుంది. జనవరి నెలాఖరుకల్లా రోడ్డు పనులను చేపడతాం.

-దాసు శివబాబు, సర్పంచి, ఉలిమేశ్వరం

జన్మభూమితో ప్రజాసమస్యల పరిష్కారం

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

దివిలి(పెద్దాపురం రూరల్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు దోహదపడతాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. మండలంలోని దివిలి గ్రామంలో సర్పంచి కొత్తెం వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు, స్థానికులందరూ జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరపత్రాల ద్వారా అందించిన సందేశాన్ని గ్రామస్థులకు వివరించారు. ఎంపీడీవో వసంతమాధవి మాట్లాడుతూ దివిలి గ్రామంతోపాటు మండలంలో జరిగిన అభివృద్ధి పనులను, పరిష్కరించిన సమస్యలను ఉపముఖ్యమంత్రికి వివరించారు. ఆర్డీవో విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మండలానికి ఇటీవల మంజూరు చేసిన రేషన్‌కార్డులు, వృద్ధ, వికలాంగ, వితంతు పింఛన్ల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ గ్రామీణులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో నెలకున్న సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఎంపీపీ గుడాల రమేష్, ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు, జడ్పీటీసీ సభ్యుడు ఎస్.శివనాగరాజు, తహసీల్దార్ వరహాలయ్య, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మిల సుబ్బారావు, మండల కోఆప్షన్ సభ్యుడు వెంకన్న పాల్గొన్నారు.

తిరుపతి గ్రామంలో...

తిరుపతిలో సర్పంచి మొయిళ్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. అనంతరం రూ.81లక్షలతో తిరుపతి గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీశృంగార వల్లభస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఆదుర్తి విజయలక్ష్మి, ఈవోపీఆర్డీ కె.హిమ మహేశ్వరీ, ఏపీవో రాయి ప్రభాకరరావు, ఏపీఎం వేదకుమారి, గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని, కందుల విశ్వేశ్వరరావు, బేతినీడి శ్రీనివాసరావు, బందిలి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం

పెద్దాపురం: ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిగురించి ప్రజలందరూ తెలుసుకోవాలని పెద్దాపురం మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు వార్డు సభలు మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పట్టణంలోని 1,2,3,4, వార్డుల్లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఛైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సభల్లో సమస్యలను చెప్పడానికే కాకుండా ఎటువంటి పథకాలను పొందవచ్చో తెలుసుకోవాలన్నారు. వాలుతిమ్మాపురం రహదారిలో నిర్మించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిర్మిస్తున్న జీప్లస్-3 గృహసముదాయాలను ఏప్రిల్, మేనెలలోగా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఈ సభలకు వచ్చిన వృద్ధులు తమ వేలిముద్రలు పడక వృద్ధాప్య పింఛన్లు పొందలేకపోతున్నట్లు మున్సిపల్‌ఛైర్మన్ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన వీఆర్వోను మీ వేలిముద్రలు వేసి వారికి పింఛన్లు మంజూరుచేసేలా చూడాలన్నారు. ఈ సభలో వార్డు కౌన్సిలర్లు ఆకుల కృష్ణబాపూజీ, శెట్టి సుబ్బలక్ష్మి, ఓడిమాని గంగాభవానీ, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, వైస్ ఛైర్మన్ కొరిపూరి రాజు, రంధి సత్యనారాయణ, డీఈఈ రమేష్‌బాబు, టీపీవో భాస్కరరావు, టీపీఎస్ రాణి సంయుక్త తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సీఎం సందేశాన్ని వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు.



వేలిముద్రలు పడక పింఛన్ల విషయంలో ఇబ్బందులు పడుతున్నట్లు ఛైర్మన్‌కి విన్నవిస్తున్న వృద్ధులు



తిరుపతిలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

సామర్లకోటరూరల్: తెదేపా ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎంపీపీ గొడత మార్త పేర్కొన్నారు. మండలంలోని చంద్రంపాలెం, నవర గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. చంద్రంపాలెంలో సర్పంచి తలాటం వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని ప్రజలు కాలువలు ఆక్రమించి కట్టడాలు చేస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఈవోపీఆర్డీ జగ్గారావు వివరణ ఇచ్చారు. ఎంపీపీ మార్త, తహసీల్దారు శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజల సహకారం ఉండటంతో ఆయా గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. నవరలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జన్మభూమి మాఊరు గ్రామ సభ సర్పంచి సిద్దు సుబ్బలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాజశేఖర్, ఎంపీడీవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొని గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు సుబ్బశ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, చిట్టిబాబు, తెదేపా నాయకులు అచ్యుత రామయ్య, అగ్నిరాముడు, దివానం పాల్గొన్నారు.



చంద్రంపాలెం సభలో మాట్లాడుతున్న తహసీల్దారు శివకుమార్

సామర్లకోటలో...

సామర్లకోట: సమస్యలు ప్రజల వద్ద పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి అన్నారు. మంగళవారం సామర్లకోట పట్టణంలో అయిదవ విడత జన్మభూమి మా ఊరు సభలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక బ్రౌన్‌పేట అంబేడ్కర్ పార్కులో 2,4,5 వార్డులకు సంబంధించి సభను నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి సభను ప్రారంభించారు. స్థానిక భాస్కర్ నగర్‌లోని బీబీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద 1,29 వార్డులకు సభలు నిర్వహించారు. స్థానిక బ్రౌన్‌పేటలో జరిగిన సమావేశంలో ప్రతిపక్ష కౌన్సిలర్లు జుత్తుక సుబ్బలక్ష్మి, పితాని సూర్యనారాయణ, మాట్లాడుతూ గతం నుంచి కూడా పార్టీలు, ప్రజా ప్రతినిధులు తమ వార్డులను విస్మరించారని, తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కోఆప్షన్ సభ్యులు అందుగుల జార్జి చక్రవర్తి మాట్లాడుతూ సామర్లకోట పట్టణంలో మురికి వాడల అభివృద్ధి తెదేపా హయాంలో జరిగిందన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవి చంద్రప్రసాద్, అధికార పక్ష కౌన్సిలర్ పిల్లాడి సత్యవతి, కరికం గోపాలం, పాగా శిరీషా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, భీమేశ్వరాలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్, నీటి సంఘం అధ్యక్షుడు బావిశెట్టి చక్రం పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చెరకును రవాణా చేయాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: చెరకు సీజన్‌లో వాహనాల రాకపోకలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనదారులు చెరకును రవాణా చేయాలని పెద్దాపురం సీఐ వీరయ్యగౌడ్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక నవభారత్ వెంచర్స్ షుగర్ పరిశ్రమ యార్డు వద్ద చెరకును తరలించే వాహన దారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన సీఐ మాట్లాడుతూ యజమానులు, సిబ్బంది విధిగా నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలన్నారు. గతంలో వాహనాల రాకపోకల సమయంలో పట్టణంలోకి చెరకు వాహనాలు ప్రవేశించరాదని చెప్పినా వస్తుండటం వల్ల పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. వాహనాల సామర్థ్యానికి మించి భారీగా లోడులు వాహనాలపై తరలిస్తున్నారని దానివల్ల తరచూ సమస్య ఎదురవుతోందన్నారు. నిబంధనలు మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై సతీష్, ఫ్యాక్టరీ డీజీఎం రాఘవయ్య, కోటయ్య సిబ్బంది, లారీ, ట్రాక్టర్ డ్రైవర్లు ఉన్నారు.

రహదారులపై చెత్తవేస్తే జరిమానా

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పురపాలక సంఘం స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా రహదారులపై, మరెక్కడైనా తడి, పొడి చెత్తను వేస్తే సంబంధిత యజమానులకు అపరాధ రుసుము విధించనున్నారు. ఈ మేరకు నోటీసు తయారు చేయించారు. ఏపీ ప్రజారోగ్య చట్టం 1939, సెక్షన్ 41,44,45, ఘన వ్యర్థపదార్థాల నిబంధన 2016 ప్రకారం ప్రధాన కూడలి ప్రాంతంలో, రహదారులపై చెత్తను వేస్తే వారి నుంచి నిర్ణీత అపరాధ రుసుము విధించనున్నట్లు కమిషనర్ శేషాద్రి తెలిపారు. ఇందుకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పెద్దాపురం

ముగిసిన డీఎడ్ పరీక్షలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం లూథరన్ ఉన్నత పాఠశాలలో గత నెల 27 నుంచి ప్రారంభమైన డీఎడ్ పరీక్షలు సుమారు ఏడు రోజులు నిర్వహించగా మంగళవారంతో ముగిశాయి. పరీక్షలు రాసిన అభ్యర్థులు కేంద్రం బయటికి వచ్చి ఏ విధంగా పరీక్షలు రాశారంటూ తమ తోటి స్నేహితులతో పంచుకున్నారు. అనంతరం వారివారి గమ్యస్థానాలకు తరలివెళ్లారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

సామర్లకోట: పట్టణంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన పొంది పూర్తి స్థాయితో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శారద అన్నారు. మంగళవారం కళాశాల విద్యార్థులు వివిధ కాలనీల్లో ప్రభుత్వ పథకాలు, వాటిని ఏవిధంగా పొందాలో అవగాహన కల్పించారు. కళాశాల పీడీ రత్నసామ్యేల్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టుదలతో సాగుతూ.. పతకాలు పడుతూ

ఏ రంగంలో రాణించాలన్నా అందుకు ఆసక్తి, పట్టుదల, శ్రమ, ఉత్సాహం ఉండాలి. అవన్నీ ఉన్నప్పుడే రాణించగలరు. చదువు ఒక్కటే కాదు అన్ని రంగాల్లోనూ రాణించాలన్న లక్ష్యంతో ముందుకు దూసుకుపోతున్నారు గుమ్మడి దుర్గాప్రసాద్, పట్నాల శ్యామ్‌కుమార్. వీరిద్దరూ చదువుతోపాటు వేర్వేరు రంగాల్లో రాణిస్తున్నారు. వీరికి ఎవరూ గురువులు లేరు. స్వయం శక్తితో ముందుకు సాగుతున్నారు. దుర్గాప్రసాద్ చిత్రలేఖనంలో ప్రతిభ చాటుతుండగా, శ్యామ్‌కుమార్ క్రికెట్‌లో విజేతగా నిలుస్తున్నాడు.

న్యూస్‌టుడే, పెద్దాపురం


పెద్దాపురం పట్టణం శంకరయ్యపేటకు చెందిన గుమ్మడి దుర్గాప్రసాద్ పెద్దాపురం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ తృతీయ ఏడాది చదువుతున్నాడు. ఇతనికి చిన్నప్పటి నుంచి చిత్రలేఖనం అంటే ఎంతో ఆసక్తి. 5వ తరగతి చదువుతున్నప్పుడు వినాయకుడి బొమ్మను చూసి పెన్సిల్‌తో గీశాడు. అలా సొంతంగా చిత్రాలు గీయడం నేర్చుకున్నాడు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అనేకసార్లు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. చిత్రకళలో మరింత ముందుకు రాణించాలని డిగ్రీ చదువుతూనే ఖాళీ సమయంలో పెయింటింగ్స్ వేస్తున్నాడు. ఇతను వేసిన చిత్రాల్లో వినాయకుడు, మహాత్మా గాంధీ, జిరాఫీ, గోదావరిలో నావ, అడవిలో క్రూరమృగాలు, పల్లెసీమ, క్రికెట్ క్రీడాకారుడు ధోని చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటి వరకు పాఠశాల, కళాశాల, యూనివర్సిటీస్థాయిలో కాకినాడ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని సుమారు 8 వరకు పతకాలు సాధించాడు.



క్రికెట్ వీరుడు ధోని చిత్రం వేస్తున్న గుమ్మడి దుర్గాప్రసాద్



జిరాఫీపై తుమ్మెదలు



గోదావరి నదిలో ప్రయాణిస్తున్న నావ

సాధించిన విజయాలు

- ✦ సెప్టెంబరు, 2017 లో కళాశాల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ బహుమతి సాధించాడు.
- ✦ ఎంఆర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కళాశాల స్థాయిలో ప్రథమ బహుమతిని పొందాడు.
- ✦ కాకినాడలో ఏపీ టూరిజంవారు నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం సాధించాడు.
- ✦ సెప్టెంబరు, 25 2017లో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నాడు.

మంచి చిత్రకారునిగా స్థిరపడాలనేది ఆకాంక్ష

చిన్నప్పటి నుంచి నాకు చిత్రలేఖనం అంటే ఎంతో మక్కువ. ఎవరి దగ్గర నేర్చుకోలేదు. డిగ్రీ పూర్తయిన తర్వాత మంచి చిత్రాలను గీయడానికి పీజీలో ఫైన్‌ఆర్ట్స్ చదివి మంచి చిత్రాకారునిగా స్థిరపడాలన్నదే నా జీవిత లక్ష్యం.

-గుమ్మడి దుర్గాప్రసాద్, పెద్దాపురం

గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటకు చెందిన పట్నాల శ్యామ్‌కుమార్ పెద్దాపురంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ ఏడాది చదువుతున్నాడు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి టీవీలో వచ్చే క్రికెట్‌ను వీక్షించడం ప్రారంభించాడు. ఈ రంగంలో రాణించాలనుకున్నాడు. ప్రముఖ క్రికెట్ వీరుడు ధోనీని ఆదర్శంగా తీసుకుని ఈ రంగంలో రాణిస్తున్నాడు. వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని సుమారు 9 వరకు పతకాలు సాధించాడు.

సాధించిన విజయాలు

- ✧ 2014లో జిల్లాస్థాయిలో రాజమహేంద్రవరంలో జరిగిన పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం సాధించాడు.
- ✧ 2016లో ఒంగోలు నిర్వహించిన స్టేట్‌మీట్‌లో ప్రథమ స్థానం సాధించాడు.
- ✧ ఈనాడు ఆధ్వర్యంలో మూడుసార్లు నిర్వహించిన క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని బెస్ట్ బౌలర్‌గా పేరు సాధించాడు.
- ✧ 2016లో కాకినాడలో నిర్వహించిన గ్రిగ్ పోటీల్లో ప్రథమస్థానం
- ✧ 2017లో ఏపీవోఎస్ఎస్‌వారు గుంటూరులో నిర్వహించిన పోటీల్లో బెస్ట్‌బౌలర్‌గా అభినందనలు అందుకున్నాడు.
- ✧ 2017లో 'ఈనాడు' క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో 25 రన్స్‌చేసి కళాశాల స్కోరర్‌గా పేరు సాధించాడు.

రంజీల్లో ఆడాలన్నదే ఆశయం

నేను క్రికెట్‌ను ఎంపిక చేసుకోవడానికి ప్రముఖ క్రికెటర్ ధోని ఆదర్శం. టీవీలో క్రికెట్‌ను వీక్షించి నేర్చుకున్నాను. 2016లో మహారాష్ట్రలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాను. ఆర్థిక స్తోమత లేక వెళ్లలేకపోయాను. చదువు పూర్తిచేసుకున్న తర్వాత క్రికెట్‌లో రంజీస్థాయిలో ఆడాలన్నదే నా జీవిత లక్ష్యం.

-పట్నాల శ్యామ్‌కుమార్, నీలాద్రిరావుపేట



బహుమతులతో పట్నాల శ్యామ్‌కుమార్

మీరూ పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు:

పెద్దాపురం	: 79950 67050
సామర్లకోట	: 80085 74200
సామర్లకోట రూరల్	: 76759 19067

అధికారులూ.. ఇదేం తీరు చెప్మా

ఉండూరు (సామర్లకోటరూరల్), న్యూస్‌టుడే: మండలంలోని ఉండూరులో అధికారులు తీరు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పాలక వర్గం లేకపోవడంతో ప్రత్యేక అధికారులకు పగ్గాలు అప్పగించడంతో వారు చెప్పిందే శాసనంగా మారుతోంది. అవసరం లేని చోట ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ నిధులను దుర్వినియోగం చేయడంతో పాటు ఏళ్ల తరబడి సమస్యలు ఉన్నచోట పనులు ప్రారంభించడం లేదన్న విమర్శలున్నాయి. ఉండూరులో కొన్నాళ్ల నుంచి అనధికార లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా తిరిగి వారికే వత్తాసు పలికుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో ఓంశాంతి నగర్ కాలనీ వెనుక ఇటీవల ఏర్పాటు చేసిన అనధికార లేఅవుట్లో పూర్తి స్థాయిలో ఇళ్లు లేకపోయినా లేఅవుట్ వరకు సిమెంటు రోడ్లు వేశారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లోనూ ఇదే తీరు జరుగుతోంది. ప్రధాన రహదారి పక్కనే ఉన్న రైస్ మిల్లు వెనుక ఉన్న అనధికార లేఅవుట్‌లోనూ పూర్తిస్థాయిలో ఇళ్లు లేకపోయినా సిమెంటు రహదారులను నిర్మిచడం అనేక విమర్శలకు తావిస్తోంది.



ఉండూరు అనధికార లేఅవుట్‌లో ఇళ్లు లేని చోట అనవసరంగా నిర్మించిన రోడ్డు

ఎస్సీ కాలనీలో కానరాని అభివృద్ధి

గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. వల్లూరిలోని కాలువ గట్టు వెంట ఉన్న కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరై ఏడాది దాటినా నేటికీ పనులు ప్రారంభం కాలేదు. దీంతో చిన్నపాటి వర్షం పడినా అడుగు వేయడానికి కూడా వీలులేక జారిపడిపోతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు ఎంపీడీవోను కోరినా పనులను గుత్తేదారులు చేపట్టాలే తప్ప తామేం చేయలేమని చెబుతున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు గుత్తేదారులు కలిసి లోపాయికార ఒప్పందాలతోనే పనులు చేసుకుంటూ పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



ఉండూరు ఎస్సీ కాలనీలో నిధులున్నా ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోని రోడ్డు

చికిత్స పొందుతూ కొవ్వూరి వాసి మృతి

సామర్లకోట: విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన శిరిలి కనక రాజు(24) పెయింటర్‌గా పని చేస్తున్నాడు. సామర్లకోట ఎఫ్‌సీఐ గోదాముల వద్ద రైల్వే విద్యుత్తు సబ్ స్టేషన్‌లో పెయింటింగ్ వేస్తున్నాడు. డిసెంబరు 25న పెయింట్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి తీవ్ర గాయాలపాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు సామర్లకోట పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మతోన్మాద దాడులను అరికట్టాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: మతోన్మాదులు చేస్తున్న దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఆంధ్రా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లింగం శివప్రసాద్ కోరారు. మంగళవారం సామర్లకోటలో జిల్లా ప్రచార కార్యదర్శి నీలం నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి వచ్చిన లింగం శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, క్రైస్తవులు, ముస్లింలపై అనేక దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల రాజమహేంద్రవరంలో మస్లిం గురువును దారుణంగా హత్యచేశారని, సామర్లకోట మండలం హుస్సేన్‌పురం గ్రామంలో అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు దళితుల టెంట్ హౌస్‌ను ధ్వంసం చేయడమే ఇందుకు ఉదాహరణలన్నారు. మత పరమైన, దళితులపై దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంతా ఐక్యంగా ఉండి దాడులను అరికాట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా మాల మహానాడు రాష్ట్ర యువజన అధ్యక్షుడు పోలిపల్లి బాబీవర్ధన్, ద్వారపు నాని, వల్లపు రామారావు, కె.జయబాబు, కోనా శ్రీనివాస్, వర్ధనపు లోవరాజు, అందుగుల వరప్రసాద్, అందుగుల అప్పారావు పాల్గొన్నారు.

పేదలకు సేవలు చేస్తే సంతృప్తి

సామర్లకోట: పేదలకు సేవ చేస్తే సంతృప్తి కలుగుతుందని వైకాపా నాయకులు తోట సుబ్బారావునాయడు పేర్కొన్నారు. శ్రీరూపిణి ఎలక్ట్రికల్ వర్క్స్ యజమాని పిట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైకాపా పెద్దాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ తోట సుబ్బారావు నాయుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, భీమేశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, అంతర్జాతీయ క్రైస్తవ టీవీ వర్తమానికులు రైట్ రెవరెండ్ సువార్తరాజు పాల్గొన్నారు.

చలన చిత్రాలు
పి.గన్నవరం: **శ్రీబాలబాలాజి** - 2 కంట్రీస్
అయినవిల్లి: **దేవిగణేష్** - ఒక్కక్షణం
అంబాజీపేట: **వీరభద్ర** - ఒక్కక్షణం
పుల్లేటికుర్రు: **కనకదుర్గ** - అదిరింది

పి.గన్నవరం

అంబాజీపేట అరటి మార్కెట్

రకం	గరిష్ఠం	కనిష్ఠం
కర్పూర	190	50
చక్రకేళి	190	70
అమృతపాణి	130	40
పచ్చఅరటి	130	40
కూరఅరటి	130	50



అయినవిల్లి ఆలయదర్శిని



- ★ సిద్ధివినాయక స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారు జామున మేలుకొలుపు, సుప్రభాత సేవలుంటాయి. ఉదయం ఆరు గంటల నుంచి లఘున్యాసాభిషేకాలు నిర్వహిస్తారు.
- ★ నిత్యలక్ష్మీగణపతి హోమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. దీనిలో భాగంగా ఆలయ అర్చకుడు అయినవిల్లి సురేష్ మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు.
- ★ స్వామి వారికి మంగళవారం 35 ప్రత్యేకాభిషేకాలు జరిగాయి. భక్తులు 500 కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.
- ★ సిద్ధివినాయకస్వామి ఆలయానికి రూ. 42,886 ఆదాయం సమకూరింది. నిత్యలక్ష్మీగణపతి హోమంలో 13 మంది భక్తులు పాల్గొని పూజలు చేశారు. 26 మంది కొత్త వాహనాలకు పూజలు చేయించుకున్నారు.
- ★ నిత్యాన్నదాన పథకం ద్వారా దూర ప్రాంతాలకు చెందిన 614 మంది భక్తులకు ఉచిత భోజన వసతి కల్పించారు. **- న్యూస్‌టుడే, అయినవిల్లి(అంబాజీపేట)**

అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కేసు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే వారిపై కేసు నమోదు చేస్తామని ఎస్.ఐ. ఎస్.రాము హెచ్చరించారు. పి.గన్నవరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బందితో కలిసి మంగళవారం తొలగించామన్నారు. మండలంలోని మిగిలిన గ్రామాల్లో ఫ్లెక్సీలనూ తొలగిస్తామన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా గ్రామ పంచాయతీ నుంచి అనుమతి పొందాలన్నారు. ఆ అనుమతులు కూడా నిర్ణీత రోజులకు లోబడి ఉండాలన్నారు. విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన చెప్పారు. సంక్రాంతి పురస్కరించుకొని గ్రామాల్లో కోడిపందేలు, జూదాలు వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

తాటాకిల్లు దగ్ధం

అయినవిల్లి(అంబాజీపేట), న్యూస్‌టుడే: అయినవిల్లి మండలం కె.జగన్నధపురం పంచాయతీ పరిధిలోని కడలివారిపాలేనికి చెందిన కడలి మోహనరావు ఇంట్లో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఇంటి ఆవరణలోని కట్టెలపొయ్యి నుంచి లేచిన నిప్పురవ్వలతో ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. గ్రామస్తులు ఆయిల్ ఇంజిన్ల సాయంతో నీరు అందించి మంటలను అదుపు చేశారు. అయినప్పటికీ ఫలితం లేకుండాపోయిందని, ఇల్లు మొత్తం కాలిపోవడంతో కట్టుబట్టలతో బయటపడ్డామని బాధితుడు మోహనరావు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి గ్రామసభ

ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి

కుందాలపల్లి(పి.గన్నవరం), న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. గత నాలుగు విడతలు జరిగిన సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు పరిష్కార చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో ఈ కార్యక్రమంపట్ల విశ్వాసం పెరిగిందన్నారు. కుందాలపల్లి, నరేంద్రపురం, ముంగండపాలెంలలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలకు సర్పంచులు పప్పుల వీరవెంకటసుబ్బలక్ష్మి, తరపట్ల సుభాషిణి, గుత్తుల సోమచంద్రరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే నారాయణమూర్తి, తెదేపా జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని రాంబాబు అన్నారు. ఆయా సభల్లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే పులపర్తి, తెదేపా జిల్లా అధ్యక్షుడు రాంబాబు పంపిణీ చేశారు. ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, ఎంపీటీసీ సభ్యులు పప్పుల లక్ష్మీరత్నకుమారి, నేలపూడి సత్యనారాయణ, యాండ్ర శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.భీష్మానంద్, తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, ఏడీఏ బి.నాగకుమార్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, మండల తెదేపా అధ్యక్షుడు ముచ్చర్ల సాయిసత్యనారాయణ, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు పులపర్తి రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అంబాజీపేట: జన్మభూమి గ్రామసభల్లో ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందని చెప్పారు. మండలంలోని పసుపల్లి, ముక్కామలలో మంగళవారం జన్మభూమి గ్రామసభలు సర్పంచులు పులిమే రాజారావు, కొప్పిశెట్టి విజయలక్ష్మికుమారి అధ్యక్షతన జరిగాయి. ముక్కామలలో జరిగిన సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు, పింఛన్లు, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందించారు. విద్యార్థులకు ఉపకారవేతనాలకు సంబంధించిన పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, ఎంపీపీ దాసరి వీరవెంకటసత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్, ఎంపీటీసీ సభ్యురాలు కుడిపూడి పద్మ, బొడ్డు నల్లమ్మ, మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు గణపతి బాబులు, గూడాల ఫణి పాల్గొన్నారు.



పసుపల్లి గ్రామసభలో విద్యార్థినికి ఉపకారవేతన పత్రాన్ని అందిస్తున్న ఎంపీపీ దాసరి వీరవెంకటసత్యనారాయణ



కుందాలపల్లి సభలో రేషను కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణమూర్తి, నామన రాంబాబు, ఎస్.భీష్మానంద్ తదితరులు

జడ్పీటీసీ మాజీ సభ్యుడు మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు మద్దా సునీత పాల్గొన్నారు.

తొలి రోజు 105 అర్జీలు

పి.గన్నవరం: మండలంలోని కుందాలపల్లి, నరేంద్రపురం, ముంగండపాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో ప్రజల నుంచి 105 అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు తెలిపారు. వీటిలో రేషన్ కార్డులు, బలహీనవర్గాల గృహనిర్మాణాలు, సామాజిక పింఛన్లు కోసం వచ్చిన దరఖాస్తులే అధికంగా ఉన్నాయన్నారు. కుందాలపల్లి పంచాయతీలో 32, నరేంద్రపురం పంచాయతీలో 42, ముంగండపాలెం పంచాయతీలో 31 వెరశి 105 దరఖాస్తులు రావటంతో వాటిని ఆన్‌లైన్ చేశామని ఆయన వెల్లడించారు.

పొట్టిలంక, కొండుకుదురులలో..

అయినవిల్లి(అంబాజీపేట): అయినవిల్లి మండలం పొట్టిలంక, కొండుకుదురులలో మంగళవారం జన్మభూమి గ్రామసభలను సర్పంచులు వడ్డి మణి, పెట్టా సుధాకరుడు అధ్యక్షతన జరిగాయి. జన్మభూమి ప్రత్యేకాధికారి విజయభాస్కరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఆయన వివరించారు. అనంతరం ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు గంగుమళ్ల కాశీఅన్నపూర్ణ, ఎంపీడీవో బండారు సూరన్న, తహసీల్దారు వి.సుస్వాగతం మాట్లాడారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, కార్యదర్శి నేదునూరి వీర్రాజు, జిల్లా తెదేపా కోశాధికారి సయ్యపురాజు వెంకటసత్యనారాయణరాజు,

అర్హులందరికీ ప్రయోజనం..

మామిడికుదురు: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హులందరికీ ప్రయోజనాలు దక్కుతాయని ఎంపీపీ మద్దాల సావిత్రి, జడ్పీటీసీ సభ్యుడు విత్తనాల మాణిక్యాలరావు పేర్కొన్నారు. పాశర్లపూడిలంకలో మంగళవారం ప్రారంభమైన తొలిరోజు గ్రామసభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్‌కార్డు, కొత్తగా పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. పింఛన్ల కోసం చాలా కాలంగా దరఖాస్తులు చేస్తున్నా అర్హులైన వారికి న్యాయం చేయడం లేదని ఆరోపిస్తూ ఆదుర్రు గ్రామసభలో స్థానికులు కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రయోజనం కల్పించాలని కోరారు. మాకనపాలెంలో ఇళ్ల స్థలాలుగా కేటాయించిన భూముల్లో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ స్థలాలను మెరక చేసి ఇళ్ల నిర్మాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేయాలని కోరారు. సర్పంచులు బొర్సు నరసింహమూర్తి, కశిరెడ్డి అంజిబాబు, దాకే సుభాష్‌చంద్రబోసు, నేల ప్రభుదాసు అధ్యక్షతన జరిగిన ఆయా గ్రామసభల్లో మండల ఉపాధ్యక్షుడు గుబ్బల వెంకటసత్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.విజయ్‌కుమార్, ఎంపీడీవో జి.రామశివాజీ, తహసీల్దారు జి.చిన్నిబాబు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జన్మభూమి సందర్భంగా మొగలికుదురు ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడా పోటీలను సర్పంచి లక్కింశెట్టి శుభలక్ష్మి ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయిని ఎం.సుహాసిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ కె.వి.సత్యనారాయణ తెలిపారు.

ఆ కూడలి.. ప్రమాదాల లోగిలి

ఆక్రమణలతోనూ అవస్థలు



లంకలగన్నవరం వద్ద ప్రమాదకరమైన ప్రదేశం

లంకలగన్నవరం(పి.గన్నవరం), న్యూస్‌టుడే: రాజవరం-పొదలాడ రాష్ట్ర రహదారిలో అక్విడక్టుకు దిగువనున్న లంకలగన్నవరం కూడలి ప్రమాదకరంగా మారింది. పి.గన్నవరం వైపు నుంచి రాజోలు వెళ్లే వాహనాలు లంకలగన్నవరంలోకి ప్రవేశించే ప్రాంతంలో 'యు' ఆకారంలో మలుపు ఉంది. దానిని దాటితే వివిధ చిరు వ్యాపారాలతో కూడలి, దానికి అవతల ఎ.ఎం.సి. చెక్‌పోస్టులున్నాయి. ఇక్కడే ప్రధాన పంట కాలువపై వంతెన ఉంది. లంకలగన్నవరం నుంచి వంతెన మీదుగా అనేక మంది ర.భ. శాఖ రహదారి పైకి చేరుకుంటుంటారు. ఈ కారణంగా కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. గత ఏడాది డిసెంబరు 2న ఒక ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. అదే నెల 12న ఒక ట్రాక్టర్ అదుపు తప్పి చెంతనే ఉన్న దుకాణాలపైకి దూసుకుపోయింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి గాయపడ్డాడు. 2012 ఫిబ్రవరి 1న ఇక్కడ జరిగిన ప్రమాదంలో ఒక కారు చెంతనే ఉన్న పాకలోకి దూసుకుపోయింది. గతంలో ఒక వ్యక్తి, ఒక విద్యార్థి వేర్వేరు ప్రమాదాల్లో చనిపోయారు. ఇలా ఈ కూడలిలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రజలు, వాహన చోదకులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రమాదకరమైన ఈ ప్రదేశంలో ర.భ.శాఖ పరంగా హెచ్చరిక బోర్డులైనా లేకపోవటం బాధాకరం. అలాగే ఇరు వైపులా ఉన్నటువంటి ఆక్రమణల విషయంలోను మనకెందుకులే అనే ధోరణిలో పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆక్రమణలు మరింత అధికమై ప్రమాదకరంగా మారింది. ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, ఆక్రమణలు తొలగించడం, ప్రమాదకర మలుపు స్పష్టంగా కనిపించే విధంగా రహదారిని వెడల్పు చేయడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై ర.భ.శాఖ ఏఈఈ జి.రాజేంద్రను వివరణ కోరగా లంకలగన్నవరం వద్ద ప్రమాదకర కూడలి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ రహదారిని కొంత భాగం వెడల్పు చేస్తే 'యు' ఆకారపు మలుపు చాలా వరకు నేరుగా వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆక్రమణల తొలగింపునకూ చర్యలు తీసుకుంటామని తెలిపారు.



గత ఏడాది డిసెంబరు 12న లంకలగన్నవరం వద్ద జరిగిన ప్రమాద చిత్రం (దాచిన చిత్రం)

పి.గన్నవరం

లఘు చిత్రం చిత్రీకరణ

అంబాజీపేట, న్యూస్‌టుడే: ముక్కామల- వక్కలంక గ్రామాల మధ్య ఉన్న వంతెన వద్ద మంగళవారం లఘు చిత్రాన్ని చిత్రీకరించారు. చిన్నారుల మనోభావాలు, విద్య గౌరవ మర్యాదలపై ఈ లఘు చిత్రాన్ని చిత్రీకరిస్తున్నామని దర్శకుడు శోభన్ తెలిపారు.

సందడి చేసిన చిన్నారులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట దీక్షిత్‌నగర్‌లో చిన్నారులు మంగళవారం రాత్రి సందడి చేశారు. గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి, నృత్యాలు చేశారు. స్థానిక ఉపాధ్యాయులు వాడ్రేవు సూర్యనారాయణమూర్తి, సత్యభామ ఇంటి ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:

పి.గన్నవరం - 80085 74229
అంబాజీపేట - 80085 74178
మామిడికుదురు - 80085 74174



పందులతో అవస్థలు

పి.గన్నవరంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఇళ్ల పెరడుల్లోకి చొరబడి మొక్కలను నాశనం చేస్తున్నాయి. ఇవి విచ్చలవిడిగా తిరుగుతున్నా పంచాయతీ పట్టనట్టు వ్యవహరిస్తుంది. నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

– పంపిన వారు : ఆదినారాయణ, పి.గన్నవరం

వివరణ: పందుల పెంపకందారులకు నోటీసులు జారీ చేస్తాం.

– కుడిపూడి సూర్యనారాయణ, పంచాయతీ విస్తరణాధికారి



మురుగు పోయేదారేది?

పుల్లేటికుర్రు పంచాయతీ పరిధిలోని వాజ్‌పేయీ కాలనీలో మురుగు బయటకు వెళ్లే మార్గం లేదు. ఇళ్ల నుంచి వచ్చే వాడుక నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దీనివల్ల దోమల బెడద అధికమైంది. కాలువ నిర్మించి మురుగు పారుదల జరిగేలా చూడాలి.

– పంపిన వారు: చంద్రశేఖరరావు, పుల్లేటికుర్రు

వివరణ: మురుగు కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – ఎం.శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, పి.గన్నవరం, అంబాజీపేట

అదను దాటుతున్నా.. పదునేదీ?

శివారు భూములకు అందని సాగునీరు ✪ మరింత ఆలస్యమవుతున్న వరినాట్లు

న్యూస్‌టుడే, అంబాజీపేట

సాగునీటి కొరత ఎదురవకుండా చూస్తాం.. నిర్ణయించిన సమయానికే రబీ వరినాట్లు పూర్తి కావాలి. ఇందుకు రైతులు సన్నద్ధం కవాలి.. ఇవీ జలవనరుల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పదే పదే చెప్పిన మాటలు. ఆచరణకు మాత్రం ఆమడ దూరంలో ఉన్నాయి. నేటికీ శివారు భూములకు సాగునీరు సక్రమంగా అందని పరిస్థితి. ఈ కారణంగా వరినాట్లు మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి ముందుగా నిర్ణయించిన ప్రకారం డిసెంబరు నెలాఖరుకే రబీ వరినాట్లు పూర్తి కావాల్సి ఉంది. అది సాధ్యం కాకపోవడంతో ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలంటూ గడువు పెంచారు. ఇది సాధ్యమయ్యే అవకాశం కనిపించడం లేదు. పి.గన్నవరం నియోజవర్గంలోని అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లోని శివారు భూములకు సాగునీరు అందని పరిస్థితులున్నాయని జలవనరులశాఖ అధికారులు, నీటిసంఘాల అధ్యక్షులు కూడా అంగీకరిస్తున్నారు.

అంబాజీపేట మండలంలో 3,500, అయినవిల్లి మండలంలో 9,215 ఎకరాల్లో రబీ వరి సాగు చేస్తున్నారు. అయినవిల్లి మండలంలోని నేదునూరు, ఎస్.సావరం, వద్రేపాలెం, పోతుకుర్రు, నల్లచెరువు, విలస గ్రామాల్లోని శివారు ప్రాంతాలకు నేటికీ సాగునీరు అందడం లేదు. అంబాజీపేట మండలంలోని పుల్లేటికురు, వ్యాఘ్రేశ్వరం,కె. పెదపూడి, గంగలకుర్రు, గంగలకుర్రుఅగ్రహారం, మాచవరం, ఇసుకపూడి, పసుపల్లి గ్రామాల్లోని శివారు ప్రాంతాలతోపాటు కొన్ని పొలాలకూ ఇదే పరిస్థితి. సాగునీరు పుష్కలంగా వస్తుందని భావించామని.. పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉండడంతో అవస్థలు పడుతున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో ఆయిల్ ఇంజిన్లు, విద్యుత్తు మోటార్లపై ఆధారపడాల్సి వస్తోందని వారంటున్నారు. అయిల్ ఇంజిన్ల ద్వారా సాగునీరు పెట్టుకునేందుకు గంటకు రూ. 100 చొప్పున ఎకరాకు రూ. 2 వేలు వరకు అదనంగా ఖర్చవుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు గతంలో ప్రభుత్వం సాయం అందించేదని, గత ఏడాది ఇలా చేసిన రైతులకు మాత్రం ఇప్పటి వరకు చెల్లింపులు జరపలేదని వారు చెబుతున్నారు.



కె.పెదపూడిలో సాగునీరందక భూములు ఇలా..



వ్యాఘ్రేశ్వరం శివారు గొల్లగుంటలో విద్యుత్తు మోటారు ద్వారా పొలానికి నీరందిస్తున్న చిత్రం

అధ్వానంగా పంట బోదెలు

కె. పెదపూడిలో పంటబోదెలు అధ్వానంగా ఉన్నాయి. తుప్పలు, డొంకలు పెరిగిపోయాయి. ఇప్పటి వరకు వీటిని శుభ్రం చేయలేదు. ఇవన్నీ సాగునీటి సరఫరాకు ఆటంకాలుగా మారతున్నాయి. ఏటా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. కొన్ని ప్రాంతాల్లో పంట బోదెలను రైతులే శుభ్రం చేసుకున్నారు.

– కోన అర్జునరావు, రైతు, కె.పెదపూడి

శివారు భూముల్లో సమస్యలే

శివారు భూముల్లో సాగునీటి సమస్యలు వాస్తవమే. సాగునీటి సంఘాల పరిధిలోని పంట కాలువలు, బోదెల్లో తుప్పలు, డొంకలను తొలగించాం. అయినా కొంతమేర శివారు భూములకు సాగునీరు అందడం లేదు. భూములకు సాగునీరందించేందుకు ఆయిల్ ఇంజిన్లు, విద్యుత్తు మోటార్లు వినియోగిస్తున్న రైతులకు ప్రభుత్వం సాయం అందించాలి.

– గుంటూరి మురళీకృష్ణంరాజు, కె.పెదపూడి నీటిసంఘం అధ్యక్షుడు

ఉన్నతాధికారులకు నివేదించాం

శివారు భూములకు సాగునీరందని విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాం. సమస్య పరిష్కారానికి వంతుల వారి విధానాన్ని అమలు చేస్తున్నాం.

– అప్పలరాజు
ఏఈ, జలవనరులశాఖ

వీరవల్లిపాలెంలో రాస్తారోకో

అయినవిల్లి (అంబాజీపేట), న్యూస్‌టుడే: వీరవల్లిపాలెంలో డిసెంబరు 31న జరిగిన ఒక సంఘటనకు సంబంధించి ఓ సామాజికవర్గానికి చెందిన వారు మంగళవారం రాస్తారోకో చేశారు. రెండు సామాజికవర్గాల యువకుల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి ఒక సామాజికవర్గానికి చెందిన యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘర్షణకు పాల్పడిన యువకులను అరెస్టు చేయాలని ఆందోళన చేశారు. అమలాపురం సీఐ దేవకుమార్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. ఘర్షణకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నామని, అరెస్టు చూపిస్తామని ఆయన హామీ ఇవ్వటంతో ఆందోళనకారులు రాస్తారోకో విరమించారు.

కాలువ గట్టుపై రాకపోకలకు అడ్డంకులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: లూటుకుర్రు పంట కాలువ మొగ నుంచి వాడ్రేవుపల్లి మధ్యతరహా డ్రైన్ వరకు గట్టు వెంబడి సిమెంటు దిమ్మలు, మట్టి గుట్టలు రాకపోకలకు అడ్డంకిగా మారడంతో రైతులు అగచాట్లు పడుతున్నారు. వ్యవసాయ పనులకు ఇవి విఘాతంగా మారాయని వాపోతున్నారు. గత ఏడాది ఇక్కడి తూమును తొలగించినప్పుడు శిథిలాలను గట్టుపైనే వేయడంతో ఈ దుస్థితి నెలకొంది. వీటిని దూరంగా తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిని ఆనుకుని మామిడికుదురు వరకు రక్షణ గోడ నిర్మాణంలో భాగంగా తీసిన మట్టిని గట్టుపైనే గుట్టలుగా పెట్టడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని చోట్ల ఇవి కాలువలోకి జారిపోవడంతో నీటి పారుదలకు అవరోధంగా మారాయి. వీటిని చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లూటుకుర్రు పంట కాలువ తూము నుంచి గన్నేరుపుంత వరకు కాలువ వెంబడి ఇరువైపులా తుప్పలు విపరీతంగా పెరిగిపోవడంతో పారుదలకు ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. వీటిని సమూలంగా తొలగించేందుకు చర్యలు చేపట్టాలని రైతులు విన్నపాలు చేస్తున్నారు. ఈ విషయాల్ని సంబంధిత నీటివినియోగదారుల సంఘం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా అక్కడి సమస్యలను పరిష్కరించేందుకు కార్యాచరణ చేస్తామన్నారు.



మామిడికుదురు కాలువ గట్టు వెంబడి అవరోధంగా ఉన్న సిమెంటు దిమ్మలు



సదస్సులో మాట్లాడుతున్న ఉద్యాన విశ్వవిద్యాలయం డీఆర్ డాక్టరు దిలీప్‌బాబు

కోకో సాగుతో దీర్ఘకాల లాభాలు

అయినవిల్లి(అంబాజీపేట), న్యూస్‌టుడే: కొబ్బరి తోటల్లో అంతర పంటగా కోకో సాగు చేయడం వలన దీర్ఘకాల లాభాలు పొందవచ్చని ఉద్యాన విశ్వవిద్యాలయం రీసెర్చ్ డైరెక్టర్ డాక్టరు దిలీప్‌బాబు అన్నారు. కొబ్బరి రైతులకు ఈ పంట ద్వారా అదనంగా ఆదాయం సమకూరుతుందని, కోకో పంట వల్ల కొబ్బరి తోటలకు పోషకాలు అందుతాయని ఆయన వివరించారు. అయినవిల్లిలంకలోని విళ్ల దొరబాబు వ్యవసాయక్షేత్రంలో మంగళవారం కోకో రైతుల సదస్సు జరిగింది. దీనికి అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టరు జి.రామానందం అధ్యక్షత వహించగా, దిలీప్‌బాబు పాల్గొని మాట్లాడారు. ఉద్యాన విశ్వవిద్యాలయం ఏడీఆర్ మునిరత్నం, ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టరు ఎన్‌బీవీ చలపతిరావు, ఇ. పద్మలు కోకో సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పంటకు వ్యాపించే తెగుళ్లు, పురుగుల గురించి వివరించారు. ఈ సదస్సులో అయినవిల్లి ఉద్యానశాఖాధికారి అమర్‌నాథ్, రైతులు పాల్గొన్నారు.

పిఠాపురం

చలనచిత్రాలు **పిఠాపురం: శ్రీసత్య (ఎ.సి.):** హలో, **శివదుర్గ:** 2కంట్రీస్, **వెంకటేశ్వర:** ఒక్క క్షణం, **అన్నపూర్ణ:** ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి). **కాకినాడ: తిరుమల -** జుమాంజీ, **వీర్‌కమల్-** 2 కంట్రీస్, **ఆనంద్-** 2 కంట్రీస్, **అంజని -** ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్-** ఒక్కక్షణం, **గీత్-** జుమాంజీ(మార్నింగ్ షో, మ్యాట్నీ), టైగర్ జిందాహై(ఫస్ట్ షో, సెకండ్ షో), **దేవీస్క్రీన్ I-** ఎంసీఏ, **దేవీస్క్రీన్ 2-** ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 3-** 2 కంట్రీస్, **శ్రీప్రియ-** ఎంసీఏ, **పద్మప్రియ -** హలో, **సిఅండ్‌సి I-** ఎంసీఏ, **సిఅండ్‌సి 2-** హలో, **లక్ష్మి -** ఒక్కక్షణం, **సత్యగౌరి -** గృహం.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణంలోని పాదగయ కూడలి వద్ద ఓ పాఠశాల బస్సు బైక్‌ను ఢీకొంది. మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో కుమారపురం గ్రామానికి చెందిన రెడ్డి అప్పారావు అనే వ్యక్తిని గాయాలయ్యాయి. ఎఫ్‌కేపాలెం నుంచి పిఠాపురం వస్తున్న ఆదర్శ పాఠశాల బస్సు అప్పారావును ఢీకొన్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

సూరంపేటలో రూ.24 లక్షలతో రోడ్ల నిర్మాణం

గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణ శివారు సూరంపేట ప్రాంతంలో సీసీ రోడ్లు వేస్తున్నట్లు నగర పంచాయతీ ఛైర్మన్ శీరం మాణిక్యం తెలిపారు. సూరంపేటలో రూ. 24 లక్షలతో నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణపనులను మంగళవారం పరిశీలించారు. గొల్లప్రోలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధిపనులు చేస్తున్నామని, త్వరలో టెండర్లు ఖరారుచేసి మరో రూ.5 కోట్లతో అభివృద్ధిపనులు చేపడతామన్నారు. ఆయన వెంట వైస్‌ఛైర్మన్ పడాల రాంబాబు, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ మాదేపల్లి వినీల్‌వర్మ, నీటిసంఘం అధ్యక్షుడు కడారి బాబ్జి, కౌన్సిలర్ తోట వీరరాఘవులు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిలు విడుదల చేయాలి

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొయ్యల రమణ, డేగల సత్తిబాబు డిమాండ్ చేశారు. పిఠాపురం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నాయకుడు మోరుకుర్తి సూరిబాబు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా రావలసిన బకాయిల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోందని, 50ఏళ్లు దాటిన వారికి పింఛన్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కరణం విశ్వనాథం, పప్పుల వీరబాబు, కరణం శ్రీను, సుంకర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులు, ఐఎంఏ సభ్యుల నిరసన

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం కాకినాడలో ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లు వైద్యవిద్యకు, ప్రజారోగ్యానికి నష్టం చేకూర్చేలా ఉందంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన ప్రదర్శన కాకినాడ జీజీహెచ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా జుడాల సంఘ నాయకులు డాక్టర్ వంశీ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సురేష్‌లు మాట్లాడుతూ ఈ కమిషన్‌లో సభ్యులుగా వైద్యవిద్యపై కనీస అవగాహనలేని రాజకీయ నాయకులు, ఇతరేతరులు ఉన్నారన్నారు. వైద్య విద్య సామాన్యులకు ఒక కలగానే మిగిలిపోవడమే కాకుండా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అల్లోపతి వైద్యంపై పూర్తిస్థాయి అవగాహనలేని ఆయుష్ వైద్యులను ఒక సంవత్సర బ్రిడ్జికోర్సు ద్వారా ప్రాక్టీసుకు అనుమతించడం, ఎంబీబీఎస్ వైద్యులకు ఎటువంటి ప్రయోజనం లేని పరీక్షలు పెట్టడం అర్థరహితమన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

నియోజకవర్గ పర్యటనలో ఎమ్మెల్యే వర్మ



పిఠాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: జనం ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభల లక్ష్యమని ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని మూడు మండలాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిఠాపురం పట్టణంలోని 20, 21, 23, 15వ వార్డుల్లో జరిగిన జన్మభూమిసభల్లో ఎమ్మెల్యే వర్మ మాట్లాడారు. ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు ప్రజల వద్దకు వస్తున్నారని, ఇచ్చిన అర్జీకి రసీదు తీసుకోవాలని వార్డుల ప్రజలకు సూచించారు. అధికంగా పింఛన్లు, రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్‌ఛైర్మన్ పిల్లి చిన్న, గుడా డైరెక్టర్ పిల్లి రవి, తెదేపా పట్టణాధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

స్థానికుల ఆగ్రహం

పట్టణంలోని 20వ వార్డులో జరిగిన జన్మభూమి సభలో స్వల్ప వాగ్వాదం జరిగింది. జన్మభూమి కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో స్వల్ప తోపులాట జరిగింది. వెంటనే పోలీసులు సమస్యను చక్కదిద్దారు. అలాగే అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రణాళిక లేకుండా జన్మభూమి నిర్వహిస్తున్నారని, విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించిన మంజూరు పత్రాలు తీసుకురాకుండా వచ్చారని, ఇకపై నిర్లక్షంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు.

గ్రామాల్లో 80 శాతం రహదారులు

దుర్గాడ (గొల్లప్రోలు): నియోజకవర్గంలోని గ్రామాల్లో 80 శాతం రహదారులను సిమెంటురోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని, తాగునీటి ఎద్దడి నెలకొనకుండా, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే వర్మ అన్నారు. దుర్గాడ గ్రామంలో మంగళవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే విద్యార్థులకు చంద్రన్న ఉపకార వేతనాలు, కార్డుదారులకు సంక్రాంతి సరకులు, ఉపాధి కూలీలకు గునపాలు పంపిణీచేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సభలో ఎంపీపీ ట సత్యఅనంతలక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు రాంబాబు, ఎంపీడీవో విజయథామస్, తహసీల్దారు వై.జయ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తపల్లి: గ్రామాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వర్మ అన్నారు. కొత్తపల్లి మండలంలోని రమణక్కపేట, నాగులాపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలలో వర్మ మాట్లాడుతూ..తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.2,500 కోట్ల నిధులు తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు చైతన్యరాజేష్‌కుమార్, ఎంపీపీ పిర్ల సత్యవతి, వైస్ ఎంపీపీ సత్యానందరెడ్డి, మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్, ఎంపీడీవో నారాయణమూర్తి, తహసీల్దార్ రత్నకుమారి, ఆయాశాఖల అధికారులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు పట్టణంలో...

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని 1, 2, 3,4వ వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపకారవేతనాలను నగర పంచాయతీ ఛైర్మన్ మాణిక్యం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈవో కిషోర్, నగర పంచాయతీ వైస్‌ఛైర్మన్ పడాల రాంబాబు, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ వినీల్‌వర్మ, కౌన్సిలర్లు నాగేశ్వరరావు, తోట వీరరాఘవులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

✪ గొల్లప్రోలులోని సురేష్ కల్యాణమండపంలో జరిగిన తెదేపా కార్యకర్తల సమావేశంలో 20 మంది సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే వర్మ సన్మానించారు.

పిఠాపురం మండలంలో సభలు

పిఠాపురం రూరల్: పిఠాపురం మండలంలోని విరవ, భోగాపురం, బి.ప్రత్తిపాడు గ్రామాల్లోను జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ప్రజల నుంచి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలకు సంబంధించి అర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే వర్మ పాల్గొని తనహయాంలో చేసిన అభివృద్ధిని వివరించారు. ఎంపీపీ విజయలత, ఎంపీడీవో సుబ్బారావు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి కార్యక్రమాలు

పిఠాపురం రూరల్: గోకివాడ, బి.కొత్తూరు గ్రామాల్లో బుధవారం ఉదయం, ఎల్.ఎన్.పురం, కోలంక గ్రామాల్లో మధ్యాహ్నం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.



నాగులాపల్లిలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేస్తున్న ఛైర్మన్ మాణిక్యం

స్పందించాలి.. పరిష్కరించాలి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా...తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా...ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా...సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తు ంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

–న్యూస్‌టుడే,గొల్లప్రోలు

వాట్సాప్ నంబరు: 80085 65544



అధికారులూ కాస్త పట్టించుకోండి

సమస్య : గొల్లప్రోలు శెట్టిబలిజపేట రహదారిపై నిత్యం మురుగునీరు నిలిచిపోయి రాకపోకలుసాగించేందుకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. పరిసర ప్రాంతాల ప్రజలు మరిన్ని ఇక్కట్లకు గురవుతున్నారు. దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. **-బి.సూర్యారావు, గొల్లప్రోలు**

సమాధానం : శెట్టిబలిజపేట రహదారిపై మురుగునీరు నిలువకుండా శుభ్రం చేయిస్తా.

- తిరుమల, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్

గొట్టాలకు లీకులు

సమస్య : పిఠాపురం పట్టణంలోని సీతయ్యగారితోట కూరగాయల మార్కెట్‌వెనుక గేటు సమీపంలో పైపులైను లీకేజీతో రక్షితనీరు వృథాగా పోతోంది. పైపులైనుకు లీకు ఏర్పడిన ప్రాంతంలో రోడ్డు ధ్వంసమై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. **- ఎస్.మరిడమ్మ, పిఠాపురం**

సమాధానం: వెంటనే పరిశీలించి గొట్టాలకు మరమ్మతులు నిర్వహిస్తాం. **- ప్రభాకర్, డీఈఈ, పిఠాపురం**





అన్నీ గుంతలే

సమస్య : తాటిపర్తి - చినజగ్గంపేట రోడ్డులో భారీగుంతలు ఏర్పడి రహదారి ప్రమాదకరంగా మారింది. ఈరోడ్డు ఛిద్రం కావడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. పలుసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. **- వి.ఆదినారాయణ, చినజగ్గంపేట**

సమాధానం : రహదారిని పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని జడ్పీ అధికారులకు నివేదిస్తా.

- విజయథామస్, ఎంపీడీవో, గొల్లప్రోలు

రోడ్డుపక్కన చెత్తకుప్పలు

సమస్య : గొల్లప్రోలు రంగప్పచెరువుగట్టుపై చెత్తకుప్పలు పేరుకుపోయి డంపింగ్‌యార్డులామారి పరిసర ప్రాంతాల ప్రజలు, ఆమార్గంలో వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. **-కె.శ్రీనివాసు, గొల్లప్రోలు**



సమాధానం: చెరువుగట్టుపై చెత్తను శుభ్రం చేయించి మళ్లీ వేయకుండా తగిన చర్యలు తీసుకొంటా.

- ఎం.రామ్మోహనరావు, కమిషనర్

పిఠాపురం

పాఠశాల బస్సుల వివరాలు సమర్పించాలి

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుల వివరాలు సమర్పించాలని ఎస్సై కోటేశ్వరరావు సూచించారు. డ్రైవర్ అనుభవం, రవాణాశాఖ ఇచ్చిన ఫిట్‌నెస్, ఇతర పత్రాలను గురువారం ఉదయం 10గంటలకు పిఠాపురం పట్టణ పోలీసుస్టేషన్‌లో అందజేయాలన్నారు.

‘ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి’

పిఠాపురం రూరల్, న్యూస్‌టుడే: అంబేడ్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ సమానంగా పంపిణీ చేయాలని, ఇందుకు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొమ్ము చినబాబు డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పిఠాపురం మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలకు మంగళవారం వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టం చేయాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని, వర్గీకరణకు అండగా నిలిచిన కేంద్రప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే చట్టం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పంట కాలువలు ఇలా... దాళ్వాసాగు ఎలా...?

❑ పూడిక, గుర్రపుడెక్కతో ఏలేరు కాలువల దుస్థితి ❑ పీబీసీలో తగ్గిన ప్రవాహం

దాళ్వా వరినాట్లుకు సన్నద్ధమైన రైతులకు ఆదిలోనే సాగునీటి కొరత ఎదురైంది. నియోజకవర్గంలో 5 వేల ఎకరాల్లో నేరుగా వరి విత్తనాలు చల్లి దాళ్వాసాగు చేపట్టగా, మరో 35 వేల ఎకరాల్లో నాట్లు వేసేందుకు నారుమళ్లు సిద్ధం చేసి నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారు.

న్యూస్‌టుడే, గొల్లప్రోలు

నియోజకవర్గంలోని పిఠాపురం మండలంలో ఏలేరు కాలువలపై ఆధారపడి పంటలు సాగుచేస్తుండగా, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లో అధిక విస్తీర్ణం గోదావరి పిఠాపురం బ్రాంచికెనాల్ (పీబీసీ)పై ఆధారపడి రైతులు పంటలు వేస్తున్నారు. ఈ సంవత్సరం దాళ్వాకు ఏలేరు, పీబీసీ ఆయకట్టు అంతటికీ అనుమతులివ్వడంతో నారుమళ్లు సిద్ధంచేసుకుని నాట్లు ప్రారంభించే సమయానికి నీటి సరఫరా నిలిచిపోయింది. పీబీసీ కాలువ ఎండిపోయింది. పీబీసీ సగం వరకు పూడికతో నిండిపోగా, చేబ్రోలు-మల్లవరం రోడ్డులో పెద్దింటమ్మగుడి సమీపంలో వంతెన వద్ద గుర్రపుడెక్క పెరిగిపోయి దిగువప్రాంతాలకు నీళ్లు పారడం లేదు. ఇక ఏలేరు ప్రధానకాలువలో దీర్ఘకాలంగా గుర్రపుడెక్క, పూడిక తొలగించపోవడంతో శివారు ప్రాంతాల రైతులకు సాగునీరు సక్రమంగా అందడంలేదు. ఆధునికీకరణ పనులు చేస్తామంటూ నాలుగేళ్లుగా చెబుతూనే ఉన్నారు. గొల్లప్రోలు బల్లకట్టు వద్ద ఏలేరు కాలువ పూర్తిగా గుర్రపుడెక్కతో నిండి దిగువ ప్రాంతానికి నీరు వెళ్లడంలేదు. నాట్లు ప్రారంభంలోనే ఇలా ఉంటే పంటకాలంలో పరిస్థితి ఏమిటని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గంలో 10 శాతం నాట్లు పడ్డాయి. బోర్లపై ఆధారపడిన పొలాల్లో 70 శాతం వరినాట్లు పూర్తయ్యాయి. శివారు ప్రాంతాలకు నీరు చేరాలంటే తక్షణం గుర్రపుడెక్క తొలగించాలని రైతులు కోరుతున్నారు.



గొల్లప్రోలులో గుర్రపుడెక్కతో నిండిన ఏలేరు ప్రధాన కాలువ



మల్లవరం సమీపంలో నీటి ప్రవాహంలేని పీబీసీ ప్రధాన కాలువ

కాలువలకు తక్కువగా నీటి విడుదల

గోదావరి నీరు తక్కువగా వస్తుండడంతో పీబీసీ ద్వారా శివారు పొలాలకు అందడం లేదు. 200 క్యూసెక్కులు మాత్రమే విడుదలవుతుండగా మధ్యలో కొందరు నీటిని మళ్లిస్తున్నారు. దీంతో ఇబ్బందులు నెలకొన్నాయి. ఏలేరు నుంచి వంతులవారీ విధానంలో విడుదల కావడం, ఎగువ ప్రాంతాల్లో అడ్డుకట్టల కారణంగా శివార్లకు కొరత ఏర్పడింది. ఈ పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదించాం. ఏలేరు నుంచి నీటిసరఫరా పెంచితే శివారు పొలాలకు ఇబ్బంది ఉండదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సాగునీరు సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు చేపడతాం.

- శేషగిరి, డీఈఈ, ఇరిగేషన్‌శాఖ

833 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు పట్టణంలోని 833 మంది విద్యార్థులకు రూ. 9.96 లక్షలు ఉపకారవేతనాలు మంజూరైనట్లు పట్టణ పేదరిక నిర్మూల సంస్థ (మెప్మా) టీఎంసీ కె.రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. చంద్రన్న బీమా పథకంలో చేరినవారి పిల్లలు 9,10, ఇంటర్మీడియట్, ఐటీఐ చదువుతున్నవారికి ఏడాదికి రూ. 1200 చొప్పున ఉపకారవేతనాలు మంజూరుచేస్తున్నట్లు చెప్పారు. 2015 నుంచి 2016 సంవత్సరం వరకూ బ్యాంకురుణాలు పొందిన 242 మహిళాశక్తి సంఘాల సభ్యులు 2430 మందికి రూ. 43.88 లక్షలు వడ్డీ రాయితీ సొమ్ము మంజూరైనట్లు వివరించారు. చంద్రన్నబీమా పథకం కింద గొల్లప్రోలు పట్టణానికి చెందిన 41 మందికి రూ.33.93 లక్షల పరిహారం ఇచ్చినట్లు, మహిళాశక్తి సంఘాల్లో సభ్యులుగా ఉన్న 1017 మందికి జీవనోపాధి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.



స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు

పాదగయలో ఉత్తర ద్వార దర్శనం

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనానికి మంగళవారం భారీగా భక్తులు వచ్చారు. త్రిశస్ప కోటి పౌర్ణమి రోజున ఏటా పాదగయలో ఉత్తర ద్వారం ద్వారా కుక్కుటేశ్వరస్వామి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. మంగళవారం పల్లకి సేవ, ఉమాకుక్కుటేశ్వరస్వామి సమేత రాజరాజేశ్వరి దేవి శాంతి కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కొండేపూడి ప్రకాష్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గాంధీనగర్: వాసవి వనితా అంతర్జాతీయ మహిళా మండలి నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం మొయిన్ రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో జరిగింది. వాసవి అంతర్జాతీయ ఉపాధ్యక్షురాలు నాళం ఆండాళ్ మాట్లాడుతూ వనితలంతా సమాజ సేవలో ముందుండాలన్నారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంలో మండలి సేవలను కొనియాడారు. వాసవి క్లబ్ గవర్నర్ సవీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షురాలిగా కొత్త అమృతవల్లి, కార్యదర్శిగా వి.సుజాత, కోశాధికారిగా టి.సత్యలక్ష్మిలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు.

విద్యాపరంగా జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘాలు విద్యలో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు సహకరించాలని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప సూచించారు. ఏపీ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం(టీఎన్‌యూఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అచ్చంపేటలోని తన నివాస గృహంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిఫలితంగానే గతేడాది పదో తరగతి పరీక్షలలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అదే స్ఫూర్తితో మిగతా అన్ని విషయాలలోనూ జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్లాలని చినరాజప్ప సూచించారు. కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు కె.జయరాజు, సంఘ జిల్లా నాయకులు ఎన్.కృష్ణమోహన్, కె.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతులతో ఉత్తమ ఫలితాలు

పరీక్షలకు సిద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న కొద్దీ పరుగులెట్టే కన్నా ఇప్పటినుంచే స్పష్టమైన ప్రణాళికలు వేసుకుంటే పదోతరగతి పదిలంగా గట్టెక్కవచ్చు. రోజులు, గంటలు క్షణాల్లో పరుగులు పెడతాయి. వీటిని సద్వినియోగం చేసుకోవడం ఎంతో ముఖ్యం. సాధనలో కీలకాంశాలు వెలుగుచూస్తాయి. అనుమానాలు నివృత్తి చేసుకోవడంతోపాటు, సందేహాలపై సలహాలను పొందడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. విద్యార్థి దశలో పదోతరగతి విజయాల పరంపరకు తొలిమెట్టు. విద్యార్థికి కూడా ఇక్కడ వచ్చే పాయింట్ల ఆధారంగానే భవిష్యత్తుపై ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో పదోతరగతి గట్టెక్కాలంటే పాఠ్యంశాలపై అవగాహన పెంచుకోవడమే మార్గమని విద్యారంగం నిపుణులు సూచిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే తపనతో ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రమిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరంలో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేకదృష్టి సారిస్తున్నారు. రోజువారీ పరీక్షలు, సూచనలతో మెరుగైన ఫలితాలు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లాస్థాయి అధికారులు ఆదేశాలిచ్చారు. ఇందుకు తగ్గట్టుగా పిఠాపురం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేశారు. కొత్తపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు మండలాల పరిధిలో మొత్తం 49 ప్రభుత్వ పాఠశాలల్లో 4,094 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. గతేడాది నిర్వహించిన ప్రత్యేక తరగతుల ద్వారా మంచి ఫలితాలు సాధించడంతో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు జులై నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహించడం మొదలుపెట్టారు. చేతిరాత, విద్యాభ్యాసం, ప్రత్యేక తరగతులు, వ్యాకరణ, గణితంలో సాధన, ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాసేలా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.



యండపల్లి జడ్పీపాఠశాలలో ప్రత్యేక తరగతులు

ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాం..



పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే ఉపాధ్యాయుల సహకారంతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. గతేడాది మా పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు పది గ్రేడ్లు, 12 మంది ట్రిపుల్ ఐటీకి ఎంపికై కాకినాడ డివిజన్‌లో ప్రథమస్థానంలో నిలిచాం. అదేవిధంగా రెండు సంవత్సరాల నుంచి వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాం. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నాం. ప్రధాన అంశాలపై విద్యార్థులకు ప్రాజెక్టు వర్కులు ఇస్తూ వారిని అన్నివిధాలా సిద్ధం చేస్తున్నాం.

-కె.వెంకటరామాచార్యులు, ప్రధానోపాధ్యాయుడు, యండపల్లి

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి



గత అయిదేళ్లుగా పదోతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి నూరుశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాం. మా పాఠశాల నుంచి విద్యార్థులు పది గ్రేడ్లు, ట్రిపుల్‌ఐటీలు సాధిస్తున్నారు. ఈ ఉత్సాహంతోనే విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపి విద్యపట్ల అవగాహన కల్పిస్తున్నాం. పాఠశాల ప్రారంభం నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన వారిని గుర్తించి వారికోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నాం.

-అరుణకుమారి, ప్రధానోపాధ్యాయరాలు, వాకతిప్ప

బహిరంగ ప్రకటన

మా క్లయింటు తూ॥గో॥జిల్లా, పెద్దాపురం మండలం, ఆర్.బి.పట్నం గ్రామ కాపురస్తులు **శ్రీమతి నల్లల కుమారి**, వయస్సు 42 సం॥లు, భర్త: ఎన్.వి.వి.సత్యనారాయణ గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది. ఏమనగా,

మా క్లయింటు శ్రీమతి నల్లల కుమారి గారు తూ॥గో॥ జిలల్లా పిఠాపురం పట్టణ కాపురస్తులు **శ్రీమతి యాళ్ళ రాజేశ్వరి**, భర్త: యాళ్ళ శ్రీనివాస్ గారి వద్ద నుండి క్రయం పొందుటకు తూ॥గో॥ జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం సబ్ రిజిస్ట్రారులో చేరిన పి.రాయవరం పంచాయితీకి చెందిన పాత పట్టా నెం.318, ఖాతా నెం.544, సర్వే నెం.239/1, కొత్త సర్వే నెం.239/1డిలోని య.0.92 సెంట్లు భూమిలోని 50 సెంట్లు భూమికి క్రియ ఒప్పందం కుదుర్చుకున్నారు. శ్రీమతి యాళ్ళ రాజేశ్వరిగారు సదరు పైన తెలిపిన ఆస్థిపై ఏ విధమైన క్రియములు గాని, తనఖాలుగాని, కోర్టు జప్తులు గాని, రెవెన్యూ వారికి గాని, తనఖాలు, హామీలు, చార్జీలు కాని లేవని మా క్లయింటుకు నమ్మకం కలిగించి క్రియ ఒప్పందం చేసియున్నారు. కావున సదరు ఆస్థిపై ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు కాని అభ్యంతరములు కాని ఉన్నఎడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 7 రోజులలోపు క్రింది తెలిపిన చిరునామాకు లిఖిత పూర్వకముగా తగిన ఆధారములతో తెలియ చేయగలరు. తదుపరి వచ్చు ఆక్షేపణలు మా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, దస్తావేజు నెం.655/2013, పాత సర్వే నెం.239/1, కొత్త సర్వే నెం.239/1డిలో జిరాయితీ పల్లం భూమి య.0.92 సెంట్లు భూమిలో 0.50 సెంట్లు భూమికి హద్దుల వివరం. **తూర్పు:** రోడ్డు. **పడమర:** మానేపల్లి గణేశ్వరరావు గారి జిరాయితీ భూమి. **ఉత్తరం:** కర్నీడి చంద్రరావు గారి జిరాయితీ భూమి. **దక్షిణం:** కర్నీడి ధర్మరాజు గారి జిరాయితీ భూమి.

02-01-2018
కాకినాడ

కోలా శ్రీహరి రావు,
జి.గంగాధరరావు, అడ్వకేట్లు
డో.నెం.10-5-54, నాగేశ్వరరావు వీధి, రామారావుపేట, కాకినాడ, సెల్ : 98484 27150
Email: advocatesrihari@gmail.com

చలనచిత్రాలు **ఏలేశ్వరం: వెంకటసూర్య** - ఎం.సి.ఎ., **జయశ్రీ** - 2 కంట్రీస్, **రౌతులపూడి** - **మహాలక్ష్మి** - ఎం.సి.ఎ., **కత్తిపూడి** - **శ్రీసత్యనారాయణ** - హలో, తుని: **వీర్రాజు** - 2 కంట్రీస్, **శ్రీనివాసా** - ఎం.సి.ఎ., పాయకరావు పేట: **గౌతమ్** - 2 కంట్రీస్, **సాయిమహల్** - హలో, **సూర్యమహల్** - ఒక్క క్షణం, **ఎస్వీసీ శ్రీలక్ష్మి** - ఎంసీఏ, కాకరాపల్లి: **శ్రీలక్ష్మి** - ఎం.సి.ఎ.

ప్రత్తిపాడు

ఆటల్లో రాణించి మంచిపేరు తేవాలి

రౌతులపూడి, న్యూస్‌టుడే : శంఖవరంలో యువతకు పర్వత చిట్టిబాబు స్మారక ట్రస్టు ద్వారా ఆట దుస్తులను అందించారు. చిట్టిబాబు సోదరుడు కుమారుడు పర్వత వివేక్ కబడ్డీ ఆడే యువకులకు దుస్తులు అందించారు. ఆటల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ఏలేశ్వరం నవజ్యోతి కాన్వెంట్ సమీప వీధిలో వెలుగుతున్న ఎల్ఈడీ దీపం

పగటి పూట వెలుగులేల..?

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : విద్యుత్తు పొదుపే లక్ష్యంగా ప్రభుత్వం నాడు సీఎఫ్ఎల్, నేడు ఎల్ఈడీ దీపాలను అమర్చే కార్యక్రమాన్ని చేపట్టింది. లక్ష్యం మాత్రం పొదుపే. పర్యవేక్షణ, సమన్వయలోపంతో పూర్తి ఫలితం మాత్రం రావడంలేదు. ఏలేశ్వరంలో ప్రస్తుతం అన్ని వీధుల్లోనూ ఎల్ఈడీ దీపాలను అమర్చారు. కొన్ని ప్రాంతాల్లో పగటిపూట దీపాలు వెలుగుతూనే ఉంటున్నాయి. ఏలేశ్వరంలోని నవజ్యోతి కాన్వెంట్ సమీపాన ఉన్న వీధిలో మంగళవారం ఇలా పలు దీపాలు వెలిగే ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు వృథాను నివారించాలి

జాతీయస్థాయి చదరంగం పోటీలకు ఎంపిక



కె.వి.ద్రాక్షణ్య

రౌతులపూడి, న్యూస్‌టుడే : శంఖవరం ఏపీ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఏడో తరగతి చదువుతున్న కె.వి.ద్రాక్షణ్య జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. అండర్-14 విభాగంలో గత నెల 29, 30 తేదీల్లో కాకినాడలో జరిగిన పోటీల్లో ప్రథమ స్థానం సాధించి ఈ అవకాశం దక్కించుకుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ద్రాక్షణ్యకు అభినందనలు తెలిపారు.

సమస్యలపై స్పందించాలి



ప్రమాదకరంగా..

సమస్య : ఏలేశ్వరం గొల్లలమెట్టలో అంతర్గత రహదారిపై బండరాళ్లున్నాయి. ఇల్లు నిర్మించుకుంటున్న స్థానికుడు ఈ రాళ్లను రహదారిపై వేయడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. రాళ్లను వెంటనే రహదారి నుంచి తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– రాకేష్, ఏలేశ్వరం

సమాధానం : ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలిస్తాం. రహదారిపై ఉన్న రాళ్లను తొలగించేందుకు ఆదేశాలిస్తాం. యజమాని స్పందించకపోతే నగర పంచాయతీయే చర్యలు తీసుకుంటుంది.

– ఎం.ఏసుబాబు, కమిషనర్,
నగర నగర పంచాయతీ, ఏలేశ్వరం

చప్టా నిర్మించాలి

సమస్య : ఏలేశ్వరం 20వ వార్డులో చేతిపంపు చుట్టూ చప్టా లేదు. వాడకం నీరు నిలిచిపోతోంది. మురుగు నీరు అక్కడే ఇంకిపోయే ప్రమాదం ఉంది. చప్టా నిర్మించి, కాలువకు అనుసంధానిస్తే ఈ సమస్య ఉండదు. సొమ్ము కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలి.

– సత్తిబాబు, ఏలేశ్వరం

సమాధానం : తాగునీటి వనరుల వద్ద పరిశుభ్ర వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. వార్డులో చేతి పంపు చుట్టూ చప్టా నిర్మించేందుకు కృషి చేస్తాం.

– కొప్పాడ పార్వతి, ఛైర్‌పర్సన్, ఏలేశ్వరం



– న్యూస్‌టుడే, ఏలేశ్వరం



శుభ్రపడిన రహదారి అంచు



ఏలేశ్వరం మండలంలోని కొత్త యర్రవరంలో ర.భ.శాఖ రహదారి చెత్తకు నిలయంగా మారింది. రహదారి అంచు చెత్తతో నిండిపోయింది. కొందరు చెత్తకు నిప్పు పెట్టడంతో పొగ వ్యాపిస్తోంది. సమీపానే ఉన్న పలు ఆలయాలకు వచ్చే భక్తులు ఇబ్బందిపడుతున్నారని, ఇబ్బందిని సూచిస్తూ గ్రామానికి చెందిన రాజు అనే యువకుడు వాట్సాప్ ద్వారా చిత్రాన్ని పంపారు. డిసెంబరు 13న చెత్తతో చింత.. శీర్షికన 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. సర్పంచి బి.బేబీకుమారి, వార్డు సభ్యుడు బసాప్రసాద్ స్పందించి చెత్తను రహదారికి దూరంగా తరలించి సమస్యను పరిష్కరించారు. ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తు ంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు
80085 65588

ప్రజల వద్దకే పాలన.. తెదేపా ఘనత : ఎమ్మెల్యే

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని తెదేపా ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. ఏలేశ్వరం క్వారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద మంగళవారం 1, 20 వార్డులకు సంబంధించి జన్మభూమి సభ ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి అధ్యక్షతన జరిగింది. పింఛన్లు మంజూరు చేయాలని పలువురు కోరారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు వర్తింపజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సీడీపీవో జ్యోతి, వైస్ ఛైర్మన్ పైల సత్యనారాయణ, కౌన్సిలర్లు ముత్యాల నారాయణ, సుంకర రాంబాబు, మణి, తెదేపా నాయకులు బూర్లె సత్తిబాబు, సతివాడ రాజు, ముచ్చు అప్పలరాజు, రాయుడు చిన్న, కొప్పాడ రమేష్ పాల్గొన్నారు. పలువురుకి రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలను అందజేశారు.

గ్రామీణంలో..: మండలంలోని మర్రివీడు, జె.అన్నవరం గ్రామాల్లో సర్పంచులు సుజాత, శారద అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, ఎంపీడీవో రత్నకుమారి, తహసీల్దారు లక్ష్మీకల్యాణి, ఈవోపీఆర్డీ డి.శ్రీనివాసరావు, మండల తెదేపా కన్వీనర్ గొల్లపల్లి బుజ్జి, పార్టీ నాయకులు కాకరపల్లి అర్జునరావు, ఎం.అలార్కరాజు, అధికారులు పాల్గొన్నారు. తమ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి కార్యకర్త లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, పోస్టు భర్తీకి చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచి బొరుసు శ్రీనివాస చక్రవర్తి కోరారు. రెండు గ్రామాల్లో 22 మందికి రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు

అన్నవరం: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తుందనిశాసనసభ్యుడు వరుపుల సుబ్బారావు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అన్నవరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుమారు 334 మందికి చంద్రన్నబీమా ఉపకార వేతనాలు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, లబ్ధిదారులకు రేషన్‌కార్డులు ఎన్టీఆర్ వైద్య కిట్లు అందించి పలువురికి సామూహిక సీమంతాలు చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ అన్ని పథకాల లబ్ధి చేకూరుతుందన్నారు. ఆ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పథకాల లబ్ధి అందిస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పర్వత రాజబాబు, సర్పంచి రాజాల గంగాభవానీ, జడ్పీటీసీ బి.గంగ, ఎంపీపీ బద్ది మణి, ఎంపీడీవో శ్రీను, తహసీల్దారు సుజాత, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జ్యోతి, జన్మభూమి కార్యక్రమ నోడల్ అధికారి గోపీకుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మండలంలోని మండపంలో కూడా నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికే ..

రౌతులపూడి: మండలంలోని దిగువ శివాడ, గంగవరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పంచాయతీ విస్తరణాధికారి కిశోర్, తహసీల్దారు సావిత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ భాస్కరబాబు, జడ్పీటీసీ సభ్యుడు సత్తిబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బి.రాజుబాబు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి ప్రతిజ్ఞ చేసి సందేశాన్ని తెలియజేశారు. ఆయా శాఖల ద్వారా అందుతున్న పథకాల వివరాలను అధికారులు సభలో వివరించారు. కార్యక్రమాన్ని జన్మభూమి ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పర్యవేక్షించారు.

రేషనుకార్డులు, సంక్రాంతి కానుకల పంపిణీ : కార్యక్రమంలో నూతనంగా మంజూరైన రేషనుకార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లను స్థానిక నేతల ఆధ్వర్యంలో ముఖ్యఅతిథులు పంపిణీ చేశారు. వైద్య, పశువైద్య సిబ్బంది ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు.

ప్రతి పల్లెలోనూ ప్రగతి..

ప్రత్తిపాడు: పేదరికాన్ని రూపుమాపి ప్రతి పల్లెనూ ప్రగతి బాటలో నిలిపేలా ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీశివకుమారి కోరారు. మండలంలోని వాకపల్లిలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సర్పంచి రొంగల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు పంచాది వీరబాబు, ఎంపీపీ బత్తుల లోవకుమారి, ఏఎంసీ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, సీడీవో జ్యోతి అధికారులతో కలిసి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎంపీడీవో వెంకటాచలం, తహసీల్దారు నాగమల్లేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షుడు గొంతిన సురేష్, స్థానిక నాయకులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. పోతులూరులో జరిగిన గ్రామసభకు సర్పంచి పంచాది సూర్యకాంతం అధ్యక్షత వహించారు. ఇక్కడి ప్రజలు తమ గ్రామానికి రోడ్డు అభివృద్ధి చేయాలని డిమాండు చేశారు. టెండరు ఖరారైందని ప్రత్యేక అధికారి, డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ వర్గాలు పట్టాలకోసం గ్రామసభలో డిమాండు చేశారు. ఉపసర్పంచి కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యుడు వీరబాబు, గ్రామనాయకులు మాది శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఉద్దండ జగన్నాథపురంలో సర్పంచి కృష్ణవేణి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఎంపీటీసీ సభ్యుడు కృష్ణసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వాకపల్లిలో రహదారి ప్రారంభిస్తు న్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నేడు సభలు..

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : పట్టణంలో 2, 10, 12 వార్డులకు సంబంధించి సభలు జరుగుతాయని కమిషనర్ ఎం.ఏసుబాబు, తూర్పులక్ష్మీపురంలో సభ జరుగుతుందని ఈవోపీఆర్డీ డి.శ్రీనివాసరావు చెప్పారు.

రౌతులపూడి: కత్తిపూడి, వజ్రకూటం, రౌతులపూడి మండలం రాజవరం, ఎం.కొత్తూరు గ్రామాల్లో నేడు జన్మభూమి నిర్వహిస్తామని ఎంపీడీవో ఎం.శ్రీను తెలిపారు.

ప్రత్తిపాడు

ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: అబ్కారీ అధికారులు కిర్లంపూడి మండలం కృష్ణవరంలో మంగళవారం దాడులు చేశారు. సీఐ అరుణకుమారి నేతృత్వంలో ప్రత్తిపాడు స్టేషను సిబ్బంది 1650 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశామని, ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అబ్కారీ ఎస్సై నయీముద్దీన్ తెలిపారు.

శంఖవరంలో ఏకరూప దుస్తుల పంపిణీ

రౌతులపూడి: శంఖవరంలో ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంటియ్య, నూకరాజు, పార్థసారధి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సర్పంచి నక్కా అశ్వని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించి ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.

వినియోగదారులకు ఊరట!

- డెబిట్ కార్డు లావాదేవీలు ఇక సులువు
- రూ. 2 వేల వరకు మినహాయింపుతో సంతోషం

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

డిజిటల్ లావాదేవీల్లో కొనుగోలుదారులు ఆరితేరినా వ్యాపారులు సహకరించని తీరు ఉండేది. కొనుగోళ్లపై ఛార్జీల మోత ఉండడమే అందుకు కారణం.. డెబిట్ కార్డులపై కొనుగోలు చేసినపుడు అదనంగా ఛార్జీలు చెల్లించాల్సిరావడమే. నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఉన్నా చెల్లింపులకే ప్రాధాన్యమిస్తున్నారు. ఈ-పోస్ యంత్రాలను సమకూర్చు కొన్న వ్యాపారులు వాటిని వినియోగించేందుకు తటపటాయించేవారు. డెబిట్ కార్డు, భీమ్ యాప్ ద్వారా జరిగే లావాదేవీల్లో మర్చంట్ డిస్కౌంటు రిబేటు(ఎండీఆర్)ను భరించాల్సివచ్చేంది..రూ. 2వేల వరకూ జరిగే కొనుగోళ్లకు ఈ ఛార్జీలు ఇక చెల్లించనవసరం లేదు. జనవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఎండీఆర్‌ను ప్రభుత్వమే భరిస్తుంది. నోట్ల రద్దు తర్వాత డిజిటల్ లావాదేవీలపై యంత్రాంగం అవగాహన కల్పించింది. నియోజకవర్గంలో చిన్నవ్యాపారులుసైతం కార్డు గీసి చెల్లించడాన్ని సౌకర్యంగా భావించారు.



కత్తిపూడిలోని ఓ దుకాణంలో కార్డు ద్వారా చెల్లింపులు

చౌకదుకాణాలు ఇదే బాటపట్టాయి. 12కిపైగా ఉన్న పెట్రోలు బంకులు వీటి వినియోగాన్ని కొనసాగిస్తున్నారు. ఏలేశ్వరం, ప్రత్తిపాడు, అన్నవరం, కత్తిపూడి తదితర ప్రధాన వ్యాపార కూడళ్లతోసహా పలు గ్రామాల్లో 400కిపైగా ఈ-పోస్ యంత్రాలు వినియోగంలో ఉన్నాయి.



నగదు కోసం బ్యాంకుల వద్ద ఇలా రద్దీ ఉండదిక..

నగదు ఇక్కట్లు ఉండవు..

నగదు సర్దుబాట్లు ఇప్పటికీ పల్లెల్లో ఇబ్బంది అవుతున్నాయి. నియోజకవర్గంలోని 19 బ్యాంకులు.. 12 ఏటీఎంలు ఉన్నా. సామాన్యుడు రూ.500 తీసుకోవడానికి తంటా పడాల్సివస్తోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు బ్యాంకులు చేస్తున్నా అవసరానికి సొమ్ము పొందలేకపోతున్న తీరు ఉంది. మరోపక్క కార్డు ద్వారా కొనుగోళ్లు తెలిసినా వ్యాపారుల సాకారం ఉండేది కాదు. రూ. 2వేల వరకూ ఛార్జీలు కట్టనక్కర్లేని వెసులుబాటు వల్ల వ్యాపారులు, వినియోగదారులకు ఆమోదయోగ్యం అవుతోంది. ఇలా గీసి అలా చెల్లించే జోరు పెరుగుతుందని సర్వత్రా భావిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 65వేలకుపైగా డెబిట్‌కార్డులు వినియోగంలో ఉన్నాయని బ్యాంకు వర్గాలు చెబుతున్నాయి.

సులువు.. సులభం



డెబిట్‌కార్డులు వినియోగించడమే వినియోగదారుడికి సౌకర్యం. చిల్లర సమస్య ఉండదు. ఛార్జీలు లేనందున వ్యాపారులు పూర్తి సుముఖంగా ఉంటారు. సగటు జీవి కొనుగోళ్ల పరిమితికి అనుగుణంగానే ఎండీఆర్ రాయితీ ఉంది. ఆన్‌లైన్ లావాదేవీలు, నగదు రహిత కొనుగోళ్లపై అవగాహన పెరిగింది. కార్డు ద్వారా చెల్లింపులు చదువుతో నిమిత్తం లేదు. అందరూ అనుసరించాల్సిందే.

– కె.సత్యానందం, మేనేజర్, ఎస్‌బీఐ, ప్రత్తిపాడు

కార్డు చెల్లింపులనే ప్రోత్సహిస్తున్నాం..



మా దుకాణానికి వచ్చే వినియోగదారుడిని మొదటగా కార్డు ఉంటే వాడండనే చెబుతాం. కేవలం 10 శాతం మంది మాత్రమే దీనిని వినియోగిస్తున్నారు. కార్డు వినియోగంపై ఇంకా అనేక మందిలో అపోహలున్నాయి. వీటిని యంత్రాంగం పోగొట్టాలి.

– శేరు వీరబాబు, వ్యాపారి

ఆ కార్డుల ద్వారానే కొంటున్నాం..



డెబిట్ కార్డు, యాప్‌ల ద్వారానే కొనుగోళ్లు చేస్తున్నాను. ఏనాడూ అసౌకర్యానికి గురవ్వలేదు. పూర్తి భద్రతతో షాపింగ్‌కు వెళ్లవస్తున్నాం. ఇప్పటికే వివిధ పన్నులు చెల్లిస్తున్నందున రూ. 15,000వేల వరకూ డిజిటల్ లావాదేవీలు జరిపినా ఛార్జీల మోత లేకుండా ఉంటే ఎక్కువ వర్గాలకు ఊరట అవుతుంది.

– ఆకొండి సౌమ్య, గృహిణి



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యానందగిరి స్వామి

అహంకారమే మానవ ప్రగతికి అవరోధం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : అహం పెరిగితే మానవ ప్రగతి ఆమడ దూరం పోతుందని లక్ష్మీనర్సాపురం ఆశ్రమ పీఠాధిపతి శ్రీసూర్యానందగిరిస్వామి అన్నారు. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆశ్రమంలో ఆధ్యాత్మిక సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేవుడ్ని ధ్యానించేందుకు నిత్యం సమయం కేటాయించాలని, అజ్ఞానాన్ని విడనాడితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్థానిక ఆశ్రమ పీఠాధిపతి శ్రీపరబ్రహ్మానంద భారతీస్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక తత్వం ప్రాముఖ్యతను వివరించారు. ఆశ్రమ స్వామీజీ దయానంద భారతీస్వామి, కార్యదర్శి నడిశెట్టి తిరుపతిరావు, కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్లపు సూర్యానారాయణ, సభ్యులు బర్రే కోటేశ్వరరావు, పెట్రుం శివ, పోలమూరి పెదకాపు, రాసంశెట్టి రాజా, మజ్జూరి వెంకటలక్ష్మి, ధర్మరాజు పాల్గొన్నారు. గీతా పారాయణం చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు. ప్రసాద వితరణ జరిగింది.



బలరాంపురం ఉన్నత పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న బాలికలు

విద్యార్థులకు పోటీలు

రౌతులపూడి, న్యూస్‌టుడే : మండలవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులకు అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని పలు పోటీలను నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల జన్మభూమి ప్రత్యేకాధికారుల సమక్షంలో ఈ పోటీలు జరిగాయి. విద్యార్థులతో అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. సంక్షేమం-సంతోషం-సంతృప్తి అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఉన్నత పాఠశాలల్లో బాలబాలికలకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ఆంధ్రాబ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(ఏబీఆర్‌ఎస్‌టీ) ఆధ్వర్యంలో మండలంలోని ధర్మవరంలోని డ్వాక్రా మహిళలకు 'వ్యవస్థాపక అభివృద్ధిలో ఉచిత శిక్షణ' ఇచ్చారు. శిక్షణ ముగింపు అనంతరం మంగళవారం జరిగిన సభలో వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఆంధ్రబ్యాంకు సీనియర్ బ్రాంచి మేనేజరు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభకు సర్పంచి మచ్చెర్ల నాగలక్ష్మి హాజరయ్యారు. మార్కెట్లో వస్తున్న మార్పులకు అనుగుణంగానే వ్యాపారాలు ఎంపిక చేసుకొని నిర్వహించేలా శిక్షణ నిచ్చామని ఏబీఆర్‌ఎస్‌టీ సంచాలకులు సుబ్బరాజు తెలిపారు. ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగాలని, అందుకు అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి కోరారు. బ్రాంచి మేనేజరు మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలకు రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. 42 మందికి శిక్షణ ఇచ్చామని చెప్పారు.



ధ్రువపత్రాలు అందజేస్తున్న సర్పంచి నాగలక్ష్మి, ఆంధ్రాబ్యాంకు మేనేజరు ప్రసాద్

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

రౌతులపూడి, న్యూస్‌టుడే : రౌతులపూడిలో మంగళవారం రాత్రి పద్మావతి కోలాట బృందం చేసిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కోలాట బృందం ప్రారంభమై సంవత్సరం గడిచిన సందర్భంగా స్థానిక దుర్గమ్మ ఆలయం వద్ద ప్రదర్శనను నిర్వహించారు. ఇప్పటికే పలు ఆలయాల్లో ప్రదర్శనలు చేసి మన్ననలు పొందారు. ఈనెల 16, 17 తేదీల్లో తిరుమల వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ప్రదర్శనకు వెళ్లనున్నారు. సర్పంచి సాంబశివరావు, ఎంపీపీ భాస్కరబాబు, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, పెద్దసంఖ్యలో ప్రజలు ప్రదర్శనను తిలకించి అభినందనలు తెలిపారు.

ఏలేశ్వరంలో వైకాపా నాయకుల సమావేశం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : వైకాపా అధినేత జగన్ ఇస్తున్న హామీలను తప్పక అమలుచేస్తారని ఆ పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అలమండ చలమయ్య అన్నారు. జగన్ పాదయాత్ర ప్రారంభించి 50 రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం పార్టీ నాయకులు సమావేశమయ్యారు. తొలుత వైఎస్ విగ్రహానికి నివాళి అర్పించారు. పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేద్దామని ఆయన సూచించారు. కౌన్సిలర్ సామంతుల సూర్యకుమార్, నాయకులు పాండ్రింకి అప్పారావు, సఖిరెడ్డి బుజ్జి, పేకల జాన్, వసంత యోహాన్, వాగు బలరామ్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో వైఎస్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న చలమయ్య

రాజమహేంద్రవరం గ్రామీణం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సిని మాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజీ, **రాజా:** ఎంసీఏ, **వీఎస్‌మహల్:** ఎంసీఏ. కడియం: **విజయ:** ఒక్కక్షణం, **వెంకట సూర్య:** ఎంసీఏ, ధవళేశ్వరం: **మురళీకృష్ణ:** 2కంట్రీస్,

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టికెట్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	3వ తేదీ	4వ తేదీ	5వ తేదీ	6వ తేదీ
బెంగళూరు ఏసీ	70	64	85	89
హైదరాబాద్ ఏసీ	162	227	263	267
హైదరాబాద్‌నాన్‌ఏసీ	896	910	957	973

జూదరుల అరెస్టు.. నగదు స్వాధీనం

కడియం, న్యూస్‌టుడే: పేకాట ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఎల్.గౌరినాయుడు మంగళవారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. వేమగిరి శివారులో కొందరు పేకాట ఆడుతున్నారంటూ అర్బన్ ఎస్పీ రాజకుమారికి సమాచారం అందింది. ఆమె ఆదేశాల మేరకు ఏజీఎస్ ఎస్సై శివాజీ, కడియం పోలీసులతో కలిసి వేమగిరి జీఎమ్మార్ వెనుక పల్లె చెరువులో దాడులు చేపట్టాం. అక్కడ పేకాట ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకున్నాం. వారి నుంచి రూ.53,200 నగదు, 13 ద్విచక్ర వాహనాలు, 13 చరవాణిలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితుల్ని బుధవారం న్యాయస్థానంలో హాజరు పర్చనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎమ్మార్పీఎస్ నేతల రిలే దీక్ష

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రానున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ నేతలు ఉప పాలనాధికారి కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని నినదించారు. ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షుడు వైరాల అప్పారావు, నేతలు తోలేటి రాంప్రసాద్, ఉప్పాడ అప్పారావు, గాంధీ, రత్నకుమార్, జొన్నాడ విల్సన్ తదితరులు ఉన్నారు.



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థినులు

విద్యార్థులకు క్రీడాపోటీలు

మోరంపూడి, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తెలిపారు. స్థానిక హుకుంపేట జడ్పీ పాఠశాల విద్యార్థులకు మంగళవారం వివిధ క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ.. బాలబాలికలకు కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించామని, విజేతలకు జన్మభూమి- మాఊరు గ్రామసభలో బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు. పోటీల్లో సరస్వతీ విద్యాలయం, కేశవరెడ్డి, కె.కె.ఆర్.గౌతమ్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.

నిన్నటి రైతుబజారు ధరలు

దానవాయిపేట: టమాట: 10, తెల్లవంకాయలు: 24, నల్లవంకాయలు: 22, గులాబీవంకాయలు: 22, దొమ్మేరు వంకాయలు: 28, బెండకాయలు: 26, పచ్చిమిర్చి: 24, కాకరకాయలు 24, బీరకాయలు: 20, క్యాబేజి 18, క్యారెట్: 40, దొండకాయలు: 22, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 30 నుండి 37, గోరుచిక్కుళ్లు 26, చిక్కుళ్లు: 26, బీట్‌రూట్ 24 నుండి 32, అల్లం: 36.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రారంభమైన జన్మభూమి సభలు

కడియం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి- మాఊరు లక్ష్యమని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని దుళ్ల గ్రామంలో మంగళవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి గుత్రపు సత్యనారాయణ మాట్లాడుతూ.. అధికారులే ప్రజల్లోకి వచ్చి వారి సమస్యలు తీర్చాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం విడతలవారీగా జన్మభూమి కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. తద్వారా అధికారులలో జవాబుదారీ పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. పేదలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ పింఛన్లు, పేదలకు ఇళ్లు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం కొత్తగా పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరైన లబ్ధిదారుల వివరాల జాబితాను చదివి వినిపించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును తెదేపా మండలాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ వివరించారు. డీఆర్‌డీఏ ఏపీఎం సూరమ్మ చంద్రన్న బీమాపై అవగాహన కల్పించారు. అంతకుముందు ప్రత్యేకాధికారి జి.కాశీవిశ్వనాథ్‌చౌదరి నాలుగు విడతల్లో పరిష్కారమైన అర్జీల వివరాలు వెల్లడించారు. స్వచ్ఛభారత్‌పై చిన్నారులు ప్రదర్శించిన నాటిక ఆకట్టుకున్నాయి. రాజమహేంద్రవరం ఉప పాలనాధికారి సాయికాంత్ వర్మ, జన్మభూమి ప్రత్యేక అధికారి అనంత శేఖర్ గ్రామసభను సందర్శించారు. ఉద్యాన, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జన్మభూమిలో ప్రజలిచ్చిన అర్జీలన్నింటినీ పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఎంపీపీ మార్గాని లక్ష్మి, జడ్పీటీసీ పాలపర్తిరోజా, వైస్ ఎంపీపీ నాని, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కె.రత్నకుమారి, ఎంఈవో వి.లజపతిరాయ్, మండల వ్యవసాయశాఖ అధికారి కల్యాణ్, చిటూరి అమ్మిరాజు, గుత్తుల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



దుళ్ల జన్మభూమి సభలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు

తొర్రేడు(క్వారీసెంటర్): రాజమహేంద్రవరం గ్రామీణ మండలం తొర్రేడులో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సమస్యలను విన్నవించుకోవడానికి ఇదే సరైన వేదికన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందించే సేవల గురించి వివరించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లను అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. అధికారులు సరిగా లేకపోవడంతో గ్రామంలో సమస్యలు ఎక్కువయ్యాయని, జన్మభూమి కార్యక్రమం ఉన్నట్లు గ్రామాధికారులు కనీసం తెలియజేయలేదని తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకవల్లి వెంకటరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. జలవనరుల శాఖ అధికారి జగదీష్ మాట్లాడుతూ పంట కాలువ టెండరు పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. దీనిపై జన్మభూమి కమిటీ సభ్యుడు కిషోర్ మాట్లాడుతూ సంవత్సర కాలం నుంచి టెండరు ప్రక్రియ జరుగుతుందనే చెబుతున్నారని, పంటకాలువ అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరైనా పనులు మాత్రం పూర్తికాలేదని సబ్ కలెక్టర్‌కు విన్నవించారు. ఏదైనా సమస్య వస్తే రైతులే సొమ్మును పోగుచేసుకుని పనులు చేసుకుంటున్నామన్నారు. పక్కనే గోదావరి ఉండి పంటకు నీరు లేకపోవడం దారుణమని వాపోయారు. దీంతో వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎ.రామ్‌సాయి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సుబ్బారావు, తహసీల్దారు కె.పోసియ్య, మండల విద్యాశాఖ అధికారి నరసింహారెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, జన్మభూమి కమిటీ సభ్యులు మన్యం నరేంద్రనాగ్, వెంకటరత్నం, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



తొర్రేడులో విద్యార్థినులకు ఉపకార వేతన పత్రాలను అందజేస్తున్న సబ్‌కలెక్టరు సాయికాంత్ వర్మ


11న హుకుంపేటలో..

బొమ్మూరు: గ్రామీణ మండలంలోని హుకుంపేటలో ఈనెల 4న జరగాల్సిన జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని 11వ తేదీకి వాయిదా వేసినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. స్థానికులు తమ సమస్యలపై జన్మభూమిలో అర్జీలు అందించాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

బడికి భద్రతేదీ!

- సెలవొస్తే ఆకతాయిల ఆగడాలు
- ధ్వంసమైన తరగతి గది తలుపులు

రాజవోలు(బొమ్మూరు), న్యూస్‌టుడే: మండలంలోని రాజవోలు ప్రాథమిక పాఠశాలకు భద్రత కరవైంది. సెలవొస్తే ఆకతాయిల ఆగడాలు అధికమైపోతున్నాయి. బడిలోకి చొరబడి తరగతి గదుల తలుపులు, కిటికీలు ధ్వంసం చేస్తున్నారు. మరుగుదొడ్డి తలుపులూ విరిగిపోయాయి. అలాగే కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి పైపులైను నిరుపయోగంగా మారి తుప్పుపట్టింది. ఈ కారణంగా మధ్యాహ్న భోజన వేళ పిల్లలు తాగునీటికి చేతిపంపులపై ఆధారపడుతున్నారు. మరికొందరు పాఠశాల ఆవరణంలోని మరుగుదొడ్డి పక్కనున్న కొళాయి వద్దకెళ్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం తొట్టెల నిల్వచేసిన నీటిని కొందరు సెలవు రోజుల్లో కలుషితం చేస్తున్నారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. మరుసటి రోజు పాఠశాలకు వచ్చేటప్పటికి.. నీటి నుంచి దుర్వాసన వస్తోందని పేర్కొంటున్నారు. మరుగుదొడ్ల తలుపులు పగులగొట్టి ఇష్టానుసారంగా వినియోగించి అధ్వానంగా మార్చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో.. ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. సమస్యను గతంలోనే అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు.



రాజవోలు ప్రాథమిక పాఠశాలలో విరిగిన తరగతి గది తలుపు



పాఠశాల ఆవరణలో పాడైన తాగునీటి పైపులైను

సమస్యను పరిష్కరిస్తాం

రాజవోలు పాఠశాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. మండల పరిషత్తు నిధులు వెచ్చించి మరుగుదొడ్ల తలుపులు బాగుచేస్తాం. ఈ విషయమై ఎంఈవోతోనూ చర్చిస్తాం. పాఠశాలలోకి ఆకతాయిలు రాకుండా గ్రామస్థులు కూడా సహకరించాలి.

– సుబ్బారావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, బొమ్మూరు

వృద్ధులకు అన్నదానం

బొమ్మూరు, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 50 రోజులు పూర్తిచేసుకున్న నేపథ్యంలో.. ఆ పార్టీ రాష్ట్ర యువజన కార్యవర్గ సభ్యుడు ముద్దాల అను ఆధ్వర్యంలో మంగళవారం బొమ్మూరులో వృద్ధులకు అన్నదానం చేశారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వస్తేనే వృద్ధులు, పేదల సమస్యలు తీరుతాయని చెప్పారు. జగన్ చేపట్టిన యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో యెనుమల త్యాగరాజు, సుబ్బారెడ్డి, విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ డివిజన్ వారైనా, ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

ధవళేశ్వరం: 79950 67051
బొమ్మూరు: 79950 67054

రాజమహేంద్రవరం గ్రామీణం



రంగవల్లులు తీర్చిదిద్దుతున్న విద్యార్థినులు

'తెలుగమ్మాయి' సందడి



ర్యాంప్ వాక్‌లో పాల్గొన్న విద్యార్థినులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలనే తపనతో తమ వంతు బాధ్యతగా 'తెలుగమ్మాయి' పేరుతో సంక్రాంతి సంబరాలను నిర్వహించి బహుమతులను అందిస్తున్నామని సీసీసీ ఎండీ పంతం కొండలరావు అన్నారు. మంగళవారం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో పంతం సత్యనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్, సీసీసీ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో యాంకర్ చోటూ పర్యవేక్షణలో సంక్రాంతి సంబరాలు నిర్వహంచారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వరకు నగరంలోని కళాశాలల్లో తెలుగమ్మాయి పేరుతో వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. భోగి మంటలతో వేడుకను ప్రారంభించి గొబ్బిళ్ల పాటలు, పూజ, రంగవల్లుల పోటీలు, సంప్రదాయ నృత్యం, సంగీతం పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు అందమైన ముగ్గులను వేశారు. సంప్రదాయ దుస్తులతో ర్యాంప్ వాక్ చేశారు. విజేతలకు టైటిల్ బ్యాండ్, కిరీటంతో సత్కరించి వస్త్రాలను బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో ఆదిత్య కళాశాల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, ప్రిన్సిపల్స్ కె.సి.సాగర్, ఫణి కుమార్, జి.వి.ఎస్.నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



పంట కాదు.. మురుగు కుంట

తూర్పు రైల్వేస్టేషన్ రోడ్డులోని కల్వర్టు చెంత మురుగు కాలువలో గడ్డి ఏపుగా పెరిగింది. దూరం నుంచి చూస్తే పంట మాదిరిగా కనిపిస్తోంది. – ఈనాడు, రాజమహేంద్రవరం

యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

రాజమహేంద్రవరం నేరవార్తలు: యువకుడు అదృశ్యమైన సంఘటనపై ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వెంకటేశ్వరనగర్ వాకర్స్ రోడ్డులో నివసిస్తున్న గుబ్బల హరీష్ (25)కు తండ్రి లేకపోవడం, తల్లి ఉద్యోగరీత్యా విదేశాల్లో ఉండడంతో తన అక్క, బావ వద్ద ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అతడు రెండు రోజులు క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కల్యాణోత్సవ ఏర్పాట్లపై సమీక్ష రేపు

ధవళేశ్వరం(రాజమహేంద్రవరం నగరం): లక్ష్మీజనార్దన స్వామి ఆలయంలో ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే కల్యాణోత్సవ ఏర్పాట్లపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొప్పర్తి రామకృష్ణ, కార్యనిర్వాహణాధికారి సుబ్బారావు తెలిపారు.

ఏడీ 'పింఛను'

❑ పనిచేయని సర్వర్ ❑ లబ్ధిదారులకు తప్పని ఇక్కట్లు

మోరంపూడి: నెల ప్రారంభమై రెండ్రోజులు పూర్తయినా.. పింఛనుదారులకు మాత్రం పూర్తిస్థాయిలో నగదు అందలేదు. సర్వర్ మొరాస్తుండటంతో.. వృద్ధులు, వికలాంగులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఫలితంగా కొత్త సంవత్సరం రోజున పింఛను సొమ్ముతో తమ అవసరాలు తీర్చుకోవచ్చని ఆశించిన లబ్ధిదారులకే నిరాశే ఎదురైంది. గ్రామీణ మండలంలో 50శాతం కూడా పింఛన్లు పంపిణీ చేయకపోవడం గమనార్హం. శాటిలైట్‌సిటీ పంచాయతీలో 1205 పింఛన్లకు గాను 386 మందికి, హుకుంపేటలో 951కి గాను 413 మందికి, పిడింగొయ్యిలో 1100కి గాను 680, బొమ్మూరులో 893 మందికి 417, ధవళేశ్వరంలో 2438 మందికి 1261, కాతేరులో 1298కి గాను 806, కోలమూరులో 1480 మందికి 947, రాజవోలులో 509కి గాను 305, వెంకటనగరంలో 198కి గాను 141 మందికి పింఛన్లు అందజేశారు.



ధవళేశ్వరంలో వేలిముద్రలు పడకపోవడంతో లబ్ధిదారులను ఐరిష్ ద్వారా గుర్తిస్తున్న సిబ్బంది

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం): గత జన్మభూమిలో ధవళేశ్వరం గ్రామ పరిధిలో గుర్తించిన వివిధ రకాల పింఛన్ లబ్ధిదారులకు ప్రతినెలా గ్రామ పంచాయతీ కార్యాలయంలో 1వ నుంచి 5వ తేదీ వరకు నగదును అందిస్తున్నారు. అయితే ఇందులో కొందరికి ఆధార్ ప్రకారం మంజూరు సమయంలో వేలిముద్రలు సహకరించక ఇక్కట్లు పడుతున్నారు. వేలిముద్రలు పడని వారికి ఐరిష్ సాయంతో గుర్తించి వారికి డబ్బులు అందజేస్తున్నారు. మరి కొందరు వయోభారం కారణంగా కార్యాలయానికి రాలేకపోతున్నారు. పింఛను వస్తుందనే ఆశతో పంచాయతీ కార్యాలయం వద్దకు మంగళవారం ఉదయమే వచ్చినా కొన్ని సందర్భాల్లో సాంకేతిక లోపాల్లో మధ్యాహ్నం వరకు వేచి ఉంటున్నామని వృద్ధులు అంటున్నారు. తమ వేలి ముద్రలు, కనుపాపలు సహకరించడం లేదనడంతో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. పలువురు లబ్ధిదారులు పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరగలేక ఇళ్లవద్దే ఉంటున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 2,438 పింఛన్లకు గాను రూ.26.25లక్షల నగదును పంపిణీ చేయాల్సి ఉంది.



శాటిలైట్‌సిటీ పంచాయతీ కార్యాలయం వద్ద పింఛను కోసం నిరీక్షిస్తున్న వృద్ధులు, వికలాంగులు

ఇబ్బందులు లేకుండా చూస్తాం

వృద్ధాప్య పింఛన్ కోసం వచ్చేవారిలో వేలిముద్రలు సహకరించని వారికి, ఐరిష్ ద్వారా గుర్తిస్తున్నాం. గ్రామ పరిధిలో సుమారు 64 మంది వరకు రాలేని పరిస్థితిలో ఉన్నారు. వారికి పింఛన్లు అందించేందుకు కార్యాలయ సిబ్బందిని పింఛన్‌దారుల ఇళ్లకు పంపించి అందించే ఏర్పాట్లు చేశాం. ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నాం.

– ఎ.వి.వి.రమణ, పంచాయితీ కార్యదర్శి, ధవళేశ్వరం





గట్టుదారి శుభ్రం



ధవళేశ్వరం(రాజమహేంద్రవరం నగరం), న్యూస్‌టుడే: డిసెంబర్ 27న 'ఈనాడు' జిల్లా సంచికలో ధవళేశ్వరం, రాజమహేంద్రవరం గోదావరి గట్టు దుస్థితిపై 'గోదారి చెంత..వ్యర్థాల చింత' శీర్షికతో కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీనికి స్పందించిన ధవళేశ్వరం గ్రామ పంచాయతీ అధికారులు ఈ రహదారి పక్కనున్న చెత్తను రెండు రోజులపాటు పనులు నిర్వహించి తొలగించి చదును చేశారు. స్థానికులు అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాటన్‌బ్యారేజీ సమీపంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలోని గోదావరి కాలువ వద్ద కూడా చెత్తను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సమ్మె జయప్రదానికి పిలుపు

దానవాయిపేట, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించని ఉన్నతాధికారుల వైఖరిని నిరసిస్తూ ఈనెల 9 నుంచి జిల్లాలోని తొమ్మిది ఆర్టీసీ డిపోల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఆ యూనియన్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు మేడిద శ్రీనివాసరావు, జి.చిరంజీవి తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా.. తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే సమ్మె నోటీసును జిల్లా రీజినల్ మేనేజర్‌కు అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో చేపట్టబోయే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

గోదారమ్మకు నృత్య నీరాజనం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సరస్వతీఘాట్ కళావేదికపై మంగళవారం సాయంత్రం గోదారమ్మకు నృత్య నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన శ్రీలలిత కళానృత్య నికేతన్ నాట్యాచార్యుడు అరవ ఆంజనేయులు శిష్య బృందంచే పౌర్ణిమ సందర్భంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ముందుగా రంగ పూజ, వినాయక స్తుతి, బ్రహ్మాంజలి, శివపంచాక్షరి, వేదంలా ఘోషించే గోదావరి, ముద్దుగారే యశోదా వంటి కీర్తనలకు చిన్నారులు చేసిన అభినయం ఆకట్టుకుంది. శ్రీజ్ఞాన సరస్వతీపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు కళాభిమానులు పాల్గొన్నారు.



సరస్వతీఘాట్‌లో కళాకారిణుల నృత్య ప్రదర్శన

రాజమహేంద్రవరం నగరం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ

క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలి

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని పెంచుకోవాలని గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ సూచించారు. స్థానిక లాలాచెరువు పురపాలక క్రీడామైదానంలో మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష్మి సుందరరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లలు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా 30 జట్లు పాల్గొంటున్నాయని.. క్రీడాకారులందరూ సోదరభావంతో ఆడాలని కోరారు. డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు, మాజీ కార్పొరేటర్లు కంచుమర్తి చంటి, కొయ్యల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల రిలే దీక్ష

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రానున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ నేతలు ఉప పాలనాధికారి కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని నినదించారు. ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షుడు వైరాల అప్పారావు, నేతలు తోలేటి రాంప్రసాద్, ఉప్పాడ అప్పారావు, గాంధీ, రత్నకుమార్, జొన్నాడ విల్సన్ తదితరులు ఉన్నారు.

కల్యాణోత్సవ ఏర్పాట్లపై సమీక్ష రేపు

ధవళేశ్వరం(రాజమహేంద్రవరం నగరం), న్యూస్‌టుడే: ధవళేశ్వరం లక్ష్మీజనార్దనస్వామి ఆలయంలో జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే కల్యాణోత్సవ ఏర్పాట్లపై ఈనెల 4న ఆలయావరణంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొప్పర్తి రామకృష్ణ, కార్యనిర్వాహణాధికారి సుబ్బారావు తెలిపారు. సమీక్షకు వివిధ విభాగాల అధికారులతో పాటు గ్రామస్థులు హాజరుకావాలని వారు కోరారు. ఈ మేరకు మంగళవారం సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.

నిన్నటి రైతుబజారు ధరలు

టమాట: 10, తెల్లవంకాయలు: 24, నల్లవంకాయలు: 22, గులాబీవంకాయలు: 22, దొమ్మేరు వంకాయలు: 28, బెండకాయలు: 26, పచ్చిమిర్చి: 24, కాకరకాయలు 24, బీరకాయలు: 20, క్యాబేజి 18, క్యారెట్: 40, దొండకాయలు: 22, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 30 నుండి 37, గోరుచిక్కుళ్లు 26, చిక్కుళ్లు: 26, బీట్‌రూట్ 24 నుండి 32, అల్లం: 36.

సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

మేయర్ పంతం రజనీశేషాయి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం చేపట్టినట్లు మేయర్ పంతం రజనీ శేషసాయి పేర్కొన్నారు. 2,3,4,5,6,7,8,50 డివిజన్లలో మంగళవారం జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ వేదికపై వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పథకాలు అమలు చేస్తున్నారని, అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధిలో భాగంగా వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, సొంత గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ మాట్లాడుతూ విభజన తర్వాత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదికలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతరం కమిషనర్ విజయ్‌రామరాజు మాట్లాడారు. తొలి రోజు సభా వేదికలు గందరగోళంగా మారాయి. ప్రతిజ్ఞ ఆలస్యంగా రావడంతో కొన్ని డివిజన్లలో మాత్రమే ప్రతిజ్ఞ చేశారు. చంద్రబాబు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాల్సి ఉండగా అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయలేకపోయారు. ఆయా డివిజన్లలో మహిళలకు వివిధ పోటీలు నిర్వహించాల్సి ఉండగా, కొన్ని చోట్ల మాత్రమే జరిగాయి. మున్సిపల్ శాఖ మినహాయిస్తే ఇతర అధికారులు కొన్నిచోట్ల హాజరుకాలేదు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పితాని లక్ష్మీకుమారి, మేడపాటి షర్మిళారెడ్డి, బొంతా శ్రీహరి, తలారి ఉమాదేవి, మజ్జి మౌనికా సుధారాణి, కోరుమెల్లి విజయశేఖర్, వర్రే శ్రీనివాసరావు, గుత్తుల మురళీధరరావు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా వేణుగోపాలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులు పాల్గొనే కార్యక్రమాలు

తేదీ	అంశం
3	ఆరోగ్యం-ఆనందం
4	స్వచ్ఛాంధ్రప్రదేశ్
5	విద్య-వికాసం
6	మౌలిక సదుపాయాలు
7	సహజ వనరులు-అభివృద్ధి
8	వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధి
9	సుపరిపాలన-సాంకేతిక వినియోగం
10	విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ పేదరికంపై గెలుపు
11	ఆనంద లహరి

సేవలకు విద్యార్థులు సై

దేవీచౌక్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు దత్తత గ్రామాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. హుకుంపేట, పిడింగొయ్యి, కోలమూరు, గాడాల, కాతేరు గ్రామాల్లో 10 రోజులపాటు అధికారులతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపడతారు. ఒక్కో గ్రామంలో 15 మంది విద్యార్థులు, ఆరుగురు అధ్యాపకులు కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలు సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతోపాటు గ్రామాల్లోని విద్యార్థులకు జన్మభూమి కార్యక్రమంలో రూపొందించిన అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ, సాంస్కృతిక పోటీలు, నిర్వహించనున్నారు. గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తారు. విద్యార్థుల తరగతులకు ఇబ్బంది లేకుండా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ తెలిపారు. ఆ రోజు జరిగే కార్యక్రమాన్ని బట్టి వాటికి సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. 5వ తేదీన జరిగే విద్యా-వికాసం కార్యక్రమంలో మాత్రం మొత్తం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఆర్ట్స్ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సదుపాయాలు, ఇతర అంశాలను వివరించనున్నారు. ఈ నెల 11వ తేదీన ముగింపు కార్యక్రమంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారని ప్రిన్సిపల్ వెల్లడించారు. రోజుకు 100 మంది ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతోపాటు విద్యార్థులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన వివరించారు.



చంద్రన్న సంక్రాంతి కానుక, కొత్త రేషన్‌కార్డును లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

సమస్యలివిగో సారూ..



మున్సిపల్ కాలనీలో పందుల బెడద

మున్సిపల్‌కాలనీ పార్కు ప్రాంతంలో పందుల బెడద ఎక్కువగా ఉంటోంది. అధికారులు వాటి నివారణకు చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: సూజీఉద్దీన్, స్థానికుడు

భాస్కరనగర్‌లో చెత్త...



50వ డివిజన్ భాస్కర నగర్ 3వ వీధిలో నాలుగు రోజులుగా చెత్తను శుభ్రం చేయడం లేదు. అధికారులు స్పందించి వెంటనే ఇక్కడి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: సురేష్‌బాబు, స్థానికుడు

గాంధీపురం-2లో...



గాంధీపురం-2 ప్రాంతం రాజు న్యూరో ఆసుపత్రి వీధిలో వారం రోజులుగా మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదు. దీంతో దుర్వాసన వస్తోంది. దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీల్లో పూడికలను తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: రాజ్యలక్ష్మి, స్థానికురాలు

ఇన్నీసుపేటలోనూ అంతే ...

ఇన్నీసుపేటలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ వెనుక వీధిలో చెత్తను ప్రతి రోజు శుభ్రం చేయడం లేదు. దానిని అక్కడే తగలబెడుతున్నారు. వచ్చేపొగతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి ఇక్కడ చెత్తను మండించకుండా నిత్యం శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలి.

- పంపినవారు: రాజేష్, స్థానికుడు

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపింపి రోడ్ల పక్కన, డ్రైనేజీల్లోని చెత్తను శుభ్రం చేయిస్తాం. పందుల నియంత్రణ విషయంలోను తగు చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ ఎం.వి.ఆర్.మూర్తి, నగరపాలక సంస్థ ఎంహెచ్‌వో

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ డివిజన్ వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:
80086 22144
79950 67051



- న్యూస్‌టుడే, దానవాయిపేట

'జన్మభూమి వేదికలు హామీలకే పరిమితం'

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: జన్మభూమి వేదికలు హామీలకే పరిమితమవుతున్నాయని, వైకాపా డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు ఓ ప్రకటనలో విమర్శించారు. జన్మభూమి కార్యక్రమం మంగళవారం తన డివిజన్‌లో జరిగిందన్నారు. మొత్తం 62 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు ఎవరూ సమాధానం చెప్పలేదన్నారు. అర్హులైన వారికి పింఛన్లు వస్తాయో, రావో తెలియక అయోమయానికి గురవుతున్నారన్నారు. కేటాయించిన పింఛన్లు మంజూరులో జాప్యం జరుగుతుందన్నారు. గతంలో జన్మభూమిలో ఇళ్ల కోసం ఇచ్చిన దరఖాస్తులను పట్టించుకోకపోగా, కొత్తగా దరఖాస్తులు అందజేయాలని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.

సమ్మె జయప్రదానికి పిలుపు

దానవాయిపేట, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించని ఉన్నతాధికారుల వైఖరిని నిరసిస్తూ ఈనెల 9 నుంచి జిల్లాలోని తొమ్మిది ఆర్టీసీ డిపోల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఆ యూనియన్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు మేడిద శ్రీనివాసరావు, జి.చిరంజీవి తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా.. తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే సమ్మె నోటీసును జిల్లా రీజినల్ మేనేజర్‌కు అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో చేపట్టబోయే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్కక్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** ఎంసీఏ, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** 2 కంట్రీస్, **నాగదేవి:** జవాన్, **సూర్యాప్యాలెస్:** ఒక్కక్షణం, **సూర్యమినీ:** జుమాంజి, **రాజా:** ఎంసీఏ, **వీఎస్‌మహల్:** ఎంసీఏ.

రాజమహేంద్రవరం నగరం

తెలుగమ్మాయి సందడి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలనే తపనతో తమ వంతు బాధ్యతగా 'తెలుగమ్మాయి' పేరుతో సంక్రాంతి సంబరాలను నిర్వహించి బహుమతులను అందిస్తున్నామని సీసీసీ ఎండీ పంతం కొండలరావు అన్నారు. మంగళవారం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో పంతం సత్యనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్, సీసీసీ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో యాంకర్ చోటూ పర్యవేక్షణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వరకు నగరంలోని కళాశాలల్లో తెలుగమ్మాయి పేరుతో వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. భోగి మంటలతో వేడుకను ప్రారంభించి గొబ్బిళ్ల పాటలు, పూజ, రంగవల్లుల పోటీలు, సంప్రదాయ నృత్యం, సంగీతం పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు అందమైన ముగ్గులను వేశారు. సంప్రదాయ దుస్తులతో ర్యాంప్ వాక్ చేశారు. విజేతలకు టైటిల్ బ్యాండ్, కిరీటంతో సత్కరించి వస్త్రాలను బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో ఆదిత్య కళాశాల డైరెక్టర్ ఎస్.పి. గంగిరెడ్డి, ప్రిన్సిపల్స్ కె.సి. సాగర్, ఫణికుమార్, జి.వి.ఎస్. నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాంప్ వాక్ చేస్తున్న విద్యార్థినులు



రంగవల్లులు తీర్చిదిద్దుతున్న విద్యార్థినులు

గోదారమ్మకు నృత్య నీరాజనం

సరస్వతీఘాట్ కళావేదికపై మంగళవారం సాయంత్రం గోదారమ్మకు నృత్య నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన శ్రీలలిత కళానృత్య నికేతన్ నాట్యాచార్యుడు అరవ ఆంజనేయులు శిష్య బృందంచే పౌర్ణిమ సందర్భంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ముందుగా రంగపూజ, వినాయకస్తుతి, బ్రహ్మాంజలి, శివపంచాక్షరి, వేదంలా ఘోషించే గోదావరి, ముద్దుగారే యశోదా వంటి కీర్తనలకు చిన్నారులు చేసిన అభినయం ఆకట్టుకుంది. శ్రీజ్ఞాన సరస్వతీపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు కళాభిమానులు పాల్గొన్నారు.



సరస్వతీఘాట్‌లో కళాకారిణుల నృత్య ప్రదర్శన

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టికెట్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	03వ తేదీ	04వ తేదీ	05వ తేదీ	06వ తేదీ
బెంగళూరు ఏసీ	70	64	85	89
హైదరాబాద్ ఏసీ	162	227	263	267
హైదరాబాద్‌నాన్‌ఏసీ	896	910	957	973

ఆలయాల్లో ధనుర్మాసం శోభ

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం): నగర, గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాల్లో ధనుర్మాసం శోభ నెలకొంది. ధవళేశ్వరంలోని లక్ష్మీజనార్దనస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. తదుపరి లక్ష్మీనరసింహ అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రధాన అర్చకుడు ఎస్.వి.ఎస్.ఎన్. ఆచార్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



లక్ష్మీనరసింహావతారం అలంకరణలో జనార్దనస్వామి

అగస్త్యేశ్వరాలయంలో..

ధవళేశ్వరంలోని అగస్త్యే శ్వరాలయంలో మంగళవారం విశేష పూజలు జరిగాయి. స్వామివారి ఆరుద్ర జన్మనక్షత్రం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వాసవీ ఆలయంలో..

స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్య హాజరయ్యారు. కార్యక్రమాలను గ్రామ సభాపతి మంగళంపల్లి చంద్రశేఖర శాస్త్రి పర్యవేక్షించారు.

నిరుపేదలకు రగ్గుల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: నగర దేవాంగ సంక్షేమ సంఘం సమావేశం మంగళవారం ఉదయం జాంపేట ఉమారామలింగేశ్వర స్వామివారి కల్యాణ మండపంలో సంఘం ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది. క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దేవాంగ మహిళా సంఘం ఆధర్యంలో నిరుపేదలకు బొమ్మన రాజ్‌కుమార్ రగ్గులు పంపిణీ చేశారు.

భార్యపై దాడిచేసిన భర్తపై కేసు

రాజమహేంద్రవరం నేరవార్తలు: భార్య, అతడి సోదరుడిపై దాడిచేసిన భర్తపై 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. లలితానగర్‌కు చెందిన జి.వెంకటసాయిసత్యకు ముమ్మిడివరానికి చెందిన జి. వెంకటరామయ్యతో వివాహమైంది. కట్నం కోసం వేధిస్తుండడంతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గతనెల 22వ తేదీన వెంకట్రామయ్య లలితానగర్ వచ్చి ఘర్షణపెట్టుకుని భార్యపైన, ఆమె సోదరుడిపైన కుర్చీతో దాడిచేశాడు. గాయపడ్డ ఆమె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందింది. ఆసుపత్రి సమాచారం మేరకు 3వ పట్టణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు.

యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటనపై ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వరనగర్ వాకర్స్ రోడ్డులో నివసిస్తున్న గుబ్బల హరీష్ (25)కు తండ్రి లేకపోవడం, తల్లి ఉద్యోగరీత్యా విదేశాల్లో ఉండడంతో తన అక్క, బావ వద్ద ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అతడు రెండు రోజులు క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దత్తత గ్రామాల్లో విద్యార్థుల పర్యటన

దేవీచౌక్: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా దత్తత గ్రామాల్లో మంగళవారం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పర్యటించారు. సంక్షేమం- సంతృప్తి అనే అంశంపై గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హుకుంపేట, పిడింగొయ్యి, కోలమూరు, గాడాల, కాతేరు గ్రామస్థులతో సమావేశమయ్యారు. రేషన్‌కార్డుల పంపిణీ, పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, గృహ రుణాలు, రుణమాఫీ, వివిధ పథకాల రాయితీలపై క్షుణ్నంగా వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు కె.ఆంజనేయులు, అధ్యాపకులు ఆర్.రమేష్‌కుమార్, బి.పి.నర్సారెడ్డి, గౌతమ్, ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం అధికారులు జె. యాకోబ్, డాక్టర్ కె.రత్నమాణిక్యం, పి.షణ్ముఖరావు, బి. మాధవ్, బి.గీతాదేవి, ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ డి.రుద్ర, ఈసూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఈనెల 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శ్రీమేధా ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించే యువజన దినోత్సవ పోటీలను మంగళవారం ఉదయం ఆదిత్య డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. 'యువత జాతి నిర్మాణం' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో ఈనెల 5న జరగనున్న ఉద్యోగమేళాను నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువత సద్వినియోగం చేసుకోవాలని దళిత ఉద్యోగుల సంఘ నేత తాళ్ళూరి రాజేంద్రప్రసాద్ కోరారు. స్థానిక అంబేడ్కర్ సామాజిక భవనంలో మంగళవారం దళిత సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ, జిల్లా వికాస ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా జరుగుతుందని.. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ పూర్తిచేసిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు హాజరుకావచ్చన్నారు. మొత్తం 30 కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై.. అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని చెప్పారు. సంఘ ప్రతినిధులు కోరుకొండ చిరంజీవి, గన్నెయ్య, సత్యనారాయణ, తుమ్మల తాతారావు, వైరాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

రాజమహేంద్రవరం సాంస్కృతికం: పరిసరాల శుభ్రతే ప్రగతికి సోపానమంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులను పట్టుకుని దానవాయిపేటలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో పాఠశాల సమీపంలోని రోడ్లను చీపుర్లతో శుభ్రం చేసి చెత్తతొలగిస్తూ అవగాహన కల్పించారు. దానవాయిపేట, ప్రకాశంనగర్ తదితర ప్రాంతాల్లోని వీధుల్లో చిన్నారుల ర్యాలీ సాగింది. పాఠశాల కరస్పాండెంట్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపల్ కె.రమాదేవి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పరిసరాల శుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు

క్లబ్ సభ్యుల బాధ్యతల స్వీకరణ

తుని, న్యూస్‌టుడే : పట్టణంలోని బెల్లపువీధిలో ఉన్న ఆర్యవైశ్య భవనంలో వాసవి, వనిత క్లబ్బుల కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. వాసవీక్లబ్ అధ్యక్షునిగా నాగుమల్లి రాజా, కార్యదర్శిగా చక్కా సూరిబాబు, కోశాధికారిగా గుండా వెంకట బసవరాజు, వనిత క్లబ్‌కు అధ్యక్షురాలిగా చెన్న శ్రీదేవి, కార్యదర్శిగా టి.వాణికుమార్, కోశాధికారిగా ఎన్.సత్య మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథులుగా వెలగా వెంకట నగేష్, సీసీ వి.ఎస్.ఎన్. మూర్తి, కారుమూరి హనుమంతరావు పాల్గొని సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్త కార్యవర్గాన్ని కుక్కడపు బాలాజీ, నార్ల రత్నాజీ, బత్తుల నగేష్, పెనుమూడి సూర్యనారాయణ తదితరులు అభినందించారు.



కొత్తకొట్టాంలో పాడి రైతులకు బోనస్ చెక్కు అందజేత

పాడి రైతులకు బోనస్ అందజేత

కోటనందూరు, న్యూస్‌టుడే : విశాఖ డెయిరీ ప్రతినిధులు రెడ్డిరామకృష్ణ, అడారి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తకొట్టాం గ్రామానికి చెందిన 380 మంది పాడిరైతులకు రూ. 4.30లక్షల బోనస్‌ను అందజేశారు. వారు మాట్లాడుతూ తుని డెయిరీ ఆధ్వర్యంలో రోజూ 27 వేల లీటర్ల పాలు సరఫరా అవుతుందన్నారు. డెయిరీ అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని పాల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లగుడు శివ, చిటికెల సత్యనారాయణ, అడిగర్ల నూకరాజు, కూనిశెట్టి బుజ్జి, శివాజీ, కిరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భవనం పూర్తికాక ఇబ్బంది

కోటనందూరు, న్యూస్‌టుడే : పూర్వప్రాథమిక విద్యను అభ్యసించే చిన్నారులకోసం నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనం పూర్తికాకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు. కొత్త కొట్టాంలోని ఎస్సీకాలనీలో చిన్నారులు ప్రస్తుతం కమ్యూనిటీ హాల్లో విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడంతో 2016 నవంబరులో రూ.7.5 లక్షలతో కమ్యూనిటీహాలు పక్కన భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ విద్యాసంవత్సరానికి ప్రారంభంచవలసినప్పటికీ భవన నిర్మాణం పూర్తికాక, సిబ్బందితోపాటు చిన్నారులు అవస్థపడుతున్నారు. భవన నిర్మాణం ప్రారంభించి ఏడాది దాటినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు ముందుకు సాగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వసతుల లేమితో తమ పిల్లలు ఇబ్బందిపడుతున్నప్పటికీ పేదరికంతో పంపించడం తప్పలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవనాన్ని త్వరితగతిన పూర్తిచేసి, ప్రారంభించేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

తుప్ప వదిలిస్తే.. ఖజానాకు సొమ్ములే

ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వం కొత్త వాహనాలను అందుబాటులోకి తేవడంతోపాటు పోలీసు, ఎక్సైజ్ స్టేషన్‌లో అధికారులు సీజ్ చేసిన వాహనాలు ఏళ్ల తరబడి మూలకు చేరడంతో తుప్పుడుతున్నాయి. రూ. లక్షల విలువ చేసే ఈ వాహనాలను నిబంధనల ప్రకారం విక్రయిస్తే ఖజానాకు సొమ్ములు చేకూరే పరిస్థితి ఉన్నప్పటికీ ఆ దిశగా అధికారులు చొవర చూపడం లేదు. దాంతో విలువైన వాహనాలు తుప్పపట్టిపోయి నిరుపయోగంగా మారడంతో కిలోల చొప్పున విక్రయించే పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు దృష్టిసారించి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తుని గ్రామీణం



తహసీల్దారు కార్యాలయంలో మూలకు చేరిన వాహనం

తుని

చలనచిత్రాలు తుని: **వీర్రాజు** - 2 కంట్రీస్, **శ్రీనివాసా** - ఎంసీఏ, పాయకరావుపేట: **గౌతమ్** - 2 కంట్రీస్, **సాయిమహల్** - హలో, **సూర్యమహల్** - ఒక్క క్షణం, **ఎస్వీసీ శ్రీలక్ష్మి** - ఎంసీఏ, కాకరాపల్లి: **శ్రీలక్ష్మి** - ఎంసీఏ.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి యనమల

వేమవరంలో పండుగలా జన్మభూమి సదస్సు

వేమవరం(తొండంగి), న్యూస్‌టుడే : మండలంలోని వేమవరంలో మంగళవారం సాయంత్రం అయిదో విడత జన్మభూమి-మాఊరి సదస్సు పండుగలా ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, జానపద కళాకారుల గేయాలతో సందడి నెలకొంది. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, తుని మార్కెట్‌యార్డు ఛైర్మన్ యనమల కృష్ణుడు, శివరామకృష్ణన్ హాజరయ్యారు. ఆ సందర్భంగా మంత్రి యనమల మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రజాసాధికార సర్వే ద్వారా సేకరించిన వివరాల ఆధారంగా ప్రజల సమస్యలు తీరుస్తామన్నారు. చంద్రన్న బీమాను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ఈ సదస్సులను ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టారన్నారు. సదస్సుల ద్వారా ప్రతి అధికారి గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, పశువైద్య శిబిరం, రైతులకు వ్యవసాయశాఖ ద్వారా అందించే స్ప్రేయర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసినవి పరిశీలించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. పశువులకు టీకాలు, రైతులకు అందించే వ్యవసాయ పరికరాలు, రైతురథం ట్రాక్టర్లు, విద్యాశాఖ ఏర్పాట్లు పరిశీలించారు. కొత్తగా మంజూరు చేసిన రేషన్‌కార్డులు, పింఛన్లు, డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు తదితరాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్టుమూరి సంధ్య, నాయకులు యడ్ల బేతాళుడు, యాదాల బాబూరావు, కోడ వెంకటరమణ, నేమాల దండు, సత్యనారాయణ, బాబూరావు, కడారి శివాజి, అధికారులు శ్యాంప్రసాదు, రెడ్డి, రవికుమార్, నాగభూషణం, సురేష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు: మండలంలోని ఎస్‌ఆర్‌పేట, భీమవరపుకోట, బిళ్లనందూరు, ఇండుగపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు సభలు ప్రారంభమయ్యాయి. ఎస్‌ఆర్‌పేటలో నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజలు తమ అర్జీలను సంబంధితశాఖ అధికారులకు ఇవ్వాలని సూచించారు. భీమవరపుకోటలో తహసీల్దారు వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉప ఎంపీపీ రాజబాబు పాల్గొన్నారు. రైతులు పొలాలకు వెళ్లేదారిని స్థానికులు ఆక్రమించడంతో ఇబ్బంది పడుతున్నారని, గతంలో పలుమార్లు విన్నవించినా చర్యలు చేపట్టలేదని సర్పంచి జిగటాల వీరబాబు అధికారుల దృష్టికి తీసుకురాగా భూదస్త్రాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దారు తెలిపారు. అనంతరం రాజబాబు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. వెలుగు ఏపీఎం సూర్యకుమారి నాలుగు గ్రామాల్లోనూ 526 మంది స్కాలర్‌షిప్పులకు సంబంధించిన 1.32 లక్షల ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో మధుసూదన్, ఆయా గ్రామాల సర్పంచులు, పోతల సూరిబాబు, భీమిరెడ్డి అప్పలనాయుడు, ఎంఈవో ఏవీఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

తుని: పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పురపాలక ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. జన్మభూమి-మాఊరు వార్డు సభలు తొలిరోజు మంగళవారం 1, 2, 3, 4 వార్డుల్లో నిర్వహించారు. నెహ్రూనగర్ కాలనీ, కొండవారిపేట ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో ఛైర్మన్ యినుగంటి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తాము అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెబుతూ, వివిధ పథకాలపై వివరించారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాలు, రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుక కిట్లు, ఐసీడీఎస్ ద్వారా ఇద్దరు ఆడపిల్లలున్నవారికి పథకాల లబ్ధికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు అందించారు. సభల్లో కమిషనర్ ఎ.వెంకట్రావు, డీటీ షరీఫ్, డీఈ కనకారావు, కౌన్సిలర్లు బంగారు సింహాచలం, కర్రి అమలావతి, చిటికెల రత్నకుమారి, మళ్ల గణేష్, జల్లు వాసు, జన్మభూమి కమిటీ కన్వీనర్ చొప్పా సత్యనారాయణ, నాయకులు లంక సునీల్, గూటాల అప్పారావు, మునస అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ చిన్నారులతో మంత్రులు

నేటి నుంచి జన్మభూమి సభలు

తుని గ్రామీణం: మండలంలో బుధవారం నుంచి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భీమేశ్వర్ తెలిపారు. మొదటి రోజుల రేఖవానిపాలెం, వల్లూరు, తాళ్లూరు, కొలిమేరు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమం కోసం రెండు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లకోసం దరఖాస్తులు చేసుకున్నవారికి ప్రత్యేకించి రసీదులు ఇచ్చి, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

తుని : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 9-11 గంటల వరకూ సీతారాంపురంలోని రామాలయం వద్ద 5, 6, 10 వార్డులకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ 7, 8, 9 వార్డులకు అమ్మాజీపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద వార్డు సభలు జరుగుతాయని పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు తెలిపారు.

కోటనందూరు: జన్మభూమి-మాఊరు సభలు బుధవారం నాలుగు గ్రామాల్లో జరుగుతాయని తహసీల్దారు వరప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కోటనందూరు, టీజేనగరంలలో, 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అల్లిపూడి, బొద్దవరం గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. ప్రజలు తమ అర్జీలను హాజరవుతున్న అధికారులకు ఇవ్వాలని తెలిపారు.



అలరించిన విద్యార్థుల నృత్యాలు



కొండవారిపేటలో చంద్రన్న కానుక అందిస్తు న్న ఛైర్మన్ తదితరులు



ఎస్‌ఆర్‌పేట సభలో సంక్షేమ పథకాల మార్గదర్శిని విడుదల చేస్తున్న దృశ్యం

సొంతగూడు లేని ఆరోగ్య ఉపకేంద్రాలు

చాలీచాలని వసతుల మధ్య సేవలు

తొండంగి, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో శివారున ఉన్నవారికి సైతం వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్య ఉపకేంద్రాలను ఏర్పాటు చేసింది. దశాబ్దాలవుతున్నా.. వాటికి సొంత భవనాలు లేవు. దాంతో చాలీచాలని వసతుల మధ్య సేవలందిస్తున్నారు. అరకొర వసతులతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఉపకేంద్రాలన్నీ అద్దె భవనాల్లోనే ఉన్నాయి. వీటికి మరుగుదొడ్లు, నీటి వసతి కూడా లేవు.

✦ ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా వైద్య సిబ్బంది ప్రజలకు సేవలందిస్తారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు టీకాలు వేయడంతోపాటు గర్భిణులు, బాలింతలకు కూడా టీకాలు వేస్తుంటారు. గ్రామాల్లో వైద్య సేవలకు సంబంధించి ఉపకేంద్రాలే కీలకం. అటువంటి ఉప కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో వసతుల కొరత ఉన్నా.. అలానే విధులు కొనసాగిస్తున్నారు. ఈ కేంద్రాల్లో కూర్చోవడానికి సైతం ఏర్పాట్లు ఉండడం లేదు. మండలంలోని 9 ఉపకేంద్రాలుండగా అన్నీ అద్దె భవనాల్లో ఉన్నాయి. దానవాయిపేట, ఒంటిమామిడి, కృష్ణాపురం గ్రామాల్లో శిథిల భవనాల్లో నడుస్తున్నాయి. బెండపూడిలో ఓ దాత సహకారంతో ఏర్పాటు చేసిన భవనంలో నడుస్తోంది. పాలకులు, అధికారులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అంతా కోరుతున్నారు.



దానవాయిపేటలో శిథిలమైన ఆరోగ్య ఉపకేంద్రం

ఫిజియో థెరపీ సేవలు

తొండంగి, న్యూస్‌టుడే: మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు వైద్యాధికారి సోమేశ్వరరావు ఫిజియోథెరపీ సేవలు అందించారు. సుమారు 12 మంది సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. నాగేశ్వరరావు, జగన్నాథం పాల్గొన్నారు.

తుని

ఉచిత దంత వైద్య శిబిరం

తుని, న్యూస్‌టుడే : విద్యార్థులు తమ దంతాల పట్ల జాగ్రత్తలు వహించాలని వైద్యులు సూచించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల్లో జేసీఐ సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు ఎం.ప్రేమ్‌కిషన్, ఎ.ఎన్.వి.జి. ప్రసాద్, ఉమామహేశ్వర్ రెడ్డి, గాయత్రి ప్రసాద్, జాయ్ థామస్, రాజేష్ నాయుడు మంగళవారం విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. సంరక్షణకు ఎక్కువ తీపి, వేడి పదార్థాలు తీసుకోకుండా తగ్గించడంతోపాటు రాత్రి పడుకునే ముందు కూడా శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.సాయికృష్ణ, ఏవో ఎస్.కమలాకర్, జేసీఐ అధ్యక్షుడు విజయ్‌కుమార్, కార్యదర్శి కె.రవితేజ, కోశాధికారి సీహెచ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5న అన్నసమారాధన

తుని, న్యూస్‌టుడే : పాతబజారులోని శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈనెల 5న ఉదయం 8గంటల వరకూ ధనుర్మాస పూజలు చేయించుకున్న భక్తులకు స్వామివారి అన్న ప్రసాదము అందించే కార్యక్రమం చేపట్టామని ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుక్కడపు బాలాజీ తెలిపారు.

'తృతీయ'ం.. లక్ష్యంగా..

✦ బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా గుర్తింపునకు సర్వే

✦ స్వచ్ఛభారత్ కార్యక్రమాల ఆధారంగా ప్రయత్నం

న్యూస్‌టుడే-తుని

పురవీధులను పరిశుభ్రంగా... సుందరంగా తీర్చిదిద్దడానికి పురపాలక సంఘ అధికారులు చర్యలు చేపట్టారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్రప్రదేశ్ ద్వారా ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టిన అధికారులు ప్రజల్లో మరింత అవగాహన పెంచి సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని భావిస్తున్నారు. డంపింగ్‌యార్డుకు స్థల సేకరణ చేయడంతోపాటు, ఇంటింటి చెత్త సేకరణ మరింత సమర్థంగా చేయడానికి, తడి-పొడి చెత్తలను వేరుచేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. దీనిలో భాగంగా మూడోసారి పురపాలక సంఘం మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా గుర్తింపు దక్కించుకుని తృతీయ విజయం(హ్యాట్రిక్) సాధించడానికి చర్యలు తీసుకున్నారు.



వీరవరపుపేటలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్డి

క్షేత్రస్థాయిలో సర్వే..

స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా దిల్లీ బృందం కొండవారిపేట, టైలర్స్‌కాలనీ, సీతారాంపురం, అమ్మాజీపేట, గడ్డిమార్కెట్ ప్రాంతాల్లో మరుగుదొడ్లు, రహదారులు, కాలువలు తదితరాలను ఇటీవల పరిశీలించింది. ప్రస్తుతం అనేక మందిలో శుభ్రతపై అవగాహన పెరగడం, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని వినియోగించడంతో మురికివాడల్లోనైతం పరిశుభ్రత కనిపిస్తోంది. గతంలో కాలువ గట్లు, అనేక రహదారుల్లో చిన్నాపెద్దా బహిర్భూమికి వెళుతుండటంతో దుర్గంధం వ్యాపించేది. ఆయా ప్రాంతాల్లో వెళ్లాలంటేనే ఇబ్బంది పడాల్సివచ్చేది. ఇప్పుడా పరిస్థితి మారడంతో ప్రభుత్వం నుంచి మూడోసారి గుర్తింపు దక్కుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రణాళిక

స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలను జనవరి 4వ తేదీనుంచి ఫిబ్రవరి 28 వరకూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పుర సేవ యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకునేలా సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.



పరిశుభ్రంగా మారిన నూకాలమ్మపుంత రోడ్డు

వీధుల్లో వివిధ కమిటీల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు తడి-పొడి చెత్తను ఇళ్లనుంచి కార్మికులు సేకరించేలా చర్యలు చేపడుతున్నారు. ప్రజలు చెత్తను కాలువలు, రహదారులపైనా వేయకుండా నేరుగా కార్మికులు తీసుకుని వెళ్లేలా చేయనున్నారు. ఇప్పటికే వీధుల్లో చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్త, కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. పారిశుద్ధ్య పనులకు పలు వాహనాలు, సామగ్రితోపాటు కొత్తగా జేసీబీ కొనుగోలుకూ చర్యలు తీసుకుంటున్నారు.

అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నాం

పురవీధుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు వార్డుల్లో దరఖాస్తు చేసుకున్నవారికి 372 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. మరో 30 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. సొంత స్థలం లేనివారికి ఆయా ప్రాంతాల్లో కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మించాలని భావిస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం.

- ఎ.వెంకట్రావు, కమిషనర్, తుని



ప్రత్యేక పూజలు అందుకున్న స్వామివారు

స్వామివారికి అలంకరణ

తుని, న్యూస్‌టుడే : పట్టణంలోని గవరపేట శివాలయంలో స్వామి, అమ్మవార్లు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాసంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అనేక మంది ప్రముఖులు, భక్తులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి సంప్రదాయబద్ధంగా జటాఝూట అలంకరణ చేసి వేదపండితులు పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కొట్టాం బస్టాండు సమీపంలోని శ్రీతాండవ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీకృష్ణ మందిరంలో లక్ష్మీ హోమం నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని రాజుపేట శ్రీప్రకాష్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు వినియోగదారుల హక్కులపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా వినియోగదారుల సంఘాల నాయకులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు, విద్యార్థులు పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు.

పాఠశాలల్లో వక్తృత్వ పోటీలు

కోటనందూరు, న్యూస్‌టుడే : అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంక్షేమం-సంతృప్తిలపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఏవిధంగా సంతృప్తి చెందుతున్నారో వివరించారు. ఈ పథకాలు పట్ల ప్రజలకు అవగాహన కల్గించేందుకు అధికారుల పాత్రనుసైతం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కార్యక్రమాల చివరలో బహుమతులు అందిస్తామని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాకరాపల్లి ప్రాథమిక పాఠశాలలో పోటీల్లో విద్యార్థిని

చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీ

తేటగుంట, న్యూస్‌టుడే: మండలంలోని తేటగుంట గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను గ్రామ పార్టీ అధ్యక్షుడు చామంతి సత్తిబాబు మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వేళ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిండివంటలకు కావాల్సిన సరకునుల ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కొన కన్నారావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండంగి: అన్ని వర్గాల ప్రజలు సంక్రాంతి పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మండల తెదేపా సమన్వయకర్త సాధనాల నూకరాజు అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించిన సంక్రాంతి సరకులను మండలంలోని బెండపూడిలో మంగళవారం సాయంత్రం కార్డుదారులకు ఉప సర్పంచి భూసాల శ్రీనుతో కలిసి ఆయన అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, డీలర్లు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న సత్తిబాబు

గృహనిర్మాణం మరింత వేగవంతం చేయండి

తుని పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో గృహనిర్మాణం మరింత వేగవంతం చేయాలని మంత్రి యనమల రామకృష్ణుడు అధికారులకు సూచించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడపత్రికను, కరపత్రాలను మంత్రి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఆ సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పూరైన ఇళ్లవారితో సంక్రాంతి తర్వాత గృహప్రవేశాలు జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ పీడీ విశ్వేశ్వరప్రసాద్, డిప్యూటీ ఈఈ పద్మావతి, మల్లికార్జున్, ఉమాశకంర్, ఈశ్వరుడు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ : ఏపీ టీచర్స్ ఫెడరేషన్ డైరీని మంత్రి యనమల చేతులమీదుగా ప్రారంభించారు. ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహమణ్యం, జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాంబాబు, తుని అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్‌వీ సత్యనారాయణ, వైకుంఠం తదితరులు పాల్గొని సీపీఎస్ రద్దు చేయాలని, ఓపీఎస్ ప్రవేశపెట్టాలని, పీఆర్సీ డీఏ బకాయిలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బూర్ల సత్యప్రసాద్, ఎండీ సిరాజుద్దీన్, ఫిలిప్‌రాజు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి యనమల